www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

శనివారం | 20-1-2018 | పేజీలు: 20 + 20 | వెల: రూ. 5.00 | సంపుటి: 58 సంచిక: 275 | శ్రీహేవళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, మాఘమాసం, శుక్లపక్షం; తిథి: తదియ మ. 2.11 తదుపరి చవితి; నక్షత్రం: శతభిషం తె. 5.31 తదుపరి పూర్వాభాద్ర; వర్జ్యం: ఉ. 11.17-1.01; దుర్ముహూర్తం: ఉ. 6.53-7.38; అమృతఘడియలు: రా. 9.43-11.27; రాహుకాలం: ఉ. 9.00-10.30; సూర్యోదయం: 6.53; సూర్యాస్తమయం: 6.00 | విజయవాడ సిటీ*

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai



5

అయేషా కేసు.. మళ్లీ మొదటికి!

- ఎఫ్ఐఆర్ మొదలు తాజాగా దర్యాప్తు
- ఆ ప్రక్రియను సత్వరం పూర్తిచేయండి
- ఒత్తిళ్లు వస్తే మా దృష్టికి తీసుకు రండి
- 'సిట్'కు ఉమ్మడి హైకోర్టు కీలక ఆదేశం
- మాకు చెప్పకుండా 'సిట్'లో బదిలీలొద్దు
- రాష్ట్ర ప్రభుత్వాన్ని నిర్దేశించిన ధర్మాసనం

వెంకయ్య చెప్పులు మాయం!



- బీజేపీ ఎంపీ ఇంటి వద్ద ఘటన
- గుమ్మంలో కనిపించని పాదరక్షలు
- షాపులు తీసేదాకా అక్కడే ఆగి..
- కొత్తవి కొనుక్కొన్న ఉపరాష్ట్రపతి

6

సహకార ఎన్నికలు వాయిదా?

- సంస్కరణలకే మంత్రుల మొగ్గు
- నేడు మంత్రివర్గ సమావేశంలో సీఎం నిర్ణయం

5



విశాఖలో తయారైన తొలి దేశీయ డ్రోన్‌ను ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

అశాస్త్రీయ విభజన వల్లే

వెనుకబాటు

నవ్యాంధ్రులకు సమర్థతలేక కాదు.. నాటి పాలకులదే ఈ పాపం

- కేసీఆర్ వ్యాఖ్యలు బాధాకరం
- విధ్వంసం చేశామనడం సరికాదు
- హైదరాబాద్ 95కు ముందు, ఇప్పుడు ఎలా ఉందో చూస్తే తెలుస్తుంది!
- కష్టాలు తీర్చాల్సింది కేంద్ర ప్రభుత్వమే
- అవసరమైతే సుప్రీంకైనా వెళతాం!
- కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సీఎం ప్రకటన
- నెలాఖరులోగా బ్యాక్‌లాగ్ భర్తీ

అమరావతి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): "అభివృద్ధి విషయంలో ఏపీతో మమ్మల్ని పోల్చకండి! మేం చాలా చాలా ముందున్నాం" అంటూ తెలంగాణ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు సరికావని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. "అసంబద్ధ విభజన వల్లే నవ్యాంధ్రకు అన్యాయం జరిగింది. తలసరి ఆదాయం తగ్గడానికి కారణం ఇదే. అంతేతప్ప... సీమాంధ్ర ప్రజలకు సామర్థ్యం లేక కాదు" అని

మిగతా 17వ పేజీలో...

అమరావతి డ్రోన్స్ రెడీ

- ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ, ఓమ్నీ ప్రెజెంట్ భాగస్వామ్యంతో తయారు
- తొలి దేశీయ ఉత్పత్తిగా రికార్డు
- ఉత్తమ టెక్నాలజీ.. తక్కువ ధరకు లభ్యం
- కలెక్టర్ల సదస్సులో ఆవిష్కరించిన సీఎం

18

శిక్షలు పెరగాలి... నేరాలు తగ్గాలి

ఎస్పీలకు ముఖ్యమంత్రి ఆదేశం

ఆప్‌కు షాక్!

6

- 20 మంది ఎమ్మెల్యేలపై 'అనర్హత' వేటు
- రాష్ట్రపతికి ఎన్నికల కమిషన్ సిఫారసు
- లాభదాయక పదవుల నిర్వహణే కారణం
- 'పార్లమెంటరీ సెక్రటరీ'లుగా నియామకం
- ఇది రాజ్యాంగ విరుద్ధమని ఈసీ నిర్ధారణ
- వేటు పడితే 20 స్థానాల్లో ఉప ఎన్నికలు!
- ఈసీ నిర్ణయంపై బీజేపీ, కాంగ్రెస్ హర్షం
- ఎన్నికల కమిషన్ దిగజారుడు: ఆప్



పాక్ దాడితో సరిహద్దు గ్రామంలో కమ్ముకున్న పొగ

సరిహద్దుల్లో కాల్పుల మోత

20

25 మంది పాక్ రేంజర్ల కాల్చివేత

- ప్రతీకార దాడులతో చెలరేగిన బీఎస్ఎఫ్
- ఇద్దరు జవాన్లను కోల్పోయిన భారత్
- సరిహద్దు గ్రామాల నుంచి ప్రజల ఖాళీ



5

ప్రదీప్ లైసెన్స్ మూడేళ్లు రద్దు

రూ. 2100 జరిమానా



5

95% నేతలు రాస్కెల్స్

- వారికి వేల కోట్లు ఎక్కడివి?
- నటుడు మోహన్‌బాబు ప్రశ్న

ఫిబ్రవరి 26 నుంచి టెన్త్ సమ్మేటివ్-2

2



దుర్యోధన, దుశ్శాసనుల ముందు నిలిపితే..



ప్రతి వ్యక్తి హృదయంలో సుడిగుండం ఉంటుంది. అది వ్యక్తమైనప్పుడు దాన్ని ఎదుర్కోలేక మనిషి సతమతమవుతారు. కొన్ని సందర్భాల్లో కుప్పకూలుతారు. అలాంటిదే అర్జునుడికి ఎదురైంది. మహాభారత సంగ్రామంలో యోధులందరినీ చూడాలనుకున్న పార్థుడి రథాన్ని శ్రీకృష్ణుడు భీష్మద్రోణుల ఎదుట నిలిపాడు. ఇది అత్యంత సున్నితమైన స్థానం. రథాన్ని దుర్యోధన దుశ్శాసనుల ముందు నిలిపి ఉంటే వాళ్లను చూసిన అర్జునుడిలో కోపం దావాగ్నిలా చెలరేగి ఉండేది. అదే, ఒకవేళ రథాన్ని పాండవుల ఎదుట నిలిపి ఉంటే తమకు జరిగిన అవమానాలు, కష్టాలను స్మరించుకుని బడబాగ్నిలా కదనరంగంలోకి ఉరికేవాడు. ఈ రెండు స్థానాలూ అర్జునుడిలో లోతుగా దాగున్న వ్యక్తిత్వాన్ని బయటపెట్టలేవు. భీష్మద్రోణులను చూసిన అర్జునుడిలో విషాదఛాయలు అలముకున్నాయి. ఏం చేయాలో తోచట్లేదు. చుట్టూ అంతా శూన్యంగా కనపడుతోంది. లోపల ఆలోచన సంఘర్షణ, తట్టుకోలేని భావోద్వేగం.. ఇలా అన్నీ ఒక్కసారిగా అర్జునుడిని చుట్టుముట్టాయి. అతిరథమహారథులను సైతం ఒంటిచేతితో ఎదిరించే మహాయోధుడు కుప్పకూలి పడ్డాడు. దీనికి కారణం బయట లేదు. తన అంతరంగంలో పుట్టిన మమకారపు జాడ్యమే దానికి కారణం. దానిని ఎదుర్కొనలేకే పార్థుడు తలవంచాడు. ఇలాంటి అనుభవం మన జీవితంలో కూడా ఏదో ఒక రోజు తలెత్తవచ్చు. అయితే, అర్జునుడికి ఆ సమయంలో చెంతనే పరమాత్ముడు ఉన్నాడు. మనకు తోడెవరు? అలా అండగా ఉండేందుకే పరమాత్మ మనకు భగవద్గీతను అనుగ్రహించాడు. ఆ గ్రంథం మనకు అత్యద్భుతమైన సందేశాన్ని, మార్గదర్శకత్వాన్ని అందిస్తూ అన్ని విధాలా రక్షణనిస్తుంది.

-స్వామి పరిపూర్ణానంద

Paramjyothi పరంజ్యోతి

ఫిబ్రవరి 26 నుంచి టెన్త్ సమ్మేటివ్-2

అమరావతి, జనవరి 19(ఆంధ్రజ్యోతి): పదో తరగతి విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్‌మెంట్-2 (ప్రీఫైనల్) పరీక్షలు ఫిబ్రవరి 26 నుంచి మార్చి 10 వరకు జరగనున్నాయి. పరీక్షల సంస్కరణల్లో భాగంగా చేపట్టిన నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) పద్ధతికి అనుగుణంగా ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎంవీ రాజ్యలక్ష్మి ఈ పరీక్షలకు సంబంధించిన టైమ్ టేబుల్‌ను జిల్లా విద్యాశాఖాధికారులకు పంపించారు.

పరీక్షల టైమ్‌టేబుల్ ఇలా ..

- ఫిబ్రవరి 26న ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-1. ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-1 (కాంపోజిట్ కోర్స్)
- ఫిబ్రవరి 27న ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-2. ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-2 (కాంపోజిట్ కోర్స్), ఒఎస్ఎస్‌సి మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1 (సంస్కృతం, అరబిక్, పర్షియన్)
- ఫిబ్రవరి 28న సెకండ్ లాంగ్వేజ్, మార్చి 1న ఇంగ్లీషు పేపర్-1, మార్చి 2న ఇంగ్లీషు పేపర్-2, మార్చి 3న మ్యాథ్స్ పేపర్-1, మార్చి 5న మ్యాథ్స్ పేపర్-2, మార్చి 6న జనరల్ సైన్స్ పేపర్-1, మార్చి 7న జనరల్ సైన్స్ పేపర్-2, మార్చి 8న సోషల్ స్టడీస్ పేపర్-1, మార్చి 9న సోషల్ స్టడీస్ పేపర్-2, మార్చి 10న ఒఎస్ఎస్‌సి మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2 (సంస్కృతం, అరబిక్, పర్షియన్).

జూన్ 1, 2న ఆర్ఐఎంసీ ప్రవేశ పరీక్ష

అమరావతి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజ్ (డెహ్రాడూన్)లో 8వ తరగతిలో ప్రవేశానికి జూన్ 1, 2 తేదీల్లో ప్రవేశ పరీక్ష జరుగుతుందని ఏపీపీఎస్సీ సెక్రటరీ వై.వి.ఎస్.టి. సాయి శుక్రవారం తెలిపారు. 2019 జనవరిలో ప్రారంభమయ్యే 8వ తరగతి అడ్మిషన్లు కోరుకునే బాలురు మార్చి 31లోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన పూర్తి నోటిఫికేషన్ ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందని తెలిపారు.

కొండను తొలిచి... దారిగా మలిచి!



సొరంగం వెలుపలి ప్రాంతం

వెలిగొండ అడవుల్లో కూ చుక్ చుక్.. 7.5 కి.మీ. పొడవైన సొరంగం

దక్షిణ భారతంలోనే అతిపెద్దది.. నెల్లూరు-కడప మధ్య నేరుగా రైలు

కొండ కోనల్లో, గుహల్లో రైలు ప్రయాణం మరుపురాని అనుభూతి. ఈ మధ్యే అతిపెద్ద రైల్వే టన్నెల్‌ను కశ్మీర్‌లో ప్రారంభించారు. అలాంటి సాంకేతిక అద్భుతం ఆంధ్రప్రదేశ్‌లోనూ సాకారం కాబోతుంది. దక్షిణ భారతంలోనే అతిపెద్ద రైలు సొరంగ మార్గం అందుబాటులోకి రానుంది. ఏదో ఒకటో రెండో కిలోమీటర్లు కాదు...! 7.560 కిలోమీటర్ల పొడవు. నెల్లూరు జిల్లా వెలుగొండలో రెండేళ్లక్రితం మొదలైన పనులు దాదాపుగా కొలిక్కి రావడం సంతోషకరమైన విషయం. పరిస్థితులు అనుకూలిస్తే మే నెలలోనే పనులు పూర్తయ్యే అవకాశం ఉంది.

ఎందుకీ సొరంగం?

నెల్లూరు జిల్లా వెంకటాచలం-ఓబులవారిపల్లి మధ్య రైలు మార్గం నిర్మించాలని 2005లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మార్గంపై సర్వే నిర్వహించగా వెలుగొండ అడవులు అడ్డంకిగా మారాయి. ఈ ప్రాంతాన్ని పరిశీలించిన నిపుణులు వెలుగొండ కొండలను తొలిచి సొరంగ మార్గం నిర్మిస్తే రాకపోకలు సాధ్యమేనని తేల్చారు. ఎప్పుడో బ్రిటీషు పాలకులు నిర్మించిన వెలుగొండ అడవుల ఘాట్ రోడ్డులోనే నేటికీ రాపూరు, రాజంపేట మధ్య రాకపోకలు సాగుతున్నాయి. సొరంగ మార్గం నిర్మించడమన్నది పెద్ద సాహసం. అయినప్పటికీ మనకున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సొరంగ మార్గాన్ని నిర్మించాలని రైల్వే శాఖ భావించింది. వెంకటాచలం-ఓబులవారిపల్లి మధ్య 113 కి.మీ. పొడవున రైలు మార్గానికి మొదట్లో రూ.839 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. 2012 నుంచి ఈ రైలు మార్గం పనులు కొనసాగుతూనే ఉన్నాయి. భూసేకరణ ఇతరత్రా అడ్డంకుల వల్ల నిర్మాణం కొంత ఆలస్యమైంది. 2015 మే నెలలో వెలుగొండ కొండల్లో సొరంగ మార్గం నిర్మాణం కోసం పనులు మొదలయ్యాయి. ఈ ఏడాది మేలోగా ఈ పనులు పూర్తి చేయాలని రైల్వే ఇంజనీర్లు గడువు పెట్టుకున్నారు. వారి అంచనాలకు తగ్గట్టుగానే సొరంగం పనులు చివరి దశకు చేరుకున్నాయి.

సొరంగం ఎలా ఉంటుంది?

వెంకటాచలం-ఓబులవారిపల్లె మార్గంలో 7.560 కి.మీ. సొరంగం ఉంటుంది. ఇది రెండుగా ఉంటుంది. మొదటిది 6.600 కి.మీ. ఆపై కొంత మైదాన ప్రాంతం వస్తుంది. వెంటనే 0.960 కి.మీ. పొడవున మరో సొరంగం ఉంటుంది. ఎత్తు 8 మీటర్లు, వెడల్పు 7 మీటర్లు చొప్పున ఆధునిక యంత్రాలతో పనులు సాగుతున్నాయి. తొలిచిన వెంటనే సిమెంటు పూత పనులు చేస్తున్నారు. వర్షాకాలంలో రాళ్లు జారిపడకుండా ఇనుప రౌండ్‌ను వేస్తున్నారు. రైల్వే లైను కోసం విద్యుత్ స్తంభాలు, ట్రాక్, సొరంగ మార్గంలో విద్యుత్ బల్బులు ఏర్పాటు చేస్తున్నారు. రైల్వే ట్రాక్ కింద ఇనుప షీట్లు వేస్తూ ఆధునిక యంత్రాలతో నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. మూడు షిఫ్ట్‌లలో ఈ కొండను తొలిచే పనులు జరుగుతున్నాయి. కొండను తొలిచే యంత్రం సుమారు రూ.4 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. మొదట కొండకు రంధ్రాలు చేసి ఆ తరువాత జిలిటిన్‌తో పేల్చుతున్నారు. ఆపై రాళ్లను తొలిగిస్తూ సొరంగం నిర్మిస్తున్నారు. ఇంకా 100 మీటర్ల పనులు చేపట్టాల్సి ఉంది.

-నెల్లూరు, ఆంధ్రజ్యోతి

ఎన్నో ఏళ్ల కల!

నెల్లూరు జిల్లా సరిహద్దులో ఉన్న కడప జిల్లాకి రైలు మార్గం లేదు. ఒకవేళ రైల్లోనే ప్రయాణించాలంటే చిత్తూరు జిల్లా రేణిగుంటకు వెళ్లి అక్కడి నుంచి కడప జిల్లాలో అడుగు పెట్టాలి. ఇది అదనపు ప్రయాణం కావడంతో దాదాపు వాహనాల ద్వారానే కడప జిల్లాకు రాకపోకలు సాగుతుంటాయి. ఇదే కాకుండా కృష్ణపట్నం పోర్టు ద్వారా ఎగుమతులు, దిగుమతులు సాగించాలంటే రైలు కనెక్టివిటి ఎంతో అవసరం. అందుకనే ఓబులవారిపల్లె-వెంకటాచలం రైల్వే లైనును తీసుకువచ్చారు. ఇది పూర్తయితే వాణిజ్య పరంగానే కాకుండా ప్రజలు ప్రయాణించేందుకు మార్గం సుగమం అవుతుంది.



సొరంగం లోపల పనులు జరుగుతున్న ప్రదేశం

భారత్ నెట్-2 అమలుపై కమిటీ

అమరావతి, జనవరి 19(ఆంధ్రజ్యోతి): భారత్ నెట్-2 అమలుపై రాష్ట్రస్థాయి కమిటీని వేస్తూ మౌలిక వసతుల శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీ చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సభ్యులుగా మౌలిక సదుపాయాలు, సీఆర్‌డీఏ ముఖ్య కార్యదర్శి, ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి, ఏపీఎస్ఎఫ్ఎల్ ఎండీ, బీఎస్ఎన్ఎల్ సీజీఎం, టెలికాం శాఖ పరిపాలనాధికారి ఉంటారు. రాష్ట్రంలో ఇప్పటికే ఫైబర్ నెట్ కార్యక్రమం భారత్ నెట్-1లో భాగంగా అమలవుతోంది. కాగా, రూ.851.23 కోట్లతో భారత్ నెట్-2కు కేంద్ర టెలికమ్యూనికేషన్ శాఖ ఆమోదం లభించింది.

30న ఇంధన శాఖపై సమీక్ష

అమరావతి, జనవరి 19(ఆంధ్రజ్యోతి): ఏపీ జెన్కో, ట్రాన్స్‌కో, డిస్కమ్‌ల చీఫ్ ఇంజనీర్ల స్థాయిలో ఈనెల 30న సమీక్షను నిర్వహించేందుకు ఇంధన శాఖ సన్నద్ధమైంది. ఇంధన రంగంలో రెండోతరం సంస్కరణలకు శ్రీకారం చుట్టేందుకు సిద్ధమవుతున్న తరుణంలో రెవెన్యూ వసూళ్లు, అంతర్గత యాజమాన్య విధానాలు తదితర అంశాలపై ఆ శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్ సమీక్షిస్తారు. ఈ సమీక్షలో ట్రాన్స్‌కో, జెన్కో సీఎండీ కె. విజయానంద్, ట్రాన్స్‌కో జేఎండీ దినేశ్ పరుచూరి తదితరులు పాల్గొంటారు.

అర్ధవేతన సెలవుకు నగదు: ఒంటేరు

అమరావతి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఎయిడెడ్ జూనియర్, డిగ్రీ కళాశాలలు, ఓరియంటల్ కళాశాలల్లో పనిచేస్తున్న టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందికి, పంచాయితీరాజ్, మున్సిపల్, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే నాన్ టీచింగ్ సిబ్బందికి అర్ధవేతన సెలవును నగదుగా మార్చుకునే అవకాశం ఉందని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక, రిజిస్టర్డ్ టీచర్ల సంఘాల వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులురెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కళాశాల విద్యా స్పెషల్ కమిషనర్ సుజాత శర్మ ఆదేశాలిచ్చారని పేర్కొన్నారు.

భర్తకు నిప్పంటించిన భార్య

వివాహేతర సంబంధంపై ప్రశ్నించడంతో దారుణం

గుంటూరు(సంగడిగుంట), జనవరి 19 (ఆంధ్రజ్యోతి): వివాహేతర సంబంధంపై ప్రశ్నించిన భర్తకు ఓ ఇల్లాలు నిప్పంటించింది. పోలీసుల కథనం మేరకు.. గుంటూరు జిల్లా వేమూరు కొత్తమాలపల్లికి చెందిన కట్టుపల్లి చంటి, శాంతి దంపతులకు ముగ్గురు పిల్లలు. వేమూరు ప్రభుత్వాస్పత్రిలో స్వీపరుగా పనిచేస్తున్న శాంతి.. ఓ వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. అతడితో సన్నిహితంగా ఉండగా గమనించిన చంటి ఆమెను కొట్టడంతో పాటు గ్రామంలో పంచాయితీ పెట్టించాడు. అదేరోజు రాత్రి డ్యూటీకి వెళ్లిన శాంతి.. రాత్రి ఒంటిగంటకు ఇంటికొచ్చింది. గదిలో నిద్రపోతున్న చంటిపై పెయింట్స్‌లో ఉపయోగించే టిన్నర్ పోసి నిప్పంటించింది. అతణ్ని కుటుంబ సభ్యులు గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. 55శాతం కాలిన గాయలైన చంటి పరిస్థితి విషమంగా ఉంది. బాధితుడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ట్రబుల్‌లో ట్రిపుల్ ఐటీలు

- అడుగడుగునా అధ్యాపకుల కొరత
- నియామకాల్లో రాజకీయప్రమేయం
- పడిపోతున్న ఉన్నత ప్రమాణాలు
- నిర్లక్ష్యం నీడలో 'ఇడుపులపాయ'
- అధ్యాపకుడి మృతితో వెలుగులోకి..
- రాజీనామాలతో పరాకాష్టకి రచ్చ
- మంత్రికి గోల్డ్ మెడలిస్టు ఫిర్యాదుతో

తిరిగి చర్చలోకి 'ట్రిపుల్' బాగోతాలు



వేంపల్లె, జనవరి 19: గ్రామీణ పేద విద్యార్థులకు, పదో తరగతి తరువాత ఉన్నత చదువులు అందించాలనేది ఆర్జీయూకేటీ ఆధ్వర్యంలో నడుస్తున్న ట్రిపుల్ ఐటీల లక్ష్యం. అయితే, ఈ క్యాంపస్‌లు హంగూ ఆర్భాటాల్లో తప్ప ఉన్నత పౌరులను తయారుచేసే విషయంలో మాత్రం నత్తకే నడకలు నేర్పుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అడుగడుగునా ఆధిపత్య పోరు, వేధిస్తున్న అధ్యాపకుల కొరత, పోస్టుల భర్తీలో రాజకీయ ఒత్తిళ్లు, గాడితప్పిన పాలన, ఆత్మహత్యల పరంపర, చొరవచూపని యూనివర్సిటీ యాజమాన్యం తీరు.. ప్రతిభావంతులకు నెలవు కావాల్సిన ఈ క్యాంపస్‌ల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. గురువారం 'నూజివీడు' ట్రిపుల్ ఐటీ స్నాతకోత్సవంలో ఓ గోల్డ్ మెడలిస్టు.. మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావుకి చేసిన ఫిర్యాదుతో మరోసారి ట్రిపుల్ ఐటీల బాగోతం చర్చనీయాంశమైంది.

అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కొరత ట్రిపుల్‌ఐటీలను పీడిస్తున్న సమస్యల్లో ప్రధానమైంది. ఆర్జీయూకేటీ నిబంధనల ప్రకారం 15 మంది విద్యార్థులకు ఒక అధ్యాపకుడు ఉండాలి. ఈ లెక్కన ఇడుపులపాయ క్యాంపస్‌లోని ఆరువేల మంది విద్యార్థులకు 400 మంది అధ్యాపకులు ఉండాలి. అలాగే, మరో 200 మందికి పైగా అధ్యాపకేతర సిబ్బంది అవసరం. కానీ ఇందులో 30శాతం అధ్యాపకులే ఈ క్యాంపస్‌లో ఉన్నారు. వీరిలో రెగ్యులర్ అధ్యాపకులు 25 మంది మాత్రమే. మిగిలిన 105 మంది.. కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న మెంటార్స్, లెక్చరర్లు, హెచ్చార్సీలు. అధ్యాపకుల్లో చాలామంది అటు బోధన, ఇటు బోధనేతర బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. దీనికితోడు, ఎంత కాలం చాకిరీ చేసినా, కాంట్రాక్టు సిబ్బందిగానే మిగిలిపోతున్నామన్న అసంతృప్తి ఎక్కువమందిలో గూడుకట్టుకొంది. ఇదంతా కలిసి ఈ క్యాంపస్‌లో విద్యా బోధనను అటకెక్కించింది.

పదవుల పంచాయితీ

కొందరు అధ్యాపకులకు, డైరెక్టర్‌కు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి చాలా క్యాంపస్‌ల్లో కనిపిస్తోంది. ఇది ఎంతదూరం పోయిందంటే, ఇడుపులపాయ డైరెక్టర్ గోడవర్తి భగవన్నారాయణ రాజీనామాకి సిద్ధమయ్యారు. "నాకు తెలియకుండానే నిర్ణయాలు జరిగిపోతున్నాయి. ఇక పనిచేయలేను. నా రాజీనామాను ఆమోదించా"లంటూ ఆయన చాన్సలర్, ప్రభుత్వానికి లేఖ రాశారు. ఈ వ్యవహారం నాటకీయ పరిణామాలకు దారితీసింది. ఆయన రాజీనామాను క్యాంపస్ వీసీ ఆమోదించగా, చాన్సలర్ మాత్రం ఆ నిర్ణయాన్ని తిరస్కరించారు. ఇంతలోనే.. క్యాంపస్ ఏవో అమరేంద్రకుమార్ సంద్ర రాజీనామా చేసి, మరో వివాదానికి తెరతీశారు. డైరెక్టర్ జరిపిన మంతనాలతో ఆయన తిరిగి విధుల్లో చేరిపోయారు. కొన్ని సందర్భాల్లో పాలనా అధికారులు బజారున పడుతున్నారు. గతంలో ఒకసారి అప్పటి డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఫైనాన్స్ అధికారి కేఎల్ఎన్‌రెడ్డి, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ లక్ష్మీనరసప్పలను ఇంటికి పంపించగా.. వారు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. ఇది ఇడుపులపాయకే పరిమితమయిన వ్యవహారం కాదు. ఇలాంటి ఆధిపత్య ధోరణులు ప్రతి ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లోనూ కనిపిస్తున్నాయి. ఇక.. పోస్టుల భర్తీలో రాజకీయ జోక్యం మరిన్ని విపరిణామాలకు తెరతీస్తోంది. అధ్యాపక పోస్టుల విషయంలో కొంత తక్కువగా ఉన్నా, అధ్యాపకేతర నియామకాల్లో మాత్రం ఈ ఒత్తిళ్లు అంతా ఇంతా కాదు.

రెగ్యులర్ చేయలేదని..

నాగరాజు.. ఇడుపులపాయలో కాంట్రాక్టు అధ్యాపకుడు. ఆర్జీయూకేటీ ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా పరీక్ష రాసి ఉత్త వ వారక్కలు పొందాడు. తన సర్వీసు రెగ్యులర్ అవుతుందని సంతోషించాడు. అయితే, తనకు రావాల్సిన రెగ్యులర్ పోస్టును వేరొకరికి ఇచ్చినట్టు తెలుసుకొని కుంగిపోయాడు. అధ్యాపకుల భర్తీలో ఆర్జీయూకేటీ యాజమాన్యం పైరవీలు చేసిందంటూ ఆధారాలతో సహా కోర్టును ఆశ్రయించాడు. దీనికి ఏమీ చెప్పుకోలేక, యూనివర్సిటీ అధికారులు కోర్టును గడువు కోరారు. దీనితో మరింత ఆందోళనకు గురైన నాగరాజు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయన ఆత్మహత్యతో క్యాంపస్‌లో అక్రమాల గుట్టు ఒక్కసారిగా రట్టయిపోయింది. అయితే, తూతూమంత్రం విచారణతో వీటిపై యాజమాన్యం సరిపెట్టింది. యాజమాన్యం పాలన తీరు అధ్యాపకులను బలిగొంటుండగా, బోధన జరగని, భరోసా ఇవ్వని పరిస్థితులు విద్యార్థులను ఆత్మహత్యల వైపు నెడుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

కోర్ కంపెనీల ఊసే లేదు

ట్రిపుల్‌ఐటీలో చేరిన విద్యార్థులు దాదాపు టెన్త్ టాపర్లే. కానీ ట్రిపుల్ ఐటీలో విద్యాబోధనకు వచ్చేసరికి చాలా మంది వెనకబడి పోతున్నారు. క్యాంపస్ వదిలే సమయానికి విద్యార్థుల్లో 90 శాతానికి పైగా మార్కులు సాధించినవారిని వేళ్ల మీద లెక్కపెట్టాల్సిందే! సాఫ్ట్‌వేర్ కంపెనీలు 90 శాతం మార్కులు పైనున్న వారినే ఇంటర్వ్యూలకు పిలుస్తాయి. దీంతో ట్రిపుల్ ఐటీ విద్యార్థుల్లో ఎక్కువమంది అవకాశాలను కోల్పోతున్నారు. ఇక.. కోర్ కంపెనీల్లో, పరిశ్రమల్లో ఉద్యోగాలు ఇస్తామని క్యాంపస్ సెలక్షన్లు నిర్వహించేవారు అరుదుగా కనిపిస్తున్నారు. కోర్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ట్రిపుల్‌ఐటీ ప్లేస్‌మెంట్ వ్యవస్థను బలోపేతం చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

అత్తపై అల్లుడి అత్యాచారం

ఇంటికి తీసుకెళ్తానని నమ్మించి అఘాయిత్యం

రాయపోల్/దౌల్తాబాద్ (సిద్దిపేట జిల్లా), జనవరి 19: అల్లుడంటే.. ఆ అత్తకు ఎనలేని అభిమానం. కొడుకుతో సమానంగా అతడికి తన మనసులో స్థానం ఇచ్చింది. అతడేమో అవన్నీ మరచి తల్లిలా చూసుకునే అత్తపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం గోవిందాపురంలో ఆలస్యంగా వెలుగు చూసింది. గ్రామస్తుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన ఓ మహిళకు ఏడాది క్రితం భర్త చనిపోయాడు. దీంతో కూలి పనులకు వెళుతూ కుమారుడికి ఆసరాగా ఉండేది. ఇందులో భాగంగానే గురువారం ఇదే మండలం శేర్‌బందారం కూలి పని చేసేందుకు వెళ్లింది. పని పూర్తి కాగానే.. కుమారుడికి ఫోన్ చేసి తనను ఇంటికి తీసుకుపోవాలని కోరింది. అయితే .. అదే గ్రామంలో అల్లుడు (కుమార్తె భర్త) ఉన్నాడని తెలుసుకుని అతడికి ఫోన్ చేసింది. తాను అల్లుడి వెంట ఇంటికి వెళుతున్నానని కుమారుడికి చెప్పి అతడి బైక్ ఎక్కింది. అప్పటికే అత్తపై కన్నేసిన అల్లుడి ఇదే అదునుగా భావించి మార్గమధ్యలో ఉన్న మహ్మద్‌షాపూర్ అటవీప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ ఆమెను లొంగదీసుకునేందుకు యత్నించాడు. ఆమె ప్రతిఘటించడంతో చావబాది అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఆమెను సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో ఇంటికి చేర్చాడు. అయితే జరిగిన విషయాన్ని కుమారులకు చెప్పిన ఆమె అదే రోజు రాత్రి దౌల్తాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

లోకం తీరు



మీరు నెంబర్‌వన్ అని కాదు, ప్రెసిడెంట్ పదవిలోకి వచ్చి ఏడాది పూర్తైందని ఏర్పాటు చేశాం..!

ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
అనంతపురం	14.2	31.0
హైదరాబాద్	14.3	31.4
గుంటూరు	14.8	31.0
విజయనగరం	15.0	29.0
చిత్తూరు	15.2	30.0
కడప	16.2	33.4
ఏలూరు	17.0	29.0
శ్రీకాకుళం	17.0	31.0
రాజమండ్రి	18.0	31.0
విజయవాడ	18.4	29.8
నెల్లూరు	20.0	31.0
ప్రకాశం	20.5	31.4

వణికిస్తున్న చలి!

- లంబసింగిలో 4 డిగ్రీల నమోదు
- పొగమంచు గుప్పిట్లో తెలుగు రాష్ట్రాలు

విశాఖపట్నం, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): చలి, పొగమంచు కొనసాగుతుండడంతో తెలుగు రాష్ట్రాలు వణికిపోతున్నాయి. సైబీరియా నుంచి వీస్తున్న పొడిగాలులతో ఉత్తరాదిలో పలు ప్రాంతాలు చలి గుప్పిటచిక్కాయి. రాత్రి ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోతున్నాయి. పొడిగాలులు మధ్యభారతం మీదుగా తెలుగు రాష్ట్రాల వరకూ వీస్తుండడంతో సంక్రాంతికి ముందు నాలుగైదు రోజులు తగ్గిన చలి మళ్లీ విజృంభించింది. తెలంగాణలో ఆదిలాబాద్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో చలిగాలుల తీవ్రత ఎక్కువగా ఉంది. రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి ఐదు డిగ్రీలు తక్కువగా నమోదయ్యాయి. శుక్రవారం ఆదిలాబాద్‌లో 5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. కోస్తా, రాయలసీమల్లో కూడా అనేక ప్రాంతాల్లో చలి ప్రభావం కొనసాగుతోంది. విశాఖ ఏజెన్సీలోని లంబసింగిలో 4, చింతపల్లిలో 4.5, రాయలసీమలోని ఆరోగ్యవరంలో 13 డిగ్రీలు నమోదైంది. మధ్య భారతంలో చలి ఉన్నంత కాలం తెలుగు రాష్ట్రాల్లోనూ తీవ్రత కొనసాగనుంది. కాగా.. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పొగమంచు మరింత ఎక్కువగా ఉంది. డిసెంబర్ నుంచి జనవరి వరకు వాతావరణంలో విలోమ పరిస్థితులు కొనసాగుతున్నందున పొగమంచు కురుస్తోందని వాతావరణ నిపుణుడు ఆర్.మురళీకృష్ణ తెలిపారు.

శ్రీవారి సర్వదర్శనానికి 16గంటలు

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దాదాపు 70వేల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. సర్వదర్శనానికి 16గంటలు, దివ్యదర్శనానికి సుమారు 3గంటల సమయం పడుతోంది. ఆదివారం సేవలకు సంబంధించి విజయాబ్యాంకులో శనివారం లాటరీ ద్వారా జారీచేసే సుప్రభాతం:50, కల్యాణోత్సవం:80, డోలోత్సవం:25 టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఆన్‌లైన్‌లో రూ.300 టిక్కెట్లు పొందడానికి www.ttdsevaonline.comలో సంప్రదించాలి.


- ఆంధ్రజ్యోతి, తిరుమల



బీజేపీని గద్దె దించడం కాంగ్రెస్ వల్ల కాదు

2024 వరకు బీజేపీని కాంగ్రెస్ గద్దె దించలేదు. అవినీతి మరక లేని మోదీని ఎదుర్కొనడం కూడా అసాధ్యమే. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీకి మంచి పేరే ఉంది. కానీ ఆ పార్టీ నేతలకు ప్రజల్లో ఆదరణ లేదు. బీజేపీని కాంగ్రెస్ మట్టి కరిపించలేకపోవడానికి ఇదీ కారణమే.

- దళిత నేత ప్రకాశ్ అంబేద్కర్



ఇది చిరుధాన్య వత్సరం

ఈ ఏడాది చిరుధాన్యాల సంవత్సరంగా జరపాలని కేంద్రం నిర్ణయించింది. చిరుధాన్యాలు, పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచాలనేదే లక్ష్యం.

- కేంద్ర మంత్రి సదానందగౌడ





జై వాసవీ.. జైజై వాసవీ..

ఘనంగా వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం

పెనుగొండ, జనవరి 19 : జై వాసవీ.. జైజై వాసవీ నామస్మరణతో పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మార్మోగింది. ఆమె జన్మస్థలమైన పెనుగొండలో వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం వేడుకగా జరిగింది. శ్రీనగరేశ్వర మహిషాసురమర్దని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో.. 102 హోమగుండాలతో నిర్వహించిన వాసవీ హోమంలో పలు రాష్ట్రాల భక్తులు పాల్గొన్నారు. వాసవీ మాల ధరించిన భక్తులు పెనుగొండ పుణ్యక్షేత్రానికి తరలి వచ్చి ఇరుముడులు అర్పించారు. తెల్లవారుజామున నగరేశ్వర స్వామికి అభిషేకాలు నిర్వహించారు. వాసవీమాతకు 102 కలశాలతో గ్రామోత్సవం నిర్వహించి శ్రీ నగరేశ్వర మహిషాసురమర్ధని ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా వాసవీ శాంతిధాంలో ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పీఎన్ గోవిందరాజులు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

బోయలను ఎస్టీల్లో చేర్చొద్దు

నంగార భేరి సేవాలాల్ సేన డిమాండ్

న్యూఢిల్లీ, జనవరి19 (ఆంధ్రజ్యోతి): బోయలను ఎస్టీ జాబితాలో చేర్చొద్దని డిమాండ్ చేస్తూ నంగార భేరి సేవాలాల్ సేన ఢిల్లీ రెండో రోజూ నిరసన చేపట్టింది. ఏపీ ప్రభుత్వం ఆమోదించిన ఆ బిల్లును కేంద్రం తిరస్కరించాలనే ప్రధాన డిమాండ్‌తో గిరిజనులు సంప్రదాయ దుస్తుల్లో శుక్రవారం ధర్నా నిర్వహించారు. పార్లమెంట్ రోడ్డులో జరిగిన నిరసన కార్యక్రమంలో సేన ఏపీ అధ్యక్షుడు రామవత్ కృష్ణానాయక్ మాట్లాడుతూ ఎస్టీలకు ఇచ్చిన హామీలు నేటికీ నెరవేర్చకుండా ఇలాంటి పనులకు పాల్పడటం సిగ్గుచేటని, కాదని ముందుకెళితే ఉద్యమిస్తామని హెచ్చరించారు.

24న వీసీలతో గవర్నర్ భేటీ

విశాఖపట్నం, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో ఈ నెల 24న ఆంధ్ర విశ్వవిద్యాలయంలో గవర్నర్ నరసింహన్ భేటీ కానున్నారు. కులపతి హోదాలో తొలిసారిగా ఆయన ఉపకులపతులతో సమావేశం నిర్వహించబోతున్నారు. మూడు నెలలకొకసారి ఉపకులపతుల సమావేశాన్ని మంత్రి గంటా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈసారి ఉపకులపతులతో భేటీ కావాలని గవర్నర్ నిర్ణయించారు. సమావేశానికి ప్రతి ఉపకులపతి పూర్తి నివేదికతో రావాలని, పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వాలని రాజ్‌భవన్ వర్గాలు సూచించాయి.

సీఎంగారూ.. అన్యాయం చేయకండి

ముద్రగడ లేఖ

కిర్లంపూడి, జనవరి 19: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం మరోసారి లేఖ రాశారు. "అసెంబ్లీలో కాపు రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొంది రెండు నెలలు కావస్తోంది. రాష్ట్రంలోని 14 యూనివర్సిటీల్లో రమారమి 700 అసిస్టెంట్ ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవాలని నోటిఫికేషన్ ఇచ్చినట్టు తెలిసింది. త్వరలోనే డీఎస్సీతోపాటు పోలీసుశాఖలో వేలాది ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నట్టు చెబుతున్నారు. ఈ సమయంలో కాపు జాతి పిల్లలు బీసీ(ఎఫ్) ద్వారా ఉద్యోగానికి దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉందో లేదో తెలియక కంగారుపడుతున్నారు. మా జాతి పిల్లలకు బంగారంలాంటి భవిష్యత్తు ఉండేలా ఆశీర్వదించండి. అన్యాయం చేయకండి" అని ఆ లేఖలో పేర్కొన్నారు. సీఎంకు రాసిన లేఖ ప్రతిని తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడిలోని తన నివాసంలో శుక్రవారం ఆయన మీడియాకు విడుదల చేశారు.

కొండపై స్వచ్ఛత అద్భుతం

నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు రాజీవ్‌కుమార్



తిరుమల, జనవరి 19(ఆంధ్రజ్యోతి): తిరుమల కొండపై వాతావరణం, పరిశుభ్రత అద్భుతంగా ఉందని నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు రాజీవ్‌కుమార్ అన్నారు. శుక్రవారం వేకువజామున శ్రీవారి అభిషేక సేవలో ఆయన పాల్గొన్నారు. అనంతరం రంగనాయకుల మండపానికి చేరుకోగా వేదపండితులు ఆయనకు ఆశీర్వచనం పలికారు. టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ లడ్డూ ప్రసాదం అందజేసి, చిత్రపటం, క్యాలెండర్, డైరీలను బహూకరించారు. ఆలయం వెలుపల రాజీవ్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. తిరుమలలో ఏర్పాట్లు చాలా బాగున్నాయన్నారు.

నిధుల్లేక నిలిచిన పనులు

రూ.5989 కోట్ల లోటు... దమ్మిడీ విదల్చని కేంద్రం

వాటా నిధులూ రాక ఆగిన ప్రాజెక్టులు

ఇక ప్యాచ్‌వర్కులకే ఆర్అండ్‌బీ పరిమితం!



అమరావతి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): రోడ్లు భవనాలశాఖ లెక్క తప్పింది. ఒక్క పనీ పూర్తిచేయలేని దుస్థితిలో పడింది. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావల్సిన నిధులు రాకపోవడమే ఇందుకు కారణం. 2017-18లో ఇప్పటిదాకా ఆర్అండ్‌బీ శాఖను రూ.5989.77 కోట్ల లోటు వెంటాడుతోంది. గతంలో ఎన్నడూ కేంద్రం నుంచి ఇంతటి నిర్లక్ష్యాన్ని ఎదుర్కోలేదని అధికారులు విస్తుపోతున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2017-18)లో కొత్తగా రూపొందించిన రహదారి నిర్మాణ ప్రాజెక్టులను చేపట్టేందుకు ప్రణాళిక, ప్రణాళికేతర, ఇతర స్కీముల కింద కేంద్రం ఇచ్చే సాయాన్ని లెక్కగట్టి రూ.3630 కోట్లు బడ్జెట్‌లో ప్రతిపాదించారు. అయితే, అంతకుముందు ఆర్థిక సంవత్సరాల్లో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులతోపాటు వివిధ ప్రాంతాల్లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీలు, రాష్ట్ర అవసరాల కోసం కొత్త ప్రతిపాదనల అమలు కోసం ఈ ఏడాది 9,620 కోట్లు కావాలని అంచనా వేశారు. సీఆర్ఎఫ్, ఇతర పద్దుల కింద కేంద్రం కోటాలో రూ.7162 కోట్లు ప్రతిపాదించి రాష్ట్రం తన వాటాగా 183.68 కోట్లు (2.56 శాతం) విడుదల చేసింది. కేంద్రం నిధులేమీ ఇవ్వకపోవడంతో కీలకమైన 18 ప్రాజెక్టులు కాగితాలకే పరిమితమయ్యాయి. ఇక, ప్రణాళిక నిధుల కింద ఇప్పటికే అమలులో ఉన్న, ప్రతిపాదిత 32 ప్రాజెక్టులకు రూ.4294 కోట్లు అంచనా వేశారు. 965 కోట్లతో కొన్ని పనులు చేశారు. ప్రతిపాదిత ప్రాజెక్టులు పూర్తిచేయడానికి ఇంకా సుమారు రూ.3329 కోట్లు కావాలి. ఈ మొత్తంలో కేంద్రం నుంచే సింహభాగం రావాల్సి ఉంది. నిధుల కొరతతో 1700 కిలోమీటర్ల పరిధిలో జిల్లా ప్రధాన రహదారుల నిర్మాణం, మరమ్మతులు చేపట్టాలన్న ప్రతిపాదనలకు బ్రేకులు పడ్డాయి. ఈ రహదారులను చేపట్టాలంటే ఇప్పటికిప్పుడు కనీసం రూ.1098 కోట్లు అవసరమని ఆర్అండ్‌బీ తేల్చింది. రాష్ట్రంలో కోర్ నెట్‌వర్క్ రోడ్లే కీలకం. దీనిలో జిల్లా, రాష్ట్రస్థాయి రహదారులు, నగరాలకు చెందినవి చేర్చారు. వీటికోసం రాష్ట్రం తన సొంత నిధులు రూ.210 కోట్లు ఖర్చు పెట్టింది. మొదలు పెట్టిన పనులను పూర్తిచేయడానికి ఇంకా రూ.1194 కోట్లు కావాలి. ఏపీడీఆర్ఎఫ్ చేపట్టిన ప్రాజెక్టులకు రూ.165 కోట్లు తక్షణావసరమని తేల్చారు. ఇవి కూడా కేంద్రం నుంచి రావల్సినవే. ఈ ఏడాది రూ.284 కోట్లతో గ్రామీణ రహదారుల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. రాష్ట్రం తన వాటా నిధులను ఇప్పటికే ఖర్చు చేసింది. కేంద్రం నుంచి రావల్సిన నిధులు రాకపోవడంతో పనులు చాలావరకు నిలిచిపోయాయి. రూ.130 కోట్లు ఖర్చుపెడితే గ్రామీణ రహదారుల నిర్మాణం పూర్తవుతుందని అధికారులు తాజాగా లెక్కతేల్చారు. కీలక ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని ఆర్అండ్‌బీ ఇప్పటికే పలుమార్లు కేంద్రానికి లేఖలు రాసింది. ఇదిగో...అదిగో అంటున్నారే తప్ప నిధులు ఇవ్వడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఎల్ఈపీఎల్ మిడ్‌వ్యాలీసిటీ ఫ్లాట్స్ ప్రారంభం



ఫ్లాట్లను ప్రారంభిస్తున్న ఎల్ఈపీఎల్ చైర్మన్ లింగమనేని భాస్కరరావు

విజయవాడ: విజయవాడ-గుంటూరు జాతీయ రహదారిపై లింగమనేని ల్యాండ్ మార్క్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఐర్లాండ్‌కు చెందిన లోటస్ డెవలపర్స్ సంయుక్తంగా చేపట్టిన మిడ్‌వ్యాలీసిటీ 27 అంతస్థుల నిర్మాణాన్ని పూర్తి చేసినట్టు కంపెనీ సీఈవో మంజిత్ సింగ్ ఓ ప్రకటనలో తెలిపారు. 4,414 చదరపు అడుగుల 4 బెడ్ రూమ్ మోడల్ ఫ్లాట్‌ను ఎల్ఈపీఎల్ చైర్మన్ లింగమనేని భాస్కరరావు, 1,942 చదరపు అడుగుల 3 బెడ్ రూమ్ మోడల్ ఫ్లాట్‌ను ఐర్లాండ్‌కు చెందిన లోటస్ డెవలపర్స్ డైరెక్టర్ జాన్ రియోర్డన్ శుక్రవారం ప్రారంభించినట్టు పేర్కొన్నారు. విజయవాడకు సమీపంలో జాతీయ రహదారిపై భారీ గృహ నిర్మాణాన్ని చేపట్టిన సంస్థ తమేదనని మిడ్‌వ్యాలీ సిటీ మార్కెటింగ్ హెడ్ అశ్విన్ శుక్లా తెలిపారు. కాగా, ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎల్ఈపీఎల్ ఎండీ లింగమనేని రాజశేఖర్, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

పారిశ్రామిక వృద్ధికి ఆలోచనే కీలకం

మహిళా పారిశ్రామికవేత్తల సదస్సులో కర్ణాటక సీఎస్ రత్నప్రభ



రత్నప్రభకు జ్ఞాపిక అందిస్తున్న రాజకుమారి, ఎలీప్ అధ్యక్షురాలు కె.రమాదేవి

విశాఖపట్నం, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): దేశంలో పారిశ్రామిక వృద్ధికి వినూత్న ఆలోచనలే కీలకమని కర్ణాటక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రత్నప్రభ అన్నారు. విశాఖ నోవా టెల్‌లో మూడు రోజులుగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా పారిశ్రామికవేత్తల సదస్సు ముగింపు కార్యక్రమానికి శుక్రవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు ఒక వేదికను ఏర్పాటు చేసుకుని, తమ ఉత్పత్తులతో బయ్యర్ అండ్ సెల్లర్ మీట్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. దీనివల్ల ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ పెరగడంతోపాటు, వ్యాపార ఆలోచనలను పంచుకునేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు.

విద్యారంగ పరిరక్షణకు పోరాటం

ఎస్టీయూ మహాసభల్లో ఎమ్మెల్సీ కత్తినరసింహారెడ్డి



ఎస్టీయూ 70 వసంతాల ఉద్యమోత్సవంలో నేతల సంఘీభావం

తిరుపతి (విద్య), జనవరి 19: ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణలో రాజీలేని పోరాటం కొనసాగిస్తామని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి ప్రకటించారు. ప్రభుత్వ విద్యావ్యవస్థలో సంస్కరణల కోసం పాలకులపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. తిరుపతిలో మూడు రోజులపాటు జరిగే రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ ఏపీ) 70 వసంతాల ఉద్యమోత్సవ మహాసభలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సమావేశంలో కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 48 శాతం పాఠశాలల విద్య, 80 శాతం కళాశాల విద్య ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉండటం ఆందోళన కలిగించే విషయమని చెప్పారు.

రాజకీయ వ్యవస్థపై నమ్మకం పోయింది

న్యాయవ్యవస్థపైనా అదే పరిస్థితి : నారాయణ

'రాజకీయ వ్యవస్థపై ఇప్పటికే ప్రజల్లో నమ్మకం పోయింది. చివరికి అత్యున్నత న్యాయవ్యవస్థపైనా నమ్మకం పోయే పరిస్థితి నెలకొంది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదం' అని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఆందోళన వ్యక్తంచేశారు. తిరుపతిలో శుక్రవారం ప్రారంభమైన ఎస్టీయూ 70 వసంతాల ఉద్యమోత్సవంలో ఆయన మాట్లాడారు. సుప్రీం కోర్టులో నడుస్తున్న వివాదం గురించి ఏమని చెప్పుకోవాలని ప్రశ్నించారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదాపై పార్లమెంటు నిర్ణయాన్ని నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు ఎలా వ్యతిరేకిస్తారని నారాయణ ప్రశ్నించారు. సమాజానికి దశ, దిశ నిర్దేశించే విద్యావ్యవస్థను పాలకులు భ్రష్టుపట్టిస్తున్నారని విమర్శించారు. విద్యావ్యవస్థ వ్యాపారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎదురు దెబ్బ

ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎమ్మెల్యేలు ఇరవైమందిపై ఎన్నికల కమిషన్ అనర్హత వేటు వెయ్యడం కేజ్రీవాల్ ప్రభుత్వానికి ఎదురు దెబ్బ. రాజ్యాంగ విరుద్ధంగా లాభదాయక పదవులు చేపట్టిన వీరంతా ఎమ్మెల్యేలుగా అనర్హులని తేల్చిచెబుతూ ఎన్నికల సంఘం రాష్ట్రపతికి నివేదిక పంపింది. జోడు పదవులు అనుభవిస్తున్న వీరిని అనర్హులుగా ప్రకటించాలా? అంటూ ఈసీని గతంలో ప్రశ్నించిన రాష్ట్రపతి ఇకపై చేయబోయే నిర్ణయంపై ఢిల్లీ రాజకీయం ఆధారపడి వుంది. కేజ్రీవాల్ ప్రభుత్వం కుప్పకూలబోతున్నదా, మధ్యంతర ఎన్నికలు వస్తాయా, వాతావరణం ఎవరికి అనుకూలంగా ఉన్నది ఇత్యాది అంశాలపై ఇప్పుడు విస్తృతంగా చర్చ జరుగుతున్నది. ఎన్నికల కమిషన్ సిఫార్సులను రాష్ట్రపతి ఆమోదించే అవకాశం బాగా ఉన్నందున ఢిల్లీ అసెంబ్లీలో 67మంది ఎమ్మెల్యేలున్న ఆప్ బలం 47సభ్యులకు పడిపోవచ్చు. అయినప్పటికీ, ప్రభుత్వం మనుగడకు అవసరమైనదానికంటే పదిసీట్లు ఎక్కువే ఉన్నాయి కనుక ఆప్‌కు తక్షణ ప్రమాదమేమీ లేకపోవచ్చు. లాభదాయక పదవుల వ్యవహారం కేజ్రీవాల్ పరువుతీసిన మాట మాత్రం వాస్తవం.

కేజ్రీవాల్‌కు పదవిలో కొనసాగే నైతిక అర్హత లేదనీ, తక్షణం గద్దెదిగాలని బీజేపీ అంటున్నది. రాష్ట్రాల ఎన్నికల్లో ఎదురుదెబ్బలు తిన్న తరువాత కేజ్రీవాల్ బీజేపీ మీద నోరుచేసుకోవడం బాగా తగ్గించేశారు. ఆయన కయ్యానికి కాలుదువ్వడం మానేసినందునే ఢిల్లీ ఉప ఎన్నికలో ఓ స్థానాన్ని నెగ్గుకు రాగలిగారని కొందరు అప్పట్లో జోకులేశారు కూడా. ఇప్పుడు ఎన్నికల సంఘం నిర్ణయం రెండు పార్టీల మధ్యా తిరిగి నిప్పు రాజేసింది. ఎన్నికల సంఘం ప్రధానాధికారి జ్యోతి పదవీ విరమణకు రెండు రోజుల ముందే ఈ నిర్ణయం వెలువడటం వెనుక అధికారపార్టీ ఒత్తిడి పనిచేసిందని ఆప్ విరుచుకుపడుతున్నది. రాష్ట్రపతి ఎప్పుడో అభిప్రాయాన్ని అడిగితే, ఈ హడావుడి సమాధానంలో ఆంతర్యమేమిటని ఆప్ ప్రశ్నిస్తున్నది. ఎన్నికల సంఘం ఎన్నడూ లేనంతగా పతనమైందని అంటున్నది. ఇటువంటి విమర్శలు ఎప్పుడూ ఉండేవే కానీ, రాష్ట్రపతి కూడా ఎన్నికల సంఘం అభిప్రాయానికే ఓటేస్తారని భావిస్తున్న నేపథ్యంలో, 20 ఎమ్మెల్యేస్థానాలకు మళ్ళీ ఎన్నికలు తప్పవన్నది నిజం. ఎన్నికలు జరిగితే ఆప్ గతంలో మాదిరిగా అధికస్థానాలు గెలుచుకోలేగే ఊపులో లేదన్నదీ నిజం. స్థానిక ఎన్నికల్లో మాదిరిగానే, ఈ గందరగోళ స్థితిలోనూ బీజేపీ ఎంతో కొంత లబ్ధిపొందే అవకాశాలు బాగా ఉన్నాయి. ఈ 20మంది కాక, అవినీతి కేసులు ఎదుర్కొంటున్న మరో పదిమంది ఆప్ ఎమ్మెల్యేలమీద కూడా అనర్హత వేటుపడుతుందని బీజేపీ ఆశగా ఎదురుచూస్తున్నది. అది సమీప కాలంలో జరిగే అవకాశాలు లేకున్నా, జరిగినపక్షంలో మాత్రం ఆప్‌కు కనీస మెజారిటీపైన ఒక్క ఎమ్మెల్యే మాత్రమే మిగులుతారు. ఈ ప్రమాదకరమైన పరిస్థితి అధిగమించాలంటే, 20 స్థానాలకు జరిగే మధ్యంతర ఎన్నికల్లో ఆప్‌కు మంచి సంఖ్య వచ్చి తీరవలసిన అవసరం ఉన్నది. కానీ, ఎన్నికల సంఘం నిర్ణయం వెంటనే హడావుడిగా జరిపిన సర్వే ఒకటి ఆప్‌కు 8స్థానాలకు మించి రావని అంటున్నది. మరో రెండు వస్తాయనుకున్నా సగం సీట్లు ఆప్ కోల్పోయినట్టే. ఈ సర్వే ప్రకారం అత్యంత కీలక వ్యక్తులను, ప్రాంతాలను కూడా ఆప్ కోల్పోవలసి వస్తున్నది. బీజేపీ ఆప్‌నుంచి 8 స్థానాలు తన్నుకుపోవచ్చునని సర్వే చెబుతున్నది.

2015లో అద్భుతమైన మెజారిటీతో గెలిచి మంచి దూకుడుమీద ఉన్న కేజ్రీవాల్ ఈ వివాదాస్పదమైన లాభదాయక పదవుల విషయంలో మొండితనంగా వ్యవహరించినందువల్లనే సంక్షోభాన్ని చవిచూస్తున్నారు. అసెంబ్లీలో 70 సీట్లున్నందున ఢిల్లీలో ఏడుగురు మంత్రులు మాత్రమే ఉండాలి. వీరికి మంత్రిపదవులు ఇచ్చిన తరువాత, పదవుల కోసం కుమ్ములాటలు ఆరంభం కావడంతో, 21మందిని మంత్రులస్థాయి హోదాతో పార్లమెంటరీ కార్యదర్శులుగా కేజ్రీవాల్ నియమించారు. 1997లో కేంద్రం తెచ్చిన చట్టం ప్రకారం ఆర్థిక ప్రయోజనాలున్న రెండు పదవుల్లో ఒకరు కొనసాగకూడదు కనుక ఈ నియామకాలపై వివాదం రేగింది. జీతభత్యాలు పెంచనప్పుడు ఇవి జోడుపదవులు ఎందుకవుతాయని కేజ్రీ వాదించారు. జీతం వినా కార్లు, భవనాలు, కార్యాలయాలు ఇత్యాది సకల సౌకర్యాలూ వారికి కట్టబెడుతున్నప్పుడూ, కీలకమైన స్థానంలో ఉంటూ నిర్ణయాలను ప్రభావితం చేయగలుగుతున్నప్పుడూ అది లాభదాయకమైన పదవే అవుతుందని విపక్షాలు వాదించాయి. ఈ నిర్ణయంపై న్యాయస్థానాలు కూడా తన పక్షాన ఉండవని అనుకున్న కేజ్రీవాల్, ఎందుకైనా మంచిదని 1997 చట్టంనుంచి ఈ 21మంది కార్యదర్శులకు మినహాయింపు ఇస్తూ అసెంబ్లీలో సవరణ బిల్లు పెట్టి, తన బలంతో నెగ్గించుకొని రాష్ట్రపతిని ఆమోదించమన్నారు. రాష్ట్రపతి ఆ బిల్లును తిరస్కరించారు. ఇంతలో ప్రశాంత్ పటేల్ అనే ఓ యువన్యాయవాది వీరిని అనర్హులుగా ప్రకటించమని రాష్ట్రపతిని అభ్యర్థించడం, ఇదే వాదనతో కాంగ్రెస్ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించడం తెలిసిందే. తమకున్న అన్ని అదనపు సౌకర్యాలను వదులుకున్నాం కనుక తమపై వేటు వేయవద్దని ఎమ్మెల్యేలంతా ఎన్నికల సంఘాన్ని అభ్యర్థించినా ఈసీ కాదుపొమ్మన్నది. లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదం లేనందున ఈ నియామకపు ఉత్తర్వులు చెల్లవంటూ ఢిల్లీ హైకోర్టు గతంలోనే ప్రకటించింది. ఇప్పుడు మధ్యంతర ఉత్తర్వులు ఇమ్మని కోరినప్పుడు కూడా ఆప్‌కు కోర్టులో ఎదురుదెబ్బ తప్ప ఊరట దక్కలేదు. 'లాభదాయక పదవి' అన్న మాటకు ఎవరికి తోచిన రీతిలో వారు నిర్వచనం చెప్పుకొనే అవకాశం అధికంగా ఉన్నందునే ఈ సమస్య తలెత్తిందన్న వాదన కూడా లేకపోలేదు. ఏమైనప్పటికీ, బీజేపీ మీదా, తనను రాచిరంపాన పెడుతున్న గవర్నర్‌మీద అక్కసు తీర్చుకోవడం కంటే, ఇది తన పీకకు చుట్టుకొనే వ్యవహారంగా మారుతుందని కేజ్రీవాల్ ముందుగానే గుర్తించి ఉంటే ఈ పరిస్థితి ఉత్పన్నమయ్యేది కాదు.

పద్యానికి అంటిన 'మీగడ'

ఎప్పుడూ అందరూ అనుకుంటున్నట్టుగానే, 'పద్యం' తెలుగువాడి ఆస్తి. ఈ పద్యానికి సుమారు వెయ్యేళ్ళ వైభవం ఉంది. ఆ పద్యాన్ని ఇప్పటికీ రాస్తున్న వాళ్ళూ, అనేక విధాలుగా గానం చేస్తున్న, చదువుతున్న వాళ్ళూ ఉన్నారు. రాస్తూ గానం చేస్తున్న వాళ్ళు కూడా ఉన్నారు. పద్యాన్ని హృద్యంగా ఆలపిస్తూ తనదైన బాణీలో సంగీత సాహిత్యాలకు సమప్రాధాన్యత కల్పిస్తూ ముందు వరుసలో ఉన్నవారు డాక్టర్ మీగడ రామలింగ స్వామి.

1960–70లలో శ్రీకాకుళం జిల్లా రాజాంలో పదవ తరగతి చదువుతూ చదువును పక్కనబెట్టి పద్యానికి పట్టంగట్టారు మీగడ. తండ్రి శివశ్రీ మీగడ దాలయ్య లింగం వద్దే మొదట సంగీత, పద్య శిక్షణ పొందారు. నాలుగైదేళ్ళ పద్య నాటకాల్లో అన్ని వేషాలు వేస్తూ పెద్ద నటులందరితో చాలా నాటకాలు ప్రదర్శించారు. జనా వీర భద్రాచారితో ఎన్నో నాటకాలు ప్రదర్శించారు. బ్రహ్మశ్రీ ముట్నూరు అనంత శర్మ వద్ద సంస్కృతాభ్యాసం మొదలుపెట్టి కావ్య నాటకాలు చదువుకొని విజయనగరం మహారాజా సంస్కృత కళాశాలలో సంస్కృతాంధ్రాలు నాలుగేళ్ళు (భాషాప్రవీణ) చదువుకొని, ఆంధ్ర విశ్వకళా పరిషత్‌లో ఎం.ఎ తెలుగు, ఎంఫిల్ చేశారు. తిరుపతి వేంకట కవులపై పరిశోధన చేసి పద్య నాటకాల్లోనే డాక్టరేట్ పొందారు. 1985లో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలలో ఆంధ్రోపన్యాసకునిగా చేరి, ఆముదాలవలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పదవీ విరమణ చేశారు. పద్యం నేర్చుకున్న నాటి నుండీ దాన్ని ఎవరికో ఒకరికి నేర్పడం మీగడకు వ్యసనం. తెలుగు సంస్కృతాల్లో పట్టు కలిగి ఉండటం, సంగీతం దానికి తోడవ్వడం, గాత్రం వీటికి సహకరించి మధురంగా ఉండడం రామలింగస్వామికి వరాలు.



> పద్యానికి మీగడ అంటిందో, మీగడకు పద్యం అంటిందో? మనకు మాత్రం, మీగడ పద్యం చదువుతూ ఉంటే మాధుర్యం చెవులకు, మనసుకూ అంటి చవులూరిస్తుంది. ఇది నిజం!

డాక్టర్ మీగడ నటునిగా, దర్శకునిగా, సంగీత దర్శకునిగా, పద్య నాటకకర్తగా, ఉత్తమ అధ్యాపకునిగా, శత సంగీత నవావధానిగా, హార్మోనిస్ట్‌గా... ఇలా అన్నిటిలోనూ తనదంటూ ప్రతిభ కనబరిచారు. అనేక పురస్కారాలు పొందారు. అందుకే సినారె "కళాభిరుచి పరంగా నాటకాంకిత జీవనుడు ఎన్నుకున్న పాత్రలో ఇమిడిపోయే రూపతారళ్యం అటు పద్యాలను ఇటు సంభాషణలను పాడడంలో, పలకడంలో రాణకెక్కిన గళ గాంభీర్యం రామలింగ స్వామికి అలవడిన అత్యంత విశిష్ట లక్షణాలు. నటుడిగానే కాదు, ఆయా నాటకాల రచయితగా కూడా అతడు రసిక జన ప్రశంసా పాత్రుడయ్యాడు" అంటూ "రామలింగ స్వామి నాటకాలను నేను చదివాను. రంగస్థలం మీద తనివి తీరా చూశాను. వచనం రాసినా, పద్యం దూసినా, అభినయం చూపినా, రాణకెక్కిన కళాకారుడుగా ప్రశంసలందుకున్నాడు," అన్నారు.

మీగడ ఏ పుస్తకం రచించి జనంలోకి పంపినా అది, కవిలోని హృదయ సంపూర్ణత్వాన్ని ఆ పరిధి మేరకూ ఆవిష్కరిస్తుంది. రాబోయే తరాలకు మార్గదర్శకం అవుతుంది. డాక్టర్ మీగడ అనేక పురాణ కావ్యాల్లోని కథలను ఈనాటి సమాజానికి ఎలా సరిపడతాయో నిరూపించే పద్య నాటకాలు రాశారు. ఇంకా సాంఘిక నాటికలు, నాటకాలు కూడా తెలుగు భాషా, సంస్కృతికి సంబంధించినవిరాశారు. విమర్శలూ రాశారు. ఈ మధ్యనే కేవలం తెలుగు భాషపైనే 'ఆదివారం తెలుగు (భాషా) వారం' అని 109వ రాశారు. ఇవి కాక మహాకవుల పద్యాలు సీడీలు (పాల్కురికి, ధూర్జటి, వేమన, సమతీ ఇలా..) కూడా గానం చేశారు.

ఈ మధ్యే సింగపూర్ 5వ ప్రపంచ తెలుగు మహాసభల్లో వీరి 'సంగీత నవావధానం' నేనే ఏర్పాటు చేశాను. ఇతర దేశాల నుంచీ వచ్చారు. ఓ గంట సమయంలో మంత్రముగ్ధుల్ని చేశారు. డాక్టర్ మీగడ 2006లో ఈ వినూత్న ప్రక్రియకు రూపకల్పన చేశారు. తెలుగు భాష, సంస్కృతి, సాహిత్యంతో పెనవేసుకొని, సంగీతంతో గానం చేస్తూ అటు సామాన్యులని ఇటు దీమాన్యులనూ ఆనందపరచే గొప్ప ప్రక్రియ ఈ సంగీత నవావధానం. 2006 నుండి 2016 వరకు 100 సంగీత నవావధానాలను పూర్తి చేశారు. చెన్నై రాజ్ భవన్‌లో నాటి గవర్నర్ కె. రోశయ్య కూడా ఈ సంగీత నవావధానం ఏర్పాటు చేశారు. ఇంకా, ఆంధ్ర, తెలంగాణ, ఒరిస్సా రాష్ట్రాలలోనే కాకుండా, అమెరికాలో కూడా నవావధానం చేసి తెలుగు ప్రజల అభిమానాన్ని పొందారు. వందవ అవధానం వందమంది ప్రాశ్నికులతో విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇప్పటికి 177 పూర్తయ్యాయి. దేశ విదేశాలలో అనేక ప్రతికలు ప్రశంసించాయి. పుస్తక రూపంగా ముస్తాబయింది. డాక్టర్ కె. రోశయ్య ఆవిష్కరించారు. నేనూ విశిష్ట అతిథిగా ఉన్నాను.

డాక్టర్ మీగడ నంది పోటీల్లో ఉంటే చాలు 'నందులు నడుచుకుంటూ రావాల్సిందే'. ఒకటా? రెండా? ప్రతిష్టాత్మకమైన నంది పురస్కారాలు 26. ఇవన్నీ ఆయన రచనలకే వచ్చినవి. అలాగే ఆయన మద్రాస్ తెలుగు అకాడమీ, తెలుగు విశ్వ విద్యాలయం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ ప్రభుత్వం నుండి రెండు, ఇప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి రెండు పురస్కారాలతో పాటు గురజాడ పురస్కారం కూడా అందుకున్నారు. ఇవన్నీ మీగడ కళాజ్యోత్స్నకు చలువ పందిళ్ళు. మీగడ నట రజతోత్సవం సందర్భంగా 1995లో స్వర్ణ కిరీటాన్ని అలంకరించారు. ఏలూరులో స్వర్ణ పుష్పాభిషేకం చేశారు. బొబ్బిలి రాజావారు స్వర్ణమకర కుండలాలు పెట్టారు. విశాఖలో 2006లో స్వర్ణకంకణం నా చేత్తో వేశాను. డాక్టర్ మీగడపై రెండు ఎంఫిల్స్, 3 డాక్టరేట్స్ వచ్చాయి.

పద్యాన్నే ఉపాసించారు డాక్టర్ మీగడ. పద్యమే తన ప్రపంచం అనుకున్నారు. తన చుట్టూ ఉన్న వారికి పద్యాన్నే పంచుతున్నారు. ఏ సభలో మీగడ ఉన్నా పద్యం వినబడాల్సిందే. లేకపోతే సభ ఊరుకోదు. అడిగి మరీ పద్యాలాపన వింటారు. పద్యం వల్లే ఈ వైభవం అంటూ మీగడ 'పద్యమ్ము చదివిన భాగ్యమబ్బుటచేత గగన గమనమును గలిగె గాన, పద్యగానమే నిజము నా ప్రాణమౌను' అంటారు. ఒక్క మాట నిజం. మరి, పద్యానికి మీగడ అంటిందో, మీగడకు పద్యం అంటిందో? మనకు మాత్రం, మీగడ పద్యం చదువుతూ ఉంటే మాధుర్యం చెవులకు, మనసుకూ అంటి చవులూరిస్తుంది. ఇది నిజం!

■ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

(మీగడ రామలింగ స్వామికి లోక నాయక్ ఫౌండేషన్ సాహిత్య పురస్కారాన్ని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు విశాఖలో నేడు అందజేస్తారు)

జ్యోతిష్యం పేరుతో మోసం

జ్యోతిష్యంపేరుతో మోసగాళ్లు మంత్రులను సైతం వదిలిపెట్టడం లేదు. ఇక సామాన్యు లోక లెక్కా?! సాక్షాత్తు కేబినెట్ మంత్రి అచ్చం నాయుడుని బురిడీకొట్టించారు. ఇప్పటికైనా వీరిపై చర్యలు తీసుకోవాలి. జ్యోతిష్యం ఒక అబద్ధం. 1975లోనే వివిధ రంగాలకు చెందిన 192 మంది శాస్త్రజ్ఞులు జ్యోతిష్యం అబద్ధమని, అది శాస్త్రంగా రుజువు కాలేదని ప్రకటించారు. వారిలో 17మంది నోబెల్ బహుమతి గ్రహీతలున్నారు. జ్యోతిష్యం, వాస్తు, రంగురాళ్ళు, సంఖ్యాశాస్త్రం, రుద్రాక్షలు, అష్టలక్ష్మియంత్రాల పేరు చెప్పి రకరకాలుగా మోసం చేసేవారిని అరెస్టుచేసి తగుచర్యలు తీసుకోవాలి. దేశవ్యాప్తంగా మూఢనమ్మకాల నిరోధక చట్టం తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం 2016 డిసెంబరు 23న సలహాలు కోరింది. ఈ రకమైన మోసాలను ఆ చట్టంలోచేర్చి ప్రజలను మోసకారుల నుంచి కాపాడాలి. జ్యోతిష్యుడి చేతిలో మోసపోయి 80 లక్షలు పోగొట్టుకున్న అచ్చం నాయుడు అసలు ఏమి జరిగిందో ప్రజలకు చెప్పాలి.

– నార్నెవెంకటసుబ్బయ్య
అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘం

ఆగని పుకార్లు

పదిరూపాయిల నాణెం చెల్లదన్న పుకారెలా పుట్టిందోగానీ, అప్పటినుంచి జనం కష్టాలు అన్నీ ఇన్నీ కావు. వ్యాపారస్తులు తీసుకోవడం లేదు. ఇళ్ళల్లో దాచుకున్న నాణేలు ఒక్కసారిగా బయటకు తేవడంతో బ్యాంకులు కూడా నిరాకరిస్తున్నాయి. రద్దయిన పాత నోట్లతో ఇప్పటికే కిక్కిరిసిన బ్యాంకులు పెద్ద సంఖ్యలో వచ్చిపడుతున్న నాణేలు నిల్వచేయలేమంటూ చేతులెత్తేశాయి. ఆర్.బి.ఐ ఎన్ని పత్రికా ప్రకటనలు ఇచ్చినా, పది నాణేలు చెల్లుతాయని బ్యాంకు ప్రాంగణాల్లో బోర్డులు పెట్టినా పరిస్థితి మారలేదు. ప్రధానమంత్రి స్వయంగా ప్రకటిస్తే గానీ ఈ పరిస్థితి చక్కబడదేమో!

– టి.పావెల్
విజయవాడ.

దేవీ ప్రసాద్ శత జయంతి సభ

దేవీ ప్రసాద్ చటోపాధ్యాయ శత జయంతి సందర్భంగా విజయవాడ చల్లపల్లి బంగ్లా సెంటర్‌లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌హాల్‌లో జనవరి 21న (ఆదివారం) సభ జరుగుతుంది. ఉదయం 10 గంటలకు కొత్తపల్లి రవిబాబు అధ్యక్షతన 'భారతీయ తాత్విక చింతన– సజీవ నిర్జీవ అంశాలు' అనే అంశంపై టి. రవిచంద్, 'లోకాయత–భౌతికవాదం'పై తెలకపల్లి రవి ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు బుడ్డిగ జమిందార్ అధ్యక్షతన 'భారతీయ నాస్తికత–సింహావలోకనం'పై కె.ఎస్.చలం, 'భారతీయ వైజ్ఞానీకరణ పునర్నిర్మాణం'పై ఎన్. అంజయ్య ప్రసంగిస్తారు.

– సంగమం
లౌకిక ప్రజాతంత్ర వాదుల ఐక్య వేదిక

విరాట్ పర్వం

■ రామచంద్ర గుహ



గతానుగతం

'బాల్యంలో నేను అమితంగా ఆరాధించిన జి.ఆర్.విశ్వనాథ్‌కు నా సార్వకాలిక ఇండియా ఎలెవెన్‌లో ఇక స్థానం లేదు' – 2016 మార్చిలో ఆస్ట్రేలియాపై ఆడుతూ విరాట్ కోహ్లీ ఆట (మరీ ముఖ్యంగా అత్యంత అందమైన స్క్వేర్ డ్రైవ్స్) ను వీక్షించిన తక్షణమే ట్విటర్‌లో నా ప్రతిస్పందన అది. టి–20 వరల్డ్‌కప్ క్వార్టర్ ఫైనల్‌లో భారత్ విజయానికి విరాట్ బ్యాటింగ్ విశేషంగా తోడ్పడిందని మరి చెప్పనవసరం లేదు. ఆ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ విరాట్ క్రికెటింగ్ గొప్పదనాన్ని ధ్రువీకరించింది.


2012లో బెంగళూరులో విరాట్ ఆడిన ఒక టెస్ట్ మ్యాచ్‌ను నేను ప్రత్యక్షంగా వీక్షించాను. ఆ మ్యాచ్‌లో అతను ప్రదర్శించిన నైపుణ్యానికి అప్రతిభుడినయ్యాను. న్యూజీలాండ్ క్రికెటర్ల ధాటిని సచిన్ టెండూల్కర్ దీటుగా ఎదుర్కోలేకపోయేవాడు. ఒక సగటు క్రికెటర్‌గా కన్పించేవాడు. విరాట్ విషయం సచిన్‌కు పూర్తిగా భిన్నమైనది. న్యూజీలాండ్ టీమ్‌తో ఆడుతున్నప్పుడు కూడా ఆటను పూర్తిగా తన కమాండ్‌లో ఉంచుకోవడం విరాట్‌కు చేతనయింది. అలాగే భారత్ జట్టు కెప్టెన్‌గా ఆడెలైడ్‌లో ఆడిన మొదటి మ్యాచ్‌లో విరాట్ పరుగులు మిరుమిట్లు గొలిపాయి. విరాట్ చేసిన రన్స్‌తోనే భారత్ ఆ మ్యాచ్‌ను గెలుచుకున్నది. తదాది విరాట్ ప్రతిభా పాటవాల పట్ల నాలో అభిమానం, శ్రద్ధాసక్తులు అంతకంతకూ పెరుగుతోనే ఉన్నాయి. టి–20 మ్యాచ్‌లో ఆ రెండు నిర్ణయాత్మక బౌండరీలను కొట్టడంలో విరాట్ చూపిన ప్రతిభతో, కొంతమంది క్రికెటర్లతో చిన్ననాట నెలకొన్న నా భావోద్వేగ అనుబంధం తొలగిపోయింది. ఇప్పుడు నా ఊహానుభూతిలోని ఆదర్శ భారత్ ఎలెవన్‌లో సెహ్వాగ్, గవాస్కర్‌లు బ్యాటింగ్ ప్రారంభిస్తారు. ఆ తరువాత ద్రావిడ్, టెండూల్కర్‌లు రంగంలోకి దిగుతారు. నంబర్ 5గా కోహ్లీ మాత్రమే ఆడతాడు.

ఇదంతా రెండేళ్ళ క్రితం నాటి మాట. ఆ తరువాత విరాట్ అనితరసాధ్యమైన ఎన్నో విజయాలు సాధించాడు. అన్ని ఫార్మాట్‌లలోను, సకల పరిస్థితులలోను విరాట్ ఇప్పటికే భారతదేశపు అత్యంత గొప్ప బ్యాట్స్‌మన్ అని కీర్తించడానికి అర్హత సముపార్జించుకున్నాడని నేను పరిపూర్ణంగా విశ్వసిస్తున్నాను.

విరాట్‌ను నేను ఒకే ఒక్కసారి కలుసుకున్నాను. మా సమావేశం మరోసారి జరగకపోవచ్చు. అయితే అతనితో నేను ఆ ఒక్క పర్యాయం జరిపిన సంభాషణ ఆధారంగాను, ఇతరత్రా అతన్ని నేను చూసిన దాన్ని బట్టి ఒక విషయాన్ని చెప్పగలను: గతకాలపు, వర్తమాన గొప్ప భారతీయ క్రీడాకారులలో కెల్లా విరాట్ అత్యంత ఆకర్షణీయమైన వ్యక్తి. క్రికెట్‌లోనే కాక ఇతర విషయాల్లో కూడా విరాట్ చాలా తెలివైనవాడు. ఆత్మవిశ్వాసం నిండుగా ఉన్న యువకుడు. గవాస్కర్, ద్రావిడ్‌లు తమ భావాలు, అభిప్రాయాలను విరాట్ వలే సూటిగా, స్పష్టంగా వ్యక్తం చేయగలరు. అయితే విరాట్‌కు ఉన్న సమ్మోహన శక్తి వారిరువురికీ లేదు. కపిల్ దేవ్, ధోనీలు విరాట్‌తో సమానంగా దృఢమైన వ్యక్తిత్వం గల వారే. అయితే విరాట్‌కు ఉన్న భాషా పాటవం, భావ వ్యక్తీకరణ నైపుణ్యం వారిరువురికీ లేవు.

బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ)లో నేను సభ్యుడుగా ఉన్న నాలుగునెలల కాలంలో విరాట్ సామర్థ్యాలు, పలుకుబడి ఎలాంటివో స్వయంగా చూశాను. భారత ప్రభుత్వ మంత్రులు నరేంద్ర మోదీని ఆరాధిస్తున్న దానికంటే కూడా అధికంగా బీసీసీఐ అధికారులు విరాట్‌ను ఆరాధిస్తారు. టీమ్ ఇండియా కెప్టెన్ పరిధిలోని వ్యవహారాలలో కూడా విరాట్ మాటను బీసీసీఐ అధికారులు పూర్తిగా శిరసావహిస్తారు. టీమ్ ఇండియా భావి పర్యటనల కార్యక్రమం గురించి చర్చించినప్పుడు విరాట్ అనుమతిని ముందుగా తీసుకొమ్మని బీసీసీఐ న్యాయసలహాదారు సూచించాడు. నేషనల్ క్రికెట్ అకాడమీ నిర్వహణ విషయం చర్చకు వచ్చినప్పుడు ఆ అకాడమీని ఎలా నడపాలనే విషయమై విరాట్‌దే తొలి, తుది మాట కావాలని బీసీసీఐ సీఈఓ సూచించారు.

భారతదేశంలో ఏ రంగంలోనైనా (రాజకీయాలు లేదా వాణిజ్యం, విద్యా లేదా క్రీడలు) ఒక వ్యక్తిలో సమున్నత గుణ శీలాలకు ప్రశంసనీయమైన విజయాలు తోడయినప్పుడు సంబంధిత సంస్థలో ఆ వ్యక్తి ప్రాబల్యం పెరిగిపోవడం కద్దు. వాస్తవమేమిటంటే క్రికెట్ క్షేత్రంలోనే గాక, దానికి వెలుపల కూడా విరాట్ చాలా ప్రభావశీల వ్యక్తి. క్రికెటింగ్ గొప్పదనం, మానసిక చురుకుదనం, వ్యక్తిగత ఆకర్షణ కలగలసిన విరాట్ లాంటి మరొకరు భారతీయ క్రికెట్ చరిత్రలో ఎవ్వరూ కన్పించరు. ఒక్క అనీల్ కుంబ్లేను మాత్రమే విరాట్‌తో కొంతవరకు పోల్చవచ్చు.



> రెండు సంవత్సరాల క్రితం విరాట్ కోహ్లీ నా ఆదర్శ సార్వకాలిక భారత్ ఎలెవెన్‌లో ఒక సుస్థిర స్థానాన్ని సాధించుకున్నాడు. తన క్రికెట్ వృత్తి జీవితాన్ని నా ఆదర్శ సార్వకాలిక ఇండియా ఎలెవన్ కెప్టెన్‌గా ముగించాలన్నదే ఈ సాటి లేని మేటి క్రికెట్ యోధుని విషయంలో నా ఆశ, అభిలాష, ఆకాంక్ష.

ఒక క్రికెటర్ గాను, ఒక మనిషి గాను కుంబ్లే మాత్రమే విరాట్ స్థాయి వ్యక్తి. కనుకనే కాబోలు వారు ఘర్షించుకున్నారు. ఆ ఘర్షణ వల్లే కోచ్ బాధ్యతల నుంచి కుంబ్లే నిష్క్రమించడం జరిగింది. అయితే అతని స్థానంలో, టీమ్ ఇండియా కెప్టెన్‌కు క్రికెటింగ్ ప్రతిభలోగానీ, గుణశీలాల్లో గానీ సమానుడు కాని వ్యక్తిని కోచ్‌గా ఎందుకు నియమించారు? బీసీసీఐ న్యాయసలహాదారు, బోర్డ్ సీఈఓ, సుప్రీం కోర్టు నియమించిన బోర్డ్ అధికారుల కమిటీ ఛైర్మన్ తమ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను విరాట్‌కు వదులు కోవడం వల్లేనని చెప్పక తప్పదు. టీమ్ కోచ్‌గా టామ్ మూడీ కంటే రవిశాస్త్రినే సెలక్షన్ కమిటీ ఎంపిక చేసింది. వినోద్ రాయ్, సచిన్ టెండూల్కర్, సౌరవ్ గంగూలీ, వివిఎస్ లక్ష్మణ్‌లు టీమ్ ఇండియా కెప్టెన్ మాటకు ఎదురుచెప్పలేక పోవడం వల్లే ఇలా జరిగిందని చెప్పి తీరాలి.

కోచ్‌గా రవిశాస్త్రి ఎంపిక ఎంత అవివేక నిర్ణయమో, భారత జట్టు స్వదేశంలో, అదీ ఒక బలహీన జట్టుపై ఆడినప్పుడు తెలిసిరాలేదు. అయితే ఇప్పుడు ఇంకెంత మాత్రం దానిని కప్పిపుచ్చలేని పరిస్థితి. వాణిజ్యం కంటే క్రికెట్‌కు బీసీసీఐ అధిక ప్రాధాన్యమిచ్చి ఉన్నట్టయితే ఒక్క ప్రాక్టీస్ మ్యాచ్ కూడా ఆడకుండా దక్షిణాఫ్రికాలో టెస్ట్ మ్యాచ్‌లు ఆడడానికి వెళ్ళివుండేవాళ్ళం కాము. సెలక్టర్లు విజ్ఞులు, ధైర్యవంతులు అయివుంటే భారత్‌కు ఇటీవలి అప్రతిష్ఠలు వచ్చివుండేవి కావు.

భారత్ జట్టు కెప్టెన్ అద్భుతంగా ఆడిన తరువాత కూడా ఈ వ్యాసాన్ని ఇప్పుడు ఎందుకు రాశారని విరాట్ వీరాభిమానులు ఫిర్యాదు చేసే అవకాశమున్నది. అయితే ఇటువంటి వ్యాసానికి ఇదే సరైన సమయమని నేను విశ్వసిస్తున్నాను. వ్యక్తిగత గొప్పదనం సంస్థాగత దురహంకారం లేదా నిర్లక్ష్యంగా పరిణమించడాన్ని మనం ఎటువంటి పరిస్థితుల్లోను అనుమతించకూడదనే సత్యాన్ని మనకు మనమే గుర్తుచేసుకొనేందుకే నేనీ వ్యాసాన్ని రాస్తున్నాను.

క్రికెట్ విశ్వానికి భారత్ కేంద్రమని బీసీసీఐ ఘోషిస్తోంది. అయితే ఆర్థిక లాభాల పరంగా మాత్రమే ఇది నిజం. ఆట విషయంలో ఇది నిశ్చితంగా నిజం కాదు. ఫుట్ బాల్ ఉన్మాదులైన బ్రెజీలియన్ల కంటే క్రికెట్ అభిమానులు అయిన భారతీయులు పది రెట్లు అధికంగా ఉన్నారు. బీసీసీఐకి నగదు నిల్వలు అపారంగా ఉన్నాయి. భారత క్రికెట్‌ను చాలాకాలంగా పీడిస్తున్న అవినీతి, ఆశ్రిత పక్షపాతానికి తోడు ఇటీవల మరో రుగ్మత కూడా ఆవహించింది. అదే సూపర్ స్టార్ సిండ్రోమ్. విరాట్ గొప్ప క్రికెటర్, గొప్ప టీమ్ నాయకుడు. అయితే సంస్థాగత నిరోధ సమతౌల్యాలు కొరవడితే అతని జట్టు, భారతీయ క్రికెట్ అభిమానులు ఆశిస్తున్న గొప్ప విజయాలను సాధించలేదు. 1970ల్లో వెస్టిండీస్, ఇంగ్లాండ్‌లో భారత్ తన మొదటి టెస్ట్ సిరీస్ ను గెలిచినప్పుడు సెలక్టర్ల కమిటీ ఛైర్మన్‌గా విజయ్ మర్చంట్ ఉన్నారు. ఆ తరువాత భారత్ జట్టు స్వదేశంలోను, విదేశాలలోను అద్భుత విజయాలు సాధిస్తున్నప్పుడు జి.ఆర్.విశ్వనాథ్, దిలీప్ వెంగ్‌సర్కార్ లాంటి వారు సెలక్టర్లకు సారథ్యం వహిస్తుండే వారు. ఈ సెలక్టర్లు తాము టెస్ట్ మ్యాచ్‌లు ఆడుతున్న కాలంలో గణనీయమైన, స్ఫూర్తిదాయక విజయాలను సాధించిన వారేనన్నది మనం గుర్తుంచుకోవల్సిన విషయం. మరి ప్రస్తుత సెలక్టర్లు ఎవరూ చెప్పుకోదగ్గ క్రీడాకారులు కారు. ఒకటికిమించి టెస్ట్ మ్యాచ్‌లు ఆడినవారేమీకాదు. కోచ్ రవిశాస్త్రి చాలా టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన క్రీడాకారుడే. అయితే అతను గొప్ప క్రికెటర్ కాదు. జట్టు కెప్టెన్ మాటను శిరసావహించేవాడనేది స్పష్టం. భారతీయ క్రికెట్‌లో వర్తమాన సెలెక్టర్లు, కోచింగ్ సిబ్బంది, అధికారులు అందరూ విరాట్ ముందు మరుగుజ్జులే. ఎటువంటి ప్రాధాన్యత లేనివారే. ఈ పరిస్థితి మారి తీరాలి. గత కాలపు సెలెక్టర్ల వలే ప్రస్తుత సెలెక్టర్లు కూడా నిజమైన, సార్థక క్రీడా విజాయాలు సాధించిన క్రికెటర్లు అయివుండాలి. కోచ్‌కు, అవసరమైనప్పుడు విరాట్ మాటను తిరస్కరించగల వివేకం, ధైర్యం ఉండి తీరాలి (కెప్టెన్ మాటకు విరుద్ధంగా కుల్దీప్ యాదవ్‌కు కుంబ్లే ప్రాధాన్యమివ్వడం వల్లే ఒక టెస్ట్ సిరీస్‌లో మనకు విజయం దక్కిందన్న వాస్తవాన్ని విస్మరించకూడదు). విదేశాలలో మన జట్టుకు విజయావకాశాలు గరిష్ఠంగా ఉండేలా పర్యటనల తేదీలను నిర్ణయించేందుకు బీసీసీఐ అధికారులు శ్రద్ధ చూపాలి. అంతేగానీ తమ అహాలను సంతృప్తిపరచుకోవడానికో లేదా వాణిజ్యలబ్ధికో ప్రాధాన్యమిచ్చే ధోరణికి స్వస్తి చెప్పాలి. దక్షిణాఫ్రికాలోను, అలాగే ఆస్ట్రేలియాలోను టెస్ట్‌లు, టెస్ట్ సిరీస్‌లను భారత్ స్థిరంగా గెలిచినప్పుడు మాత్రమే క్రికెట్ విశ్వానికి మనమే కేంద్రమని భావించడం యుక్తంగా ఉంటుంది. అటువంటి విజయాలను సాధించగల జట్టు మనకు ఉన్నది. ఆ జట్టుకు యోగ్యమైన నాయకుడు ఉన్నాడు. అయితే కెప్టెన్ అధికారం, అహంకారం అతని వ్యక్తిగత విజయాలకు ఎంత ముఖ్యమైనవైనప్పటికీ ఆ విజయాన్ని సంస్థాగత గొప్పదనంగా మార్చాలంటే అతన్ని నియంత్రించాలి. సంయమితంగా వ్యవహరించేలా చూడాలి. విరాట్ కోహ్లీ ఇంకా 29 ఏళ్ళ యువకుడే. దక్షిణాఫ్రికాలో ఆడే భారత్ జట్టుకు అతనే తప్పక నాయకత్వం వహిస్తాడు. ఆస్ట్రేలియాలో కూడా అతను ఒకటి కంటే ఎక్కువ సార్లు ఆడేందుకు అవకాశమున్నది. రెండు సంవత్సరాల క్రితం విరాట్ నా ఆదర్శ సార్వకాలిక భారత్ ఎలెవెన్‌లో ఒక సుస్థిర స్థానాన్ని సాధించుకున్నాడు. అతను తన క్రికెట్ వృత్తి జీవితాన్ని నా ఆదర్శ సార్వకాలిక ఇండియా ఎలెవన్ కెప్టెన్‌గా ముగించాలన్నదే ఈ సాటి లేని మేటి క్రికెట్ యోధుని విషయంలో నా ఆశ, అభిలాష, ఆకాంక్ష.

(వ్యాసకర్త చరిత్రకారుడు)

జుడిషియరీ ఆన్ ట్రయల్

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వ్యవహార శైలిని గర్హిస్తూ నలుగురు సీనియర్ న్యాయమూర్తులు మీడియా సాక్షిగా బహిరంగంగా ప్రజల ముందుకు రావడం దేశంలో మొట్టమొదటిసారిగా జరిగింది. న్యాయమూర్తులకు మధ్య కోర్టు పాలనా వ్యవహారాలకు సంబంధించిన విషయాలు ఇప్పటి వరకూ గోప్యంగా ఉండేవి. కానీ ప్రస్తుతం న్యాయమూర్తులు ప్రత్యేకించి ప్రధాన న్యాయమూర్తిపైన ఆరోపణలు గుప్పించారు. అటార్నీ జనరల్ వేణుగోపాల్ సమస్య తొందరగానే ముగిసిపోతుందని, ఇది 'టీకప్పులో తుఫాన్ లాంటి'దనీ వ్యాఖ్యానించారు. కానీ, జస్టిస్ చలమేశ్వర్ ఇది కేవలం కోర్టుకు–న్యాయమూర్తులకు సంబంధించిన విషయం మాత్రమే కాదు, 'దేశంలో ప్రజాస్వామ్యానికే ప్రమాదం' అన్నారు.

సీనియర్ న్యాయమూర్తులు ప్రధానంగా నాలుగు అంశాలను లేవనెత్తారు. 1) కేసుల విచారణకు సంబంధించిన రోస్టర్ విధానాన్ని పాటించడం లేదు. 2) ప్రత్యేక బెంచిలను ఏర్పాటుచేయడంలోను, జడ్జీల సంఖ్యను నిర్ణయించడంలోనూ సంప్రదాయాలను పాటించడం లేదు. 3) న్యాయ ప్రక్రియలో, న్యాయ వ్యవస్థలో సమైక్యత లేదు. 4) జడ్జీల నియామకంలో పారదర్శకత లేదు. ఈ లోపాలను చక్కదిద్దకపోతే అంతిమంగా ప్రజలు ఉన్నత న్యాయస్థానంపై విశ్వాసాన్ని కోల్పోతారని, అది ప్రజాస్వామిక వ్యవస్థకు ప్రమాదకరమనీ నలుగురు జడ్జీలు భావించారు. బహిరంగంగా ప్రజల ముందుకొచ్చారు. ఇది ఆహ్వానించదగ్గ విషయం.

రాజ్యాంగం ప్రకారం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సీనియర్‌నే దేశాధ్యక్షుడు నియమిస్తారు. ఆయన అందరిలో ప్రథముడే కానీ అధికుడు కాదు. కానీ, ప్రధాన న్యాయమూర్తికి రాజ్యాంగం కొన్ని విశేష అధికారాలను ఇచ్చింది. సుప్రీంకోర్టు పాలనా వ్యవహారాలు ఆయన ఆధ్వర్యంలోనే జరుగుతాయి. వివిధ కేసులకు సంబంధించి వాటి ప్రాధాన్యతను బట్టి బెంచీలను ఏర్పాటుచేసి, వాటిల్లో జడ్జీల సంఖ్యను ఆయనే నిర్ణయిస్తారు. ఈ నిర్ణయాలు చేయడంలో విచక్షణాధికారాన్ని కల్గి ఉంటారు. అయితే వీటికి సంబంధించిన నిర్ణయాలు చేయడంలో బ్రిటీష్ సంప్రదాయాలతో పాటు, మన దేశంలో కాలక్రమంలో కొన్ని విధి విధానాలు ఆచరణలో ఉన్నాయి. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి కేసులను విచారించడంలో, బెంచీలను నియమించడంలో, జడ్జీలను నిర్ణయించడంలో చాలావరకు పక్షపాతంగా వ్యవహరిస్తారని తెలుస్తోంది. తనకు అనుకూలమైన జడ్జీలను, అంటే ప్రభుత్వానికి అనుకూలమైన జడ్జీలను నియమించడం ద్వారా సీనియర్ జడ్జీలను పక్కన పెట్టి కోర్టు సంప్రదాయాలను పాటించడం లేదన్న అభిప్రాయం ఉంది. సొహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్ కేసు బొంబాయి హైకోర్టులో విచారణ జరుగుతుండగా, దానిని సుప్రీంకోర్టుకు బదిలీ చేసి తనకు అనుకూలమైన జడ్జీలతో బెంచిని ఏర్పాటు చేయడాన్ని బొంబాయి హైకోర్టు బార్ అసోసియేషన్, సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాదులు తప్పుపడుతున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఐపీఎస్ అధికారులతో సహా ప్రస్తుత బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా కూడా ఉన్నారు. ఈ కేసును విచారిస్తున్న సీబీఐ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి లోయా మరణంపై అనుమానాలున్నాయని, ఆయన మరణం వెనుక అమిత్ షా హస్తముందనే ఆరోపణలూ ఉన్నాయి. ఆ తరువాత వచ్చిన సీబీఐ కోర్టు న్యాయమూర్తి సాక్ష్యాధారాలు లేవంటూ నిందితులను నిర్దోషులుగా విడుదల చేశారు. ఈ తీర్పుపై సొహ్రాబుద్దీన్ సోదరుడు హైకోర్టులో అప్పీలు చేశారు. హైకోర్టులో విచారణ నడుస్తుండగా ఈ కేసును సుప్రీం కోర్టుకు బదిలీ చేయడంలో ప్రధాన న్యాయమూర్తి చొరవతీసుకున్నాడని సీనియర్ నాయమూర్తులు ఆరోపిస్తున్నారు.

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి పాలనా వ్యవహారాలలో విచక్షణాధికారం ఉంది. కానీ ఈ విచక్షణాధికారాన్ని తన ఇష్ట ప్రకారం, స్వప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. మేనకా గాంధీ కేసులో సుప్రీం కోర్టు విచక్షణాధికారం గురించి వ్యాఖ్యానిస్తూ 'విచక్షణాధికారం, ఇష్టానుసార అధికారం సమానత్వానికి వ్యతిరేకం' అని చెప్పింది. చట్టం, విధివిధానాలు కూడా నిష్పాక్షికంగా, సహేతుకంగా, న్యాయబద్ధంగా ఉండాలని పేర్కొంది. మరి, ఈ ప్రమాణం సుప్రీంకోర్టు న్యామూర్తులకు, ప్రధాన న్యాయమూర్తికీ వర్తించదా? న్యాయవ్యవస్థ, న్యాయమూర్తులూ సమాచార హక్కు చట్టం నుంచి మినహాయింపు కోరడం ఎంతవరకు సమంజసం? ఉన్నత న్యాయస్థానాలు పాలనావ్యవహారాల్లో సహజ న్యాయసూత్రాలు పాటించకుండా వ్యవహరిస్తే అంతిమంగా న్యాయం బలైపోతుంది.

> న్యాయమూర్తుల నియామకం వర్గ–కుల ప్రయోజనాలకు అతీతంగా జరగాలి. ప్రభుత్వ ఒత్తిళ్ళకు, రాజకీయ ప్రలోభాలకూ దూరంగా ఉండాలి. రాజ్యాంగ విలువలకు, ప్రజల హక్కులకు నిబద్ధులైన వారినే ఉన్నత న్యాయ స్థానాలకు ఎంపిక చేయాలి. ఈ వ్యవస్థాగత మార్పులు చేపట్టినప్పుడే ఉన్నత న్యాయస్థానం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని నివారించడం సాధ్యమవుతుంది.

జడ్జీల నియామకాల్లో పారదర్శకత లేదని ఎన్నైనా ఉదాహరణలు చెప్పొచ్చు. 'కొలీజియం విధానం'లో హైకోర్టు, సుప్రీం కోర్టు న్యాయమూర్తులను నియమించడం కూడా సమర్థనీయం కాదు. ఎందుకంటే ఎవరు కూడా తన సొంత విషయంలో తానే జడ్జిగా వ్యవహరించకూడదు. అది సహజ న్యాయ సూత్రాలకు వ్యతిరేకం. జడ్జీల నియామకాల్లో రాజకీయ ప్రాబల్యం, ఆశ్రిత పక్షపాతం, కులం, మతం పనిచేస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. న్యాయ పరిజ్ఞానం లేని వారిని కూడా హైకోర్టు జడ్జీలుగా నియమించిన సందర్భాలు ఉన్నాయి. ప్రభుత్వం తీసుకొచ్చిన 'నేషనల్ జుడిషియల్ అపాయింట్‌మెంట్ కమిషన్'ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. జడ్జీల నియామకంలో ప్రభుత్వ ప్రమేయం ఉంటుందనీ, రాజకీయ ఒత్తిళ్ళు పనిచేస్తాయనీ సుప్రీం కోర్టు భావించింది. అయితే ఈ లోపాలను సవరించుకునే అవకాశం ఉంది. కానీ కొలీజియం విధానం ఉండాలని సుప్రీం కోర్టు భావించడం అప్రజాస్వామికం. సుప్రీం కోర్టు–ప్రభుత్వం ఒకరిమీదొకరు నిందలు వేసుకుంటున్న నేపథ్యంలో జడ్జీల నియామకాలు ఆగిపోయాయి. కేసులు పేరుకు పోవడానికి ప్రభుత్వం, న్యాయ వ్యవస్థ రెండూ కారణమయ్యాయి. ప్రత్యేకించి, బీజేపీ న్యాయవ్యవస్థపై తన అధికారాన్ని చెలాయించాలని చూస్తోంది. సుప్రీం కోర్టు ప్రతిపాదించిన మెమొరాండమ్ ఆఫ్ ప్రొసెస్ (ఎంఓపీ)ని ప్రభుత్వం ఆమోదించడం లేదు. ఈ విషయాలన్నిటినీ నలుగురు న్యాయమూర్తులు తమ లేఖలో వివరంగా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో న్యాయవ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తి దెబ్బ తినకుండా జడ్జీల నియామకం, వారి తొలగింపుకు సంబంధించి ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేసి సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. అందుకు రాజ్యాంగ సవరణలు కూడా అవసరమవుతాయి.



జస్టిస్ భగవతి మరింత స్పష్టంగా, 'న్యాయమూర్తులు న్యాయ పరిజ్ఞానంలో నిష్ణాతులుగా, ఫైబర్‌లా గట్టిగా ఉండాలి. ధైర్యంగా ఉండాలి. రాజకీయ, ఆర్థిక అధికారాల ఒత్తిళ్ళకు లొంకూడదు. న్యామూర్తులు సమన్యాయం అనే సూత్రాన్ని ఎత్తిపట్టాలి. సమన్యాయం అంటే– నీ వెంత గొప్పవాడివైనా, చట్టం నీకంటే గొప్పది. ఈ సూత్రాన్ని పాటించినప్పుడే ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం నిర్మించడానికి వీలవుతుంది. సమన్యాయం అన్న ప్రాతిపదికే రాజకీయ ఆర్థిక న్యాయం అందించడంలో క్రియాశీలక పాత్ర నిర్వహిస్తుంది' అన్నారు.

న్యాయమూర్తుల నియామకం వర్గ–కుల ప్రయోజనాలకు అతీతంగా జరగాలి. ప్రభుత్వ ఒత్తిళ్ళకు, రాజకీయ ప్రలోభాలకూ దూరంగా ఉండాలి. రాజ్యాంగ విలువలకు, ప్రజల హక్కులకు నిబద్ధులైన వారినే ఉన్నత న్యాయస్థానాలకు ఎంపిక చేయాలి. నియామకాల్లో పారదర్శకతతోపాటు అన్ని సామాజిక వర్గాలకూ ప్రాతినిధ్యం ఉండాలి. ఈ వ్యవస్థాగత మార్పులు చేపట్టినప్పుడే ఉన్నత న్యాయస్థానం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని నివారించడం సాధ్యమవుతుంది.

■ ప్రొఫెసర్ శేషయ్య
పౌరహక్కుల సంఘం



మావోయిస్టులపై మహిళా కమాండోల గురి

సీలేరు, జనవరి 19: మావోయిస్టుల ఏరివేత కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం మహిళా కమాండోలను రంగంలోకి దించింది. ప్రత్యేక శిక్షణ పొందిన అరవై మంది మహిళా కమాండోలను ఏవోబీ సరిహద్దులో మోహరించింది. వీరిలో పది మంది మాజీ మావోయిస్టులు కూడా ఉన్నారు. ఏవోబీలో మారుమూల గ్రామాలకు రహదారుల నిర్మాణం కోసం వినియోగిస్తున్న వాహనాలను ఇటీవల కాలంలో మావోయిస్టులు దహనం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రహదారి పనులకు ఎటువంటి ఆటంకాలు ఏర్పడకుండా ఈ కమాండోలు నిరంతరం కూంబింగ్ నిర్వహిస్తున్నారు. జాయింట్ ఆపరేషన్లలో పాల్గొనడం, మావోయిస్టుల కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇవ్వడం ద్వారా దళాల నుంచి బయటకు రప్పించేందుకు కృషి చేయడం వీరి విధి. మావోయిస్టులను అడ్డుకోవడానికి మహిళా కమాండోలను దించడం ఇదే ప్రథమం.



మార్కెట్‌లో టమా'రా'!

▸▸ కిలో 95 పైసలు

కర్నూలు జిల్లాలో టమాటా ధరలు రైతులకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాలకు ఎదురొడ్డి పంట కాపాడుకున్నా మార్కెట్‌లో సరైన రేటు లేదు. రైతుబజార్లు, మాల్స్‌లలో కిలో టమాటా రూ.10 నుంచి రూ.15 పలుకుతున్నా...రైతుల నుంచి వ్యాపారులు కిలో 45 పైసలు లేదా 95 పైసలకే కొనుగోలు చేస్తున్నారు. దీంతో పత్తికొండ మార్కెట్‌కు టమాటాలు తీసుకొచ్చిన రైతులు దిక్కుతోచని స్థితిలో రోడ్డుపైనే పడిగాపులు కాశారు. బెంబేలెత్తిన కొందరు రైతులు పంటను పొలాల్లోనే వదిలేసి గొర్రెలకు, పశువులకు మేతగా వేస్తున్నారు.

-పత్తికొండ/తుగ్గలి



గ్లామర్ డాల్స్‌గా మహిళలు

▸▸ సినీతారల ఆవేదన

హైదరాబాద్ సిటీ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): 'సినిమా పరిశ్రమలో మేం లైంగిక వేధింపులకు గురికాలేదు. కానీ.. వేధింపులు ఎదుర్కొన్నవారిని చూశాం. మహిళలను గ్లామర్ డాల్స్‌గానే చూస్తున్నారు. లైంగిక వేధింపులకు గురికాకపోవడం మా అదృష్టం' అని సినీ తారలు గౌతమి, ఖుష్బూ, తాప్సీ, కాజల్ అన్నారు. శుక్రవారం ఇక్కడ 'ఇండియా టుడే కాంక్లేవ్ సౌత్'లో నిర్వహించిన 'ఉమెన్ ఇన్ పబ్లిక్ లైఫ్: ద పర్సనల్ ఈజ్ పొలిటికల్' చర్చా కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. తాను సినిమా పరిశ్రమకు వచ్చి 40 ఏళ్లయినా ఇప్పటివరకూ ఎవరూ తప్పుడు భావనతో తన చేయి పట్టుకోలేదని ఖుష్బూ అన్నారు. తన తల్లిని తండ్రి వేధిస్తుండడంతో.. 16 ఏళ్ల వయసులో తాను తల్లితో సహా ఇంటి నుంచి బయటకు వచ్చేశానని, ఆ తర్వాత మళ్లీ తండ్రి ముఖం కూడా చూడలేదని ఆమె తెలిపారు. కాజల్ మాట్లాడుతూ.. ఒక్క సినిమా పరిశ్రమలోనే ఇలా జరుగుతుందనుకోవడం పొరపాటని, దాదాపు అన్ని రంగాల్లోనూ మహిళలపై వేధింపులు జరుగుతూనే ఉన్నాయని పేర్కొన్నారు.

'నీచ్' వ్యాఖ్యలకు మీరే కారణం

▸▸ పాత్రికేయులపై మణిశంకర్ అయ్యర్ ఆగ్రహం



హైదరాబాద్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): 'ప్రధాని మోదీని ఉద్దేశించి నేను చేయని వ్యాఖ్యలను చేశారన్నట్లు ప్రచారం చేసింది మీరే. నేనేం చెప్పానో మీకు తెలుసు. మీ అందరితో నేను గంటసేపు వివిధ అంశాలపై మాట్లాడాను. ఆ సందర్భంగానే 'ప్రధాని మోదీ నీచ్ ఖిసమ్ కా ఆద్మీహై' అని అన్నాను. 'నీచ్ జాతి కా ఆద్మీ హై, చాయ్‌వాలా హై' అని నేను చెప్పని విషయాన్ని మీరే ప్రచారం చేశారు' అని కేంద్ర మాజీమంత్రి, కాంగ్రెస్ బహిష్కృత నేత మణిశంకర్ మండిపడ్డారు. హైదరాబాద్‌లో జరిగిన 'ఇండియా టుడే కాన్‌క్లేవ్ సౌత్'లో చాయ్‌వాలా కామెంట్లపై స్పందించాలని ఇండియా టుడే మేనేజింగ్ ఎడిటర్ రాహుల్ కాన్వాల్ ప్రశ్నించగా ఆయన పై విధంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మోదీని నేను చాయ్‌వాలా అనో, నీచ్ జాతి కా ఆద్మీ అనో ఎన్నడూ అనలేదు. ఆరోజు నేను ఏం మాట్లాడానో మీకు తెలుసు. అయినా అసత్యం ప్రచారం చేశారు (సభా వేదికకు ఎదురుగా కూర్చొని ఉన్న ఇండియా టుడే కన్సల్టింగ్ ఎడిటర్ రాజ్‌దీప్ సర్దేశాయ్‌ను ఉద్దేశిస్తూ.. నేను అలా చెప్పలేదని ఎంత చెప్పినా మీరు వినకుండా నాపై ప్రత్యేక వ్యాసం రాశారు)' అంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు.

వైద్యం కావాలంటే భారీగా చెల్లించాల్సిందే



హైదరాబాద్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): 'వైద్యం పొందాలంటే ప్రైవేటు ఆస్పత్రుల్లో చార్జీలు భారీగా వసూలు చేస్తున్నారు. మీ ఆస్పత్రుల్లో మరీ అధికంగా ఉంటున్నాయి. సామాన్యులకు వైద్యం ఎప్పుడు అందుబాటులోకి వస్తుంది?' అని ఇండియాటుడే కాన్‌క్లేవ్‌లో అపోలో ఆస్పత్రుల చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డిని ఒకరు ప్రశ్నించారు. దీనిపై ఆయన స్పందిస్తూ.. నాణ్యమైన వైద్యం కావాలంటే భారీ ఖర్చులను భరించాల్సిందే.' అని బదులిచ్చారు.

95% నేతలు రాస్కెల్స్

▸▸ వారికి వేల ఎకరాలు, వేల కోట్లు ఎక్కడివి?

▸▸ అవినీతి ఎరుగని నేత ఎన్టీఆర్: మోహన్‌బాబు



హైదరాబాద్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): 'నేటి రాజకీయ నాయకుల్లో 95% రాస్కెల్స్ (దుష్టులు). ఒక్కొక్కరికీ 25వేల ఎకరాలున్నాయి. రూ.25వేల కోట్లు సంపాదించుకున్నారు. ఆ డబ్బంతా ఎవరిది. వారికి ఎక్కడి నుంచి వచ్చింది?' అని ప్రముఖ నటుడు మోహన్‌బాబు ఉద్వేగంగా ప్రశ్నించారు. హైదరాబాద్‌లో జరుగుతున్న 'ఇండియాటుడే కాన్‌క్లేవ్ సౌత్'లో శుక్రవారం ఆయన తన కుమార్తె మంచు లక్ష్మీప్రసన్నతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ఆసక్తికర విషయాలు చెప్పారు. 'ఇటీవలే నేను ఓ నేతతో కలిసి కార్లో వెళ్తుండగా హైదరాబాద్ నుంచి శంషాబాద్ వరకూ వేల ఎకరాలు నావే అన్నాడు. మరోనేత హైదరాబాద్ నుంచి వరంగల్ వరకూ, విజయవాడ వరకూ భూములున్నాయని చెప్పాడు' అని తెలిపారు. తన స్నేహితుడు, సోదరుడు ఎన్టీఆర్ ఎలాంటి మచ్చాలేని నేత అని, ఆయనకు అవినీతి అంటేనే తెలియదన్నారు. ఆయనే తనను రాజ్యసభకు పంపారని, తానూ ఎలాంటి మచ్చా లేకుండానే తిరిగివచ్చానన్నారు. ఎన్ని కోట్లు సంపాదించినా ఈ లోకాన్ని వీడేటప్పుడు ఖాళీ చేతులతోనే వెళ్లాలనే విషయాన్ని ప్రతి రాజకీయ నేత గుర్తుంచుకోవాలన్నారు. ఎన్నికలకు ముందు మోదీని కలిసి తిరుపతిలోని తన విద్యాసంస్థలకు రావాలని కోరితే.. వస్తానని మాటిచ్చి, ప్రధాని అయ్యాక మర్చిపోయారన్నారు. చాలా ప్రయత్నాల తర్వాత ఆయన్ను కలవగలిగానన్నారు. మంచు లక్ష్మి మాట్లాడుతూ.. మంచు అని ఇంటిపేరు ఉండటమే నటిగా తన సినీ జీవితానికి ప్రతిబంధకంగా మారిందన్నారు.

అయేషా కేసు.. మళ్లీ మొదటికి!



▸▸ ఎఫ్ఐఆర్ మొదలు తాజాగా దర్యాప్తు

▸▸ ఆ ప్రక్రియను సత్వరం పూర్తిచేయండి

▸▸ ఏప్రిల్ 20 లోగా నివేదిక అందించండి

▸▸ సిట్‌కు ఉమ్మడి హైకోర్టు కీలక ఆదేశం

▸▸ సామాజిక కార్యకర్తల రిట్‌పై కీలక తీర్పు



హైదరాబాద్, తెనాలి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): సంచలనం సృష్టించిన బీఫార్మసీ విద్యార్థిని అయేషా మీరా హత్య కేసును తాజాగా దర్యాప్తు చేయాలని ఉమ్మడి హైకోర్టు.. ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఆదేశించింది. దర్యాప్తును వీలైనంత త్వరగా పూర్తిచేయాలని స్పష్టం చేసింది. దర్యాప్తును అడ్డుకునేందుకు ఎవరైనా ఒత్తిడిచేస్తే.. ఆ విషయాన్ని తమ దృష్టికి తేవాలని సిట్‌కు సూచించింది. ఈ కేసు దర్యాప్తు కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా సిట్‌ని ఏర్పాటు చేసింది. ఈ టీమ్‌కు విశాఖ రేంజ్ డీఐజీ సీహెచ్ శ్రీకాంత్ నేతృత్వం వహిస్తుండగా, డీఎస్పీలు హిమవతి, లక్ష్మీ, నున్న ఇన్‌స్పెక్టర్ సహీరున్నీసా బేగం సభ్యులుగా ఉన్నారు. అయేషా కేసు తేలేవరకు ఈ టీమ్‌లోని ఎవరినీ తమ అనుమతి లేకుండా బదిలీ చేయరాదని ఏపీ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. దర్యాప్తు పురోగతిని సిట్ ఎప్పటికప్పుడు తమకు తెలియజేయాలని, ఏప్రిల్ 20లోగా తమకు నివేదిక సమర్పించాలని ఆదేశించింది. ఈ మేరకు ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ ఉమాదేవిల ధర్మాసనం శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. తాజా తీర్పుతో అయేషా మీరా కేసు దర్యాప్తు మళ్లీ మొదటికి వచ్చింది. ఎఫ్ఐఆర్ నమోదు మొదలు ప్రతి ఆధారాన్నీ, సాక్ష్యాన్నీ సిట్ తాజాగా సేకరించనుంది. సిట్ చేసే దర్యాప్తును హైకోర్టు స్వయంగా పర్యవేక్షించనుంది. అదే సమయంలో గతంలో ఈ కేసులో నిర్లక్ష్యంగా దర్యాప్తు చేసిన అధికారులపై అపెక్స్ కమి టీ ద్వారా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బెంచ్ ఆదేశించింది. అయేషామీరా హత్య కేసులో కింది కోర్టు దోషిగా నిర్ధారించిన సత్యంబాబును హైకోర్టు నిర్దోషిగా ప్రకటిస్తూ మార్చి 31న తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. ఈ కేసులో అసలైన దోషులను గుర్తించేందుకు వీలుగా తాజాగా దర్యాప్తు చేయించాలంటూ ప్రొఫెసర్ రమా ఎస్ మేల్కొటే, పాత్రికేయురాలు కే సజయ, సామాజిక కార్యకర్త సంధ్య తదితరులు దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం పై బెంచ్ విచారణ జరిపి.. తాజా తీర్పును వెలువరించింది. కాగా, న్యాయస్థానం పర్యవేక్షణలో కేసును తాజాగా దర్యాప్తు చేయాలంటూ అయేషామీరా తల్లిదండ్రులు దాఖలు చేసిన మరో వ్యాజ్యాన్ని మాత్రం అపరిష్కృతంగా ఉంచింది.

పదేళ్ల పోరాటం ఫలించిన వేళ..

సరిగ్గా పదేళ్ల క్రితం రాష్ట్రమంతటా సంచలనం సృష్టించిన కేసు ఇది. విజయవాడ శివారు ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రైవేటు వసతిగృహంలో ఉంటూ, బీఫార్మసీ చదువుతున్న అయేషామీరా 2007 డిసెంబర్‌లో తన గదిలో హత్యకు గురైంది. గుంటూరు జిల్లా తెనాలిలో ఉంటున్న ఆమె తల్లిదండ్రులు ఇన్నాళ్లుగా న్యాయపోరాటం చేస్తున్నారు. తమ కుమార్తె హత్య వెనుక రాజకీయ పెద్దల ప్రమేయం ఉన్నదని అయేషా తల్లి షంషాద్ బేగం మొదటి నుంచి వాదిస్తున్నారు. ఈ కేసును దర్యాప్తు చేసిన విజయవాడ పోలీసులు అప్పట్లో రోజుకొక వ్యక్తిని తెరపైకి తెచ్చారు. చివరకు కృష్ణాజిల్లా అనసాగరానికి చెందిన సత్యంబాబుని నేరస్థుడిగా నిర్ధారించి, కేసు నడిపారు. వారి వాదనలతో ఏకీభవించిన విజయవాడ మహిళా కోర్టు, 2010 సెప్టెంబరులో సత్యంబాబుకు జీవితఖైదు విధించింది. ఈ తీర్పుకు వ్యతిరేకంగా అయేషా కుటుంబం, సత్యంబాబు వేర్వేరుగా హైకోర్టును ఆశ్రయించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వంలో అప్పట్లో ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన కోనేరు రంగారావు మనవడు కోనేరు సతీశ్ సహా కొందరిపై అయేషా తల్లి ఫిర్యాదు చేశారు. సత్యంబాబుకు ఏ పాపమూ తెలియదని, అతడిని విడుదల చేయాలన్న ఆమె వాదనతో హైకోర్టు కూడా ఏకీభవించింది. సత్యంబాబును నిర్దోషిగా పరిగణించి విడుదల చేసింది. అనంతరం అయేషా తల్లి కేసును సీబీఐ లేక సిట్‌కు అప్పగించాలని, దర్యాప్తును హైకోర్టే పర్యవేక్షించాలని కోరుతూ హైకోర్టులో మరో రిట్ పిటిషన్ వేశారు. దీనిపై విజయవాడ కమిషనర్ గౌతమ్ సవాంగ్ నేతృత్వంలో సిట్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. అయితే, సిట్‌లో స్థానిక పోలీసులు ఉంటే తమకు న్యాయం జరగదని అయేషా కుటుంబం అభ్యంతరపెట్టింది. ఈ కేసును తాజాగా దర్యాప్తు చేయాలని కొందరు సామాజిక కార్యకర్తలు రిట్ దాఖలు చేశారు.

> ▸▸ **న్యాయం జరుగుతుందన్న నమ్మకం కలిగింది**
>
> 'హైకోర్టు ఇచ్చిన తీర్పుతో మా పాప కేసులో న్యాయం జరుగుతుందన్న నమ్మకం కలిగింది. చట్టం, న్యాయ వ్యవస్థపై ఇప్పటివరకు మాకున్న అపోహ తొలగిపోయింది. పదేళ్లుగా మేం జరుపుతున్న న్యాయ పోరాటానికి ఫలితం దక్కిందని అనుకుంటున్నాం. మా కుమార్తె కేసును తిరిగి విచారించాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం మాకు బలాన్ని కలిగించింది. సిట్ దర్యాప్తు హైకోర్టు పర్యవేక్షణకు లోబడి జరగాలన్న మా వాదనకు కోర్టు విలువనివ్వడం సంతోషంగా ఉంది. గుజరాత్‌లో ఇదే తరహా కేసులో పునఃవిచారణ జరిపి బాధితులకు కోర్టు న్యాయం చేసింది. ఆ తర్వాత దేశంలో తిరిగి విచారణ జరుపుతున్న కేసు ఇదే. దీనిలో కూడా మాకు అంతే న్యాయం జరుగుతుందన్న నమ్మకాన్ని సర్వోన్నత న్యాయస్థానం, రాష్ట్ర ప్రభుత్వం కల్పించాయి. త్వరలోనే విచారణ పూర్తి చేసి, అసలు దోషులను పట్టుకుంటారని ఆశిస్తున్నాం'
>
> - అయేషా తల్లిదండ్రులు



విజయవాడలో మెగా వస్త్ర షోరూమ్‌ను ప్రారంభించి పరిశీలిస్తున్న మంత్రి అచ్చెన్న

దేశమంతా 'ఆప్కో'

▸▸ మళ్లీ జనతా వస్త్రాలు: మంత్రి అచ్చెన్న

అమరావతి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): మరో ఐదు నెలల్లో దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో ఆప్కో వస్త్ర దుకాణాలు ఏర్పాటు చేయనున్నట్లు ఏపీ చేనేత, జౌళి శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. విజయవాడలో ఆప్కో కొత్తగా ఏర్పాటు చేసిన మెగా వస్త్ర షోరూమ్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చేనేత రంగానికి మేలు చేయాలన్న తలంపుతో నాడు ఎన్టీఆర్ జనతా వస్త్రాన్ని ప్రవేశపెట్టారని, తిరిగి పునరుద్ధరించే ప్రక్రియను ప్రస్తుత టీడీపీ ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. రాష్ట్రంలోని అనంతపురం జిల్లా ధర్మవరం నుంచి శ్రీకాకుళం జిల్లా పొందూరు వరకూ తయారవుతున్న వస్త్రానికి మరింత మార్కెటింగ్ సౌకర్యం కల్పించి ఆప్కోను బలోపేతం చేస్తామని చెప్పారు. ఏపీలో లభించే ఇతర జ్యువెలరీని కూడా చేనేత దుకాణాల్లో విక్రయించే ఆలోచన ఉందన్నారు. చేనేత రంగం బలోపేతానికి చంద్రబాబు ప్రభుత్వం ఆయా వస్త్ర విక్రయాలపై సంఘాలకు 20శాతం నుంచి 30 శాతం వరకూ రిబేటు ఇస్తోందని మంత్రి తెలిపారు. 2019-2020 నాటికి ఆప్కో టర్నోవర్ రూ.460 కోట్లకు పెంచేందుకు కృషి చేస్తున్నామని ఆ సంస్థ చైర్మన్ గుజ్జల శ్రీనివాస్ అన్నారు. ఎగుమతులకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నామని, కొనుగోలుదారుల అభిరుచికి అనుగుణంగా అధునాతన డిజైన్లతో దేశ, విదేశీ మార్కెట్లలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఆప్కో ఎండీ శ్రీనివాస శ్రీనరేశ్, ఆప్కో డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సహకార ఎన్నికలు వాయిదా?

అమరావతి, జనవరి 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సహకార ఎన్నికలు వాయిదా పడే సూచనలు కనిపిస్తున్నాయి. సీఎం చంద్రబాబు వద్ద శుక్రవారం కొందరు మంత్రులు భేటీ అయినపుడు ఈ ఎన్నికల అంశం చర్చకు వచ్చినట్లు సమాచారం. సహకార సంస్థల పాలకవర్గాల పదవీకాలం ఈ నెలాఖరుతో ముగుస్తోంది. వీటికి వెంటనే ఎన్నికలు నిర్వహించాలా? లేక కొంతకాలం వాయిదా వేయాలా? అన్నదానిపై వారి మధ్య చర్చ జరిగింది. ఇప్పుడు ఎన్నికలు పెడితే ఘన విజయం సాధించే అవకాశం ఉన్నందువల్ల నిర్వహిస్తే బాగుంటుందని ఒకరిద్దరు మంత్రులు సూచించారు. కానీ, మెజారిటీ మంత్రులు ఎన్నికలను కొంతకాలం వాయిదా వేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. సహకార వ్యవస్థలో కొన్ని సంస్కరణలు తేవాల్సిన అవసరం ఉందని, ఆ పని పూర్తి చేసి ఎన్నికలకు వెళ్తే బాగుంటుందని వారు చెప్పారు. అయితే, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తన అభిప్రాయం వెల్లడించలేదు. కానీ, వాతావరణాన్ని బట్టి ఎన్నికల వాయిదాకే ఎక్కువ అవకాశం ఉందని అంటున్నారు. ఎన్నికలు వాయిదా పడే పక్షంలో ప్రస్తుత పాలకవర్గాల పదవీకాలాన్ని పొడిగించాలా? లేక అధికారులను పర్సన్ ఇన్‌చార్జులుగా నియమించాలా? అన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. శనివారం జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు. సచివాలయంలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరగనుంది. దీనిలో ఐటీ రంగానికి సంబంధించి కొన్ని విధానాలను కూడా ఖరారు చేయనున్నారు. కృత్రిమ మేధ, క్లౌడ్ హబ్, ఐవోటీ పాలసీలు దీనిలో ఉండే అవకాశం ఉంది. ట్రాన్స్‌కో, డిస్కమ్‌లో ఉన్నత స్థాయి ఇంజనీరింగ్ పోస్టులను పెంచే ప్రతిపాదన కూడా మంత్రివర్గ సమావేశం ముందుకు రానుంది. విద్యుత్ రంగాన్ని పటిష్ఠం చేసే కార్యక్రమంలో భాగంగా ట్రాన్స్‌కోలో 380, డిస్కమ్‌ల్లో 480 పోస్టులు సృష్టించాలని ఆ సంస్థలు ప్రతిపాదించాయి. డీఈ, ఆపై స్థాయి పోస్టులు ఈ ప్రతిపాదనలో ఉన్నాయి. మంత్రివర్గ సమావేశానికి ముందు సచివాలయంలో ప్రభుత్వం.. పార్టీ సమన్వయ సమావేశం జరగనుంది. ఇందులో మంత్రులు, పార్టీ రాష్ట్ర కార్యాలయ బాధ్యులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా పార్టీ అధ్యక్షులు పాల్గొననున్నారు.

చట్టసవరణ సరే... ఉత్తర్వులేవీ!

▸▸ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీపై ఉత్కంఠ

అమరావతి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ ప్రక్రియ అయోమయంగా మారింది. దరఖాస్తు గడువు తేదీ దగ్గర పడినా ఇంత వరకూ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించే తేదీని ప్రకటించకపోవడంతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. వర్సిటీల్లో ఖాళీగా ఉన్న 1,110 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకోసం తొలిసారిగా స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించాలని, ఆ బాధ్యతలు ఏపీపీఎస్సీకి అప్పగించాలని ప్రభుత్వం సంకల్పించింది. అయితే అందుకు తగిన ఉత్తర్వులు ఇవ్వకపోవడంతో సందిగ్ధత నెలకొంది. ఈ విషయమై శాసనసభలో ఏపీపీఎస్సీ చట్టానికి సవరణ చేసి అందుకు అనుగుణంగా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసినా అది ఎప్పటినుంచి అమల్లోకి వస్తుందో పేర్కొనలేదు. సదరు జీవో విడుదల చేయకపోవడంతో షెడ్యూల్‌ను ప్రకటించే పరిస్థితి లేకుండా పోయింది. ఈ పోస్టుల భర్తీకి ప్రాథమికంగా వడపోత పరీక్ష నిర్వహిచాలని, తద్వారా మెరుగైన అభ్యర్థులు ఫ్యాకల్టీగా నియామకం కావడానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావించింది. ఈ విషయంలో అడుగడుగునా ఏర్పడిన ప్రతిబంధకాలను అధిగమిస్తూ గత శాసనసభ సమావేశాల్లో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించే అధికారం ఏపీపీఎస్సీకి దఖలుపరుస్తూ చట్టాన్ని సవరించారు. గవర్నర్ ఆమోదం అనంతరం గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదలైంది. కానీ పరీక్షలు నిర్వహించే అధికారం ఏపీపీఎస్సీకి ఎప్పటి నుంచి ఇచ్చారన్నది మాత్రం ఎక్కడా పేర్కొనలేదు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు విడుదల చేయడం విస్మరించారు. ఫలితంగా స్క్రీనింగ్ టెస్ట్ షెడ్యూల్‌పై అభ్యర్థుల్లో అయోమయం నెలకొంది.

▸▸ దావోస్ సదస్సులో ఆర్టీజీ!

అమరావతి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రియల్ టైం గవర్నెన్స్‌కు అంతర్జాతీయ ఖ్యాతి దక్కింది. దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ఆర్టీజీ విధానాన్ని ప్రదర్శించనున్నారు. రాష్ట్రపతి నుంచి నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడి వరకు అమరావతికి వచ్చిన వారంతా ఇక్కడి ఆర్టీజీ కేంద్రం, రియల్ టైం పాలన అద్భుతమని కొనియాడారు. ఇప్పుడీ అద్భుతాన్ని ప్రపంచానికి కూడా చాటి చెప్పనున్నారు. దావోస్‌లో ఏపీకి కేటాయించిన స్టాళ్లలో దీన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే కొంతమంది అధికారులు అక్కడకు వెళ్లి దీనికి సంబంధించిన ఏర్పాట్లు ప్రారంభించారు. సచివాలయంలోని ఆర్టీజీ కేంద్రంలో ఉన్నట్లుగానే అక్కడా వీడియో వాల్ ఏర్పాటు చేస్తారు.

▸▸ ఏపీ ఎన్నికల ప్రధానాధికారిగా సిసోడియా

అమరావతి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రధానాధికారిగా సీనియర్ ఐఏఎస్ అధికారి రాంప్రకాశ్ సిసోడియాను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై ఇప్పటికే కేంద్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. దాని ఆధారంగా ప్రభుత్వం శుక్రవారం ఈ ఉత్తర్వులు జారీ చేసింది.

▸▸ ఎన్‌ఎస్‌జీ కొత్త డీజీగా లక్టాకియా

న్యూఢిల్లీ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఎన్‌ఎస్‌జీ కొత్త డైరక్టర్ జనరల్‌గా సుదీప్ లక్టాకియాను నియమిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన 1984 బ్యాచ్‌కు చెందిన తెలంగాణ క్యాడర్ ఐపీఎస్. సుదీప్ ప్రస్తుతం సీఆర్‌పీఎఫ్ ప్రత్యేక డైరెక్టర్ జనరల్‌గా పనిచేస్తున్నారు. ఏడాది జూలై 31వరకు ఈ కొత్త పదవిలో కొనసాగుతారు.

▸▸ మీగడ రామలింగస్వామికి నేడు లోక్‌నాయక్ పురస్కారం



విశాఖపట్నం, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ రంగస్థల నటుడు, రచయిత మీగడ రామలింగస్వామికి శనివారం లోక్‌నాయక్ ఫౌండేషన్ పురస్కారం ప్రదానం చేయనున్నట్టు ఫౌండేషన్ అధ్యక్షుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఫౌండేషన్ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్‌నాయక్ ఫౌండేషన్ స్థాపించి 14 ఏళ్లు పూర్తయిందని, ఏటా సాహిత్యం, కళా రంగాల్లో ఒకరికి ఈ పురస్కారం ప్రదానం చేస్తున్నామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు, ప్రఖ్యాత హిందీ రచయిత హరివంశరాయ్ బచ్చన్ స్మృత్యర్థం 2005 నుంచి ఏటా ప్రముఖులను సత్కరించడం ఆనవాయితీగా వస్తోందని చెప్పారు. పౌరాణిక పద్యాలకు ఆదరణ తగ్గుతున్న దశలో మీగడ రామలింగస్వామి అనేక నాటకాలు రాసి సొంతంగా నాటక బృందం ఏర్పాటుచేసి ప్రదర్శనలు ఇచ్చారని పేర్కొన్నారు. పౌరాణిక నాటక రంగంలో 23 నంది అవార్డులు సొంతం చేసుకున్న ఆయన, పద్యనాటక రంగంలో వినూత్నంగా సంగీతనవావధానం ప్రక్రియ చేపట్టారని వెల్లడించారు. శనివారం సాయంత్రం కళాభారతిలో మీగడ రామలింగస్వామికి లోక్‌నాయక్ ఫౌండేషన్ పురస్కారం ప్రదానం చేస్తున్నామని తెలిపారు. జస్టిస్ లావు నాగేశ్వరరావు, విజ్ఞాన్ విద్యాసంస్థల అధ్యక్షుడు లావు రత్తయ్య తదితరులు కార్యక్రమానికి హాజరుకానున్నారు.

బలవంతపు 'హిందీ'ని వ్యతిరేకించాల్సిందే

▸▸ భాషలే భారత్ బలం: పల్లంరాజు



హైదరాబాద్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): రాజకీయ లబ్ధి కోసం హిందీని రుద్దితే ప్రజలు వ్యతిరేకిస్తారని, అందులో తప్పేమిలేదని కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు స్పష్టం చేశారు. వివిధ భాషలే భారతదేశం ఐక్యతకు, బలానికి చిహ్నమన్నారు. ఇండియా టూడే గ్రూప్ శుక్రవారం 'భాషా విభజన- ఎవరి హిందీ ఇది' అన్న అంశంపై నిర్వహించిన చర్చలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారత్‌లో భాషల వైవిధ్యాన్ని గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. నేటి పరిస్థితుల్లో ప్రతి తల్లీ తన పిల్లలను ఇంగ్లిష్ మీడియం చదివించాలనే కోరుకుంటోందన్నారు. నటుడు ప్రకాష్ బెలవడీ మాట్లాడుతూ... రాజ్యాంగంలోని త్రిభాషా నిబంధనను సవరించాలన్నారు. దేశభక్తి పేరుతో హిందీని దక్షిణాది రాష్ట్రాలపై రుద్దరాదన్నారు.

గజైల్స్ శ్రీనివాస్..

▸▸ ఖైదీల కోసం ప్రత్యేక ప్రదర్శన



సైదాబాద్/హైదరాబాద్, జనవరి 19: లైంగిక వేధింపుల కేసులో అరెస్టయి రిమాండ్‌లో ఉన్న గజల్ శ్రీనివాస్.. చంచల్‌గూడ జైలులో గురువారం రాత్రి సుమారు గంటపాటు గజల్స్ ప్రదర్శన ఇచ్చారు. ఈనెల 6న జైలు ఆవరణలో యోగా శిక్షణ శిబిరంలో తొలిసారిగా కొన్ని గజల్స్ పాడిన శ్రీనివాస్ సిబ్బందిని ఆకట్టుకున్నారు. దీంతో అధికారులు ఖైదీల కోసం గజల్స్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. తెలుగు, హిందీ భాషల్లోని కొన్ని గజల్స్‌ను ఆయన పాడి వినిపించారు. కాగా.. వివిధ కేసుల్లో నిందితులైన 20 మంది ఖైదీలు ఉంటున్న బి-బ్యారక్‌లో శ్రీనివాస్‌ను ఉంచినట్టు సమాచారం. జైలుకు వచ్చిన తొలి రెండ్రోజులు భోజనం ముట్టని ఆయన.. ఆ తర్వాత భోజనంతోపాటు క్యాంటీన్‌లో టిఫిన్, బిస్కెట్లు, బ్రెడ్ తీసుకుంటున్నట్టు తెలిసింది.

ఎమ్మెల్సీగా కేఈ ప్రమాణం

అమరావతి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): కర్నూలు స్థానిక సంస్థల శాసనమండలి సభ్యుడిగా కేఈ ప్రభాకర్ (టీడీపీ) శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ స్థానానికి శిల్పా చక్రపాణిరెడ్డి రాజీనామా చేయడంతో జరిగిన ఉప ఎన్నికలో ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. వెలగపూడిలోని శాసనసభ వ్యవహారాల కమిటీ (బీఏసీ) హాల్‌లో శాసనమండలి చైర్మన్ ఎన్ఎండీ ఫరూఖ్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించి ధ్రువ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు, ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రదీప్ లైసెన్స్ రద్దు



హైదరాబాద్ సిటీ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): 'నేను తప్పు చేశాను. క్షమించండి. మద్యం సేవించి వాహనం నడపడం తప్పే. ఆ రోజు డ్రైవర్ రాకపోవడంతో నేను కారు నడపాల్సి వచ్చింది' అని యాంకర్ ప్రదీప్ నాంపల్లి కోర్టుకు శుక్రవారం వివరణ ఇచ్చారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో.. పోలీసులు, ప్రదీప్ వాదనలు విన్న కోర్టు మూడేళ్ల పాటు అతని డ్రైవింగ్ లైసెన్స్‌ను సస్పెండ్ చేస్తూ తీర్పునిచ్చింది. దీంతో పాటు రూ.2100 జరిమానా విధించింది.

జనసేనపై కుట్ర!

▸▸ పార్టీని ఎదగనీయడం లేదు: మహేందర్‌రెడ్డి

అమరావతి, జనవరి 19(ఆంధ్రజ్యోతి): 'జనసేన పార్టీది నాలుగేళ్ల కూడా నిండని పసిప్రాయం. ఇటువంటి పసిబిడ్డను ఎదగనీయకుండా అనేక ప్రయత్నాలు, కుట్రలు జరుగుతున్నాయి' అని ఆ పార్టీ ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇదంతా రాజకీయంలో ఒక భాగమని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనసేన శ్రేణుల్ని, అభిమానులను గందరగోళ పరచడానికి అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అయినా తెలుగు ప్రజలు పవన్‌ను కంటికి రెప్పలా కాపాడుకుంటారన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

సీబీఐ కోర్టుకు జగన్

▸▸ కోర్టు దగ్గరే జగన్‌ను కలిసిన వంగవీటి రాధ




హైదరాబాద్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): అక్రమాస్తుల కేసులో వైసీపీ అధినేత జగన్ శుక్రవారం సీబీఐ కోర్టుకు హాజరయ్యారు. జగన్ సంస్థల్లో రాంకీ పెట్టుబడులకు సంబంధించిన చార్జిషీట్‌లో తన పేరును తొలగించాలని విజయసాయిరెడ్డి దాఖలు చేసుకున్న డిశ్చార్జ్ పిటిషన్‌పై ఆయన తరపు న్యాయవాది శ్రీరామ్ వాదనలు వినిపించారు. ఇదిలావుండగా పలువురు నేతలు, పార్టీ మారతారని ప్రచారం జరుగుతున్న వంగవీటి రాధ ఈ సమయంలో కోర్టు దగ్గర జగన్‌ను కలిశారు.



ఆప్‌కు షాక్!

20 మంది ఎమ్మెల్యేలపై 'అనర్హత' వేటు

న్యూఢిల్లీ, జనవరి 19: కేజ్రీవాల్ సర్కారుకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఏకంగా 20 మంది ఆప్ ఎమ్మెల్యేలపై ఎన్నికల కమిషన్ అనర్హత వేటు 'విధించింది'. వీరంతా ఎమ్మెల్యేలుగా ఉంటూనే 'లాభదాయక పదవులు నిర్వహించారు' అంటూ ఈసీ ఈ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ ఎమ్మెల్యేలు 2015 మార్చి 13 నుంచి 2016 సెప్టెంబరు 8వ తేదీ దాకా... పార్లమెంటరీ కార్యదర్శులుగా వ్యవహరించారని తెలిపింది. ఇది నిబంధనలకు విరుద్ధమని... వారందరినీ అనర్హులుగా ప్రకటించాలని శుక్రవారం ఉదయం రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు ఈసీ సిఫారసు చేసింది. 2015లో ఆప్ ఢిల్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తర్వాత... ముఖ్యమంత్రి కేజ్రీవాల్ 21 మంది ఎమ్మెల్యేలను 'పార్లమెంటరీ సెక్రటరీ'లుగా నియమించారు. అయితే... ఇలాంటి పోస్టులు రాజ్యాంగంలో లేవని, ఆ ఎమ్మెల్యేలు 'లాభదాయక పదవుల్లో' ఉన్నందున వారిపై అనర్హత వేటు విధించాలని ప్రశాంత్ పటేల్ అనే న్యాయవాది రాష్ట్రపతికి ఫిర్యాదు చేశారు. ప్రజాప్రతినిధులకు సంబంధించి తనకు అందిన ఫిర్యాదులు, పిటిషన్లను రాష్ట్రపతి ఈసీకి పంపించడం రివాజు. ఇలా... 21 మంది ఎమ్మెల్యేలపై వచ్చిన ఫిర్యాదుపై ఎన్నికల కమిషన్ విచారణ చేపట్టింది. ఆ తర్వాత ఎమ్మెల్యే జర్నైల్ సింగ్ రాజీనామా చేయడంతో ఆయనపై చర్యలు నిలిపివేసింది. మిగిలిన 20 మంది నిబంధనలు ఉల్లంఘించినట్లు నిర్ధారించింది. వారు ఎమ్మెల్యేలుగా కొనసాగేందుకు అనర్హులుగా ప్రకటించాలంటూ రాష్ట్రపతికి సిఫారసు చేసింది. ప్రజా ప్రతినిధులపై ఫిర్యాదులు, ఎన్నికల అంశాలకు సంబంధించి ఈసీ సిఫారసులను రాష్ట్రపతి తప్పనిసరిగా ఆమోదించాల్సి ఉంది. వెరసి... 20 మంది ఆప్ ఎమ్మెల్యేలపై వేటు పడటం ఖాయంగా కనిపిస్తోంది. వీరిని అనర్హులుగా ప్రకటిస్తూ రాష్ట్రపతి నిర్ణయం వెలువడితే... ఆ నియోజకవర్గాలన్నింటికీ ఉప ఎన్నికలు నిర్వహించాల్సి వస్తుంది.





సీఈసీ ఏకే జ్యోతి

హైకోర్టుకు ఎమ్మెల్యేలు...

ఎన్నికల కమిషన్ నిర్ణయంతో ఆప్‌కు షాక్ తగిలింది. అనర్హత వేటు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలలో ఏడుగురు అప్పటికప్పుడు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గీతా మిట్టల్ నేతృత్వంలోని ధర్మాసనం దీనిని విచారణకు స్వీకరించింది. కానీ... వారికి అక్కడ ఎలాంటి ఊటర లభించలేదు. ఈసీ సిఫారసులపై జోక్యం చేసుకునేందుకు హైకోర్టు నిరాకరించింది.

ఏమిటీ వివాదం!

న్యూఢిల్లీ, జనవరి 19: ఢిల్లీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకే 2015 మార్చి 13న 21 మంది ఎమ్మెల్యేలను పార్లమెంటరీ సెక్రటరీలుగా నియమిస్తూ కేజ్రీవాల్ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ నియామకాలు చెల్లవంటూ 2016 జూన్ 19న న్యాయవాది ప్రశాంత్ పటేల్ నాటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి ఫిర్యాదు చేశారు. 'రాజ్యాంగంలోని ఆర్టికల్ 191, గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ కేపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ(జీఎన్‌సీటీడీ) యాక్ట్ 1991లోని సెక్షన్ 15 ప్రకారం ఢిల్లీ చట్టసభలో సభ్యుడిగా ఉన్న వ్యక్తి లాభదాయక పదవిలో ఉంటే.. అతను చట్టసభలో అనర్హుడు అవుతాడు. దీన్ని దృష్టిలో ఉంచుకుని 21 మంది ఆప్ ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలి.' అని ప్రశాంత్ పటేల్ తన ఫిర్యాదులో రాష్ట్రపతిని కోరారు. రాష్ట్రపతి ఈ ఫిర్యాదును ఎన్నికల సంఘం పరిశీలనకు పంపారు. 2016లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి మరో లేఖ రాసింది. పార్లమెంటరీ సెక్రటరీలుగా ఉన్న 21 మంది ఆప్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ఆ లేఖలో కోరింది. అదే ఏడాది రాష్ట్రీయ ముక్తి మోర్చా అనే స్వచ్ఛంద సంస్థ పార్లమెంటరీ సెక్రటరీల నియామకాలను రద్దు చేయాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు.. లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదం లేకుండా జరిగిన పార్లమెంటు సెక్రటరీల నియామకాలు చెల్లవని పేర్కొంటూ వాటిని రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. కోర్టు తీర్పు నేపథ్యంలో.. పార్లమెంటరీ సెక్రటరీలను లాభదాయకమైన పదవుల నుంచి మినహాయించాలంటూ ఢిల్లీ అసెంబ్లీ ఓ బిల్లును ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదానికి పంపింది. రాష్ట్రపతి ఆ బిల్లును తిరస్కరించారు.

సర్కారుకు ధోకా లేదు, కానీ...

ఇరవై మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడినా... ఢిల్లీలో కేజ్రీవాల్ సర్కారుకు వచ్చిన ముప్పేమీ లేదు. ఢిల్లీ శాసనసభలో మొత్తం 70 స్థానాలుండగా... అందులో 67 ఆప్ సొంతం చేసుకుంది. ఇప్పుడు 20 మందిపై అనర్హత వేటు పడినా... మరో 47 మంది ఎమ్మెల్యేలుంటారు. వెరసి... కేజ్రీ ప్రభుత్వానికి ఢోకా ఉండదు. అయితే... అనర్హత వేటు ఎదుర్కొంటున్న వారిలో ఎక్కువమంది ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు అత్యంత సన్నిహితులే కావడం గమనార్హం. ఈసీ సిఫారసును రాష్ట్రపతి ఆమోదించినప్పటికీ... దీనిపై ఆప్ 'సుప్రీం'కోర్టుకు వెళ్లే అవకాశముంది. అక్కడ కూడా ఊరట లభించకపోతే... ఉప ఎన్నికలను ఎదుర్కోవాల్సిందే. ఏకంగా 20 స్థానాల్లో ఉప ఎన్నికలంటే... ఇది 'మధ్యంతర' పరీక్ష లాంటిదే. గత ఏడాది మార్చిలో జరిగిన ఢిల్లీ పురపాలక ఎన్నికల్లో ఆప్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఢిల్లీ పరిధిలోని మూడు నగర పాలక సంస్థలను బీజేపీ సొంతం చేసుకుంది. 2015లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే... ఆప్ ఓటు బ్యాంకు సగానికి పడిపోయింది. ఈ నేపథ్యంలో... ఢిల్లీ ప్రజల నాడి తెలుసుకునేందుకు ఉప ఎన్నికల ద్వారా అన్ని పార్టీలకు అవకాశం లభిస్తుంది.

ఈసీ దిగజారుడుకి నిదర్శనం: ఆప్

- కేజ్రీ రాజీనామా చేయాలి: బీజేపీ
- ఆయనకు సీఎంగా కొనసాగే అర్హత లేదు: కాంగ్రెస్

న్యూఢిల్లీ, జనవరి 19: ఎన్నికల సంఘం తీరుపై ఆప్ ఆగ్రహం వ్యక్తం చేసింది. గతంలో ఎన్నడూ ఈసీ ఇంత దిగజారుడుతనాన్ని ప్రదర్శించలేదని ఆ పార్టీ నేత అశుతోష్ విమర్శించారు. పార్టీ అధికార ప్రతినిధి రాఘవ్ చద్దా స్పందిస్తూ.. ఆప్ ఎమ్మెల్యేల వాదన వినకుండానే ఈసీ ఏకపక్ష నిర్ణయం తీసుకుందని, ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమన్నారు. పీఎంవో చెప్పిన దానికల్లా ఈసీ తలాడిస్తోందని దుయ్యబట్టారు. ఎన్నికల సంఘం ఏకపక్షంగా నిర్ణయం తీసుకుందని మరో ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, ఎన్నికల సంఘం నిర్ణయాన్ని బీజేపీ స్వాగతించింది. ఆప్ నైతికంగా ఓడిపోయిందని ఢిల్లీ బీజేపీ చీఫ్ మనోజ్ తివారీ పేర్కొన్నారు. కేజ్రీవాల్ తక్షణం రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కేసును ఈసీ అవాంఛనీయ వాయిదాలతో సుదీర్ఘకాలం సాగదీసిందని, ఈ వెసులుబాటును ఉపయోగించుకుని కేజ్రీవాల్ ముగ్గురిని రాజ్యసభకు పంపుకున్నారని తివారీ విమర్శించారు. ఢిల్లీలో ఆప్ సర్కార్ తుది దశకు చేరుకుందనడానికి ఈసీ నిర్ణయమే నిదర్శనమని మరో బీజేపీ నేత విజయ్ జాలీ వ్యాఖ్యానించారు. ఎన్నికల సంఘం నిర్ణయం నేపథ్యంలో కేజ్రీవాల్ సీఎంగా కొనసాగే అర్హతను కోల్పోయారని ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ అజయ్ మాకెన్ విమర్శించారు. 'కేజ్రీ కేబినెట్‌లోని మంత్రుల్లో సగం మంది అవినీతి ఆరోపణలపై తొలగింపునకు గురయ్యారు. మరో 20 మంది లాభదాయక పదవులను అనుభవిస్తూ అనర్హత వేటుకు గురయ్యారు. ఇలాంటి పరిస్థితుల్లో కేజ్రీవాల్ సీఎంగా కొనసాగడంలో అర్థం లేదు' అని మాకెన్ పేర్కొన్నారు.

లాభదాయక పదవి అంటే?

రాజ్యాంగంలోనే లేని స్పష్టత

అమరావతి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఇరవై మంది ఎమ్మెల్యేలపై అనర్హత 'వేటు'కు కారణమవుతున్న 'లాభదాయక పదవి' ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ పదానికి రాజ్యాంగంలో ఎక్కడా స్పష్టమైన నిర్వచనం లేదు. గతంలో న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పుల ఆధారంగా 'లాభదాయక పదవి'ని నిర్వచిస్తున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 102(1)(ఎ).. చట్టసభలకు ప్రాతినిధ్యం వహించే వారు ఆర్థిక లబ్ధిని చేకూర్చే పదవుల్లో ఉంటే వారు చట్టసభల్లో సభ్యులుగా కొనసాగేందుకు అనర్హులవుతారని మాత్రమే పేర్కొంటోంది. చట్టసభకు ఎంపికైన తర్వాత... దానికి సంబంధించిన, అనుబంధంగా ఉండే పదవులకు మాత్రం ఇది వర్తించదు. ఉదాహరణకు.. ఒక ఎమ్మెల్యే మంత్రిగా కూడా బాధ్యతలు చేపట్టవచ్చు. అలాగే... ఎంపీలు కేంద్ర మంత్రులు కావొచ్చు. 1950లో కొన్ని పదవులను లాభదాయకమైన పదవుల జాబితా నుంచి మినహాయిస్తూ ప్రివెన్షన్ ఆఫ్ డిస్క్వాలిఫికేషన్ యాక్ట్‌ను పార్లమెంటు తీసుకొచ్చింది. అయితే.. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం తమ అవసరాలకు అనుగుణంగా ఈ జాబితాలో కొత్త పదవులను చేర్చుతూ వస్తున్నాయి. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సోనియా గాంధీ యూపీఏ చైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు. ఎంపీగా ఉన్న ఆమె యూపీఏ చైర్‌పర్సన్‌గా లాభదాయక పదవిలో ఉండటంపై వివాదం తలెత్తడంతో.. దీన్ని జాబితా నుంచి మినహాయిస్తూ 2006లో చట్టాన్ని సవరించారు. ఆంధ్రప్రదేశ్‌లో టీటీడీ చైర్మన్, సభ్యులతోపాటు మరికొన్నింటికి మినహాయింపు ఇచ్చారు. ఇన్నింటికి మినహాయింపు ఇస్తూ... 'పార్లమెంటు కార్యదర్శులకు' మాత్రం ఎందుకు శిక్ష? అనే సందేహం రావొచ్చు. ఈ పదవి రాజ్యాంగబద్ధమైనదే కాదు. దీనిని 'మినహాయింపు' జాబితాలో చేర్చడం కుదరదు. 2016లో ఆప్ సర్కారు పార్లమెంటు సెక్రటరీలను లాభదాయక పదవుల నుంచి తొలగించాలని కోరుతూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించింది. ఇందుకు రాష్ట్రపతి నిరాకరించారు.

గతంలోనూ ఉన్నారు..

ఢిల్లీ సీఎంగా లెఫ్టినెంట్ సాహెబ్ సింగ్ వర్మ ఉన్న సమయంలో బీజేపీ ఎమ్మెల్యే నంద కిషోర్ గార్గ్ పార్లమెంటరీ సెక్రటరీగా వ్యవహరించారు. షీలా దీక్షిత్ సీఎంగా ఉన్న సమయంలో ఎం.శర్మ, పీఎస్ సానే, అజయ్ మాకెన్ ఈ పదవులు నిర్వహించారు. హరియాణా, పంజాబ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటకతోసహా 11 రాష్ట్రాల్లో పార్లమెంటరీ సెక్రటరీలు ఉన్నారు. హిమాచల్ ప్రదేశ్, గోవా, పశ్చిమ బెంగాల్‌లో పార్లమెంటరీ సెక్రటరీల నియామకాలను స్థానిక హైకోర్టులు కొట్టివేశాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మర్రి చెన్నారెడ్డి హయాంలో పార్లమెంటు సెక్రటరీలను నియమించారు. తెలంగాణలో కేసీఆర్ 2014లో ఆరుగురిని పార్లమెంటరీ సెక్రటరీలుగా నియమించారు. ఈ నియామకాలను హైకోర్టు కొట్టివేసింది.

వెంకయ్య చెప్పులు గాయబ్!



బెంగళూరు, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): నా షోలాపూర్ చెప్పులు పెళ్లిలో పోయాయి అవి కొత్తవి, మెత్తవి, కాలికి హత్తుకుపోయేవి.. అని 'ముద్ద మందారం' సినిమాలో జంధ్యాల పలికించారు. ఇప్పుడు ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుది కూడా దాదాపు ఇదే పరిస్థితి. ఆయన చెప్పులరిగేలా దేశమంతా తిరుగుతూ ఉంటారు! మరి, ఎవరికో ఏమో కానీ, ఆయన చెప్పులపైనే మనసు పడింది! తెలిసో తెలియకో తెలియదు కానీ, ఆయన చెప్పులు తీసుకెళ్లారు. సాధారణంగా ఆలయాలు, పెళ్లి మండపాల వద్ద చెప్పులు గల్లంతవడం చూస్తుంటాం. కానీ, ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు చెప్పులు మాత్రం ఓ బీజేపీ ఎంపీ ఇంటికెళ్లినప్పుడు మాయమయ్యాయి. ఈ ఘటన శుక్రవారం బెంగళూరులో జరిగింది. అధికారిక కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉప రాష్ట్రపతి వెంకయ్య బెంగళూరు వచ్చారు. శుక్రవారం ఉదయం బెంగళూరు సెంట్రల్ నియోజకవర్గ బీజేపీ ఎంపీ పీసీ మోహన్ ఇంటికి అల్పాహార విందుకు వెళ్లారు. వెంకయ్యను కలుసుకోవడానికి కేంద్ర మంత్రి సదానంద గౌడతోపాటు పెద్దఎత్తున బీజేపీ నాయకులు, కార్యకర్తలు అక్కడకు వచ్చారు. అరగంటపాటు అందరినీ ఆయన పలకరించి టిఫిన్ ముగించుకొని, బయటకు వచ్చారు. ఇంటి గుమ్మంలో విడిచిన పాదరక్షలు అక్కడ కనిపించలేదు. కొద్దిసేపు వెతుకులాట తరువాత, అవి పోయినట్టు వెంకయ్య సెక్యూరిటీ సిబ్బంది గుర్తించారు. వెంకయ్యను చూడటానికి వచ్చినవారిలో ఎవరో ఒకరు పొరపాటున వేసుకొని వెళ్లి ఉంటారని భావించారు. కొత్తవి కొనడానికి ప్రయత్నించగా, అప్పటికి ఎంపీ ఇంటి సమీపంలోని షోరూమ్‌లు తెరుచుకోలేదు. పాదరక్షలు లేకుండానే బయలుదేరడానికి వెంకయ్య సిద్ధమవగా, ఎంపీ సహా బీజేపీ నాయకులు వారించారు. షోరూమ్‌లు తెరిచేదాకా ఆగి.. సెక్యూరిటీ అధికారులు కొని తెచ్చిన కొత్త పాదరక్షలు వేసుకొని వెంకయ్య అక్కడి నుంచి బయలుదేరారు. కాగా, ఇటీవల బెంగళూరులోనే జరిగిన ఓ కార్యక్రమంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యకు చెందిన బంగారు పెన్ను కూడా మాయమైన విషయం తెలిసిందే. ఆ పెన్ను తనకు దొరికిందంటూ ఓ మహిళ దానిని ఆయనకు తిరిగి ఇచ్చారు కూడా.

కుర్లా ఎక్స్‌ప్రెస్‌లో 19 కేజీల బంగారం చోరీ



వ్యాపారి బిజయ్

బెంగళూరు, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ముంబై నుంచి బెంగళూరుకు వెళ్తున్న కుర్లా ఎక్స్‌ప్రెస్ రైలులో 19 కేజీల బంగారం చోరీకి గురైంది. బిజయ్ అనే బంగారం వ్యాపారి ఓ బ్యాగులో 19 కేజీల బంగారం, మరో బ్యాగులో వస్త్రాలతో ఈ నెల 17న ముంబై నుంచి బెంగళూరుకు బయల్దేరారు. అనంతపురం జిల్లా ప్రశాంతి నిలయం రైల్వేస్టేషన్ దాటిన తర్వాత పరిశీలించగా.. వస్త్రాల బ్యాగు మాత్రమే ఉంది. గురువారం రాత్రి బెంగళూరు చేరుకున్న తర్వాత కంటోన్మెంట్ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేరళకు చెందిన బిజయ్, ముంబైలో ఐత్రీ గ్రిఫ్టింగ్ సొల్యూషన్ అనే కంపెనీని నిర్వహిస్తున్నారు. బెంగళూరులోని ఓ జ్యూవెల్స్ సంస్థకు బంగారం బిస్కెట్లు అందించేందుకు వస్తుండగా ఈ చోరీ జరిగింది.

11 కార్లను తగులబెట్టిన డాక్టర్



పోలీసుల అదుపులో గైక్వాడ్

బెల్గావి, జనవరి 19: ఆయనో డాక్టర్. కర్ణాటకలోని బెల్గావ్ వైద్య విద్యా సంస్థలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాడు. అతడిలో ఓ అపరిచితుడు బయటపడ్డాడు! రోడ్డు పక్కన పార్క్ చేసిన 11 కార్లను తగులబెట్టాడు. బెల్గావ్‌లో బుధవారం తెల్లవారుజామున జాదవ్‌నగర్, మిలటరీ క్యాంప్ ప్రాంతాల్లో కార్లను దహనం చేసిన ఘటనలో అమిత్ గైక్వాడ్ (37) అనే వైద్యుడిని పోలీసులు అరెస్టు చేశాడు. ఓ అపార్ట్‌మెంట్‌లో మరో కారును దహనం చేసేందుకు ప్రయత్నిస్తుండగా సమాచారం అందడంతో పట్టుబడ్డాడు.

ప్రపంచం వినాలనుకుంటోంది

- దావోస్ వేదిక చక్కటి అవకాశం
- ప్రపంచమంతా మనను గుర్తించింది
- అందులోంచి మనం లబ్ధి పొందాలి
- ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, జనవరి 19: భారత్ ఆర్థిక విధానాలు, అభివృద్ధి అవకాశాలపై తన నోటి నుంచే వినాలని ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దావోస్‌లో జరగనున్న ప్రపంచ ఆర్థిక వేదిక(వరల్డ్ ఎకనామిక్ ఫోరం) సమావేశానికి హాజరవుతున్న ప్రధాని శుక్రవారం ఒక వార్తా చానెల్‌తో మాట్లాడారు. దావోస్ వేదికపై 125 కోట్ల మంది భారతీయుల విజయగాథను వినిపించడానికి గర్విస్తానని చెప్పారు. భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచమంతా ఈ విషయాన్ని గుర్తించిందని వ్యాఖ్యానించారు. ప్రపంచ వ్యాప్తంగా లభించిన ఈ గుర్తింపు నుంచి భారత్ లబ్ధి పొందాలన్నారు. ఇందుకు దావోస్ వేదిక చక్కటి అవకాశమని చెప్పారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు భారీగా పెరిగాయని ప్రస్తావించారు. ఇలాంటి తరుణంలో భారత్ ఏం చెబుతుందో వినాలని ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురు చూస్తోందన్నారు. అది ప్రభుత్వాధినేత నోటి నుంచి వస్తే మరింత ప్రభావవంతంగా ఉంటుందని చెప్పారు. వృద్ధిరేటుపై వ్యక్తమవుతున్న విమర్శలను ప్రస్తావించగా, విపక్షం వృద్ధిరేటు గురించి మాట్లాడటం ఆహ్వానించదగ్గ పరిణామమని బదులిచ్చారు. విపక్షం విమర్శల కన్నా ఆరోపణలకు ఎక్కువ ప్రాధాన్యమిస్తోందని వ్యాఖ్యానించారు.

జమిలి ఎన్నికలు మంచివే

లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరిగితే మంచిదని, సమయం, డబ్బూ కలిసి వస్తాయని అన్నారు. పండగల్లాగే ఎన్నికల తేదీలు నిర్ణీత తేదీకే రావాలన్నారు. అప్పుడు నేతలు, అధికారులు ఏడాదంతా ఎన్నికల పనిలో నిమగ్నమయ్యే అవసరం ఉండదని చెప్పారు. లోక్‌సభ, శాసనసభ, స్థానిక సంస్థలకు అన్నింటికీ ఒకే ఓటర్ల జాబితా ఉండాలని సూచించారు. ఒకేసారి ఎన్నికలు ఒక బీజేపీకో, మోదీకో సంబంధించిన విషయం కాదని, దేశంలోని ప్రతీ ఒక్కరూ కూర్చొని మేధోమథనం చేయాలని పిలుపునిచ్చారు.

నా బోళాతనం నచ్చింది

దేశాధినేతలను కలిసినపుడు కౌగలించుకోవడాన్ని ప్రధాని మోదీ సమర్థించుకున్నారు. తాను సామాన్య మానవుడినని, దేశాధినేతలు వచ్చినపుడు అనుసరించాల్సిన ప్రొటోకాల్ తనకు తెలియదని, అదే తన బలమని అన్నారు. తన బోళాతనం ప్రపంచ దేశాధినేతలకు నచ్చిందని చెప్పారు. ఆయా దేశాలతో స్నేహ సంబంధాలుండటం కలిసి వచ్చిందన్నారు. తాను దేశాధినేతలను కౌగలించుకోవడంపై కాంగ్రెస్ నేతలు చేసిన విమర్శలకు ఆయన బదులిచ్చారు. "ఇతరుల్లాగే నాకూ శిక్షణ ఇచ్చి ఉంటే నేనూ వాళ్లలాగే పద్ధతిగా కరచాలనాలు చేసేవాణ్ణి. నేను సామాన్యుణ్ణి. నా దేశ భద్రత తప్ప ఇతర విషయాలు నాకు పట్టవు" అన్నారు. "నేను ప్రధానినైనపుడు కూడా ఆయనకు గుజరాత్ తప్ప బయట ఏమీ తెలియదన్నారు. విదేశాంగ విధానాన్ని ఎలా మేనేజ్ చేస్తారని ప్రశ్నించే వారు. అందులో తప్పులేదు. నాకు అనుభవం లేదు. అదే నాకు బలమైంది. నాకు గతమనే మోతబరువు లేదు" అని వ్యాఖ్యానించారు. ప్రపంచ దేశాధినేతల పక్కన నిలబడినపుడు ఏమనిపిస్తుంని ప్రశ్నించినపుడు 125 కోట్ల మంది ప్రతినిధినని అనిపిస్తుందని చెప్పారు.

దావోస్‌లో భారతీయ యోగా

దావోస్ సదస్సులో ప్రతినిధులందరికీ రోజూ యోగా శిక్షణ ఇవ్వనుంది. దేశ విదేశాల నుంచి దాదాపు 1500 మంది ప్రతినిధులు వస్తున్నారు. సదస్సు జరిగే ఐదు రోజులూ ఉదయాన్నే యోగా తరగతులు ఉంటాయి. ఇందుకోసం భారత్ నుంచి ఇద్దరు యోగా ఆచార్యులను తీసుకెళ్తున్నట్లు కేంద్ర పారిశ్రామికాభివృద్ధిశాఖ కార్యదర్శి రమేశ్ అభిషేక్ శుక్రవారం తెలిపారు. మన వంటకాలు రుచి చూపించేందుకు 'ఇండియన్ లాంజ్' ఏర్పాటు చేస్తున్నారు. పైగా స్వాగత సమారోహాన్ని భారత దేశం నిర్వహిస్తుండటం మరో విశేషం. ప్రపంచంలో మనదేశం పాత్రపై ప్రత్యేక చర్చ కూడా ఉంది. దేవెగౌడ తర్వాత దావోస్ ఆర్థిక సదస్సుకు హాజరవుతున్న భారత ప్రధాని మోదీయే.

డోక్లాం మాదే: చైనా

- మా భూభాగంలో మేం నిర్మాణాలు చేపట్టాం
- దీనిపై భారత్ స్పందించకూడదు: చైనా



డోక్లాంలో చైనా నిర్మించిన మిలటరీ కాంప్లెక్స్ (ఉపగ్రహ చిత్రం)

న్యూఢిల్లీ, జనవరి 19: చైనా తన దుర్బుద్ధిని మరోసారి బయట పెట్టుకుంది. డోక్లాం తమదేనని ప్రకటించింది. ఈ ప్రాంతం చైనా అధికార పరిధిలోనే ఉందని ఆ దేశ విదేశాంగ ప్రతినిధి లూ కాంగ్ పేర్కొన్నారు. డోక్లాం ప్రాంతంలో చైనా చేపడుతున్న నిర్మాణాల గురించి ప్రశ్నించినప్పుడు ఆయన స్పందించారు. ఆకట్టడాలన్నీ చట్టబద్ధమైనవేనని, తమ సైనికులు, పౌరులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకే తమ భూభాగంలో ఈ నిర్మాణాలను చేపట్టామని వెల్లడించారు. ఈ విషయంలో భారత్‌తో ఎటువంటి వివాదానికీ తావులేదని ఆయన స్పష్టం చేశారు. నిర్మాణాలకు సంబంధించి భారత్ ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదన్నారు. వారి భూభాగంలో నిర్మాణాలు చేపడితే తాము ఎలా మాట్లాడకుండా ఉన్నామో ఇండియా కూడా అలాగే ఉండాలని ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి, డోక్లాం ప్రాంతంలో చైనా భారీ స్థాయిలో మిలటరీ మిలటరీ బ్యారక్స్, హెలీప్యాడ్స్ ఇతర నిర్మాణాలను చేపట్టింది. భారత సరిహద్దునకు 81 మీటర్ల దూరంలోనే ఈ నిర్మాణాలుండడం ఆందోళన కలిగిస్తోంది. ఈ నిర్మాణాలకు సంబంధించిన శాటిలైట్ దృశ్యాలను ఇటీవల ఓ ఆంగ్ల వార్తా చానల్ ప్రసారం చేసింది.

రద్దయిన నోట్లతో ఏం చేద్దామని?

- పోలీసులకు అర్థంకాని ముఠా ఎత్తుగడ
- 40 శాతం ఇస్తానన్న బెంగళూరు వ్యక్తి
- అతని కోసమే పాత నోట్ల సేకరణ

కాన్పూర్, జనవరి 19: దాదాపు వంద కోట్ల రూపాయలు.. రద్దయిన రూ. 500, రూ. 1000 నోట్లు.. పట్టుబడి 48 గంటలు దాటింది. పదహారు మందిని అరెస్టు చేశారు. కానీ, ఎందుకు ఈ నోట్లను సేకరించారు? వీటిని ఎలా మార్చబోతున్నారు? అన్న విషయాన్ని మాత్రం ఉత్తరప్రదేశ్ పోలీసులు ఇంతవరకు కూపీ లాగలేక పోయారు. రద్దయిన నోట్ల ఖరీదులో 40 శాతం చెల్లిస్తానని బెంగుళూరుకు చెందిన హరికృష్ణ హామీ ఇచ్చాడని, ఆ భరోసాతోనే నోట్లు సేకరిస్తున్నామని పట్టుబడ్డ పదహారు మంది పోలీసులకు తెలిపారు. ఈ డబ్బులు చివరకు ఎవరి వద్దకు వెళ్తున్నాయో వారికి తెలియకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందని యూపీ పోలీసు ఉన్నతాధికారులు వ్యాఖ్యానించారు. కాన్పూరుకు చెందిన బాటనీ ప్రొఫెసర్ సంతోష్ యాదవ్ పాత నోట్లకు కొత్త నోట్లు ఇచ్చే దళారి బాధ్యతను నిర్వర్తిస్తున్నాడు. బెంగళూరుకు చెందిన హరికృష్ణ తరఫున హైదరాబాద్‌కు చెందిన కోటేశ్వర్‌రావు రద్దయిన నోట్లను తీసుకొని వెళ్లాల్సి ఉంది.

'పద్మావత్'ను ఆపలేం: సుప్రీం

న్యూఢిల్లీ, జనవరి 19: పద్మావత్ చిత్రానికి ఇచ్చిన సెన్సార్ సర్టిఫికెట్‌ను రద్దు చేయాలంటూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. దేశవ్యాప్తంగా ఈ సినిమా ప్రదర్శనకు సుప్రీంకోర్టు గురువారం అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో.. 'పద్మావత్' ప్రదర్శన వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగడంతోపాటు శాంతిభద్రతల సమస్య తలెత్తే ప్రమాదముందని, ఈ విషయంపై తక్షణమే విచారణ జరపాలంటూ శుక్రవారం ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. అయితే, ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ ఏఎం ఖన్విల్కర్, జస్టిస్ చంద్రచూడ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిల్‌ను తిరస్కరించింది. 'శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత మాది కాదు. అది ప్రభుత్వం చూసుకోవాల్సిన విషయం. అయినా సీబీఎఫ్‌సీ ఒకసారి సర్టిఫికెట్ ఇచ్చాక అందులో జోక్యానికి ఎలాంటి అవకాశమూ లేదు' అని తేల్చి చెప్పింది. ఇదిలావుండగా, సుప్రీం తీర్పును అధ్యయనం చేశాకే సినిమా విడుదలపై నిర్ణయం తీసుకుంటామని మధ్యప్రదేశ్ సీఎం చౌహాన్ ప్రకటించారు. మరోవైపు, ఈ సినిమా నిర్మాతల తరఫున సుప్రీంకోర్టులో వాదించిన సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వేకు కర్ణిసేన కార్యకర్తల పేరుతో బెదిరింపు ఫోన్‌కాల్స్ వచ్చాయి. దీంతో, ఢిల్లీలోని ఆయన ఆఫీసుకు భద్రత పెంచారు.

అదో చెత్త సినిమా.. చూడొద్దు

"పద్మావత్ ఓ చెత్త సినిమా. దేవుడు మిమ్మల్ని సృష్టించింది ఓ రెండు గంటల సినిమా చూడడానికి కాదు. సమయం వృథా చేసుకోవద్దు. పద్మావత్ కోసం ప్రధాని మోదీ 12 మందితో కమిటీని వేశారు. ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేస్తూ మీకు వ్యతిరేకంగా చట్టం చేసేటప్పుడు మాత్రం ఒక్కరిని కూడా సంప్రదించలేదు. పద్మావత్‌పై ఐక్యంగా పోరాడిన రాజ్‌పుత్‌లను చూసి ముస్లింలు నేర్చుకోవాలి"


– అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం

ఐసిఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ చైర్‌పర్సన్‌గా కవితా రాణి



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసిఎస్ఐ) హైదరాబాద్ చాప్టర్ చైర్‌పర్సన్‌గా కవితా రాణి శాఖమూరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా వైస్ చైర్మన్‌గా రాహుల్ జైన్, కార్యదర్శిగా కెపిసి రావు నియమితులయ్యారు. 2018 సంవత్సరానికి గాను వీరు ఈ బాధ్యతలను నిర్వర్తించనున్నారు. చైర్‌పర్సన్‌గా నియమితులైన కవితా రాణికి కంపెనీ సెక్రటరీగా పద్నాలుగేళ్ల సుదీర్ఘ అనుభవం ఉంది. చాప్టర్ మేనేజింగ్ కమిటీ సభ్యురాలిగా ఏడేళ్లుగా వ్యవహరించిన కవిత.. కోశాధికారి, కార్యదర్శి, వైస్ చైర్‌పర్సన్ బాధ్యతలను నిర్వర్తించారు.

ఐఎస్‌బి కొత్త చైర్మన్ హరీష్ మన్వానీ



హైదరాబాద్(ఆంధ్రజ్యోతి బిజినెస్) : ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బి) కొత్త చైర్మన్‌గా హిందుస్తాన్ యూనీలివర్ నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ హరీష్ మన్వానీ నియమితులయ్యారు. ఏప్రిల్, 2018 నుంచి ఈయన నియామకం అమల్లోకి రానుంది. 2011లో ఐఎస్‌బి బోర్డ్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఆది గోద్రెజ్ నుంచి హరీష్ మన్వానీ ఈ బాధ్యతలను స్వీకరించనున్నారు.2006 ఏప్రిల్ నుంచి హరీష్ మన్వానీ.. ఐఎస్‌బి బోర్డ్ సభ్యుడిగా కొనసాగుతున్నారు. ప్రతిష్ఠాత్మకమైన ఐఎస్‌బి చైర్మన్‌గా వ్యవహరించటం కారణంగా పారిశ్రామిక రంగంలోని స్నేహితులతో కలిసి పనిచేయటం ఎంతో అనుభవాన్ని ఇచ్చిందని ఐఎస్‌బి చైర్మన్ ఆది గోద్రెజ్ అన్నారు. హైదరాబాద్, మొహాలీలోని క్యాంపస్‌లను అత్యుత్తమంగా తీర్చిదిద్దటం కూడా ఎంతో సంతోషాన్ని కలిగించిందని గోద్రెజ్ పేర్కొన్నారు.

మెర్సిడెస్ నుంచి బిఎస్ 6 కారు

ఆటో ఎక్స్‌పోలో అధికారికంగా విడుదల, ధరల ప్రకటన.. లాంఛనంగా పుణె ప్లాంట్ నుంచి ఆవిష్కారం

ముంబై : జర్మనీకి చెందిన ఆటో దిగ్గజం మెర్సిడెస్ బెంజ్ బిఎస్ 6 ప్రమాణాలతో పూర్తిగా దేశీయంగానే తయారైన తొలి ఎస్ క్లాస్ కారును ఆవిష్కరించింది. బిఎస్ 6 ఇంధన కాలుష్య ప్రమాణాలు 2020 ఏప్రిల్ నాటికి అమలులోకి రానుండగా రెండేళ్ల ముందుగానే మెర్సిడెస్ ఈ కారును సిద్ధం చేసింది. పుణె ప్లాంట్ నుంచి శుక్రవారం ఈ కారు వెలుపలికి వచ్చింది. కేంద్ర రవాణా మంత్రి నితిన్ గడ్కరీ కూడా హాజరైన ఈ కార్యక్రమంలో తొలి కారును పుణె ప్లాంట్ నుంచి బయటకు తీసుకు రావడంతో పాటు భారత ఆటోమోటివ్ పరిశోధనా సంఘం (ఎఆర్ఎఐ) నుంచి కేంద్ర మోటారు వాహనాల నిబంధనల (సిఎంవిఆర్) సర్టిఫికేషన్‌ను కూడా సంస్థ అందుకుంది. నానాటికీ పెరిగిపోతున్న వాహన కాలుష్యాన్ని అదుపు చేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం బిఎస్5 ప్రమాణాలను పక్కన పెట్టి ప్రస్తుతం అమలులో ఉన్న బిఎస్4 ప్రమాణాల నుంచి 2020 ఏప్రిల్ నాటికి నేరుగా బిఎస్6 ప్రమాణాలు అమలులోకి తేవాలని నిర్ణయించిన విషయం విదితమే. ప్రస్తుతానికి ఈ కొత్త కారు బిఎస్4 ఇంధనాలతో నడుస్తుందని కంపెనీ ప్రకటించింది. బిఎస్6 ప్రమాణాలతో కార్లు మార్కెట్లోకి తెస్తామని కస్టమర్లకు ప్రకటించిన కట్టుబాటును దీనితో ఆచరణలోకి తెచ్చామని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ రోలాండ్ ఫోల్గర్ ప్రకటించారు. ఈ కారును ఫిబ్రవరిలో జరుగనున్న అంతర్జాతీయ ఆటోమొబైల్ ఎక్స్‌పోలో అధికారికంగా విడుదల చేసి ధర ప్రకటిస్తామని చెప్పారు. ఇది దేశ ఆటోమొబైల్ చరిత్రలో ఒక కీలక మైలురాయి అని, ఇతర కంపెనీలు కూడా బిఎస్6 ప్రమాణాలతో కార్ల తయారీకి మార్గనిర్దేశం చేస్తుందని ఫోల్గర్ అన్నారు.





పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ కస్టమర్లకు డెబిట్ కార్డులు

న్యూఢిల్లీ : పేటీఎం తన పేమెంట్స్ బ్యాంకు కస్టమర్లకు ఫిజికల్ డెబిట్ కార్డును అందుబాటులోకి తెస్తోంది. ఐఒఎస్ డివైజ్‌లను ఉపయోగించి పేమెంట్స్ బ్యాంకు సర్వీసులను వినియోగించుకుంటున్న కస్టమర్లు ఈ కార్డును పొందవచ్చని కంపెనీ తెలిపింది. త్వరలోనే ఆండ్రాయిడ్ ఫోన్లను వినియోగించే వారికి కూడా ఈ డెబిట్ కార్డును అందుబాటులోకి తీసుకురానున్నట్టు కంపెనీ పేర్కొంది. పేటీఎం యాప్ ద్వారా ఈ కార్డు కోసం అప్లయ్ చేసుకోవచ్చు. ఈ కార్డును ఉపయోగించి దుకాణాల్లో షాపింగ్ చేసినప్పుడు చెల్లింపులు జరపవచ్చు. పేమెంట్స్ బ్యాంకు ఖాతా కలిగిన కస్టమర్లకు పేటీఎం ఇప్పటికే వర్చువల్ డెబిట్ కార్డును అందిస్తోంది. ఈ కార్డు పైన ఉన్న నెంబర్ ఆధారంగా ఆన్‌లైన్‌లో కొనుగోళ్లు జరిపే అవకాశం కల్పిస్తోంది. ఇప్పుడు ఇతర బ్యాంకుల డెబిట్ కార్డు మాదిరిగా ఉన్న కార్డును అందించడం ద్వారా అవసరమైతే ఎటిఎం నుంచి నగదును కూడా ఉపసంహరించుకునే అవకాశం ఉంటుంది. ఐఫోన్ వినియోగదారులకు భీమ్ యుపిఐ సదుపాయాన్ని కూడా పేటీఎం అందుబాటులోకి తెచ్చింది.

22,834 హోండా కార్ల రీకాల్

న్యూఢిల్లీ: ఎయిర్‌బ్యాగ్ లోపాలను సవరించేందుకు అంతర్జాతీయంగా చేపట్టిన కార్ల రీకాల్ ప్రక్రియలో భాగంగా భారత మార్కెట్ నుంచి మరో 22,834 కార్లను వెనక్కి పిలిచినట్లు హోండా ప్రకటించింది. అందులో హోండా అకార్డ్, సిటీ, సివిక్, జాజ్ మోడళ్లున్నాయి. ఇప్పటివరకు భారత్‌లో హోండా రీకాల్ చేసిన కార్ల సంఖ్య 3.13 లక్షల యూనిట్లకు చేరుకుంది. ఈ దఫా 2013లో తయారు చేసిన మోడళ్లను వెనక్కి పిలిచినట్లు హోండా కార్స్ ఇండియా లిమిటెడ్ తెలిపింది. జపాన్‌కు చెందిన టకాటా గ్రూప్ ఈ ఎయిర్ బ్యాగులను తయారు చేసింది.

త్వరలో విజయవాడ నుంచి అంతర్జాతీయ సర్వీసులు

దేశీ సంస్థలు సిద్ధం.. విదేశీ సంస్థలతో సంప్రదింపులు.. ముంబైకి విమాన సర్వీసు ప్రారంభించిన అశోక్ గజపతిరాజు

విజయవాడ (ఆంధ్రజ్యోతి) : అమరావతి రాజధాని ప్రాంతం నుంచి దేశ ఆర్థిక రాజధాని ముంబైకి విమాన అనుసంధానం శుభపరిణామమని, త్వరలో విజయవాడ నుంచి అంతర్జాతీయ సర్వీసులు ప్రారంభమవుతాయని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి పి అశోక్ గజపతిరాజు అన్నారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ముంబైకి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసును శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. వారంలో మంగళ, శుక్ర, ఆదివారాలు ఈ సర్వీసు ఇక్కడి నుంచి ఉదయం 9.45 గంటల సమయంలో ముంబైకి బయలుదేరుతుంది. విజయవాడ ఎయిర్‌పోర్టులో మరికొద్ది రోజుల్లో ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ విభాగాలు కూడా ఏర్పాటవుతాయని, ఇది జరిగిన తర్వాత ఇదే సర్వీసు అంతర్జాతీయ సర్వీసుగా దుబాయి, షార్జాలకు వెళుతుందని విమానాశ్రయం వర్గాలు తెలిపాయి. ఎన్నో అవరోధాలను అధిగమించి విజయవాడ ఎయిర్‌పోర్టును అభివృద్ధి చేయటం జరుగుతోందని రాజు ఈ సందర్భంగా అన్నారు. ముంబై విమానాశ్రయం అత్యంత రద్దీగా ఉందని, అక్కడ స్లాట్ దొరకటం చాలా కష్టంగా మారిందని చెప్పారు. అయినప్పటికీ విజయవాడ నుంచి ముంబైకి ఒక విమాన సర్వీసును నడిపించేందుకు ఒక స్లాట్ ఇప్పించటం జరిగిందన్నారు.

ముంబై నుంచి ప్రపంచంలోని అనేక దేశాలకు విమాన కనెక్టివిటీ ఉంటుందని, చాలా సులభంగా విదేశాలకు వెళ్ళవచ్చునని చెప్పారు. విజయవాడ ఎయిర్‌పోర్టుకు అంతర్జాతీయ హోదా రావటం మంచి విషయమన్నారు. రన్‌వే విస్తరణ పనులు కూడా చురుగ్గా జరుగుతున్నాయని, డిసెంబరు నాటికి పనులు కూడా పూర్తవుతాయని చెప్పారు. రన్‌వే విస్తరణ పూర్తికాగానే పూర్తిగా అంతర్జాతీయ సర్వీసులకు విజయవాడ ఎయిర్‌పోర్టు సిద్ధమౌతుందని చెప్పారు. గల్ఫ్ దేశాలతో పాటు ఇతర విదేశాలకు ఇక్కడి నుంచి అంతర్జాతీయ విమాన సర్వీసులు నడిపేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్టు చెప్పారు. అంతర్జాతీయ సర్వీసులు నడపటానికి స్వదేశీ విమానాలు సిద్ధంగా ఉన్నాయని, విదేశీ విమానయాన సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నట్టు చెప్పారు. రన్‌వే విస్తరణకు భూములు ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్టు చెప్పారు. మరో నెల రోజుల్లో విజయవాడ విమానాశ్రయం నుంచి కార్గో సేవలను ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ మాట్లాడుతూ విజయవాడ నుంచి అంతర్జాతీయ సర్వీసులు ప్రారంభమైతే దీనిని మించినది ఉండదని చెప్పారు. ఢిల్లీకి ఒక సర్వీసుతో ప్రారంభమై మూడు సర్వీసులకు చేరుకుందని, ముంబాయి సర్వీసు ద్వారా రానున్న రోజుల్లో మరిన్ని సర్వీసులకు దోహదపడుతుందనిచెప్పారు. విజయవాడ ఎయిర్‌పోర్టు నవ్యాంధ్రప్రదేశ్‌లో అత్యంత కీలకంగా మారుతోందని మచిలీపట్నం ఎంపీ కొణకళ్ళ నారాయణరావు అన్నారు.





విజయవాడ-ముంబై విమాన సర్వీసు ప్రారంభం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఉద్యోగి దివ్య. చిత్రంలో అశోక్ గజపతిరాజు, కేశినేని నాని, గద్దె రామ్మోహన్, బోడె ప్రసాద్. ముంబై నుంచి వచ్చిన విమానానికి నీరు చల్లి స్వాగతం పలుకుతున్న దృశ్యం

బిట్‌కాయిన్ ఇన్వెస్టర్లకు పన్ను తాఖీదులు

న్యూఢిల్లీ: బిట్‌కాయిన్ వంటి క్రిప్టో కరెన్సీల్లో పెట్టుబడులకు సంబంధించి వేలాది మందికి కేంద్రం పన్ను నోటీసులు జారీ చేసింది. ఐటీ నోటీసులందుకున్న వారిలో టెకీ లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, జువెల్లర్స్ కూడా ఉన్నారు. ఈ మధ్యకాలంలో బిట్‌కాయిన్‌తో పాటు ఇతర క్రిప్టోకరెన్సీలకు డిమాండ్ అనూహ్యంగా పెరిగింది. వీటి విలువ శరవేగంగా పెరుగుతూ రావడం ఇందుకు కారణమైంది. గత నెలలో ఐటీ శాఖ అధికారులు హైదరాబాద్‌తోపాటు దేశంలోని క్రిప్టోకాయిన్ ట్రేడింగ్ ఎక్ఛేంజ్‌లన్నింటిలో సర్వేలు నిర్వహించారు. గడిచిన 17 నెలల కాలంలో ఈ కరెన్సీలో 350 కోట్ల డాలర్ల (రూ.22,750 కోట్లు)విలువైన లావాదేవీలు జరిగినట్లు ఐటీ శాఖ సర్వేలో వెల్లడైంది.

హైదరాబాద్‌లో సన్‌రియో ఎల్‌ఇడి టీవీ ప్లాంట్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మేకిన్ ఇండియాకు అనుగుణంగా హైదరాబాద్ సమీపంలోని మేడ్చల్‌లో ఎల్‌ఇడి టీవీ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు సన్‌రియో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జి వేణు వెల్లడించారు. కంపెనీ ఇప్పటికే ఢిల్లీ సమీపంలోని నోయిడాలో ప్లాంట్‌లో రోజుకు 800 ఎల్‌ఇడి టీవీల ఉత్పత్తి సామర్థ్యం గల ప్లాంట్‌ను నిర్వహిస్తోందని చెప్పారు. కార్యకలాపాల విస్తరణలో భాగంగా మేడ్చల్‌లో 20 కోట్ల రూపాయల పెట్టుబడితో కొత్త ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఆర్నెళ్లలో ఈ ప్లాంట్ అందుబాటులోకి రానుందని చెప్పారు. ఇప్పటి వరకు కార్పొరేట్ రంగానికి ఎల్‌ఇడి టీవీలను సరఫరా చేస్తుండగా రానున్న కొద్ది నెలల్లో రిటైల్ మార్కెట్లోకి అడుగుపెట్టనున్నట్లు వేణు తెలిపారు.

27,28 తేదీల్లో హైదరాబాద్‌లో ఎంఎస్ఎంఇ వరల్డ్ ఎక్స్‌పో

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఉత్పత్తులకు ప్రాచుర్యం కల్పించే ఉద్దేశంతో ఈ నెల 27, 28 తేదీల్లో సన్‌రియో ఆల్ ఇండియా ఎంఎస్ఎంఇ వరల్డ్ ఎక్స్‌పో -2018ను నిర్వహిస్తున్నట్లు ఎంఎస్ఎంఇ వరల్డ్ ఫౌండర్ శ్రీకాంత్ గంపా వెల్లడించారు. శుక్రవారం నాడిక్కడ ఎక్స్‌పో వివరాలను వెల్లడించిన సందర్భగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ ఇసిఐఎల్ సమీపంలోని నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ (ఎన్ఎస్ఐసి)లో ఈ ఎక్స్‌పోను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఎక్స్‌పోలో 100కు పైగా స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తుండగా పది వేల మందికి పైగా సందర్శకులు వస్తారని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. కెమికల్, ఎలక్ట్రానిక్స్, మెషినరీ రంగాలకు చెందిన పరిశ్రమలు తమ ఉత్పత్తులను ప్రదర్శించనున్నాయని ఆయన పేర్కొన్నారు. ఎక్స్‌పోలో భాగంగా బిజినెస్ టు బిజినెస్ (బి2బి) సమావేశాలు నిర్వహిస్తున్నట్లు శ్రీకాంత్ తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సు ద్వారా 25 కోట్ల రూపాయల వ్యాపారాన్ని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సదుపాయాలపై అవగాహన కల్పించనున్నట్లు శ్రీకాంత్ తెలిపారు. అలాగే నిధుల సమీకరణ, టెక్నాలజీ బదలాయింపు, భాగస్వామ్యాలు, మార్కెటింగ్, బ్రాండింగ్ వంటి విభాగాల్లో ఎంఎస్ఎంఇలకు తోడ్పాటునందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రిలయన్స్ లాభం రూ.9423 కోట్లు

కలిసొచ్చిన రిఫైనింగ్ మార్జిన్లు.. ఒక త్రైమాసికంలో గరిష్ఠ లాభం నమోదు



న్యూఢిల్లీ : దేశీయ పారిశ్రామిక దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ డిసెంబరు 31వ తేదీతో ముగిసిన మూడో త్రైమాసికంలో 25 శాతం వృద్ధితో 9,423 కోట్ల రూపాయల లాభం ఆర్జించింది. టెలికాం అనుబంధ విభాగం జియో లాభాల్లోకి ప్రవేశించడంతో పాటు రిఫైనింగ్ మార్జిన్లు కూడా పెరగడం సంస్థ ప్రోత్సాహకమైన ఫలితాలు ప్రకటించడానికి కారణమయింది. ఒక త్రైమాసికంలో రిలయన్స్ ప్రకటించిన అత్యధిక లాభం ఇదే. జియో వాణిజ్యపరంగా కార్యకలాపాలు ప్రారంభించిన రెండో త్రైమాసికంలోనే లాభాల బాట పట్టింది. అక్టోబరు-డిసెంబరు త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ లాభం 25 శాతం పెరిగి 9,423 కోట్ల రూపాయలు కాగా స్టాండ్‌ఎలోన్ లాభం 5.4 శాతం వృద్ధితో 8,454 కోట్ల రూపాయలయిందని కంపెనీ ప్రకటించింది. కన్సాలిడేటెడ్ లాభాలపరంగా ఒక్కో షేరుపై కంపెనీ ఆర్జించిన లాభం 16 రూపాయలు. గత ఏడాది ఇదే కాలంలో కంపెనీ ఆర్జించిన లాభం 7,533 కోట్ల రూపాయలు కాగా ఒక్కో షేరుపై ఆర్జన 12.8 రూపాయలు. మూడో త్రైమాసికంలో ఒక్కో బ్యారెల్ క్రూడాయిల్ శుద్ధిపై 11.6 డాలర్ల ఆదాయం వచ్చినట్టు ప్రకటించింది. రిలయన్స్ కంపెనీ స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్ అయిన 40వ వార్షికోత్సవం సందర్భంగా తాము అద్భుతమైన ఫలితాలు ప్రకటించగలిగామని కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముకేశ్ అంబానీ అన్నారు. 1978 జనవరిలో ఆర్ఐఎల్ స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టింగ్ అయింది. ఈ త్రైమాసికంలో పెట్రోకెమికల్ విభాగం విస్తరణ ప్రాజెక్టులు ప్రారంభించడం, ఆ విభాగంలో భారీ పెట్టుబడుల ప్రభావం ఫలితాలపై కనిపించడం మొదలయిందని ఆయన చెప్పారు. తమ రిఫైనింగ్ మార్జిన్లు వరుసగా 12 త్రైమాసికాలుగా రెండంకెల వృద్ధిని సాధిస్తున్నాయని ఆయన తెలిపారు. పెట్రోకెమికల్ ప్రాజెక్టుల విస్తరణ పనులన్నీ పూర్తి కావడంతో రిఫైనింగ్‌లో తమ పన్ను చెల్లింపు ముందు లాభం 5753 కోట్ల రూపాయలకు చేరిందని, అలాగే పన్ను చెల్లింపులకు ముందు కన్సాలిడేటెడ్ లాభం 13,789 కోట్ల రూపాయలని, ఈ రెండూ కూడా ఒక త్రైమాసికంలో రికార్డు అని కంపెనీ తెలిపింది. కాగా డిసెంబరు 31వ తేదీ నాటికి కంపెనీ రుణభారం 2,13,206 కోట్ల రూపాయలుంది. సంస్థ వద్ద ఉన్న నగదు నిల్వ 78,617 కోట్ల రూపాయలు.

లాభాల్లోకి జియో

రిలయన్స్ టెలికాం విభాగం జియో క్యు3లో తొలి లాభాలు ప్రకటించింది. కంపెనీ ఆదాయం 6,879 కోట్ల రూపాయలు కాగా ఎబిటా 2,628 కోట్ల రూపాయలని కంపెనీ తెలిపింది. డిసెంబరు 31వ తేదీ నాటికి కంపెనీ కస్టమర్ల సంఖ్య 16.01 కోట్లకు చేరింది. క్యు3లో ఈ విభాగం ఆదాయాలు 11.9 శాతం, ఎబిటా 38.2 శాతం పెరిగాయి. ఈ విభాగం సాధించిన అద్భుతమైన ఫలితాలు ఆ వ్యాపారంలో ఉన్న మౌలిక శక్తిని, సామర్థ్యాలను, కంపెనీ అనుసరిస్తున్న వ్యూహాల సమర్థతను నిరూపిస్తున్నాయని ముకేశ్ అన్నారు.

రిటైల్ లాభం 82 శాతం అప్

కంపెనీకి చెందిన రిటైల్ విభాగం రిలయన్స్ రిటైల్ పన్ను చెల్లింపు ముందు లాభాల్లో (పిబిటి) 82 శాతం వృద్ధిని నమోదు చేసింది. గత ఏడాది క్యు3తో పోల్చితే ఈ విభాగం ఆర్జించిన పిబిటి 333 కోట్ల రూపాయల నుంచి 606 కోట్ల రూపాయలకు దూసుకుపోయింది. ఇదే సమయంలో ఈ విభాగం నుంచి వచ్చిన ఆదాయం 8688 కోట్ల రూపాయల నుంచి 18,798 కోట్ల రూపాయలకు చేరింది. ఈ త్రైమాసికంలో కంపెనీ 72 రిటైల్ స్టోర్లను తమ నెట్‌వర్క్‌కు జత చేసింది. దీంతో డిసెంబరు చివరి నాటికి రిలయన్స్ రిటైల్ స్టోర్ల సంఖ్య 750 నగరాల్లో 3751కి చేరింది.

Q3 ఆర్థిక ఫలితాలు

లాభాలను పెంచి చూపిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్

మొండి పద్దుల కేటాయింపుల్లో తేడాలు.. ఆర్‌బిఐ తనిఖీలో బయటపడిన బండారం .. అంగీకరించిన బ్యాంకు



ముంబై: పద్దుల నిర్వహణలో పక్కాగా, పారదర్శకంగా ఉంటుందని పేరున్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఖాతాల్లోనూ డొల్లతనం బయటపడింది. ఆస్తుల నాణ్యత వర్గీకరణ, వాటి కోసం జరిపిన కేటాయింపుల్లో భారీ వ్యత్యాసాలు గుర్తించిన ఆర్‌బిఐ.. ఇప్పటికే బ్యాంక్‌పై మొట్టికాయలు వేసింది కూడా. గత త్రైమాసిక ఫలితాల విడుదల సందర్భంగా బ్యాంక్ ఈ విషయాన్ని బ్యాంక్ అధికారికంగా ఒప్పుకుంది. గత ఆర్థిక సంవత్సరానికి లాభాలను పెంచి చూపినట్లు ఈ రెండో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంక్ స్వయంగా అంగీకరించింది. అసలుకైతే 2016-17 ఆర్థిక సంవత్సరంలో రూ.14,028.24 కోట్ల లాభాన్ని ఆర్జించగా.. ఆ మొత్తాన్ని రూ.14,549.66 కోట్లకు పెంచి చూపినట్లు వెల్లడించింది. అంతేకాదు మొండిబకాయిల పద్దులకు సంబంధించి నిబంధనల ప్రకారం కేటాయింపులు జరపలేదని ఒప్పుకుంది. ఆస్తుల వర్గీకరణకు సంబంధించిన అస్పష్టత కారణంగా ఈ విధంగా జరిగిందని బ్యాంకు వివరణ ఇచ్చింది. క్యు3 ఫలితాల వెల్లడి సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో, మార్చి 2017నాటికి మూడు రుణ ఖాతాలకు సంబంధించి వర్గీకరణలో తేడాలున్నట్టు ఆర్‌బిఐ గుర్తించిందని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ప్రకటించింది. బ్యాంక్ పద్దుల సమీక్ష ప్రక్రియలో భాగంగా ఈ విషయం ఆర్‌బిఐ దృష్టికొచ్చింది.

అయితే, ఆ రుణ ఖాతాలు ఎవరికి సంబంధించినవనే వివరాలను మాత్రం బ్యాంక్ బయటపెట్టలేదు. గతంలో ప్రకటించిన దానితో పోలిస్తే.. గడిచిన ఆర్థిక సంవత్సరానికి స్థూల ఎన్‌పిఎల్లో రూ.2,051 కోట్లు, నికర ఎన్‌పిఎల్లో రూ.1,258.37 కోట్ల వ్యత్యాసం ఉందని బ్యాంక్ వెల్లడించింది. మొండి బకాయిల కోసం జరిపిన కేటాయింపులు వాస్తవానికంటే రూ.793.39 కోట్లు తగ్గాయని వివరించింది. ఎన్‌పిఎల వర్గీకరణ, వాటి కోసం కేటాయింపుల్లో వ్యత్యాసాల కారణంగానే లాభాల్లోనూ తేడా వచ్చిందని బ్యాంక్ తెలిపింది.

క్యు3 లాభంలో 20 శాతం వృద్ధి

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మూడో త్రైమాసికానికి (క్యు3) హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లాభం 20 శాతం పెరిగి రూ.4,642.6 కోట్లకు చేరుకుంది. వడ్డీ ఆదాయం పుంజుకోవడం ఇందుకు దోహదపడింది. కేటాయింపులు పెరగడం లాభాల జోరుకు కళ్లెం వేశాయి. క్యు3లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం రూ.10,314.3 కోట్లకు పెరిగింది. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి ఈ విలువ రూ.8,309.1 కోట్లుగా నమోదైంది. వార్షిక ప్రాతిపదికన బ్యాంక్ కేటాయింపులు మాత్రం రూ.715.8 కోట్ల నుంచి రూ.1,351.4 కోట్లకు పెరిగింది. స్థూల ఎన్‌పిఎలు 1.05 శాతం నుంచి 1.29 శాతానికి, నికర ఎన్‌పిఎలు 0.32 శాతం నుంచి 0.44 శాతానికి పెరిగాయి.

విప్రో లాభంలో 8 శాతం క్షీణత

రూ.1 మధ్యంతర డివిడెండ్


న్యూఢిల్లీ: దేశంలో మూడో అతిపెద్ద సాఫ్ట్‌వేర్ సంస్థ విప్రో మూడో త్రైమాసిక (క్యు3) లాభం 8.4 శాతం క్షీణించి రూ.1,931.3 కోట్లకు పరిమితమైంది. గత ఆర్థిక సంవత్సరంలో ఇదేకాలానికి కంపెనీ ప్రాఫిట్ రూ.2,109.6 కోట్లుగా ఉంది. డిసెంబరు 2016తో ముగిసిన త్రైమాసికంలో రూ. 13,687.8 కోట్లుగా నమోదైన విప్రో ఆదాయం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి రూ.13,669 కోట్లుగా ఉంది. గడిచిన త్రైమాసికంలో కంపెనీ ఖర్చులు 2.2 శాతం పెరిగి రూ.11,830 కోట్లుగా నమోదయ్యాయి. సంస్థ క్యు3 ఫలితాలకు సంబంధించి మరిన్ని ముఖ్యాంశాలు..



- గడిచిన మూడు నెలల్లో సంస్థకు ఐటి సేవల ద్వారా 201.3 కోట్ల డాలర్ల ఆదాయం సమకూరింది. అంతక్రితం త్రైమాసికంతో పోలిస్తే రెవెన్యూ దాదాపు అదే స్థాయిలో ఉండగా.. వార్షిక ప్రాతిపదికన 5.8 శాతం వృద్ధి చెందింది. రెండో త్రైమాసిక ఫలితాలు ప్రకటించిన సందర్భంగా సంస్థ క్యు3 ఆదాయాన్ని 201.4- 205.4 కోట్ల డాలర్ల స్థాయిలో అంచనా వేసింది. కానీ, తాజా గణాంకాలను బట్టి చూస్తే సంస్థ అంచనాలను అందుకోలేకపోయింది. మార్చి 2018తో ముగిసే నాలుగో త్రైమాసికం(క్యు4)లో రెవెన్యూ 203.3-207.3 కోట్ల డాలర్ల స్థాయిలో ఉండవచ్చని విప్రో అంచనా వేస్తోంది.
- క్యు3 ఫలితాల విడుదల సందర్భంగా సంస్థ వాటాదారులకు షేర్ ఒక్కింటికి రూ.1 మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది.
- బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా (బిఎఫ్ఎస్ఐ) విభాగం భారీ వృద్ధితో పాటు హెల్త్‌కేర్ రంగం నుంచి ఐటి సేవలకు డిమాండ్ పుంజుకుంటున్న నేపథ్యంలో సంస్థ వ్యాపారం వృద్ధిపథంలో నిలకడగా ముందుకెళ్తోందని విప్రో సిఇఒ అబిదాలీ జెడ్ నీముచ్‌వాలా అన్నారు. భవిష్యత్ ఆదాయ అంచనాల్లోనూ ఇది స్పష్టంగా ప్రతిబింబిస్తుందన్నారు.
- ప్రస్తుతం విప్రోకు 25 శాతం ఆదాయం డిజిటల్ విభాగం నుంచే సమకూరుతోంది. మూడో త్రైమాసికంలో ఐటి ప్రొడక్ట్స్ నుంచి రెవెన్యూ రూ.450 కోట్లు (7 కోట్ల డాలర్లు)గా నమోదైంది.
- గత ఏడాది డిసెంబర్ చివరినాటికి విప్రోలో 1,62,553 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.
- బిఎస్ఇలో వారాంతం ట్రేడింగ్ ముగిసేసరికి విప్రో షేర్ల ధర 0.74 శాతం పెరిగి రూ.328..45 వద్దకు చేరుకున్నాయి.

ఐటిసి లాభం రూ.3,090 కోట్లు

న్యూఢిల్లీ: సిగరెట్ల తయారీ నుంచి ఎఫ్ఎంసిజి ఉత్పత్తుల వరకు పలు రంగాల్లోకి విస్తరించిన ఐటిసి లిమిటెడ్ ఆశాజనక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికం (అక్టోబరు-డిసెంబరు)లో సంస్థ లాభం 16.75 శాతం వృద్ధి చెంది రూ.3,090.20 కోట్లకు ఎగబాకింది. ఖర్చులు తగ్గడం సంస్థకు ప్రధానంగా కలిసివచ్చింది. గత ఆర్థిక సంవత్సరంలో ఇదేకాలానికి ఐటిసి లాభం రూ.2,646.73 కోట్లుగా నమోదైంది. సిగరెట్ల వ్యాపారం తీవ్ర ఒత్తిడి నెదుర్కోవడంతో పాటు అగ్రి బిజినెస్‌లో ట్రేడింగ్ అవకాశాలు తగ్గినప్పటికీ సంస్థ వ్యాపారం నిలకడైన పనితీరు కనబర్చగలిగిందని ఐటిసి పేర్కొంది. శుక్రవారం సంస్థ విడుదల చేసిన ఆర్థిక ఫలితాల నివేదిక ముఖ్యాంశాలు..



- మూడో త్రైమాసికంలో ఐటిసి ఆదాయం రూ.10,579.11 కోట్లకు పరిమితమైంది. డిసెంబరు 2016తో ముగిసిన మూడు నెలల కాలానికి కంపెనీ ఆదాయం రూ.14,257.90 కోట్లుగా ఉంది. జిఎస్‌టి అమలుతో పరోక్ష పన్నుల విధానంలో సమూల మార్పులు వచ్చిన నేపథ్యంలో ప్రస్తుత ఫలితాలను గత గణాంకాలతో పోల్చలేమని ఐటిసి అభిప్రాయపడింది.
- డిసెంబరు 2016తో ముగిసిన త్రైమాసికంలో రూ.10,303.71 కోట్లుగా నమోదైన సంస్థ ఖర్చులు గత ఏడాది ఇదేకాలానికి రూ.6,362.4 కోట్లకు తగ్గాయి.
- తమిళనాడులో ఎంట్రీ టాక్స్‌కు సంబంధించి సుప్రీం కోర్టు నుంచి సానుకూల తీర్పు వచ్చిన నేపథ్యంలో గతంలో ఇందుకోసం జరిపిన రూ.412.90 కోట్ల కేటాయింపులను తిరిగి సంస్థ ఖాతాలోకి క్రెడిట్ చేసుకోవడం కూడా మూడో త్రైమాసిక లాభాల పెరుగుదలకు కారణమైంది.
- సిగరెట్లతోపాటు ఎఫ్ఎంసిజి ఉత్పత్తుల వ్యాపారం ద్వారా రూ.7,500.97 కోట్ల ఆదాయం సమకూరింది. గత ఆర్థిక సంవత్సరంలో మూడో కాలానికి ఈ విభాగ రాబడి రూ.10,857.23 కోట్లుగా ఉంది.
- హోటళ్ల వ్యాపారం ద్వారా ఆదాయం వార్షిక ప్రాతిపదికన రూ.370.51 కోట్ల నుంచి రూ.404.44 కోట్లకు పెరిగింది.

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం	వెండి	రూపాయి డాలర్	ముడి చమురు
35511.58	10894.70	30175	38885	63.84	68.54
▲ 251.29	▲ 77.70	▲ 120	▼ 5	▲	▼

ముంబై 10 గ్రాములు (99.9 స్వచ్ఛత)



అదే జోరు

జిఎస్‌టి రేట్ల తగ్గింపు, క్యూ3 ఫలితాల కిక్

» 10900 తాకిన నిఫ్టీ, మరో 250 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్

» వరుసగా ఏడో వారం లాభాలతో ముగింపు

ముంబై: స్టాక్ మార్కెట్ వెనుక చూపు అన్నదే లేకుండా పరుగులు తీస్తోంది. శుక్రవారం నాడు కూడా మంచి జోరుతో దూసుకుపోయి ఏడో వారంలో కూడా మెరుగైన లాభాలతో క్లోజయింది.

కొత్త సంవత్సరం ప్రారంభం నుంచి ఇప్పటివరకు ట్రేడింగ్ జరిగిన 15 సెషన్లలో సెన్సెక్స్ 1700 పాయింట్లు పెరిగి రికార్డు సృష్టించింది. తొలి రోజున నమోదైన 244 పాయింట్ల నష్టం మినహాయిస్తే అడపాదడపా ఏర్పడిన చిన్న పుల్‌బ్యాక్ కరెక్షన్లు తప్పితే సెన్సెక్స్ ఏ రోజుకారోజు కొత్త రికార్డులు నమోదు చేస్తూ వచ్చింది. ఈ వారంలో కూడా ఒక్క మంగళవారం మినహా మిగతా నాలుగు రోజులూ కొత్త రికార్డులనే నమోదు చేసింది.

స్టాక్ ఇండెక్సులు వరుసగా లాభాలు నమోదు చేస్తూ కొత్త గరిష్ఠ స్థాయిల్లో క్లోజ్ కావడం ఇది మూడో రోజు. నిఫ్టీ ఒక దశలో 10900 పాయింట్ల స్థాయిని కూడా దాటింది. గురువారం పొద్దు పోయిన తర్వాత 29 రకాల వస్తుసేవలపై జిఎస్‌టి రేట్లు తగ్గిస్తున్నట్టు ఆర్థిక మంత్రి చేసిన ప్రకటన, కొన్ని కార్పొరేట్ కంపెనీలు మూడో త్రైమాసికానికి ప్రకటించిన ప్రోత్సాహకమైన లాభాలు మార్కెట్ కొత్త శిఖరాలకు దూసుకుపోయేందుకు దోహదపడ్డాయి. ఈ జోష్‌తో ఇంట్రాడేలో 35542.17 పాయింట్ల వరకు దూసుకుపోయిన సెన్సెక్స్ చివరికి 251.29 పాయింట్ల లాభంతో 35511.58 పాయింట్ల వద్ద ముగిసింది. మూడు వరుస సెషన్లలో సెన్సెక్స్ 740.53 పాయింట్లు లాభపడగా వారం మొత్తం మీద 919 పాయింట్లు లాభపడింది. నిఫ్టీ ఇంట్రాడేలో 10906.85 పాయింట్ల ఆల్‌టైమ్ హైని తాకి చివరికి 77.70 పాయింట్ల లాభంతో 10894.70 వద్ద ముగిసింది. వారం మొత్తం మీద నిఫ్టీ 213.45 పాయింట్లు పెరిగింది. గత కొద్ది రోజుల ట్రెండ్‌కు భిన్నంగా తాజా ర్యాలీకి విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ) అండగా నిలిచారు. దేశీయ ఆర్థిక సంస్థలు అమ్మకాలు సాగించాయి. సెబి వద్ద అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం గురువారంనాడు ఎఫ్‌పిఐలు 1895 కోట్ల రూపాయల విలువ గల షేర్లను కొనుగోలు చేయగా దేశీయ సంస్థలు 657 కోట్ల రూపాయల అమ్మకాలు సాగించాయి. బ్యాంకెక్స్ 1.52 శాతం లాభంతో ర్యాలీకి అండగా నిలవగా రియల్టీ, ఇన్‌ఫ్రా, పిఎస్‌యు, యంత్ర పరికరాలు, మెటల్, ఐటి, ఆటో ఇండెక్సులు తర్వాతి స్థానంలో నిలిచాయి.

దూసుకుపోయిన సైయెంట్

ప్రోత్సాహకమైన ఆర్థిక ఫలితాలు ప్రకటించడంతో పలు కంపెనీల షేర్లు శుక్రవారం మంచి లాభాలు ఆర్జించాయి. హైదరాబాద్‌కు చెందిన ఐటి సర్వీసుల సంస్థ సైయెంట్ షేరు 12.42 శాతం లాభపడి బిఎస్ఇలో 653.10 రూపాయల వద్ద క్లోజైంది. ఇంట్రాడేలో ఈ షేరు 16.18 శాతం లాభపడి 675 రూపాయల వరకు వెళ్లింది. జుబిలెంట్ ఫుడ్ వర్క్స్, యస్ బ్యాంక్, అదానీ పోర్ట్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ కూడా అదే బాట పట్టాయి. ప్రోత్సాహకమైన క్యూ3 ఫలితాల కారణంగా జుబిలెంట్ ఫుడ్‌వర్క్స్ షేరు 8 శాతం, అదానీ పోర్ట్స్ 5 శాతం, యస్ బ్యాంక్ 2 శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఒక శాతం లాభపడ్డాయి.


● నోవార్టిస్ అనుబంధ సంస్థ శాండోజ్‌తో భాగస్వామ్య ఒప్పందం కుదిరినట్టు వార్తలతో బయోకాన్ షేరు 6 శాతం లాభపడింది. ఈ షేరు బిఎస్ఇలో ఇంట్రాడేలో 52 వారాల గరిష్ఠ స్థాయి 575.90 రూపాయలను తాకింది. ఈ భాగస్వామ్యం కింద ఉభయ సంస్థలు కలిసి ప్రపంచ మార్కెట్ల కోసం ఇమ్యునాలజీ, అంకాలజీ విభాగాల్లో బయోసిమిలర్లు ఉత్పత్తి చేస్తాయి.

అంబర్ ఇష్యూ భారీ హిట్

ఎయిర్ కండిషనర్ల తయారీ విభాగంలోని అంబర్ ఎంటర్‌ప్రైజెస్ పబ్లిక్ ఇష్యూ చివరి రోజు 165.31 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. 600 కోట్ల రూపాయల సమీకరణ లక్ష్యంగా కంపెనీ 49,27,351 షేర్లు విక్రయానికి పెట్టగా 81,45,50,121 బిడ్లు దాఖలయ్యాయి. షేరు ధర పరిధిని 855-859 రూపాయలుగా కంపెనీ ప్రకటించింది.

గెలాక్సీ సర్ఫెక్టెంట్స్ ఇష్యూ ధర రూ.1,470-1,480


త్వరలో జారీ చేయనున్న పబ్లిక్ ఇష్యూలో షేరు ధర కనిష్ఠ, గరిష్ఠ స్థాయిలను 1,470-1,480 రూపాయలుగా గెలాక్సీ సర్ఫెక్టెంట్స్ ప్రకటించింది. ఒక్కోటి 10 రూపాయల ముఖ విలువ గల 63,31,674 షేర్లను ఇష్యూలో భాగంగా మార్కెట్లోకి జారీ చేస్తున్నారు. ఇష్యూ ఈ నెల 29న ప్రారంభమై 31న ముగుస్తుంది. గృహ పరిశుభ్రత, వ్యక్తిగత సౌందర్య విభాగాల్లో ఉత్పత్తులు తయారుచేసే ఈ సంస్థకు మహారాష్ట్రలోని తారాపూర్, తలోజా, గుజరాత్‌లోని ఝగాడియా సహా అమెరికా, ఈజిప్టుల్లో మొత్తం ఏడు తయారీ ప్లాంట్లున్నాయి.



బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	30,970	30,750	31,080	30,620	30,190
క్రితం ముగింపు	---	30,750	30,980	30,600	30,040
22 క్యారెట్లు	28,680	28,500	28,590	28,380	28,760
క్రితం ముగింపు	---	28,500	28,500	28,410	28,610
వెండి (కిలో)	40,000	40,300	39,900	39,900	42,000
క్రితం ముగింపు	---	40,300	40,000	40,000	42,000

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.60 — నెక్ (100 గుడ్లు)



హైదరాబాద్	402.00	చిత్తూరు	403.00
వరంగల్	404.00	చెన్నై	410.00
విజయవాడ	412.00	నమక్కల్	395.00
గోదావరి	412.00	బెంగళూరు	405.00
విశాఖపట్నం	412.00	ముంబై	447.00

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	85.00	విజయవాడ	85.00
కరీంనగర్	86.00	గుంటూరు	85.00
వరంగల్	85.00	ఒంగోలు	87.00
మహబూబ్‌నగర్	85.00	చిత్తూరు	77.00
కర్నూలు	85.00	నెల్లూరు	86.00
విశాఖపట్నం	77.00	అనంతపురం	82.00
గోదావరి	85.00		



ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో..)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	57.93	67.17
పౌండ్	80.58	93.44
యూరో	71.02	82.37
ఆస్ట్రేలియా డాలర్	46.41	53.71
బహ్రెయిన్ దినార్	156.87	179.77
కువైట్ దినార్	175.05	218.06
ఒమని రియాల్	153.62	175.75
సౌదీ రియాల్	15.40	18.26
సింగపూర్ డాలర్	43.91	52.02
యుఎఇ దిరమ్	15.76	18.43

ఏడాదిలో 510 ఆడి కార్ల విక్రయం

తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న డిమాండ్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): తెలుగు రాష్ట్రాల్లో ఆడి కార్లకు డిమాండ్ పెరుగుతోందని ఆడి హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ సంఘ్వి తెలిపారు. గత ఏడాదిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో 510 కార్లను విక్రయించామని, ఇందులో 414 కార్లను హైదరాబాద్‌లో, 96 కార్లను వైజాగ్ షోరూమ్‌ల ద్వారా విక్రయించినట్టు ఆయన చెప్పారు. ఈ ఏడాది అమ్మకాల్లో రెండంకెల వృద్ధి నమోదు కావచ్చని ఆయన తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లోని లగ్జరీ కార్ల మార్కెట్లో తమ వాటా 20 శాతం ఉందని చెప్పారు. రెండో తరం ఆడి క్యూ5 కారును శుక్రవారంనాడిక్కడ విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కారు ప్రారంభ ధర 53.25 లక్షల రూపాయలు. పాత మోడల్‌తో పోల్చితే దీని బరువు 90 కిలోలు తగ్గిందని, భద్రతా ఫీచర్లను మరింతగా పెంచారని ఆయన చెప్పారు. పవర్ డెలివరీ 8 శాతం, ఇంధన సామర్థ్యం 20 శాతం మేర పెరిగిందని తెలిపారు. 7.9 సెకన్ల వ్యవధిలోనే 0-100 కిలో మీటర్ల వేగాన్ని క్యూ5 అందుకుంటుందని, గరిష్ఠంగా గంటకు 218 కిలో మీటర్ల వేగంతో ప్రయాణిస్తుందని ఆయన చెప్పారు. ఆడి వర్చువల్ కాక్‌పిట్, ఎంఎంఐ నావిగేషన్ , ఎంఎంఐ టచ్, స్మార్ట్‌ఫోన్ ఇంటర్‌ఫేస్, ఫోన్ బాక్స్, క్యుఐ-వైర్‌లెస్ చార్జింగ్ వంటి ఫీచర్లు ఈ కారులో ఉన్నాయన్నారు. ఇప్పటికే తొమ్మిది కార్లకు బుకింగ్స్ జరిగినట్టు చెప్పారు.



ఆడి క్యూ5తో రాజీవ్ సంఘ్వి

2020 నాటికి రూ.26,000 కోట్లు

భారత పబ్లిక్ క్లౌడ్ మార్కెట్‌పై రిలయన్స్ జియో డైరెక్టర్ ఆకాశ్ అంబానీ అంచనా



ముంబై : ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉన్న భారత్‌లో 2020 నాటికి పబ్లిక్ క్లౌడ్ మార్కెట్ ఏకంగా 53 శాతం వృద్ధి చెంది 400 కోట్ల డాలర్ల (రూ.26,000 కోట్లు)కు చేరుకుంటుందని రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ డైరెక్టర్ ఆకాశ్ అంబానీ అన్నారు. శుక్రవారం నాడిక్కడ ఇండియా డిజిటల్ ఓపెన్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆకాశ్.. ఓపెన్ సోర్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్‌చెయిన్, ఓపెన్‌స్టాక్ వంటి వాటిపై అనర్గళంగా మాట్లాడారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ పెద్ద కుమారుడైన ఆకాశ్ రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఒక సమావేశంలో మాట్లాడటం ఇదే తొలిసారి. 2018 నాటికి భారత పబ్లిక్ క్లౌడ్ మార్కెట్ 260 కోట్ల డాలర్లకు చేరుకోవటమే కాకుండా 2020 నాటికి 400 కోట్ల డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు ఆకాశ్ చెప్పారు. భారత క్లౌడ్ మార్కెట్ ఇప్పటికే 180 కోట్ల డాలర్లకు చేరుకుందని గార్ట్‌నర్ ఇంక్ వెల్లడించిందని ఆయన పేర్కొన్నారు. వినియోగదారులకు బహిర్గతంగా ప్రొవైడర్స్ సంస్థలు క్లౌడ్ కంప్యూటింగ్ టెక్నాలజీలను వినియోగించుకునే విధంగా తోడ్పాటునందించే విధానాన్ని పబ్లిక్ క్లౌడ్ కంప్యూటింగ్‌గా వ్యవహరిస్తారు. పబ్లిక్ క్లౌడ్ సర్వీసుల ద్వారా రీసోర్సెస్ షేరింగ్ టెక్నాలజీల ఎంపిక పెద్ద ఎత్తున అందుబాటులోకి వస్తుందని గార్ట్‌నర్ వెల్లడించింది. కాగా ఓపెన్ నెట్‌వర్క్ ఆటోమేషన్ ప్లాట్‌ఫామ్ (ఓఎన్‌ఎపి) సహా పలు ప్రాజెక్టుల్లో రిలయన్స్ జియో పాలుపంచుకుంటోందని ఆకాశ్ అంబానీ తెలిపారు. టెక్నాలజీని మరింత వృద్ధి పథంలోకి తీసుకువెళ్లేందుకు ఓఎన్‌ఎపి తోడ్పాటు ఎంతగానో ఉంటుందని ఆకాశ్ అంబానీ పేర్కొన్నారు.

కీలకంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్..

రానున్న రోజుల్లో అందరికీ ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ (ఎఐ) కీలకంగా ఉండనుందని ఆకాశ్ అంబానీ అన్నారు. అంతేకాకుండా ఎఐ ప్రాజెక్టులకు ఓపెన్ సోర్స్ కీలకమైన ఇన్నోవేషన్‌గా ఉండనుందని తెలిపారు. క్లౌడ్‌కు సంబంధించి టెక్నాలజీ ఆధారిత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో బ్రాడ్‌బ్యాండ్ కూడా కీలకంగా ఉంటుందని ఆకాశ్ వెల్లడించారు. ఓపెన్ స్టాక్ ప్రపంచంలోనే అతిపెద్ద ఓపెన్ సోర్స్ క్లౌడ్ ప్రాజెక్ట్‌గా ఉందని, రిలయన్స్ జియో సహా ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలోని 60 డేటా సెంటర్లు తమ ప్రాజెక్టుల కోసం దీన్ని ఉపయోగించుకుంటున్నాయని చెప్పారు. కాగా భారత్‌లో అగ్మెంటెడ్ రియాల్టీ (ఎఆర్), వర్చువల్ రియాల్టీ (విఆర్) ఇంకా తొలి దశలో ఉందని అయితే రానున్న ఐదేళ్లలో ఇది ఏటా 50 శాతం వృద్ధితో దూసుకుపోయే అవకాశం ఉందన్నారు. 2017 సంవత్సరం అంతా బ్లాక్‌చెయిన్, బిట్‌కాయిన్ జోష్‌తో డిజిటల్ కరెన్సీ హవా నడిచిందని, వీటన్నింటికి ఓపెన్ సోర్స్ ప్లాట్‌ఫామ్ కీలకంగా వ్యవహరించిందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో భారత్‌లో బ్యాంక్స్/ఫిన్‌టెక్, హెల్త్‌కేర్, రియల్ ఎస్టేట్, విద్య, 5జి, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, వ్యవసాయ రంగాలు ప్రతి భారతీయుని జీవితంపై ప్రభావం చూపుతాయని అన్నారు.

బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు (BSE)

ACI INFOCOM 7.5(7.89)1
ADITYA SPIN. 9.52(10)10780
AGRO TECH FO 688.9(710.8)2446
AISHWARYA TE 10.14(10.56)8446
ALPHAGEO (I) 895.9(907.35)7093
ALU FLUORIDE 129.75(128.95)6971
AMAR RAJA BA 824.5(832.4)16404
ANDHRA BANK 56.4(55.7)124549
ANDHRA CEMEN 13.16(13.39)123640
ANDHRA PETRO 64.7(63.05)79590
ANJANI PORTL 246(242.15)120
ASTRA MICRO 116.2(115.8)58527
AUROB.PHARMA 643.35(645.85)124042
AVANTEL LTD 478.2(499.75)10105
AVANTI FEEDS 2459.6(2433.55)8281
B.N.RATHI SE 47.65(48.5)6745
BALAJI AMINE 694.05(691.35)10398
BAMBINO AGRO 306.05(310.55)4773
BARTRONICSIN 14.57(14.65)16610
BHAGIRA.CHEM 328.75(321)2548
BHAGYA INL 44.3(44.3)20445
BHARATFIN 1008.8(1003.35)30288
BNR UDYOG 31.5(30.45)287
CAMBRIDGE 96.95(98.9)10473
CAT TECHN. 1.34(1.36)2000
CCHHL 17.1(16.75)30001
CCL PRODUCTS 294.15(287.15)7188
CELESTIAL 19.4(19.1)24852
CIL SECURITS 36.25(35.1)872
COROM INTER 572.8(556.6)8138
CUBEX TUBING 26.7(27.5)8516
CYBERMATE 3.63(3.76)53446
CYIENT 653.1(580.95)236529
DANLAW TECH. 82.5(85)4017
DECAN CEMENT 611(603.6)994
DHAN ROTO SP 39(40.1)1644
DIAMONPOWER 19.4(20.25)64233
DIVI'S LAB. 1095.5(1086.9)16903
DQ ENT 18.2(17.9)29337
DR.REDDY'S 2487.5(2465.65)27108
EMPEE SUGARS 4.61(4.81)36005
EVEREST ORG. 153.9(160.3)9606
FACOR ALLOYS 3.85(3.78)177611
FIRSTOBJ 15.15(15.25)6137
GATI LTD. 137.4(139.4)293332
GAYATRI BIO 10.3(9.88)13739
GAYATRI PROJ 218.3(213.45)30032
GENNEX LAB 4.94(5.06)488361
GMR INFRASTR 22.65(22.75)6055616
GODAVARI DRU 38.85(37.95)4619
GOLDST INFRA 215.55(213.55)15834
GOLDSTONE EN 17.1(17.95)12901
GRANULES (I) 135.9(136.05)130705
GVK POWERINF 22.05(23.1)1435598
HBL P SYS 63.9(64.3)234275
HERITGFOOD 802.65(804.05)1541
HIND.FLUROCA 15.62(14.89)19993
HINDUSTN BIO .56(.54)2760
I.C.S.A. IND 5.52(5.81)15690
INCAP LTD. 114.3(116.45)4587
IPAPPM 364.55(357.95)26914
IVRCL LTD 5.84(5.99)327110
KAKATIYA CEM 384.3(391.6)7682
KALLAM SPG. 22.75(22.7)26381
KARAN WOO-SN 1.44(1.38)200
KAVERI SEED 510.3(511.95)40403
KCP LTD 149.4(150.15)29379
KERNEX MICRO 57.05(60.05)7381
KNR CONST 302.55(306.8)27589
KREBS BIOCHM 151.45(146.85)1156
LANCO INFRA 2.05(2.15)3813466
LOKESH MACH 71.1(70.8)12118
LOTUS CHOC 46.05(41.9)87960
MADHUCON PRJ 33.5(33.75)29309
MOLD-TEK TEC 71.8(71.8)9537
MOSCHIP SEMI 40.4(40.8)224593
MSR INDIA 39.65(39.5)6078
N C L IND. 282.2(279.25)22958
NACLIND 56.85(57.15)37276
NATCO PHARM 1014.85(1005.75)27906
NCC 126.3(123.2)419670
NEHA INTER. 8.27(8.7)84597
NETTLINX LTD 87.8(89.55)15861
NEULAND LAB. 878.25(873.8)2108
NIHAR INFO 14.5(14.5)233
NILE LTD. 947.15(968.4)5184
NTL 4.7(4.94)15661
OIL COUNTRY 54.4(54.15)43227
PADMALAYA TE 6(5.98)10217
PALRED 106.75(96.95)47588
PANYAM CEMEN 61.6(61.55)8703
PENNAR STEEL 63.65(64.9)99075
PFL INFOTECH 11.14(11.72)2211
PHYTOCHEM I. 71(70.4)7127
PITTI LAMIN. 95.9(96.15)12912
POKARNA LTD 229.4(227)5354
PRAJAY ENGS. 17.1(16.73)29142
PREMIER EXPL 440.8(444.2)1617
PRISM CEMENT 142.1(139.5)417319
RAIN 432.45(419.1)859148
RAJ PACKAGIN 41.6(40.25)7637
RAJVIR IND 42.3(44.5)200
REG.CERAMIC 7.65(8.05)5102
RESTILE CER. 8.66(8.95)9493
SAGAR CEM. 1050.9(1070.8)2000
SAMKRG PIST. 336.8(340.6)8014
SAMPRE NUTRI 82.6(85.5)5313
SANGHI IND. 133(135.55)32529
SATVAH.ISPAT 31.35(31.8)4592
SAVEN TECHNO 22.85(23.6)11126
SIBAR AUTO 14.63(13.94)11927
SMPL 1.59(1.66)57749
SMS PHARMACE 101.6(100.75)15253
SREE RAYALA 207.8(215.6)3355
STEEL EXCH 34.3(35.55)51608
SUJANA INDUS 1.11(1.16)107186
SURANATP 6.18(6.04)8060
SURYACHAKRA 1.59(1.62)122063
SURYAMBA SP 73.35(70.05)6298
SURYLAK.COTT 98.35(95.55)10865
SUVEN LIFE S 198.6(200.45)59475
TAJ GVK HOTL 185.65(181.9)27292
TANLA 39.2(38.8)161865
TRANSCORP IN 42(42.45)10024
TRANSGENE BI 2.47(2.49)29559
TRANSPORT CO 284.7(279.4)3288
USHER AGRO 8.46(8.88)17504
VICEROY HOTE 18.95(19.15)86286
VIJAY TEXTIL 53(54.55)10368
VIMTA LABS 174.45(173.4)3400
VIRAT CRANE 46(45.8)4510
VIRINCHI 130.8(130.4)66228
VISAKA IND. 769.85(773.9)37931
VISTA PHARMA 47(47)344910
VIVIMED LABS 94.95(96.2)194307
VST INDUS. 3100(3030.4)909
WATERBASE 310.8(319.25)273075
XLENERGY 4.24(4.46)6201
YBRANTDIGI 7.02(7.28)320095
ZEN TECH 127(127.9)34260
ZENOTECH 48.5(48.7)12675

ఎన్ఎస్ఇ-500 (NSE)

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

AARTIDRUGS 698(715.95)14742
AARTIIND 1126.35(1112.85)21710
ABAN 230.05(232.9)2444981
ABB 1585.85(1541.9)105094
ABFRL 167.5(165.5)355524
ABGSHIP 12.85(13)9815
ACC 1829.5(1839)267132
ADANIENT 199.7(195.25)14032888
ADANIPORTS 433.45(416.25)7588904
ADANIPOWER 38.05(36.95)15908701
ADANITRANS 228.35(227.75)892009
AEGISCHEM 289.8(284.5)182369
AHLUCONT 372.6(386)69248
AIAENG 1599.8(1581.1)29933
AJANTPHARM 1560.05(1533.2)158597
AKZOINDIA 1877.2(1856.55)6990
ALBK 70.8(69.9)2265859
ALLCARGO 194.35(196.55)585885
ALOKTEXT 3.8(4)2342352
AMARAJABAT 825(832.7)265376
AMBUJACEM 268.6(275.65)1942776
AMTEKAUTO 26.85(27.1)198383
ANANTRAJ 71.3(71.9)2277589
ANDHRABANK 56.5(55.75)1904482
APARINDS 827.7(824.5)17320
APLLTD 547.05(540.85)24822
APOLLOHOSP 1139.4(1116.45)152932
APOLLOTYRE 264.8(261.85)1621095
ARVIND 449.45(450.35)789140
ASHIANA 178.7(178.6)107859
ASHOKA 227.8(230.15)88039
ASHOKLEY 121.05(120.9)9786893
ASIANPAINT 1189.9(1188.25)722692
ASTRAL 837.5(837.4)16681
ASTRAZEN 1118.65(1118.35)4754
ATUL 2892.95(2945)43444
AUROPHARMA 643.2(645.85)3438426
AVANTIFEED 2454.9(2436.25)60005
AXISBANK 590.25(584.8)3897048
BAJAJ-AUTO 3210.4(3201.2)143928
BAJAJCORP 499.7(503.35)95800
BAJAJELEC 530.75(529.7)341618
BAJAJFINSV 4973.05(4922.6)110406
BAJAJHIND 14.75(14.7)4979312
BAJAJHLDNG 2800.5(2724.7)27815
BALKRISIND 1139.65(1125)253493
BALLARPUR 16.3(16.4)2000414
BALMLAWRIE 251.45(249.1)82255
BALRAMCHIN 122.7(125.95)2225060
BANKBARODA 165.4(162.35)8533716
BANKINDIA 164.95(160.5)3467324
BASF 2219.3(2201.4)12135
BATAINDIA 716.25(720.8)553594
BBTC 1601.25(1579.6)153916
BEML 1513.6(1508.85)314228
BERGEPAINT 246.65(253.1)1096385
BFUTILITIE 512(510.6)713655
BGRENERGY 135.65(135.8)156833
BHARATFIN 1006.35(1004.3)282222
BHARATFORG 735.75(720.9)688556
BHARTIARTL 497.9(495)8982201
BHEL 97.55(97.45)4371119
BHUSANSTL 64.95(66.45)2162348
BIOCON 569.35(539.6)8746829
BIRLACORPN 1158(1175.95)52735
BLISSGVS 202.85(201.05)956295
BLUEDART 4645.5(4707.2)9187
BLUESTARCO 773.85(766.9)60846
BOMDYEING 254.5(250.1)6367073
BOSCHLTD 19976.15(19903.7)15241
BPCL 477.3(470.25)3908165
BRFL 88.3(90)339939
BRIGADE 291.8(295.65)48037
BRITANNIA 4684.45(4631.5)65593
CADILAHC 441.55(437.6)1331752
CANBK 362.7(349.3)3213833
CAPF 764.45(755.2)2170979
CARERATING 1390.95(1389.25)30552
CASTEXTECH 6.1(6.25)456491
CASTROLIND 187.75(186.45)996986
CCL 293.6(286.7)158747
CEATLTD 1866.85(1872.35)329218
CENTRALBK 73.8(73.7)328477
CENTURYPLY 346.6(341.25)161975
CENTURYTEX 1409.4(1383.9)514662
CERA 3627.45(3639.05)4898
CESC 1109.05(1106.05)610442
CHAMBLFERT 154.4(157.4)284811
CHENNPETRO 446.5(437.4)454052
CHOLAFIN 1322.7(1314.6)55034
CIPLA 602.75(603.65)818518
CLNINDIA 623.65(631.35)24986
COALINDIA 284(283.05)2574759
COLPAL 1150.95(1159.2)135295
CONCOR 1473.65(1439.1)457207
COROMANDEL 574.35(555.8)160592
CORPBANK 39.35(39.55)208592
COX&KINGS 262.25(260.5)168859
CRISIL 1965.2(1960.3)13931
CUB 175.9(176.8)408638
CUMMINSIND 903.3(906.2)200329
CYIENT 653.55(581.55)1860861
DABUR 363.8(364.65)565302
DALMIABHA 3028.4(3098.3)67655
DBCORP 352.75(355.85)149869
DBREALTY 71.7(68.4)1535193
DCBBANK 189.65(184.15)2233703
DCMSHRIRAM 569.1(568.05)240256
DEEPAKFERT 389.85(388.7)130769
DELTACORP 337.3(324.15)4695678
DEN 121.5(122.7)822551
DENABANK 26.1(25.9)3014394
DHANUKA 782.1(774.5)23123
DHFL 612.5(590.15)3241773
DISHTV 72.65(72.75)4671111
DIVISLAB 1098.3(1090.4)322347
DLF 249.3(250.2)6511361
DREDGECORP 747(760.55)235069
DRREDDY 2490.35(2461.5)240896
DYNAMATECH 1951.45(1988.65)3781
ECLERX 1540.2(1528.45)49062
EDELWEISS 280.05(274.3)2167017
EICHERMOT 28009.45(27954.4)32459
EIDPARRY 358.75(357.25)74361
EIHOTEL 198.75(202.6)235031
ELECTCAST 35.25(35.85)511425
ELGIEQUIP 302.1(300.1)18217
EMAMILTD 1262.25(1261.15)31629
ENGINERSIN 180.55(178.25)1587376
EROSMEDIA 224.55(223.2)500722
ESCORTS 772.45(757.05)780987
ESSDEE 81.65(85.85)21739
ESSELPACK 296.25(293.55)18680
EVEREADY 443.55(449)50646
EXIDEIND 221.2(222.25)1192245
FCONSUMER 68.25(67.75)3164550
FDC 238.55(238.15)38027
FEDERALBNK 103.15(102.15)13469524
FINCABLES 741.75(711.15)97311
FINPIPE 665.2(645.4)352156
FLFL 372.1(375.4)38467
FORTIS 145.45(144.1)3609020
FSL 44.7(44.65)6043452
GAIL 468.75(468.5)3365073
GATI 137.65(139.35)1630314
GDL 237.8(238.3)63197
GEPIL 934.65(929.75)64555
GESHIP 450.95(446.65)118309
GET&D 425.4(426.85)38227
GILLETTE 6682.35(6606.25)5710
GLAXO 2473.6(2473.25)15802
GLENMARK 624.3(625.75)320742
GLOBOFFS 37.05(38.25)23842
GMDCLTD 149.75(151.15)368991
GMRINFRA 22.65(22.75)68548824
GODFRYPHLP 989.8(985.45)50067
GODREJCP 1050.95(1035.15)641915
GODREJIND 621.85(609.75)323086
GODREJPROP 824.05(795.35)140872
GPPL 153.15(153.35)254942
GRANULES 135.6(135.85)1191952
GREAVESCOT 137.25(136.6)941983
GREENPLY 371.35(364.45)63558
GRINDWELL 547.4(545.4)637126
GRUH 687.8(598.1)2765145
GSFC 152.5(150.3)1793284
GSKCONS 6641.4(6625.65)12242
GSPL 211.1(214.1)592738
GUJFLUORO 888.85(875.75)33577
GUJGASLTD 866.75(877.3)29339
GULFOILLUB 923.25(916.4)15746
GVKPIL 22.05(23.05)5303183
HATHWAY 42.1(41.8)879723
HAVELLS 547.6(552.1)977335
HCC 36.9(36.65)14424200
HCL-INSYS 58.5(55.85)3687269
HCLTECH 958.3(954.25)2374219
HDFC 1901.25(1896.8)2833442
HDFCBANK 1952.2(1934.3)2863997
HDIL 60.9(61.6)14005100
HEIDELBERG 162.35(162.9)333719
HEROMOTOCO 3589.75(3593.35)295410
HEXAWARE 350.4(347)640391
HFCL 32.5(31.05)10465278
HIMATSEIDE 391.7(397.6)127671
HINDALCO 258(253.9)5898314
HINDCOPPER 86.9(87.2)2409283
HINDPETRO 416.2(411.75)2808244
HINDUNILVR 1362.45(1356.95)1491194
HINDZINC 299.35(308.3)2349471
HMT 38.8(39.3)7535
HMVL 252.65(254.6)37327
HONAUT 17913.8(17751.95)337
HOTELEELA 21.55(21.45)594145
HSIL 482.05(479.2)44410
HTMEDIA 108.65(106.65)727542
IBREALEST 241.4(230.2)5406141
IBULHSGFIN 1301.8(1243.7)2323606
ICICIBANK 353.6(346.15)18812611
ICRA 3969.05(3990.2)1037
IDBI 60.55(60.15)3092832
IDEA 102.3(101.1)10480663
IDFC 58(58.9)19144603
IFBIND 1419.25(1423.35)49766
IFCI 30.3(30)18861440
IGARASHI 840.6(839.35)27568
IIFL 700.35(696.85)117400
IL&FSTRANS 81.35(79.85)356620
INDHOTEL 142.45(140.6)793174
INDIACEM 184.7(182.45)6787732
INDIANB 381.25(376.6)727977
INDOCO 274.45(266.7)103140
INDUSINDBK 1684(1680.1)497099
INEOSSTYRO 1062.25(1071.35)4842
INFRATEL 346.05(343.8)7653870
INFY 1143.45(1152.7)2994139
INGERRAND 819.75(822.7)17196
INOXLEISUR 284.6(280.45)64856
INOXWIND 135.9(135.65)115751
INTELLECT 174.9(174.85)302432
IOB 23.15(23.1)766431
IOC 385.95(378.05)4136950
IPAPPM 364.8(358.15)112149
IPCALAB 579.8(584.75)115956
IRB 236.85(239.2)1624990
ITC 274.55(273.4)25710521
J&KBANK 76.15(76.5)421849
JAGRAN 176.35(173.5)33842
JAICORPLTD 187.65(188)1808817
JBCHEPHARM 326.15(320.05)81055
JBFIND 203.3(203.3)58738
JCHAC 2687.85(2653.75)7664
JETAIRWAYS 793.2(791.25)3427052
JINDALPOLY 381.85(384.55)107534
JINDALSTEL 264.15(264.35)16084560
JISLJALEQS 136(133.1)14359560
JKCEMENT 1128.15(1141.3)24425
JKIL 320.4(321.5)102905
JKLAKSHMI 433.65(443.35)104130
JKTYRE 179.7(175.35)2128221
JMFINANCIL 166.95(159.55)3063727
JPASSOCIAT 21.7(20.85)98659778
JPINFRATEC 15.75(16.55)5134545
JPPOWER 7.45(7.55)3317244
JSWENERGY 91.7(89.3)6267547
JSWHL 1792.8(1768.35)2511
JUBILANT 879.95(898.6)1666503
JUBLFOOD 2093.3(1943.35)5277319
JUSTDIAL 556.65(557.65)8823865
JYOTHYLAB 375.45(375.7)610573
KALPATPOWR 468.25(471.3)70249
KANSAINER 526.75(543.25)217345
KEC 359.8(362.05)415606
KESORAMIND 145.75(149.45)763922
KIRLOSENG 391.7(378.75)102325
KITEX 298.2(298.5)35987
KOLTEPATIL 372.75(368.55)213503
KOTAKBANK 1060.55(1046.5)4304314
KPIT 196.65(192.3)1383995
KRBL 629.65(613.7)356030
KSCL 510.6(510.5)247074
KSK 17.25(16.45)2152379
KTKBANK 158.85(158)3649719
KWALITY 100.95(102.7)1370251
L&TFH 172.25(171.1)2484342
LAKSHVILAS 141.65(141.05)487574
LAOPALA 664.6(640.4)84612
LAXMIMACH 6116.9(6081.35)2141
LICHSGFIN 562(551.85)1239016
LITL 2(2.1)6360329
LT 1371.45(1360.8)2127776
LUPIN 924.1(921.05)1343268
M&M 765.4(759.25)2005133
M&MFIN 468.6(474.4)1913739
MAGMA 174.7(174.85)928846
MAHINDCIE 240.85(238.65)150978
MAHLIFE 529.65(512.15)57607
MANAPPURAM 119.65(115.6)10146477
MANPASAND 427.95(430.35)71396
MARICO 314.1(311)488384
MARKSANS 44.4(43.95)3574926
MARUTI 9323.95(9368.7)542339
MAYURUNIQ 517.6(525.2)20634
MCDOWELL-N 3713.95(3683.5)350646
MCLEODRUSS 180.65(183.2)411300
MERCK 1487.4(1483.65)46389
MHRIL 368.5(364.1)19131
MINDACORP 208.3(206.95)300207
MINDTREE 702.4(684.15)2401933
MMTC 64.2(64.75)1017824
MOIL 239.4(241.25)442103
MONSANTO 2594.45(2540.45)5583
MOTHERSUMI 382.3(378.8)1094491
MOTILALOFS 1419.7(1398.3)86113
MPHASIS 789.55(794.35)215672
MRF 69156(68804.45)7715
MRPL 125.95(126)1012424
MTNL 25.95(26.25)2107761
MUTHOOTFIN 434.25(431.2)390996
NATCOPHARM 1022.4(1010.25)290092
NATIONALUM 77(75.3)8551619
NAUKRI 1406.55(1364.9)25262
NAVKARCORP 199.8(195.5)237222
NCC 126.7(123.25)6478859
NETWORK18 54.6(54.55)891222
NHPC 29.85(29.45)5989066
NIITTECH 728.05(693.2)2243894
NITINFIRE 6.95(7.25)387902
NLCINDIA 104.65(105.1)503988
NMDC 146.4(143.8)2747379
NTPC 172.75(172.15)3197248
OBEROIRLTY 507(503.25)86215
OFSS 4094.05(4026.65)16975
OIL 374.65(376)377289
OMAXE 228.35(228.85)201733
ONGC 193.7(194.1)5046015
ORIENTBANK 122.8(120.85)1519990
ORIENTCEM 167.4(167.6)59538
ORISSAMINE 1921.9(1929)3102
PAGEIND 22050.8(22196.25)11221
PARSVNATH 25.1(26.15)304741
PCJEWELLER 587.35(581.1)4264021
PEL 2793.95(2758.7)113371
PERSISTENT 769.1(752.3)143252
PETRONET 237.05(235.85)3574679
PFC 120.2(119.25)5320281
PFIZER 2123(2100.3)33049
PFS 36.65(36.85)903921
PGHH 9415.9(9394.3)8893
PHOENIXLTD 606.8(604.1)77028
PIDILITIND 890.35(893.2)185507
PIIND 997.15(994.2)352310
PNB 176.4(170.5)21519974
POLARIS 411.75(406.55)99971
POWERGRID 196.1(197)4546247
PRAJIND 112.9(113.25)1142726
PRESTIGE 310.8(309.9)192892
PRISMCEM 141.9(139.25)1977994
PTC 115.9(114.4)1310709
PUNJLLOYD 23.55(23.8)1931733
PURVA 147.65(148.95)376810
PVR 1469.05(1457.15)104438
RADICO 365.55(341.5)4861617
RAIN 432.35(418.8)3833360
RAJESHEXPO 821.95(830.9)425954
RALLIS 266.8(265.45)415091
RAMCOCEM 785.55(789.65)139688
RAMCOSYS 511.05(517.3)22144
RATNAMANI 1062.65(1057.6)11380
RAYMOND 1081.9(1062)373026
RCF 101.25(101.95)4985495
RCOM 29.45(29.35)120503938
RECLTD 156.45(152.95)5260279
REDINGTON 189.55(189.6)155587
RELAXO 638.2(650.4)32148
RELCAPITAL 529.25(526.15)7654131
RELIANCE 931.3(919.7)4559564
RELINFRA 517.85(506.5)3445081
RENUKA 15.95(15.85)2812606
REPCOHOME 683.85(670.75)279638
RIIL 560.75(559.75)541987
RKFORGE 825.2(801.15)14989
RNAVAL 49.9(50.1)10621733
ROLTA 68.5(70.7)1919170
RPOWER 48.9(48.7)23589935
RTNPOWER 7.4(7.45)6745831
RUCHISOYA 19.05(19.2)1544141
SADBHAV 411.3(408.4)119068
SADBHIN 147.6(142.55)170226
SAIL 93.3(92.3)12912880
SANOFI 4743.15(4677.9)16888
SBIN 309.25(303.25)18461642
SCHAEFFLER 5618(5680.95)4946
SCHNEIDER 122.35(122.65)151676
SCI 88.9(90.55)910244
SHARDACROP 443.35(440.25)205324
SHILPAMED 586.9(581)19268
SHK 306.45(290.3)1446961
SHOPERSTOP 517.65(516.85)56171
SHREECEM 18354.6(18421.6)14943
SHRIRAMCIT 2052.65(2071.4)5517
SIEMENS 1299.35(1297.4)240579
SIMPLEXINF 601.65(587)30784
SINTEX 24.2(23.9)4171905
SITINET 24.95(24.8)160041
SJVN 34.9(35.4)784843
SKFINDIA 1827.8(1837.25)4821
SMLISUZU 869(864.95)18133
SNOWMAN 60.25(60)1774755
SOBHA 535.85(545.45)276089
SOMANYCERA 860.95(877.6)13445
SONATSOFTW 303.8(291.15)618385
SOUTHBANK 32.25(31.8)8753963
SPARC 496.85(494.9)196774
SREINFRA 100.55(99.5)1715063
SRF 1909.8(1921.05)215314
SRTRANSFIN 1428(1456.3)553986
STAR 805.75(802)157592
STCINDIA 164.1(165.75)26299
SUNDARMFIN 2033.1(1989.4)107957
SUNDRMFAST 556.15(542.5)158579
SUNPHARMA 572.1(576.7)4693971
SUNTV 1050.2(1039)1066033
SUPREMEIND 1462.3(1406.75)106706
SUVEN 198.35(200.7)212990
SUZLON 15.1(14.85)35398031
SWANENERGY 229.7(213)2808435
SYMPHONY 1999.3(1967.45)13691
SYNDIBANK 78.95(77.15)3927672
SYNGENE 615.8(591.6)188308
TAKE 165.95(161.45)215519
TATACHEM 724.65(728.65)644579
TATACOFFEE 159.9(156.4)633628
TATACOMM 633.85(634.1)373829
TATAELXSI 1037.95(1033.3)853690
TATAGLOBAL 308.35(305.45)3653286
TATAMOTORS 418.05(418.95)3894062
TATAMTRDVR 243.7(242.6)1883916
TATAPOWER 92.2(90.6)4545029
TATASPONGE 1174(1139.45)375026
TATASTEEL 753(751.75)3217972
TBZ 136.65(131.3)862117
TCS 2959.3(2918.2)910000
TECHM 552.9(552.65)1951962
TECHNO 395.1(390.05)88506
TEXRAIL 109.3(109.25)939319
THERMAX 1293.4(1288)117497
THOMASCOOK 249.95(247.2)1468265
TIDEWATER 7079(7080.65)1474
TIMKEN 922.75(907.65)20083
TITAN 891.45(885.85)1483177
TNPL 442.55(441.8)130336
TORNTPHARM 1430.5(1430.9)84651
TORNTPOWER 302.8(292.95)2871058
TREEHOUSE 14.35(14.5)25827
TRIDENT 84.9(85.1)500249
TRITURBINE 133.6(134)81706
TTKPRESTIG 8644(8505.6)29934
TTML 7.1(7.2)962154
TV18BRDCST 59.45(59.7)6435198
TVSMOTOR 715.2(719.95)465416
TVSSRICHAK 3621(3646.25)2152
TVTODAY 452.7(450.5)176032
UBL 1096.05(1081.15)295009
UCOBANK 31.2(31.05)631908
UFLEX 468.4(464.1)104601
ULTRACEMCO 4300(4408.65)311100
UNICHEMLAB 363.5(361.35)235307
UNIONBANK 141.35(137.9)3300807
UNITECH 9.05(8.8)41552319
UPL 802.35(800.5)1023467
VAIBHAVGBL 688.15(711.65)233918
VAKRANGEE 446.6(436.6)2155303
VEDL 331.65(326.7)7650044
VIDEOIND 21.75(22.55)1872150
VIJAYABANK 66.7(65.1)820399
VINATIORGA 967.85(981.85)21199
VIPIND 362.5(362.3)419099
VOLTAS 618.2(600.45)1348469
VRLLOG 405.15(408.6)67232
VSTIND 3117.75(3028.5)18752
VTL 1499.7(1457.05)74550
WABAG 618.9(618.5)40655
WABCOINDIA 7849.95(7700.75)13170
WELCORP 190(179)1810224
WELSPUNIND 73.2(72.6)1671522
WHIRLPOOL 1481.65(1478.3)15189
WIPRO 328.95(325.35)1608101
WOCKPHARMA 904.45(913.25)2030511
WONDERLA 415.35(390.3)794361
ZEEL 600.35(595.85)1852650
ZEELEARN 45.85(44.85)726554
ZENSARTECH 908.45(896.4)40145
ZYDUSWELL 1103.4(1112)6158



పండుగ వచ్చింది...వెళ్లింది. స్వీట్లు, హాట్లు...రకరకాల రుచులను ఆస్వాదించారు. నాలుకకు కాస్తంత ఘాటుగా, వెరైటీగా ఉండే సీఫుడ్ వంటకాల రుచి తగిలితే ఎలా ఉంటుంది? ఈ వారం రొయ్యలు, చేపలు, పీతలను ఓ పట్టు పడతారా...? మనకు అందుబాటులో ఉండే కొన్ని దేసీ' ఫుడ్ వంటకాలు ఇవిగో .. ఈ వెరైటీలను వంటింట్లో చేసుకుని... ఆ రుచులను ఎంచక్కా ఎంజాయ్ చేయండి మరి...

దే'సీ'ఫుడ్

వంటిల్లు

రొయ్యల వేపుడు

కావలసినవి (నానబెట్టడానికి): పచ్చి రొయ్యలు-200 గ్రాములు, నిమ్మరసం-రెండు టీస్పూన్లు, నూనె- ఒకటిన్నర టీస్పూను, ఉప్పు-తగినంత, అల్లంవెల్లుల్లి పేస్టు- అర టీస్పూను, కారం, గరంమసాలా - ఒక్కొక్కటి ముప్పావు టీస్పూను, ధనియాలపొడి-అర టీస్పూను.

వీటితో పాటు: నూనె లేదా నెయ్యి- ముప్పావు టేబుల్‌స్పూను, గ్రీన్ యాలకులు-ఒకటి, జీలకర్ర- అర టీస్పూను, ఉల్లిపాయ-ఒకటి (సన్నటి ముక్కలుగా తరగి), పచ్చిమిర్చి-ఒకటి (పొడవుగా కోసి), కరివేపాకు- రెండు రెబ్బలు, తాజా కొబ్బరి తరుగు-ఒక టేబుల్‌స్పూను.

తయారీ:
- రొయ్యలను నానబెట్టిన పదార్థాలలో బాగా కలిపి అరగంట సేపు నాననివ్వాలి.
- ఒక పాన్ తీసుకుని అందులో కొద్దిగా నూనె వేసి జీలకర్ర, యాలకులను వేగించాలి.
- సన్నగా తరిగిన ఉల్లిపాయముక్కల్లో ఉప్పు వేసి అవి బంగారు వర్ణంలోకి వచ్చేదాకా నూనెలో వేగించాలి.
- ఆ మిశ్రమంలో రొయ్యలు వేసి వేగించాలి.
- కొద్దిసేపటి తర్వాత అందులో కరివేపాకు వేసి రొయ్యలను మరికాసేపు పొయ్యిమీద ఉంచి దించాలి.
- ఈ రొయ్యల వేపుడును వేడి అన్నంతో తింటే రుచిగా ఉంటుంది.

కొబ్బరితో చిన్నరొయ్యల కూర

కావలసినవి: ఆలివ్ ఆయిల్- రెండు టేబుల్‌స్పూన్లు, ఉల్లిపాయలు - ఒక కప్పు (సన్నగా తరిగి), జీలకర్ర, పసుపు, గరంమసాలా, మిర్చి- ఒక్కొక్కటీ అర టీస్పూను, వెల్లుల్లి పేస్టు- రెండు టేబుల్‌స్పూన్లు, పై పొట్టు తీసేసిన చిన్న రొయ్యలు- చిన్న గిన్నె నిండా, కొబ్బరిపాలు- కొన్ని, ఉప్పు- ఒక టీస్పూను, వండిన బాసుమతి రైస్- మూడు కప్పులు, కొత్తిమీర తరుగు-పావు కప్పు.



తయారీ:
- నూనెను ఫ్రైపాన్‌లో పోసి సన్నని మంటపై వేడిచేయాలి. ఉల్లిపాయముక్కలు బంగారు వర్ణంలోకి వచ్చేదాకా రెండు నిమిషాలపాటు పాన్‌లో వేగించాలి. అందులో మసాలా, చిన్న రొయ్యలు, వెల్లులి పేస్టు వేసి బాగా కలపి రెండు నిమిషాలు పొయ్యి మీద ఉంచాలి. అందులో కొబ్బరిపాలు, ఉప్పు వేసి పది నిమిషాలపాటు ఉడకనిచ్చి కూర ఘుమఘుమలాడుతుంటే పాన్‌ను స్టవ్ నుంచి కిందికి దించాలి.ప్లేటులో రెడీగా పెట్టుకున్న అన్నంపై ఈ కర్రీని వేసి పైన కొత్తిమీరతో అలంకరించాలి.

మకెరల్ ఫ్రై

కావలసినవి: మీడియం సైజులో ఉండే మకెరల్ చేపలు- రెండు (బాగా శుభ్రంచేయాలి), అల్లంవెల్లుల్లి పేస్టు- ఒకటిన్నర టేబుల్‌స్పూను, కారం- ఒకటిన్నర టీస్పూను, పసుపు- ఒక టీస్పూను, నిమ్మరసం- ఒక టేబుల్‌స్పూను లేదా వెనిగర్- అర టేబుల్‌స్పూను, ఉప్పు-తగినంత, నూనె- రెండు టేబుల్‌స్పూన్లు, అలంకరణకు- గుండ్రంగా తరిగిన నిమ్మకాయ ముక్కలు.

తయారీ:
- చేపలను ఒకే సైజులో ముక్కలుగా కట్ చేయాలి.
- అల్లంవెల్లుల్లి పేస్టు, కారం, పసుపు, నిమ్మరసం లేదా వెనిగర్, ఉప్పు అన్నింటినీ ఒక పాత్రలో వేసి బాగా కలపాలి.
- చేపముక్కలకు ఈ మిశ్రమం బాగా పట్టేలా కలిపి పది నిమిషాలు అలాగే నాననివ్వాలి.
- పాన్‌లో నూనె వేసి బాగా వేడెక్కనివ్వాలి. మకెరల్ ముక్కను వేడి నూనెలో వేసి ఆ చేప ముక్క రెండు వైపులా బంగారు వర్ణంలో వచ్చేదాకా వేగించాలి. సన్నని మంటపై దీన్ని వేగించాలి. చేపముక్క ఒకవైపు నాలుగునిమిషాలు కాల్చాలి.



అది బంగారువర్ణంలోకి వచ్చిన తర్వాత రెండవవైపుకు తిప్పి దాన్ని కూడా బంగారువర్ణంలోకి వచ్చేదాకా నూనెలో కాలనివ్వాలి. ముక్కను తిప్పేటప్పుడు విడిపోకుండా జాగ్రత్తగా తీయాలి.
- వేగిన ఈ చేపముక్కలపై కొద్దిగా నిమ్మరసం చల్లుకుని వేడిగా తింటే ఎంతో రుచిగా ఉంటాయి.

బొమ్మిడాయిల పులుసు

కావలసినవి: బొమ్మిడాయిలు- 5, మెంతులు, ఆవాలు- ఒక్కో టీస్పూను, ఉల్లిపాయలు-2 (సన్నగా తరిగి), పచ్చిమిర్చి-ఐదు (సగానికి చీరాలి), కరివేపాకు- గుప్పెడు, టొమాటోలు-4 (సన్న



ముక్కలుగా),పసుపు, కారం- ఒక్కొక్కటి ఒక్కో టేబుల్‌స్పూను, ధనియాలపొడి- ఒక టేబుల్‌స్పూను, ఉప్పు- రెండు టీస్పూన్లు లేదా తగినంత, చింతపండురసం-ఒక కప్పు.

తయారీ:
- కడాయిలో నూనె వేడిచేయాలి. అందులో మెంతులు, ఆవాలు వేసి వేగించాలి.
- తర్వాత అందులో తరిగిన ఉల్లిపాయముక్కల్ని వేసి బంగారు వర్ణంలోకి వచ్చేదాకా వేగించి అందులో కొన్ని కరివేపాకులు, తరిగిన పచ్చిమిరపకాయముక్కలు వేయాలి.
- అవసరమైతే ఇంకొద్దిగా నూనె వాడొచ్చు.
- ఇందులో టొమాటో ముక్కలు కూడా వేసి వేగించాలి.
- తర్వాత కారం, పసుపు వేసి బాగా కలపాలి.
- వాటితోపాటు ధనియాలపొడి, ఉప్పు కూడా వేసి కలపాలి. రెడీగా పెట్టుకున్న చింతపండు రసం పోస్తే మిశ్రమం పలుచగా అవుతుంది. దాన్ని రెండు నిమిషాలు ఉడకనివ్వాలి.
- చివరిగా రెడీగా పెట్టుకున్న బొమ్మిడాయిల ముక్కల్ని అందులో వేసి ఎనిమిది నిమిషాలపాటు ఉడకనివ్వాలి.
- ఈ పులుసును వేడి అన్నంలో తింటే ఎంతో రుచిగా ఉంటుంది.

పీతల కూర

కావలసినవి: పీతలు- ఐదు, కశ్మీరీ మిర్చి- ఎనిమిది, మిరప పేస్టు- ఒక టేబుల్‌స్పూను, గోవా చిల్లీ-ఏడు, కొబ్బరితరుగు- ఒక కప్పు, వెల్లుల్లి- పదిహేను రెబ్బలు, అల్లం-కొద్దిగా, లవంగాలు-12, ధనియాలు, జీలకర్ర,దాల్చినచెక్క- ఒక్కొక్కటి ఒక్కో టేబుల్‌స్పూను, బ్లాక్ పెప్పర్ కార్న్-12, పసుపు- ఒక టీస్పూను, ఉప్పు-తగినంత, నూనె- ఒక టేబుల్‌స్పూను, నీళ్లు- అర కప్పు, వెనిగర్- మూడు టేబుల్‌స్పూన్లు, ఉల్లిపాయలు-2 (సన్నగా తరిగి), చింతపండురసం-3 టేబుల్‌స్పూన్లు, బెల్లం-రెండు టేబుల్‌స్పూన్లు, నిమ్మరసం- ఒక టీస్పూను, చిక్కటి కొబ్బరిపాలు-రెండు టేబుల్‌స్పూన్లు.

తయారీ:

డ్రై రోస్టింగ్‌కి కావలసినవి:
- పాన్ తీసుకుని అందులో కశ్మీరీ మిర్చి, గోవా మిర్చి, కొబ్బరి తురుము, అల్లంవెల్లుల్లి పేస్టు, లవంగాలు, ధనియాలు, దాల్చినచెక్క, బ్లాక్ పెప్పర్ కార్న్స్ పసుపు వేయాలి.
- మొదట కశ్మీరీ మిర్చిని మిక్సీలో వేసి మెత్తగా చేయాలి. తర్వాత మిర్చిలో ఉప్పు వేసి గ్రైండ్ చేయాలి.
- మిర్చి మెత్తగా అయిన తర్వాత అందులో డ్రై మసాలా దినుసులు అన్నీ వేయాలి. ఈ మసాలాలో కొద్దిగా నూనె, నీళ్లు, వెనిగర్ వేసి అన్నీ కలిసిపోయేలా మెత్తగా గ్రైండ్ చేయాలి.

కర్రీకి...
- పాన్‌లో నూనె వేడిచేసి అందులో తరిగిపెట్టుకున్న ఉల్లిపాయల్ని వేయాలి.
- వేగిన ఉల్లిపాయల్లో మసాలా పేస్టును వేసి బాగా కలపాలి.
- ఈ మిశ్రమాన్ని బాగా కలియబెట్టిన తర్వాత మూడు టేబుల్‌స్పూన్ల చింతపండు రసాన్ని అందులో వేయాలి. దానికి తగ్గపాళ్లల్లో బెల్లం కూడా అందులో వేయాలి.
- ఆ మిశ్రమంలో పీతలు కలిపి కొద్దిగా ఉప్పు వేయాలి. ఆ తర్వాత తగినన్ని నీళ్లు పోసి మూత పెట్టి ఉడకనివ్వాలి.
- పాన్ తీసుకుని అందులో నూనె, మిర్చిపేస్టు వేసి కలిపి పీతల్లో ఆ మిశ్రమాన్ని వేయాలి.
- తర్వాత ఐదు టీస్పూన్ల చింతపండురసం, బెల్లం, నిమ్మరసం అందులో వేసి మూతపెట్టి కాసేపు సన్నటి సెగపై ఉడకనివ్వాలి.
- ఆ తర్వాత పీతలనన్నింటినీ బయటకు తీసి కర్రీలో ఒక స్పూను చిక్కని కొబ్బరి పాలను కలపాలి.
- అందులో పీతలు వేయాలి. వాటితోపాటు కొద్దిగా నిమ్మరసం కూడా కలిపితే పీతల కర్రీ రెడీ. వేడి వేడిగా అన్నంలోకి వడ్డించుకుని తింటే ఎంతో బాగుంటుంది.



ఆహారం.. ఆరోగ్యం

మా అమ్మగారికి 80 ఏళ్ళు. ఎక్కువ ఆహారం తీసుకోలేకపోతున్నారు. నీరసం అంటూ ఉంటారు. డయాబెటిస్ లేదు. బి.పి. మాత్రం నలభై ఏళ్ళుగా ఉంది. మందులు వాడుతున్నారు. నీరసం పోగొట్టే ఆహారం చెప్పండి. మోకాళ్ళ నొప్పులు కూడా ఉన్నాయి.

- ఓ పాఠకుడు

అమ్మ నీరసం అంటోంది!



వయసు పెరిగే కొద్దీ సత్తువ లేకపోవడం సహజం. ఆకలి తగ్గి, ఎక్కువ ఆహారం తీసుకోలేకపోవడం కూడా వయసు మీద పడే క్రమంలో ఒక భాగమే. మొట్టమొదట నీరసం పోగొట్టడానికి తీసుకోవలిసిన ఆహారపు జాగ్రత్తలు:
- తేలికగా అరిగే ఆహారం తీసుకోవాలి. గోధుమ జావ, రాగి జావ, ఓట్స్ జావ, చారన్నం, సాంబారన్నం, మజ్జిగన్నం, పళ్ళ రసాలు, వెజిటబుల్ జ్యూసులు తీసుకోవాలి. ఎక్కువ నీరు కలిసిన ఆహారం తేలికగా అరిగి, జీర్ణం అవుతుంది. ఆ్రలెడీ పలచగా ఉండడం వల్ల జీర్ణకోశంపై ఎక్కువ శ్రమ పడకుండా ఉంటుంది. వెంటనే శక్తి వస్తుంది. నీరసం తగ్గుతుంది.
- మోకాళ్ళ నొప్పులు పోవడానికి క్రమం తప్పకుండా ఫిజియో థెరపీ అవసరం.
- అధిక రక్తపోటుకు మందులు వాడడం కంటిన్యూ చెయ్యాలి. రెగ్యులర్‌గా డాక్టర్‌ను సంప్రతిస్తుండాలి.

ఆహార ప్రణాళిక ఇది...

మీ అమ్మగారు తీసుకునే ఆహార ప్రణాళిక ఇలా ఉండాలి:

ఉదయం 6 గంటలకు: ఒక ఖర్జూరం పండు + రెండు బాదాం పప్పులు నానబెట్టినవి
ఫిజియో థెరపీ చేయాలి.
ఉదయం 8 గంటలకు: రాగి జావ + మెత్తగా ఉడికించిన గుడ్డు
ఉదయం 10 గంటలకు: పండ్ల రసం
మధ్యాహ్నం 12 గంటలకు: సాంబారన్నం + మజ్జిగన్నం
కాసేపు విశ్రాంతి ఇవ్వాలి.
మధ్యాహ్నం 4 గంటలకు: పండ్లరసం, లేదంటే టీ
మరోసారి ఫిజియోథెరపీ చేయాలి.
సాయంత్రం 5 గంటలకు: ఓట్స్ జావ పాలతో
రాత్రి 7 గంటలకు: పొంగలి, లేదంటే కిచిడీ
రాత్రి 9 గంటలకు: చిటికెడు పసుపు, అల్లం కలిపిన పాలు.

డాక్టర్ జానకి
న్యూట్రిషనిస్ట్
drjanakibadugu@gmail.com



స్ఫూర్తి

దటీజ్ జసిండా!

గర్భం దాలిస్తే ఎక్కువ మంది మహిళలు ఉద్యోగాలకు సెలవు పెట్టి విశ్రాంతికే పరిమితమైపోతూ ఉంటాం. కానీ చిన్నా చితకా ఉద్యోగం కాదు, ఏకంగా ప్రధాని పీఠమెక్కిన మహిళే ప్రసవం వరకూ పదవీ బాధ్యతలను ఆనందంగా తలకెత్తుకుంటోంది. ఆమే న్యూజిల్యాండ్ యువ ప్రధాని... 'జసిండా ఆర్డెన్'! ఇప్పుడు ఆ దేశంలో మహిళా హక్కుల సంఘాలు, మహిళా కార్మిక కార్యకర్తల మద్దతంతా ఈ 37 ఏళ్ల ప్రధానికే!



సంకీర్ణ ఒప్పందం మేరకు న్యూజిల్యాండ్ ప్రధాని పదవికి పోటీ చేసి గత అక్టోబర్‌లో అధికారంలోకి వచ్చింది జసిండా ఆర్డెన్!. ఈమె ప్రధాని పీఠాన్ని అధిరోహించిన వెంటనే ఫ్రాన్స్‌కి చెందిన ఇమాన్యుయెల్ మాక్రన్, కెనడాకు చెందిన జస్టిన్ ట్రుడో లాంటి పిన్న వయసు రాజకీయ నాయకులతో పోల్చి చూడటం మొదలు పెట్టాయి ప్రతిపక్షాలు. అయితే వాళ్లకంటే జసిండా భిన్నమైనది. ప్రధానిగా బాధ్యతలు స్వీకరించటం మరపు రాని అనుభవమైతే, పదవిలో ఉండగా తల్లిగా మరో అపురూపమైన అనుభవాన్ని పొందబోతూ ఉండటం తను ఎదుర్కో-బోయే మరో అద్భుతం అని మీడియాతో చెప్పింది. 'నేను ప్రధాని పదవి చేపట్టబోయే ఆరు రోజుల ముందే తల్లిని కాబోతున్నట్టు తెలిసింది. అయినా దీన్లో కంగారు పడాల్సిందేమీ లేదనిపించింది. ప్రధానిగా ఉంటూనే తల్లిగానూ బాధ్యతలు నిర్వర్తిస్తాను. అయినా తల్లి కాబోతున్న మొదటి ఉద్యోగిని నేనొక్కదాన్నే కాను. నా కంటే ముందు నాలాంటి ఎంతోమంది ఉద్యోగినులు సమర్థంగా ఈ బాధ్యతను నిర్వర్తించి ఉంటారు' అంటూ ఎంతో ఒద్దికగా మాట్లాడింది జసిండా. జూన్‌లో తల్లి కాబోతున్న జసిండా ప్రసవం ముందు వరకూ కూడా విధుల్లో పాల్గొంటుందట. మీడియా అడిగిన ఓ ప్రశ్నకు సమాధానం చెబుతూ...'వచ్చే జూన్ నా డ్యూ డేట్. అయినా అప్పటిదాకా విధుల్లో పాల్గొంటాను. ప్రసవం తర్వాత సరిగ్గా 6 వారాలకు మించి సెలవు తీసుకోను. నా పరోక్షంలో ఉపప్రధాని బాధ్యతలు నిర్వర్తిస్తారు' అంటూ చెప్పింది జసిండా.

గుడ్ ఫుడ్

సజ్జలు సంజీవని!

సజ్జలు సంతులిత ఆహారం. ఇందులో ప్రొటీన్లు, పీచుపదార్థాలు పుష్కలంగా ఉంటాయి. వీటివల్ల ఎన్నో ఆరోగ్య లాభాలు ఉన్నాయి. అవేమిటంటే...
- సజ్జల్లో ఎమినోయాసిడ్లు, విటమిన్లతోపాటు థెరపిటిక్ గుణాలు ఉన్నాయి.
- యాంటాక్సిడెంట్లు కూడా వీటిలో ఉన్నాయి. అందుకే సజ్జలను తినడం వల్ల క్యాన్సర్, ఆర్థ్రైటిస్, గుండెజబ్బులకు దూరంగా ఉండొచ్చు.
- చిన్నారులకు సజ్జలను మెత్తటి పొడిలా చేసి ఫుడ్‌గా పెట్టొచ్చు. ఇవి తొందరగా జీర్ణమవుతాయి. ఎంతో శక్తినిస్తాయి.
- సజ్జలు శరీరంలో ఐరన్ లోపాన్ని ,రక్తహీనతను తగ్గిస్తాయి. ఐరన్ లోపం ఉంటే మానసిక పెరుగుదల క్షీణిస్తుంది. తొందరగా అలసిపోతుంటారు. ముఖ్యంగా ఈ సమస్యలను స్త్రీలు బాగా ఎదుర్కొంటున్నారు. ఇది వారికి పుష్టికరమైన ఆహారం.
- బ్లడ్ షుగర్ ప్రమాణాలను పెరగకుండా సమతులంగా ఉంచుతుంది. వీటిల్లో పీచుపదార్థం బాగా ఉండడంతో జీర్ణశక్తికి బాగా పనిచేస్తుంది.
- సజ్జలు తినడం వల్ల తొందరగా ఆకలి వేయదు. ఫలితంగా శరీరం తీసుకునే కాలరీలు కూడా తక్కువ ఉంటాయి. వీటిల్లోని పీచుపదార్థాలు వల్ల లావు తగ్గే అవకాశాలున్నాయి.
- కొలెస్ట్రాల్ పరిమాణం తగ్గుతుంది. కారణం సజ్జల్లో ఉండే ఫైటిక్ అనే రసాయనం కొలెస్ట్రాల్ సరిగా జీర్ణమయ్యేలా చేసి శరీరంలో కొలెస్ట్రాల్ పరిమాణాన్ని సమతులం చేస్తుంది.
- మలబద్ధకాన్ని పోగొడుతుంది. మలబద్ధకంతో బాధపడుతున్న చిన్నారులకు సజ్జలతో చేసిన పదార్థాన్ని పెడితే ఆ సమస్య నుంచి చిన్నారులు బయటపడతారు.
- నిత్యం తగు పాళ్లల్లో సజ్జలను ఏదో రూపంలో తీసుకుంటే శరీరం సాంత్వన పొందుతుంది. నిద్ర హాయిగా పడుతుంది. సజ్జలతో లైట్ బ్రేక్‌ఫాస్ట్ తీసుకుంటే రోజంతా తలనొప్పి, ఒత్తిడిలు లేకుండా హాయిగా ఉంటుంది.



- పాలిచ్చే తల్లులు తమ డైట్‌లో సజ్జలు కూడా చేర్చి రోజూ తినడం వల్ల తల్లిపాలు వృద్ధిచెందుతాయి. అంతేకాదు పాలల్లో ఉన్న కాల్షియం కన్నా మూడు రెట్లు కాల్షియం మనం తీసుకునే సజ్జల్లో ఉంది. అందుకే రోజూ తీసుకునే డైట్‌లో సజ్జలు ఉంటే తల్లి, బిడ్డలిద్దరికీ ఆరోగ్యపరంగా ఎంతో మంచిది.
- బహిష్టు సమయాల్లో వచ్చే నొప్పులకు, ఇరిటేషన్, మూడ్‌స్వింగ్స్ తదితర సమస్యలకు సజ్జలు తీసుకుంటే పరిష్కారం లభిస్తుంది.

జాతీయ చిహ్నం



భారత జాతీయ చిహ్నమైన మూడు సింహాల గుర్తును అశోకుడి సారనాథ్ స్థూపం నుంచి తీసుకున్నారు. ఈ గుర్తులో నాలుగు సింహాలు ఉంటాయి. మనకు మూడు మాత్రమే కనిపిస్తాయి. దీని పీఠం మధ్యభాగంలో అశోకుడి ధర్మచక్రం ఉంటుంది. దీనికి కుడి వైపున ఎద్దు, ఎడమ వైపున గుర్రం ఉంటాయి. చిహ్నం కింది భాగంలో 'సత్యమేవ జయతే' అనే పదాలు దేవనాగరి లిపిలో ఉంటాయి. ఈ పదాలను మండకోపనిషత్ నుంచి గ్రహించారు. సింహం రాజఠీవికి, గాంభీర్యానికి గుర్తు. ఎద్దు స్థిరత్వానికి, కష్టించి పనిచేసే తత్వానికి ప్రతీక. గుర్రం వేగం, విశ్వాసాలకు గుర్తు. భారత జాతీయ చిహ్నం 1950 జనవరి 26 నుంచి అధికారికంగా అమల్లోకి వచ్చింది.



లౌక్యం లేని జ్యోతిష్కుడు!



నీతి కథ

• డి. శ్రీనివాసరెడ్డి

ఉడుతా.. ఉడుతా... ఊచ్!

చదవండి

కిడ్ సైంటిస్ట్

సోప్ బోట్!

ఇది విన్నారా?



గ్రీన్‌లాండ్ సముద్రం

మీ పిల్లలు టీవీలో ఏ ప్రోగ్రాం ఎక్కువగా చూస్తారు? అని అడగండి. డోరెమాన్ క్యారెక్టర్ షో అని ఠక్కున సమాధానమిస్తారు. పిల్లలను అమితంగా ఆకర్షించిన కార్టూన్ క్యారెక్టర్ ఇది. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆదరణ పొందిన ఆ డోరెమాన్ విశేషాలు మనమూ తెలుసుకుందామా!

కలల్ని నిజం చేసే.. డోరెమాన్

❑ డోరెమాన్ మ్యాజిక్ నంబర్ ఏంటో తెలుసా? 1293. ఎలా అంటే డోరెమాన్ ఎత్తు 129.3 సెంమీ. బరువు 129.3 కేజీలు. చుట్టుకొలత 129.3 సెంమీలు. డోరెమాన్ భయపడినపుడు గంటకు 129.3 కి.మీ వేగంతో పరుగెత్తుతాడు. 129.3 సెంమీ దూరం జంప్ చేయగలడు. అతని హార్స్ పవర్ 129.3. అతని పుట్టినరోజు 12/9/3.

❑ డోరెమాన్ వేటిని ఇష్టంగా తింటాడో తెలుసా? రెండు చిన్న పాన్‌కేక్‌లంటే తనకు చాలా ఇష్టం.

❑ డోరెమాన్‌కు ఎలుకలంటే చచ్చేంత భయం. ఒకసారి ఎలుక డోరెమాన్ చెవి కొరికింది. అందుకే ఎలుకలంటే భయం. దానివల్లే డోరెమాన్ చెవులు పోయాయి.

❑ చెవులు పోవడంతో డిప్రెషన్‌కు గురయ్యాడు. ఆ బాధలో ఒక ద్రావణం తాగాడు. తరువాత బాగా ఏడ్చాడు. దాంతో పసుపు రంగులో ఉన్న డోరెమాన్ ఇప్పుడున్న నీలం రంగులోకి మారిపోయాడు. నిజానికి ముందు డోరెమాన్ పసుపు రంగులో ఉండేవాడు.

❑ డోరెమాన్ 2112లో పుట్టాడు. నోబితా మునిమనుమడు డోరెమాన్‌ను నోబితాకు సహాయంగా ఉండమని పంపించాడు.

❑ డోరెమాన్ రకరకాల గ్యాడ్జెట్స్‌ను నోబితాకు ...

... సిడర్‌గా ప్రకటించింది.

❑ జపాన్‌లోనూ మోస్ట్ పాపులర్ క్యారెక్టర్‌గా డోరెమాన్ గుర్తింపు పొందింది. ఇటీవల నిర్వహించిన ఓ సర్వేలో ఇది వెల్లడయింది.


❑ డోరెమాన్ ఒక చెల్లెలు కూడా ఉంది. పేరు డోరెమి. డోరెమాన్ కంటే తను రెండేళ్లు చిన్న. కానీ డోరెమాన్ కంటే చాలా శక్తిమంతమైనది.

❑ డోరెమాన్ థీమ్‌సాంగ్ 'మేక్ మై డ్రీమ్స్ కమ్ ట్రూ, డోరెమాన్'ను 2005లో రిలీజ్ చేశారు.

❑ ఢిల్లీకి చెందిన సోనాల్ కౌశల్ డోరెమాన్ పాత్రకు డబ్బింగ్ చెబుతోంది. గత పదేళ్లుగా ఆమె ఈ డోరెమాన్ క్యారెక్టర్‌కు డబ్బింగ్ చెబుతోంది.




క్యూట్ మౌస్!



పేపర్ కళ

దారి కనుక్కోండి




ఆణిముత్యం


క్విజ్

కింది వాటికి సరియైన సమాధానాలు గుర్తించండి

1) అతి పెద్ద మసీదు	ఎ) అమెజాన్
2) అతి పెద్ద ఎడారి	బి) బృహస్పతి
3) అతి పెద్ద నది	సి) జామామసీదు
4) అతి పెద్ద గ్రహం	డి) ఆస్ట్రిచ్
5) అతి పెద్ద పక్షి	ఇ) సహారా

తేడాలు గుర్తించండి





"ఈ కొత్త సంవత్సరంలో ఒక శుభవార్త. దేశవ్యాప్తంగా ఇలాంటి ప్రయత్నం జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది" అని ప్రముఖ బాలీవుడ్ నటుడు అక్షయ్‌కుమార్ కొన్ని రోజుల క్రితం ట్వీట్ చేయడం ఆసక్తికరంగా మారింది. అయితే అక్షయ్ ట్వీట్ చేశాక అది వైరల్ కాలేదు. వైరల్ అయినదాన్నే ఆయన మెచ్చుకున్నారు! ఇంతకీ ఏమిటా వార్త?

'హ్యాపీ'గా ఉండాలని!



వినూత్నం

2018, జనవరి 1..

మధ్యప్రదేశ్‌లోని భోపాల్ రైల్వే స్టేషన్ సందడిగా ఉంది. రైల్వే స్టేషన్ అధికారుల సమక్షంలో ఒక వెండింగ్ మెషీన్ ప్రారంభమైంది. అంతే! చిన్నపాటి సంచలనం రేగింది. "ఇలాంటి చోట ఇలా కూడా చేయచ్చా?" అనే సరికొత్త ఆలోచన రేకెత్తించింది. అదే శానిటరీ ప్యాడ్స్ వెండింగ్ మెషీన్. దీని పేరు 'హ్యాపీ నారి'. రైల్వేస్టేషన్‌లాంటి బహిరంగ ప్రదేశంలో ఇటువంటి మెషిన్‌ను ఏర్పాటు చేసిన ఘనత భోపాల్ రైల్వే అధికారులదే.

... సర్వేలు చేశాం. గ్రామాల్లో నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మహిళలకు అవగాహన లేదు. ఇక పట్టణాల్లో అయితే శానిటరీ ...

మార్పు మొదలైంది!



... మాత్రం సంకోచం లేకుండా కూడా ఈ వెండింగ్ మెషిన్‌ను ఉపయోగించడం తమను ఆకర్షించిందని అధికారులు చెబుతున్నారు.

మీకు మీరే డాక్టర్

అతిమధురంతో ఆరోగ్యమే ఆరోగ్యం!



- రెండు టీ స్పూన్ల అతిమధురం చూర్ణానికి అరస్పూను తేనె కలిపి సేవిస్తే ఎక్కిళ్లు తగ్గుతాయి..
- అతిమధురం చూర్ణానికి అవసరమైనంత చక్కెర కలిపి, రోజుకు రెండు సార్లు, రెండు స్పూన్ల చొప్పున సేవిస్తుంటే ఎలర్జీ, దద్దుర్లు తగ్గుతాయి.
- అతిమధురానికి శరీరంలోని పిత్తాన్ని హరించే గుణం ఎక్కువ. దీన్ని సేవిస్తే శరీరానికి చలువ చేస్తుంది. ఉష్ణశరీరం కలవారిలో వచ్చే అనేక రుగ్మతలకు అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుంది.
- పొగతాగడం వల్ల వచ్చే దగ్గును తొలగించడంలో అతిమధురం సమర్థంగా పనిచేస్తుంది.
- కత్తులతో తగిలిన గాయాలను మాన్పడంలో అతిమధురం బాగా పనిచేస్తుంది. ఆవు నేయిని గోరువెచ్చగా వేడిచేసి అందులో అతి మదురం చూర్ణం కలిపి పట్టీ వేస్తే నొప్పి, వాపు తగ్గిపోయి గాయం తొందరగా మానుతుంది.
- 5 గ్రాముల అతిమధురం చూర్ణానికి రెండు టీ స్పూన్ల తేనె, ఒక టీ స్పూను ఆవునేయి కలిపి ప్రతిరోజూ సేవిస్తుంటే లైంగిక శక్తి పెరుగుతుంది.
- అతి మధురం చూర్ణాన్ని తేనెతో గానీ, పాలతో గానీ సేవిస్తే, వైరల్ జ్వరాలు తగ్గుతాయి. ఎసిడిటి, అల్సర్, మలబద్ధకం, రక్తనాళాల సమస్యలు, జుత్తురాలడం, చర్మరోగాల వంటివి ఉంటే, ఒక్కో వ్యాధికి ఒక్కో ఔషధం వాడే అవసరం లేకుండా, అతిమధురం వాడటం ఉత్తమం. ఒకటి రెండుకన్నా మించి వ్యాధులు ఉన్న వారికి అతిమధురం నిజంగా ఒక వరప్రసాదమే.

కౌన్సెలింగ్ కార్నర్



కదపడమే కష్టంగా ఉంది!

- డా. రాజీకుమార్

- డాక్టర్ ఎం. సోహన్ సింగ్

అధ్యయనం

తగ్గినా, పెరిగినా కష్టాలే!

ఏడు గంటల నిద్ర ఎంతో ఉత్తమమని శాస్త్రవేత్తలు ఎప్పటి నుంచో ...

... వేత్తలు చెబుతున్నారు.



డైలీ సుడోకు - 82

7	4				9			6
3				8				
		8				4		3
		1			2		9	
2								1
	8		3			2		
9		3				7		
				5				8
8			1				3	4

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి.

నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి.

ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు- 81 సమాధానం

[illegible]

నవ్య సకల

ట్రావెల్ టిప్స్



విహార యాత్రలకు వెళ్లినప్పుడు ఆ అనుభవాలను పదికాలాల పాటు పదిలంగా దాచుకునేందుకు కెమెరాకు పని చెపుతాం. కానీ ఫోటోలు తియ్యటం ఓకళ. రవి గాంచని చోటు.. కవి గాంచని చోటును కెమెరా కన్ను చూడాలి. అప్పుడే ప్రయాణాల్లో మదిని దోచే అద్భుత చిత్రాలు మీ సొంతం. అందుకోసమే ఈ చిట్కాలు...

క్లిక్ కొట్టేముందు ఫీలవ్వండి

చాలా మంది ఎయిర్‌పోర్ట్‌లోనో, రైల్వే స్టేషన్‌లోనో దిగటంతోనే బ్యాగ్ నుంచి కెమెరా బయటకు తీస్తారు. కానీ మీరు అప్పటివరకు బొమ్మల్లో చూసిన, పుస్తకాల్లో చదివిన ప్రదేశాలకు తొలిసారి వెళ్లారు. కనుక ముందు

'క్లిక్' చెయ్యటానికి ముందు!

ఆ ప్రదేశంతో తదాత్మ్యత పొందండి. మీలో కలిగే భావాలను వీలయితే డైరీలో రాయండి. అక్కడి వాతావరణం, ప్రజల వేషధారణ అన్నింటిని గమనించండి. బాగా ఆకర్షించిన అంశాలను, మీలో భావోద్వేగాలను సృజనాత్మకంగా ఫోటోల రూపంలోకి తేవటానికి ప్రయత్నించండి.

ఒక్క స్నాప్ చాలు...

చాలా మంది డిజిటల్ కెమెరా చేతిలో ఉంది కదా అని.. క్లిక్ మీద క్లిక్ కొడుతుంటారు. తీసిన దాంట్లో 'లైఫ్' ఉండాలే గానీ ఒక్క ఫోటో చాలు.. చూపరుల తలతిప్పనివ్వకుండా చేయటానికి. అలాంటి ఫోటో పడాలంటే అందాన్ని ఆస్వాదించే గుణం మీలో ఉండాలి. టూరిస్ట్ స్పాట్‌లు, జనాలు గుంపులుగా తిరిగే ప్రాంతాలను వదిలి మారుమూల ప్రాంతాలు, కొండలు, లోయలు, పల్లె వీధులను పట్టుకు తిరగాలి. కాంతి విషయంలో మీ అవగాహనే ఫోటోల నాణ్యతను నిర్దేశిస్తుంది. సూర్యోదయాలూ... సాయం సంధ్య... పొగమంచు.. నిప్పులు చెరిగే ఎండ.. వెలుగు నీడలు... అద్భుత దృశ్యాలను ఆవిష్కరిస్తాయి.

సరైన లొకేషన్‌ను గుర్తించండి!


ఒక ప్రదేశానికి వెళితే, అక్కడ ఉండే ఏ దృశ్యాలను ఫోటోల్లో బంధించాలనుకుంటున్నారో ముందు గుర్తించాలి. ఆ ప్రదేశం చరిత్ర, సంస్కృతి, ప్రదేశాలపై అవగాహన పెంచుకోండి. అంతకు ముందు ఇతర ఫోటోగ్రాఫర్ల పనిని గమనించండి. అప్పుడు మీకు ఏది క్లిక్ కొట్టాల్సిన ఫోటో, ఏది వదిలేయాల్సిన ఫోటో అనే అంశంపై ఓ ఐడియా వచ్చేస్తుంది.


బోయపాటి శ్రీను, రిషి, రాంచరణ్, కైరా అద్వాని, దానయ్య

మొదలుపెట్టేశారు!

రామ్‌చరణ్ నటిస్తున్న 'రంగస్థలం' చిత్రం షూటింగ్ ఫైనల్ స్టేజ్‌కు వచ్చేసింది. ప్రస్తుతం ఓ పాట చిత్రీకరిస్తున్నారు. దాని తర్వాత పూజా హెగ్డేపై ఓ ఐటం సాంగ్ తీస్తే షూటింగ్ పార్ట్ పూర్తయిపోతుంది. అందుకే శుక్రవారం నుంచి కొత్త సినిమా మొదలుపెట్టేశారు. డి.వి.వి. ఎంటర్‌టైన్‌మెంట్స్ బేనరుపై డీవీవీ దానయ్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి బోయపాటి శ్రీను దర్శకుడు. రామ్‌చరణ్, బోయపాటి కాంబినేషన్‌లో వస్తున్న తొలి సినిమా ఇదే. ఈ సినిమా గురించి నిర్మాత దానయ్య మాట్లాడుతూ 'రామ్‌చరణ్, బోయపాటి కాంబినేషన్‌లో సినిమా అనగానే ప్రేక్షకుల్లో కొన్ని అంచనాలు ఉంటాయి. వాటికి ఏమాత్రం తగ్గని రీతిలో ఈ సినిమా ఉంటుంది. హీరోలను అద్భుతంగా తెరపై ఆవిష్కరించే బోయపాటి శ్రీను మా హీరో రామ్‌చరణ్‌ను సరికొత్త రీతిలో చూసించనున్నారు. బాలీవుడ్ కథానాయిక కైరా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుంది. మేకింగ్‌లో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భారీ బడ్జెట్‌తో సినిమా తీస్తాం. తమిళ నటుడు ప్రశాంత్, వివేక్ ఓబరాయ్ కీలక పాత్రల్లో నటిస్తారు. ఈ నెలాఖరు వరకూ తొలి షెడ్యూల్ ఉంటుంది. ఫిబ్రవరిలో రెండో షెడ్యూల్ ప్లాన్ చేస్తున్నాం' అని తెలిపారు. ఈ చిత్రానికి మాటలు: ఎం.రత్నం, సంగీతం: దేవిశ్రీప్రసాద్, ఛాయాగ్రాహణం: రిషీ పంజాబీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వి.వై. ప్రవీణ్ కుమార్, కో. ప్రొడ్యూసర్: డి.కల్యాణ్.

పనిమీద మరింత శ్రద్ధగా..!


శ్రద్ధా

చేతి నిండా పని ఉంటే అంతకన్నా సంబరం ఇంకేం ఉంటుంది? అని అంటున్నారు బాలీవుడ్ సుందరి శ్రద్ధాకపూర్. భోపాల్‌లో 'స్త్రీ' షూటింగ్‌లో బిజీగా ఉన్న ఆమె ఓ బ్రాండ్ ఈవెంట్‌లో పాల్గొనడానికి ముంబైకి చేరుకున్నారు. రెండు రాత్రుళ్లు ముంబైలో గడిపి చందేరికి ప్రయాణం కానున్నట్టు తెలిపారు. ముంబై రన్‌వేను ఫొటో తీసి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఆమె ప్రభాస్ సరసన మల్టీలింగ్వల్ ప్రాజెక్ట్ 'సాహో', రాజ్‌కుమార్ రావుతో హారర్ కామెడీ చిత్రం 'స్త్రీ' లో నటిస్తున్నారు. వీటి తర్వాత సైనా నెహ్వాల్ బయోపిక్ షూటింగ్‌లో పాల్గొంటారు. 'భట్టి గుల్ మీటర్ చాలు' చిత్రంలో షాహిద్ కపూర్, యామిగౌతమ్‌తో పాటు శ్రద్ధ కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. శ్రద్ధా కపూర్ ప్రతి చిన్న అంశంలోనూ వైవిధ్యతను, నవ్యతను కోరుకుంటారు. సినిమాలను కూడా అలాగే ఎంపిక చేసుకుంటారు. ఆమె నటిస్తున్న 'సాహో' యాక్షన్, 'స్త్రీ' హారర్ కామెడీ జోనర్ చిత్రాలు. 'బట్టి గుల్ మీటర్ చాలు' సోషల్ ఇష్యూతో సాగుతుంది.

రెడీ.. టేక్!


నాగచైతన్య, అను

'గెట్ రెడీ.. స్టార్ట్ కెమెరా యాక్షన్...' అని దర్శకుడు మారుతి సెట్లో ఫుల్ ఎనర్జీతో చెప్పారు. అంతకు రెట్టింపు ఉత్సాహంతో నటీనటులు కెమెరా ముందుకు వచ్చారు. షూటింగ్ ప్రాంగణమంతా మరింత హుషారుగా కనిపించింది. ఈ హడావిడి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తెరకెక్కిస్తోన్న తాజా చిత్రానికి సంబంధించింది. నాగచైతన్య, అను ఇమ్మాన్యుయేల్ జంటగా ఈ సంస్థ ఓ చిత్రాన్ని నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే. రెగ్యులర్ షూటింగ్ శుక్రవారం ఉదయం మొదలైంది. మారుతి దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ నిర్మాత. రమ్యకృష్ణ అత్త పాత్రలోనూ, ఆమె అల్లుడిగా నాగచైతన్య నటిస్తున్నారు. వెన్నెలకిశోర్, కల్యాణి నటరాజన్, శరణ్య, పృథ్వి, రఘుబాబు, రాహుల్ రామకృష్ణ కీలక పాత్రధారులు. పీడీవీ ప్రసాద్ సమర్పిస్తున్నారు.

ప్రభాస్ మెత్తబడ్డాడు..


కృష్ణంరాజు

"కృష్ణంరాజు ఏదైనా పాత్రలో నటిస్తే అందులో కచ్చితంగా ఏదొక ప్రత్యేకత ఉంటుందని ప్రేక్షకులు భావిస్తున్నారు. అందువల్ల, వాళ్లను మెప్పించే పాత్రలే చేయాలనుకుంటున్నా. ఇకపై సినిమాలకు 25%... రాజకీయాలు 75% టైమ్ కేటాయిస్తా" అన్నారు కృష్ణంరాజు. ఈరోజు ఆయన బర్త్‌డే. ఈ సందర్భంగా శుక్రవారం పత్రికలవారితో ముచ్చటించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ "ఈ ఏడాదితో నేను చిత్రపరిశ్రమలోకి వచ్చి యాభై ఏళ్లు. ఇన్నేళ్లు కొనసాగానంటే అభిమానులతో పాటు సహజత్వానికి దగ్గరగా నటించాలని, సినిమాలు తీయాలనే నా తపనే కారణం. అందుకే, నా అభిమానులను సన్మానించాలనుకుంటున్నా. రెండుమూడు నెలల్లో ఈ వేడుక ఉంటుంది. భారతీయ సినీ ప్రముఖుల కోసం మరో వేడుక నిర్వహిస్తాం"అన్నారు. ప్రభాస్ పెళ్లి గురించి ప్రశ్నించగా "మొన్నటివరకూ పెళ్లి ప్రస్తావన తీసుకొస్తే 'బాహుబలి' పూర్తయ్యాక ఆలోచిస్తాననేవాడు. ఇప్పుడు 'సాహో' అంటున్నాడు. అయితే... వాడి తీరులో మార్పు వచ్చింది. కొంచెం మెత్తబడ్డాడు. పెళ్లి చేసుకోవాలనే ఆలోచన వచ్చినట్టుంది" అన్నారు. స్వీయ నిర్మాణ సంస్థ గోపీకృష్ణా మూవీస్‌పై ప్రభాస్ హీరోగా నటించనున్న సినిమా కథాచర్చలు జరుగుతున్నాయని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

వర్మను విమర్శించాల్సిన అవసరం లేదు..

దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ 'గాడ్... సెక్స్ అండ్ ట్రూత్' (జీఎస్‌టీ) గురించి కృష్ణంరాజు మాట్లాడుతూ"ఆయనేమీ ఆ చిత్రం చూడమని ఎవర్నీ బలవంతం చేయడం లేదు కదా! వర్మ ఏ ఉద్దేశంతో సినిమా తీశాడనేది కూడా ఆలోచించాలి. ఈ రోజుల్లో ఒక విషయం గురించి పిల్లలకు తెలియకుండా కట్టేసి కుర్చోబెట్టడం కుదిరే పనేనా? ఇంటర్నెట్, యూట్యూబ్ వచ్చిన తర్వాత ప్రతిదీ ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి వచ్చేసింది. పిల్లి పాలు తాగేటప్పుడు నన్నెవరూ చూడడం లేదని అనుకున్నట్లు... చాలా మంది అటువంటి చిత్రాలు చూసేవారున్నారు. ఇటీవల ఒక టీవీ చర్చలో వర్మకు అనుకూలంగా 62 శాతంమంది ఓటేశారు. అయినా... వర్మ ఒక్కరే ఆ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాలేరు కదా? సెన్సార్, ప్రభుత్వం ఉన్నాయి. అందువల్ల, వర్మను విమర్శించాల్సిన అవసరం లేదు. జాతీయ స్థాయిలో సత్తా చాటిన తెలుగు దర్శకుడిగా ఆయన్ను చూసి మనం గర్వపడాలి" అన్నారు.

అలా టచ్ చేసి చూశా...!


విక్రమ్

"నిజం చెప్పే అబద్ధమే సినిమా' అన్నారు ఓ మహానుభావుడు. నా సినిమా చెప్పే నిజం 'బ్యాలెన్సింగ్ లైఫ్'! ఇద్దరు వ్యక్తుల మధ్య బ్యాలెన్స్ మిస్సయితే గొడవ... రెండు దేశాల మధ్య బ్యాలెన్స్ మిస్సయితే యుద్ధం రావొచ్చు. మనిషి లైఫ్‌లో బ్యాలెన్స్ అనేది చాలా ముఖ్యం. వృత్తిపట్ల అంకితభావం, నిబద్ధత కలిగిన పోలీసాఫీసర్ వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాలను బ్యాలెన్స్ చేయడం కోసం ఎలాంటి యుద్ధం చేశాడనేది సినిమా" అన్నారు విక్రమ్ సిరికొండ. రవితేజ హీరోగా నల్లమలుపు శ్రీనివాస్(బుజ్జి), వల్లభనేని వంశీ నిర్మించిన 'టచ్ చేసి చూడు' ఫిబ్రవరి తొలివారంలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్న విక్రమ్ సిరికొండ మాట్లాడుతూ "రెండు డిఫరెంట్ టైమ్ పిరియడ్స్‌లో, డిఫరెంట్ బ్యాక్‌డ్రాప్స్‌లో సినిమా జరుగుతుంది. ఓ టైమ్‌లో హ్యాపీగా ఉండే కుటుంబ సభ్యుడిగా, ఇంకో టైమ్‌లో టెక్నో కాప్‌గా రవితేజగారు కనిపిస్తారు. మోడ్రన్ టెక్నాలజీతో కేసులు పరిష్కరించే పోలీస్ అన్నమాట! రవితేజ, రాశీ ఖన్నా మధ్య సన్నివేశాలు కొత్తగా, లవ్లీగా ఉంటాయి. సినిమాలో డాన్స్ ట్యూటర్‌గా రాశీ ఖన్నా, హీరో చిన్ననాటి స్నేహితురాలి పాత్రలో సీరత్ కపూర్, విలన్‌గా ఫ్రెడ్డీ నటించారు. 'యాక్షన్ స్పీక్స్ లౌడర్ దేన్ వర్డ్స్' అన్నట్టు... నా కంటే నా సినిమా అర్థవంతంగా మాట్లాడుతుందని ఆశిస్తున్నా" అన్నారు. ఆయన గురించి మాట్లాడుతూ "సహాయ దర్శకుడిగా 'ఠాగూర్'తో చిత్రసీమలో నా ప్రయాణం మొదలైంది. తర్వాత వీవీ వినాయక్‌గారి వద్ద 'బన్నీ', 'సాంబ'లకు సహాయ దర్శకుడిగా, 'లక్ష్మీ'కి పోస్ట్ ప్రొడక్షన్‌లోనూ వర్క్ చేశా. 'కొంచెం ఇష్టం కొంచెం కష్టం'తో రచయితగా మారాను. తర్వాత 'మిరపకాయ్', 'రేసుగుర్రం' చిత్రాలకు రచయితగా చేశా. వీటిలో మూడు చిత్రాలు 'లక్ష్మీ', 'కొంచెం ఇష్టం...', 'రేసుగుర్రం' బుజ్జిగారు నిర్మించినవే. ఆయనతో నాకు మంచి బాండింగ్ ఏర్పడింది. వక్కంతం వంశీ చెప్పిన కథ నచ్చడంతో చేస్తావా? అనడిగారు. 'మిరపకాయ్'తో రవితేజగారికీ నేను తెలుసు. ఆయన కూడా 'నువ్వు చేస్తానంటే రెడీ' అన్నారు. అలా... వక్కంతం వంశీ ఇచ్చిన మంచి కథకు నా స్టైల్‌కి అడాప్ట్ చేసుకుని 'టచ్ చేసి చూడు' చేశా" అన్నారు విక్రమ్ సిరికొండ.



ఆటోమేషన్ సవాలుకు..

సామర్థ్యమే సమాధానం

ఉద్యోగార్థులకు జాబ్ మార్కెట్‌కు అనుగుణంగా స్కిల్స్ ఉన్నాయో లేవో అనే విషయాన్ని స్వీయ మదింపు చేసుకోవడానికి ఆన్‌లైన్ టెస్ట్‌లు నిర్వహించే సంస్థ ఆస్పైరింగ్ మైండ్స్. దీనికి అమెజాన్, విప్రో, జీఈ, సిటీ గ్రూప్, టాటా మోటార్స్, మైక్రోసాఫ్ట్ వంటి విఖ్యాత సంస్థలతో భాగస్వామ్యం ఉంది. ఉద్యోగార్థుల్లో ఆప్టిట్యూడ్ స్కిల్స్, రీజనింగ్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్, మెంటల్ ఎబిలిటీ స్కిల్స్‌ను మూల్యాంకనం చేయడానికి ఆస్పైరింగ్ మైండ్స్ కంప్యూటర్ అడాప్టివ్ టెస్ట్ (ఎఎంక్యాట్) పేరుతో ఈ సంస్థ ఒక పరీక్షను నిర్వహిస్తుంది. దీనికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉంది. తాజా నివేదిక ద్వారా దేశంలో ఆటోమేషన్‌కు గల అవకాశాలు, ప్రభావితమయ్యే ఉద్యోగాలు, కారణాలను ఆస్పైరింగ్ మైండ్స్ విశ్లేషించింది.

సైన్స్ అండ్ టెక్నాలజీ రంగం ఊహించనంత వేగంతో పురోగమిస్తోంది. మానవ జీవితాన్ని సులభతరం చేసే దిశగా ఎన్నో సాంకేతిక వ్యవస్థల ఆవిర్భావానికి టెక్నాలజీ విప్లవం నాందిగా నిలిచింది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, రోబోటిక్స్, ఆటోమేషన్ వంటి నూతన ఆవిష్కరణలు వాటిలో భాగమే. ఈ ఆవిష్కరణల వల్ల ఉద్యోగ రంగంలో ఆందోళనలు తలెత్తడం మరో పరిణామం. విధి నిర్వహణలో యంత్రాలు మనుషులకు ప్రత్యామ్నాయంగా మారుతుండటం ఇటీవలి కాలంలో ఎక్కువగా వింటున్నాం, చూస్తున్నాం. ఈ నేపథ్యంలో మన దేశంలో ఏయే రంగాలపై ఆటోమేషన్ ప్రభావం అధికంగా ఉంది, భవిష్యత్ ముఖ చిత్రం, తదనుగుణంగా మెరుగుపరచుకోవాల్సిన నైపుణ్యాలపై ఆస్పైరింగ్ మైండ్స్ అనే సంస్థ క్షేత్రస్థాయిలో ఒక అధ్యయనం నిర్వహించింది. అందులోని ముఖ్యాంశాలు...

అధ్యయనం జరిగిందిలా

ముందుగా గ్రాడ్యుయేషన్ అర్హత ఉన్న 30 జాబ్ రోల్స్, వారికి అవసరమైన నైపుణ్యాలను పరిగణనలోకి తీసుకుంది. తరవాత వీటిల్లో ఆటోమేషన్‌కు గల అవకాశాలు, ఆ ఉద్యోగాల నిర్వహణకు అవసరమైన నైపుణ్యాలను ఏవిధంగా ఆటోమేషన్ ప్రక్రియతో అనుసంధానించవచ్చు అనే అంశాలను విశ్లేషించింది. ఇందుకోసం వివిధ జాబ్ లిస్టింగ్ వెబ్‌సైట్స్ ద్వారా 10 లక్షల ఉద్యోగాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించింది. ఆన్‌లైన్‌లో ఆటోమేటెడ్ సర్వేను చేపట్టింది. అధిక శాతం ఉద్యోగ బాధ్యతలను ఆటోమేటెడ్ టూల్స్ ద్వారా నిర్వహిస్తున్నట్లు ఈ నివేదిక ద్వారా వెల్లడైంది. కొంత సంక్షోభం ఉన్నప్పటికీ సామర్థ్యం ద్వారానే దీన్ని అధిగమించవచ్చని తెలిపింది.

సాఫ్ట్‌గా ఎదుర్కోవాలి!

ఆటోమేషన్ ద్వారా కొన్ని రంగాల్లో ఉద్యోగాలను కోల్పోవడం అనేది తాత్కాలికం మాత్రమే. భవిష్యత్తులో ఎన్నో కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. వాటిని అందుకోవాలంటే మాత్రం ఉద్యోగార్థులు కొన్ని రకాల సాఫ్ట్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలి. అవి.. కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్ వర్క్, ప్రాబ్లమ్ సాల్వింగ్, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ వంటివి. నూతన అవకాశాలతోపాటు జాబ్ మార్కెట్‌లో వస్తున్న సవాళ్లను ఎదుర్కోవడానికి కూడా ఈ నైపుణ్యాలు ఉపకరిస్తాయి.

- సృజనాత్మకత, పీపుల్ మేనేజ్‌మెంట్, వ్యూహ రచన వంటి నైపుణ్యాలు అవసరమైన రంగాల్లో ఆటోమేషన్ అసాధ్యం. అలాంటి బాధ్యతలను నిర్వహించడానికి సాఫ్ట్‌స్కిల్స్ ఎంతో అవసరం. ఆటోమేషన్ అవకాశాలు తక్కువగా ఉండే జాబ్ రోల్స్...
- డేటా అనాలిసిస్
- మార్కెటింగ్
- హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ అండ్ డెవలప్‌మెంట్
- జనరల్ మేనేజ్‌మెంట్
- ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ (ఐటీ, ఇంజనీరింగ్ తదితర విభాగాలు)

ఉద్యోగాలు పోతాయా?

దశాబ్దాల కిందట కంప్యూటర్ రాకను వ్యతిరేకించిన వారున్నారు. కంప్యూటర్ ప్రవేశంతో దేశంలో టెక్నాలజీ రంగం శరవేగంగా విస్తరించింది. ప్రపంచంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగానికి మనదేశం హబ్‌గా మారింది. 31 శాతం మంది ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారానే ఉపాధి పొందుతున్నారు. టెక్నాలజీ రంగంలో పరిశోధనల వల్ల ఎన్నో నూతన ఆవిష్కరణలు అందుబాటులోకి వస్తున్నాయి. ఆటోమేషన్ కూడా ఇందులో భాగమే. ఆటోమేషన్ ద్వారా వేగంగా, కచ్చితత్వంతో సేవలు అందించడం సాధ్యమైంది. అలాగే ఆటోమేషన్ లేదా ఏదైనా ఆవిష్కరణ అందుబాటులోకి వచ్చినప్పుడు.. వస్తువులు, సేవలు చౌకగా లభిస్తాయి. దాంతో ఆయా వస్తువులు, సేవలకు డిమాండ్ పెరుగుతుంది. డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి చేసే క్రమంలో కొన్ని వేల కొత్త ఉద్యోగాలు వస్తాయి. కాబట్టి ఉద్యోగాలను కోల్పోతామనే భావన సరికాదు. ఆటోమేషన్ ప్రభావం కేవలం కొన్ని రంగాల్లో పరిమితంగానే ఉంటుంది. అదే సమయంలో నూతన అవకాశాలకు కూడా బాట వేస్తుంది. వాటిని అందుకోవడానికి సిద్ధంగా ఉండాలి.

ఆటోమేషన్ వల్ల ప్రభావితమైన రాష్ట్రాలు

రాష్ట్రం	కోల్పోయిన ఉద్యోగాల శాతం
ఢిల్లీ	45.1
పశ్చిమ బెంగాల్	42.2
హర్యానా	39.3
ఉత్తరప్రదేశ్	39
రాజస్థాన్	37.8
మధ్యప్రదేశ్	37.8
కర్ణాటక	37.8
తమిళనాడు	37.6
తెలంగాణ	37.5
ఆంధ్రప్రదేశ్	37.2
మహారాష్ట్ర	18

కస్టమర్ సర్వీస్‌లో...

మెషీన్ లెర్నింగ్, రోబోటిక్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్... ఇవన్నీ ఆటోమేషన్‌లో భాగం. ఆటోమేషన్ కారణంగా ఐటీ, సాఫ్ట్‌వేర్, కస్టమర్ సర్వీస్ రంగంలోని ఉద్యోగాలు కొంత ప్రభావానికి గురవుతున్నాయి. కస్టమర్ సర్వీస్ విభాగంలో ఆటోమేషన్ వినియోగం అధికంగా ఉంది (64 శాతం). ఎందుకంటే ఈ విభాగంలో ఒకే విధమైన పనిని పదేపదే చేయాల్సి ఉంటుంది. దాంతో ఇలాంటి విధులను ఆటోమేషన్ ద్వారా నిర్వర్తించడానికి కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. రంగాల వారీగా ఆటోమేషన్ ప్రభావాన్ని పరిశీలిస్తే..

రంగం	శాతం
అకౌంటింగ్	61
అనలిటిక్స్ అండ్ కన్సల్టింగ్	35
కోర్ ఇంజనీరింగ్	27
కస్టమర్ సర్వీస్	64
జనరల్ మేనేజ్‌మెంట్	14
మార్కెటింగ్	21
ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్	53
సేల్స్	39
సాఫ్ట్‌వేర్ అండ్ ఐటీ	42

- సృజనాత్మకత, తార్కిక విశ్లేషణ అవసరం ఉండే రంగాలపై ఆటోమేషన్ ప్రభావం నామమాత్రంగా ఉంది. ఉదాహరణకు మార్కెటింగ్ విభాగాన్ని తీసుకుంటే ఇందులో ఆటోమేషన్‌కు అవకాశాలు 21 శాతం మాత్రమే. సృజనాత్మకత, విభిన్నమైన ఆలోచనలు, తార్కిక వివేచన వంటివి మార్కెటింగ్ సంబంధిత కార్యకలాపాలను నిర్వహించడానికి చాలా అవసరం. ఇలాంటి బాధ్యతలను మనుషులే సమర్థంగా నిర్వర్తిస్తారు. కాబట్టి మార్కెటింగ్ రంగంపై ఆటోమేషన్ ప్రభావం చాలా స్వల్పం.
- పీపుల్ మేనేజ్‌మెంట్ స్కిల్స్, ఇంటర్ పర్సనల్ స్కిల్స్ అవసరమైన రంగాల్లో కూడా ఆటోమేషన్ ప్రభావం స్వల్పంగానే ఉంది. ఈ రంగానికి అవసరమైన నైపుణ్యాలను ఆటోమేషన్‌తో భర్తీ చేయడం ప్రస్తుతానికి అసాధ్యం. ఫలితంగా జనరల్ మేనేజ్‌మెంట్ (14 శాతం), సేల్స్ (39 శాతం) విభాగాల్లో ఆటోమేషన్ అవకాశాలు తక్కువగా ఉన్నాయి.
- కస్టమర్ సర్వీస్ రంగంలో నిత్యం ప్రజలతో వ్యవహారాలను నిర్వహించాల్సి ఉంటుంది. ఒకే విధమైన పనిని మళ్లీ మళ్లీ చేయాల్సి ఉంటోంది. ఇలాంటి బాధ్యతలను నిర్వర్తించడానికి పెద్దగా నైపుణ్యాలు అవసరం లేదు. ఉదాహరణకు ఆస్పత్రులకు లేదా ఇతర సంస్థలకు ఫోన్ చేస్తే ఐవీఆర్ఎస్ ద్వారా సూచనలు ఇవ్వడం. ఫలితంగా కస్టమర్ సర్వీస్ విభాగంలో మూడో వంతు ఉద్యోగాలపై ఆటోమేషన్ ప్రభావం చూపిస్తుంది.
- కోర్ ఇంజనీరింగ్ విభాగాలైన మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, సివిల్ ఇంజనీరింగ్‌లలో ఆటోమేషన్ ప్రభావం స్వలంగా ఉంది. వీటిల్లో ఆటోమేషన్‌కు చాలా అవకాశాలు ఉన్నాయి. అయితే సంబంధిత విధుల నిర్వహణలో తార్కిక సామర్థ్యం, సమస్యా పరిష్కార నైపుణ్యం ఉన్న మానవ వనరుల పాత్ర కీలకం. దాంతో ఆటోమేషన్ ప్రభావం నామమాత్రంగానే ఉంటోంది. ఉదాహరణకు ఏదైనా సంస్థ ఉత్పాదక శక్తిని మరింత పెంచాలంటే మొత్తం వ్యవస్థపై సమగ్ర అవగాహన ఉండాలి. వినూత్న ఆలోచనలను అమలు చేసే నేర్పుగల నిపుణులు కావాలి. ఇది ఆటోమేషన్‌తో అసాధ్యం. దీంతో కోర్ ఇంజనీరింగ్ విభాగం ఆటోమేషన్‌కు దూరంగానే నిలిచిపోయింది.




అకౌంటింగ్, అనలిటిక్స్ రంగాల్లో..

- డేటాను సేకరించడం, నిల్వ చేయడం, ప్రాసెసింగ్ వంటి కార్యకలాపాలను ఆటోమేషన్ ద్వారా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. తదనుగుణంగా విధులను నిర్వహించే వివిధ రకాల సాఫ్ట్‌వేర్లు అందుబాటులోకి రావడమే ఇందుకు కారణం. అకౌంటింగ్, అనలిటిక్స్ రంగాల్లో డేటా సేకరణ, నిల్వ, ప్రాసెస్ వంటి కార్యకలాపాలే ఎక్కువగా ఉంటాయి. దీంతో ఈ విభాగాల్లో ఆటోమేషన్ ఎక్కువగా జరుగుతోంది. అయితే డేటాను విశ్లేషించడం, దాని ఆధారంగా భవిష్యత్ అంచనాలను రూపొందించే విభాగాలు ప్రస్తుతం ఆటోమేషన్‌కు దూరంగానే ఉన్నాయి.
- సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామింగ్ రంగంలో కూడా మావన ప్రమేయం లేకుండా అనేక కార్యకలాపాలను నిర్వహించవచ్చు. కార్యకలాపాలను విస్తరించడానికి, అనుసంధానం చేయడానికి మాత్రం మానవ ప్రమేయంం తప్పనిసరి. ఈ నేపథ్యంలో ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్‌లో కీలకమైన వ్యూహ రచన, అమలు, ఉద్యోగుల నిర్వహణ వంటివాటిని ఆటోమేషన్‌తో నిర్వర్తించడం సులభం కాదు. దాంతో ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ ఆటోమేషన్‌కు దూరంగానే నిలిచింది.

అసమానతలు - ప్రణాళికలు

మొదటి పంచవర్ష ప్రణాళికలో ప్రాంతీయ అసమానతలను చర్చించలేదు. రెండో ప్రణాళికలో తక్కువ అభివృద్ధి చెందిన రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా ఆర్థికాభివృద్ధి ప్రణాళికలు ఉండాలని నిర్ణయించారు. మూడో ప్రణాళికలో వెనుకబడిన ప్రాంతాలకు ఆర్థిక ప్రగతి ఫలాలు విస్తరించాలని పేర్కొన్నారు. పరిశ్రమల వ్యాప్తి, వివిధ ప్రాంతాల్లో సంతులిత ఆర్థికాభివృద్ధి సాధించాలని నిర్ణయించారు. వెనుకబడిన రాష్ట్రాలకు కేంద్రం అందించే సహాయంలో అదనపు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ రంగ ప్రాజెక్టులు ప్రారంభించేటప్పుడు వెనుకబడిన రాష్ట్రాలకు, ప్రాంతాలకు (హిమాలయ పర్వత ప్రాంతాలు మొదలైనవి) ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు, వాటి అభివృద్ధికి ప్రత్యేక సహాయం అందించాలని నిర్ణయించారు.



జాతీయ అభివృద్ధి మండలి సూచికలు

మొదటి మూడు ప్రణాళికల ద్వారా పారిశ్రామిక రంగంలో వచ్చిన మార్పులను గమనించి 1968లో జాతీయ అభివృద్ధి మండలి (National Development Council), పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాలను గుర్తించేందుకు కొన్ని సూచికలను ఎంపిక చేసింది. అవి.. రాష్ట్ర తలసరి ఆదాయం. ప్రతి లక్ష జనాభా ఆధారంగా పారిశ్రామిక కార్మికులు, జనాభా, రాష్ట్ర విస్తీర్ణం ఆధారంగా పక్కా రోడ్ల నిడివి, జనాభా, రాష్ట్ర విస్తీర్ణం ఆధారంగా రైల్వే స్టేషన్ల మైలేజీ.

వెనుకబడిన ప్రాంతాలు - అభివృద్ధి

నాలుగో ప్రణాళికలో వెనుకబడిన ప్రాంతాలను స్థూలంగా రెండు రకాలుగా విభజించారు.

- భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా వెనుకబడిన ప్రాంతాలు
- కరవు ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలు, పర్వత ప్రాంతాలు, ఆర్థికంగా వెనకబడిన ప్రాంతాలు.
- అవస్థాపనా సౌకర్యాలు, వనరుల కొరత కారణంగా అభివృద్ధి చెందని ప్రాంతాలు.

ఐదో ప్రణాళిక కాలంలో వీటి అభివృద్ధికి నాలుగు రకాల కార్యక్రమాలను ప్రకటించారు. అవి..

వనరుల సమస్య కారణంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలు:

- కరవు ప్రాంతాల అభివృద్ధి పథకం (Drought prone Area programme)
- కమాండ్ ప్రాంతాల అభివృద్ధి పథకం (Command Area Development Programme)
- పర్వత ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం (Hill Area Development Programme)
- ఎడారి ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం (Desert Area Development programme)

ఎంపిక చేసిన వర్గాల కార్యక్రమాలు (Target Group programme)

- సన్నకారు రైతుల అభివృద్ధి కార్యక్రమాలు (Small Farmer Development programme - SFDP)
- ఉపాంత రైతులు, వ్యవసాయ కూలీల అభివృద్ధి కార్యక్రమాలు (Marginal Farmers and Agri cultural Laboures Programme - MFAL)
- గిరిజన ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం (Tribal Area Development Programme - TADP)

నిర్దిష్ట ప్రాంతాల ప్రోత్సాహక కార్యక్రమం (Area specific Incentive programme)

- విత్త సహాయం రాయితీలు (Concessional Finance)
- మూలధన సబ్సిడీ (Investment Subsidy)
- రవాణా సబ్సిడీ (Transport Subsidy)

ప్రాంతాల సమగ్రాభివృద్ధి పథకం (Comprehensive Area Development programme)

దీని కింద పర్వత, గిరిజన ప్రాంతాలకు ప్రత్యేక ఉప ప్రణాళికలు (Hilly and Tribal Areas Sub Plans) రూపొందించారు. 1975లో పి.సి. నాయక్ అధ్యక్షతన పదకొండు మంది సభ్యులతో ఏర్పడిన కమిటీ సూచనలకు అనుగుణంగా... 1976 మే 7న పార్లమెంటు చేసిన ప్రకటన ప్రకారం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి అథారిటీ (Authority For Backward Area Development - ABAD) జాతీయ స్థాయిలో ఏర్పాటైంది. వివిధ పథకాల సంవిధానం, సత్వర ఆచరణకు ఈ సంస్థ ప్రోత్సాహకాలను అందిస్తుంది.

విధులు

- వెనకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి సౌలభ్య నివేదికలు తయారు చేయడం, తగిన సహాయం చేయడం, అందించడం.
- వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రకటించిన వివిధ ప్రోత్సాహకాల గురించి వ్యవస్థాపకులకు తెలియజేయడం.

- లక్ష్మీజ్యోతి ఆర్. అల్లే

జాబ్ కార్నర్

నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

ఖాళీలు 169

హైదరాబాద్‌లోని నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండిసి) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు: మెయింటెనెన్స్ అసిస్టెంట్ (మెకానికల్ 114, ఎలక్ట్రికల్ 40), హెచ్ఇఎం (మెకానికల్ 4, ఆపరేటర్ 2), ఎలక్ట్రీషియన్ 4, క్యుసిఏ 5
- అర్హత: అసిస్టెంట్ పోస్టులకు ఐటిఐ (వెల్డింగ్/ ఫిట్టర్/ మెషినిస్ట్/ టర్నర్/ మోటార్ మెకానిక్/ డీజిల్ మెకానిక్/ ఆటో ఎలక్ట్రీషియన్/ ఎలక్ట్రికల్) ఉత్తీర్ణులై ఉండాలి. ఎలక్ట్రీషియన్ పోస్టుకు మూడేళ్ల డిప్లొమా (ఎలక్ట్రికల్) తోపాటు ఇండస్ట్రియల్/ డొమెస్టిక్ ఎలక్ట్రికల్ ఇన్‌స్టలేషన్స్ సర్టిఫికెట్ ఉండాలి. ఆపరేటర్ పోస్టుకు మూడేళ్ల డిప్లొమా (మెకానిక్/ ఆటోమొబైల్) తోపాటు హెవీ వెహికిల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి. క్యుసిఏ పోస్టుకు బిఎస్సీ (కెమిస్ట్రీ/ జియాలజీ) పూర్తిచేసి ఉండాలి.
- వయసు: మార్చి 10 నాటికి 18 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి
- స్టయిపెండ్: అసిస్టెంట్ పోస్టులకు మొదటి ఏడాది నెలకు రూ.11000, తరవాత నెలకు రూ.11500 చొప్పున ఆర్నెల్లు స్టయిపెండ్ ఇస్తారు. మిగిలిన పోస్టులకు మొదటి ఏడాది నెలకు రూ.12000, తరవాత నెలకు రూ.12,500 ఇస్తారు.
- ఎంపిక: రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, జాబ్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ ద్వారా
- దరఖాస్తు ఫీజు: రూ.150
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 19
- వెబ్‌సైట్: www.nmdc.co.in

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్

ఖాళీలు 98

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఒసిఎల్) ఆధ్వర్యంలోని మార్కెటింగ్ డివిజన్- నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు: జూనియర్ ఆపరేటర్ 97, జూనియర్ ఛార్జ్‌మన్ 1 (ఆంధ్రప్రదేశ్‌కు 12, తెలంగాణకు 11 పోస్టులను కేటాయించారు)
- అర్హత: పోస్టును అనుసరించి పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల ఐటిఐ (ఎలక్ట్రానిక్స్ మెకానిక్/ ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్/ ఎలక్ట్రీషియన్/ మెషినిస్ట్/ ఫిట్టర్) కోర్సు పూర్తిచేసి ఉండాలి. లేదా 45 శాతం మార్కులతో ఇంటర్ / పన్నెండో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. ఛార్జ్‌మన్ పోస్టుకు 50 శాతం మార్కులతో మూడేళ్ల డిప్లొమా (మెకానికల్ / ఎలక్ట్రికల్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ / సివిల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్) చేసి ఉండాలి. సంబంధిత విభాగంలో కనీసం ఏడాది అనుభవం ఉండాలి. బిఇ/ ఎంబిఏ/ సిఏ/ ఐసిడబ్ల్యుఏ/ ఎల్ఎల్‌బి/ ఎంసిఏ అభ్యర్థులు దరఖాస్తుకు అనర్హులు.
- వయసు: 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి
- ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ ద్వారా
- ఆన్‌లైన్ రాత పరీక్ష: ఫిబ్రవరి 25
- ఫలితాల విడుదల: మార్చి 10న
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 10
- వెబ్‌సైట్: www.iocl.com

భారత్ ఎలక్ట్రానిక్స్

ఖాళీలు 26

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బిఇఎల్) కాంట్రాక్ట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఎలక్ట్రానిక్స్ 16, మెకానికల్ 10
- అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ (ఎలక్ట్రానిక్స్/ టెలికమ్యూనికేషన్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ / ఎలక్ట్రానిక్స్ & టెలి కమ్యూనికేషన్/ మెకానికల్) ఉత్తీర్ణులై ఉండాలి. ఏడాది అప్రెంటీస్‌షిప్ చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
- వయసు: ఫిబ్రవరి 1 నాటికి 25 ఏళ్లు మించరాదు
- వేతనం: నెలకు రూ.23000
- ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జనవరి 26
- వెబ్‌సైట్: www.bel-india.com



పక్కా 'ప్లాన్'తోనే 'డ్రీమ్ హోమ్' సాకారం!

'ఇల్లు కట్టి చూడు.. పెళ్లి చేసి చూడు' అన్నది నానుడి. వీటిలో పెళ్లి సంగతి అలా ఉంచితే తమ ఆకాంక్షలకు అనుగుణంగా స్వగృహాన్ని కలిగి ఉండడమన్నది దాదాపు అందరికీ, అన్ని స్థాయిల వారికీ ఒక అందమైన స్వప్నమే. స్వప్నం సాకారం కావాలంటే చాలా కష్టపడాలి. 'రియల్ మైండ్' శీర్షికన గడిచిన 2 వారాల్లో స్థిరాస్తుల కొనుగోలు విషయంలో లొకేషన్ ఎంపిక, ఎంచుకున్న ప్రదేశంలో స్థిరాస్తులను కొనుగోలు చేసే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. వగైరా అంశాల గురించి తెలియజేశాం. ఈ వారం నియమ నిబంధనలను పాటిస్తూ, కోరుకున్న విధంగా ఇల్లు కట్టుకోవడంలో అత్యంత కీలకపాత్ర పోషించే 'ప్లాన్' గురించి, దానికి సంబంధిత స్థానిక సంస్థల నుంచి 'అనుమతులు పొందే విధానం' గురించి తెలుసుకుందాం..

లైసెన్స్‌డ్ ప్లానర్లు, ఇంజినీర్లను ఆశ్రయించడం మేలు

అది నగరమైనా, పట్టణమైనా లేదా గ్రామమైనా సరే.. ఎక్కడ ఇల్లు కట్టుకోవాలనుకున్నా సరైన అర్హతలు కలిగి, ప్రభుత్వ గుర్తింపు పొందిన 'లైసెన్స్‌డ్ ప్లానర్లు, ఇంజినీర్ల'ను ఆశ్రయించి, వారి ద్వారా మనకు కావాల్సిన విధంగా ప్లాన్ గీయించుకోవడం అన్ని విధాలా శ్రేయస్కరం. అయితే మనలో కొందరు సరైన అవగాహన లేకనో లేదా ప్లాన్ వేసినందుకు వారికి ఇవ్వాల్సిన డబ్బులు మిగులుతాయనో.. ఈ విషయంలో తటపటాయిస్తుంటారు. గతంలో అంటే గృహ నిర్మాణాలు ఇంత ముమ్మరంగా సాగనప్పుడు, తగిన నైపుణ్యమున్న లైసెన్స్‌డ్ ప్లానర్లు, ఇంజినీర్లు అందుబాటులో లేనప్పుడు మేస్త్రీలు లేదా కొంత డ్రాయింగ్ పరిజ్ఞానం ఉన్న వారు గీసిన ప్లాన్‌లతోనే ఇళ్ల నిర్మాణం జరిగిపోతుండేది. అయితే గ్రామాలు, పట్టణాలన్నింటా ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని సాధించే లక్ష్యంతో ఆయా స్థానిక సంస్థలు భవన నిర్మాణానికి నిర్దిష్ట నియమ నిబంధనలను విధించి, వాటికి అనుగుణంగా రూపొందించిన ప్లాన్లకే అనుమతులు మంజూరు చేస్తున్నాయి. దీంతో భవన నిర్మాణ నిబంధనలపై సరైన అవగాహన లేని వ్యక్తులు రూపొందించే ప్లాన్లకు అనుమతుల కోసం స్థానిక సంస్థలకు దరఖాస్తు చేసుకున్నట్లయితే అనవసర కాలహరణం, వ్యయ ప్రయాసలను ఎదుర్కొనక తప్పదు.

పరిస్థితిలో మార్పు

లైసెన్స్‌డ్ ప్లానర్లు, ఇంజినీర్లను ఆశ్రయించినట్లయితే ఆయా ప్రదేశాలకు సంబంధించి, భవన నిర్మాణ నిబంధనల్లో కాలానుగుణంగా చోటు చేసుకుంటున్న మార్పుచేర్పులకు అనుగుణంగా, ప్లాన్లను రూపొందించి ఇస్తారు. కొందరు ప్లానర్లు తామే స్వయంగా, ప్లాన్లను నిర్మాణదారుల తరపున సంబంధిత స్థానిక సంస్థలకు సమర్పించడంతోపాటు జాప్యం లేకుండా అనుమతులు వచ్చేలా సహాయం చేస్తారు. ఏవైనా అంశాలకు సంబంధించి అధికారులు ప్రశ్నలు వేస్తే వాటికి తగు సమాధానాలు, వివరణలు ఇచ్చే బాధ్యతనూ వారే స్వీకరిస్తారు. దీనివల్ల దరఖాస్తుదారులకు తలనొప్పులు తగ్గుతాయి.

ఫీజుల నియంత్రణకు ప్రభుత్వ యోచన

లైసెన్స్‌డ్ ప్లానర్లు, ఇంజినీర్ల ద్వారా భవనాలకు ప్లాన్లను వేయించుకోవడం వల్ల పలు ప్రయోజనాలు ఉన్నప్పటికీ వారిలో కొందరు దరఖాస్తుదారుల నుంచి ఫీజుల రూపేణా పెద్ద మొత్తాలను వసూలు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఈ విషయంలో నియంత్రణలు విధించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తోంది. భవన విస్తీర్ణం, నిర్మాణ వ్యయం ఇత్యాది అంశాల ఆధారంగా లైసెన్స్‌డ్ ప్లానర్లు, ఇంజినీర్లు తాము వేసే ఏయేప్లాన్లకు ఎంతెంత ఫీజు తీసుకోవచ్చునో నిర్ధారించడం ద్వారా నిర్మాణదారుల జేబులకు చిల్లు పడకుండా చూడాలన్నది ప్రభుత్వ యోచన అని సమాచారం. ఇది సాకారమైతే దేశంలోనే ఈ విధమైన చర్య తీసుకున్న తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుంది! అయితే అప్పటి వరకూ ఆగకుండా, ఈలోపే ఈ ఫీజుల నియంత్రణకు ఉన్న అవకాశాలను అధికారులు పరిశీలిస్తున్నారు.

ప్రభుత్వ ఉత్తర్వులపై కనీస అవగాహన అవశ్యం

రియల్ మైండ్

భవన నిర్మాణంలో పాటించాల్సిన నిబంధనలు, ప్లాన్ల విషయంలో లైసెన్స్‌డ్ ప్లానర్లు, ఇంజినీర్ల సేవలను పొందడం అన్ని విధాలా మంచిది. అదే సమయంలో పూర్తిగా వారిపైనే ఆధారపడకుండా మనం కూడా కొంత హోమ్‌వర్క్ చేయాలి. డిటిసిపి అధికారిక వెబ్‌సైట్ అయిన 'డిటిసిపి.ఎపి.జిఒవి.ఇన్.'లో ఈ మేర పొందుపరచిన జీవోలు ఈ విషయంలో ఎంతైనా ఉపయోగపడతాయంటున్నారు.

జీవో నెంబర్లు 119, 67

రాష్ట్రంలోని 110 నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు, నగర పంచాయతీలు, 8 'ఉడా'లు, ఎపిసిఆర్‌డిఎ (రాజధాని గ్రామాలు మినహాయించి), మాస్టర్ ప్లాన్ల పరిధిలో, జనరల్ టౌన్ ప్లానింగ్ స్కీంల కింద నోటిఫై అయిన ప్రాంతాలు, 'ఐలా (ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ)'లు, 'ఎస్ఇజడ్ (స్పెషల్ ఎకనమిక్ జోన్స్)'ల పరిధిలో ఉన్న ప్రదేశాల్లో భవన నిర్మాణాలు చేపట్టే వారు పాటించాల్సిన నియమ నిబంధనలేమిటో వివరిస్తూ ప్రభుత్వం జీవో నెంబర్ 119 ఇచ్చింది. 'ఎపి బిల్డింగ్ రూల్స్-2017' పేరిట వెలువడిన ఈ ఉత్తర్వుల్లో గృహ నిర్మాణాలకు అనుమతులు పొందాలంటే పాటించాల్సిన నిబంధనలేమిటి, సమర్పించాల్సిన పత్రాలేమిటి, చెల్లించాల్సిన రుసుములెంత.. తదితర విషయాలన్నింటినీ సవివరంగా పేర్కొన్నారు.

'ఎపి గ్రామ పంచాయత్ ల్యాండ్ డెవలప్‌మెంట్ (లేఅవుట్ అండ్ బిల్డింగ్) రూల్స్-2002' పేరిట జీవో నెంబర్ 67గా ప్రభుత్వం వెలువరించిన ఉత్తర్వుల్లో రాష్ట్రంలోని పంచాయతీల పరిధిలో చేపట్టే నిర్మాణాలకు సంబంధించి అనుసరించాల్సిన నిబంధనలేమిటన్నది స్పష్టంగా పొందుపరిచారు.



ఎపిడిపిఎంఎస్‌తో వేగంగా, పారదర్శకంగా ప్లాన్ల మంజూరు

గతంలో ఎవరన్నా ఇల్లు కట్టుకోవాలంటే వాటి ప్లాన్లకు అనుమతులు పొందేందుకు కాళ్లరిగేలా కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. వేలాది రూపాయలను సంబంధిత స్థానిక సంస్థల అధికారులకు, మధ్యవర్తులకు ముడుపులుగా సమర్పించుకోక తప్పేది కాదు. ఇవన్నీ చేసినా ఒక్కొక్కసారి ఏవేవో కొర్రీలు వేస్తూ అధికారగణం దరఖాస్తుదారులను వేపుకు తినేవి. ఈ పరిస్థితిని తప్పించేందుకు కొద్ది నెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం నగరాలు, పట్టణాలు, నగర పంచాయతీలు, 'ఉడా'ల పరిధిలో ప్లాన్లకు అనుమతులు మంజూరు చేసే ప్రక్రియను ఆన్‌లైన్ చేసింది. 'ఆంధ్రప్రదేశ్ డెవలప్‌మెంట్ పర్మిషన్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఎపిడిపిఎంఎస్)' పేరిట అభివృద్ధి పరచి, అమలు పరుస్తున్న ఈ విధానం ద్వారా ఎక్కడి నుంచైనా ప్లాన్లకు అప్రూవల్ కోసం నేరుగా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించింది. ఫలితంగా ఈ ప్రక్రియలో లంచాల బెడద కొంత వరకూ తగ్గింది, ప్లాన్ల మంజూరు త్వరితంగా జరుగుతోంది. ఈ విధానంలో దాఖలైన ప్రతి ప్లాన్‌కు సంబంధించిన సమాచారం (అది ఏ దశలో, ఎక్కడ ఉంది) దరఖాస్తుదారులకు ఎప్పటికప్పుడు ఎస్ఎంఎస్ లేదా ఇ-మెయిల్ ద్వారా అందుతుండడంతో పారదర్శకత కూడా పెరిగింది. అందువల్ల దీనిని అందరూ వినియోగించుకుంటే మేలు.

- అమరావతి (ఆంధ్రజ్యోతి)

పాత ఫ్లాటు కొంటున్నారా?

అయితే వీటి గురించి ఆలోచించండి..

ఈ రోజుల్లో పట్టణాల్లో కొత్త ఇళ్లు లేదా అపార్టుమెంట్‌లో ఫ్లాట్ కొనుగోలు చేయాలంటే భారీ మొత్తంలో వెచ్చించాల్సిందే. అంత సొమ్ము లేని వారు పాత ఇళ్లు/ఫ్లాట్‌ను కొనుగోలు చేసేందుకు ప్రాధాన్యం ఇస్తుంటారు. పాతదే అయినా లక్షల రూపాయలు వెచ్చించనిదే ఈ కల నెరవేరదు. ఉదాహరణకు పాత ఫ్లాట్‌నే కొనుగోలు చేయాలనుకుంటే దానికి సంబంధించిన అన్ని వివరాలను ఒకటికి రెండు సార్లు సరిచూసుకున్న తర్వాతనే ముందడుగు వేయాలి. లేని పక్షంలో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. పాత ఫ్లాట్‌ను కొనుగోలు చేసే ముందు ఎలాంటి అంశాలను పరిశీలించాలంటే..

వాస్తవ యజమాని

పాత ఫ్లాట్‌ను కొనుగోలు చేసే ముందు దానికి సంబంధించిన యాజమాన్య హక్కులు ఎవరి పేరుమీద ఉన్నాయో కచ్చితంగా తెలుసుకోవాలి. అన్ని పేపర్లను న్యాయ నిపుణులకు చూపడం మంచిది. ఆ ప్రాపర్టీ ప్రభుత్వ రికార్డుల్లో సరిగ్గా నమోదయిందో లేదో కూడా చూసుకోవాలి. అమాయకంగా ఉండే వారికి తప్పుడు పత్రాలు చూపి ఫ్లాట్‌ను విక్రయించే ఉదంతాలకు కూడా ఆస్కారం ఉంది. కాబట్టి జాగ్రత్త వహించాలి. ప్రాపర్టీకి సంబంధించిన బకాయిలను కూడా పరిశీలించాలి. విద్యుత్, నల్లా బిల్లుల తోపాటు ప్రాపర్టీ టాక్స్‌కు సంబంధించిన బకాయిలు ఉన్నవీ లేనిదీ చూసుకోవాలి. మెయింటెనెన్స్, ఎలక్ట్రిసిటీ, నీటి బిల్లులకు సంబంధించిన బకాయిల వివరాలను బిల్డరు లేదా సొసైటీ ద్వారా తెలుసుకోవచ్చు. పన్నుకు సంబంధించిన వివరాలను మున్సిపాలిటీ లేదా రెవెన్యూ విభాగం ద్వారా తెలుసుకునే అవకాశం ఉంటుంది.

రుణ వివరాలు

ఇళ్లు/ఫ్లాట్‌ను కొనుగోలు చేసే వారిలో చాలా మంది బ్యాంకుల నుంచి రుణం తీసుకుంటారు. పాత ఫ్లాట్‌ను కొనుగోలు చేసే వారు ఆ ఫ్లాట్‌కు సంబంధించి బ్యాంకు నుంచి ఏమైనా రుణం తీసుకున్నారా లేదా తెలుసుకోవాలి. కొంత మంది ఫ్లాట్‌ను తనఖా పెట్టి బ్యాంకు నుంచి రుణం తీసుకుంటారు. కాబట్టి ఇలాంటి వేమైనా ఉన్నాయో లేదో చూసుకోవాలి. ఒకవేళ బ్యాంకు రుణంతో ఫ్లాట్ వారీ వాయిదాలు సక్రమంగా చెల్లించిదీ లేనిదీ చూడాలి. సంబంధిత బ్యాంకు నుంచి నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్‌ను పొందడం మంచిది.

నిర్వహణ అంశాలు

పాత ఫ్లాట్‌కు సంబంధించిన నిర్వహణ ఖర్చులు తక్కువగానే ఉంటాయి. అయితే ఈ వివరాలు కూడా ముందే తెలుసుకోవడం మంచిది. కామన్ ఏరియాకు ఎంత మొత్తం చెల్లించాలి, లిఫ్ట్ ఉంటే ఎంత మొత్తం భరించాల్సి ఉంటుందో చూసుకోవాలి. పాత ఫ్లాట్ కొనే సందర్భంలో దాని నిర్మాణం, బిల్డింగ్ ప్లాన్‌ను పరిశీలించాలి. గోడలకు పగుళ్లు ఏమైనా ఉన్నాయా, వర్షం పడినప్పుడు ఇంటి లోపలివైపు ఏమైనా తేమ వస్తున్నదీ లేనిదీ కచ్చితంగా పరిశీలించాలి. గోడల పటుత్వంతోపాటు విద్యుత్ వైరింగ్, ప్లంబింగ్‌కు సంబంధించిన విషయాల్లోనూ కాస్త శ్రద్ధ వహించాలని నిపుణులు సూచిస్తున్నారు.

ఫ్లోర్ ఎంపిక

పాత అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ కొనుగోలు చేసే ముందు ఏ ఫ్లోర్ అయితే బాగుంటుందో ముందే ఆలోచించాలి. పై ఫ్లోర్‌లో ఉంటే మంచి గాలి, వెలుతురు వస్తుంది కాబట్టి విద్యుత్ బిల్లు ఆదా కావడానికి అవకాశం ఉంటుంది. కింది ఫ్లోర్‌లో ఉంటే వెలుతురు తక్కువగా ఉంటుంది. గాలి ఆడటం కూడా కష్టంగా ఉంటుంది కాబట్టి ఎప్పుడూ ఫ్యాన్లను వాడాల్సి ఉంటుంది. దీని వల్ల విద్యుత్ బిల్లులు పెరిగిపోతాయి.

బీమాతో ఇంటికి ధీమా

కష్టపడి కట్టుకున్న లేదా కొనుగోలు చేసిన ఇంటికి ఏదైనా నష్టం జరిగితే ప్రాణం విలవిల్లాడుతుంది. అయితే గృహ బీమా ద్వారా ఇలాంటి ఆర్థిక నష్టాలను ఎలా ఎదుర్కోవచ్చో 'రియల్ ఎస్టేట్' పాఠకులకు బజాజ్ అలియాంజ్ జిఐసి చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ (నాన్ మోటార్) శశి కుమార్ అదిదాము వివరిస్తున్నారు.



అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చితే మన దేశంలో బీమా రక్షణ ఉన్న జనాభా చాలా తక్కువ. ప్రస్తుతం భారత్ జనాభాలో 0.7 శాతం మందికి మాత్రమే వివిధ పథకాల కింద బీమా రక్షణ ఉంది. పెరిగిపోతున్న ఆరోగ్య ఖర్చులతో ఇటీవల ఆరోగ్య బీమా, ప్రభుత్వ ఒత్తిడితో మోటార్ ఇన్సూరెన్స్ మాత్రం కొద్దిగా ఊపందుకున్నాయి. గృహ బీమా వ్యాప్తి మాత్రం అంతంత మాత్రంగానే ఉంది. ఈ బీమా మన గృహ ఆస్తులకు ఎలా రక్షణ కల్పిస్తుందో చూద్దాం...



ప్రకృతి విపత్తులు

ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి విపత్తులు పెరిగిపోతున్నాయి. మన దేశంలోనూ తరచూ వరదలు, భూకంపాలు, మట్టి పెళ్లలు విరిగిపడడం వంటి విపత్తులతో అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. వేల కోట్ల రూపాయల ఆస్తులకూ నష్టం వాటిల్లుతోంది. తమ ఇళ్లకు బీమా చేయించకపోవడంతో ఇలాంటి విపత్తుల సమయంలో గృహ యజమానులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. సరైన గృహ బీమా పాలసీ తీసుకోవడం ద్వారా ఇంటికేకాకుండా ఇంట్లోని వస్తువులకూ ప్రకృతి విపత్తులతో వాటిల్లే ఆర్థిక నష్టాల నుంచి రక్షణ పొందవచ్చు. వెంటనే ఇంటిని బాగు చేసుకోవడంతోపాటు ఆ ఆర్థిక నష్టాన్నీ పూడ్చుకోవచ్చు.

ఇంట్లోని వస్తువులకు..

ఇళ్లలో దొంగతనాలు లేదా విలువైన ఆభరణాలను దోచుకుపోవడం వంటి వార్తలు తరచూ వింటుంటాం. ఈ వార్తలు విన్నంతనే ఇంట్లోని విలువైన నగలను ఎలా రక్షించుకోవాలా? అని ఆలోచించాలి. నగలకు కూడా వర్తించేలా గృహ బీమా పాలసీ తీసుకుంటే ఇంట్లో ఉన్న నగలతోపాటు బయటికి వెళ్లినప్పుడు వేసుకున్న నగలు చోరీకి గురైనా లేదా ఎక్కడైనా పోయినా బీమా కవరేజ్ లభిస్తుంది. బ్యాంకు లాకర్‌లో ఉన్న నగలకూ ప్రత్యేకంగా బీమా పాలసీ తీసుకోవచ్చు. నగలేకాదు ఇంట్లోని గృహోపకరణాలు, సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్, టీవీ వంటి వస్తువులకూ గృహ బీమా కింద కవరేజ్ తీసుకోవచ్చు.

అగ్ని ప్రమాదాలు, దొంగతనాలు

సమగ్ర గృహ బీమా పాలసీ ద్వారా అగ్ని ప్రమాదాలు, దొంగతనాల నుంచీ ఇంటికి, ఇంట్లోని వస్తువులకు బీమా రక్షణ పొందవచ్చు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా అగ్ని ప్రమాదాలతో ఒక్కోసారి ఇళ్లంతా ధ్వంసమవుతుంది. అలాంటప్పుడు ఈ పాలసీ ద్వారా పొందే నష్టపరిహారంతో ఇంటిని మళ్లీ పునర్ నిర్మించుకోవచ్చు. పాలసీ తీసుకునేటప్పుడే నిర్దేశించుకుంటే మరో చోట పునరావాసానికి అయ్యే ఖర్చులనూ బీమా కంపెనీ చెల్లిస్తుంది. దీని వల్ల జేబుకు చిల్లుపడకుండా బయటపడొచ్చు.

ఖర్చు

గృహ బీమా అంటే పెద్ద ఖర్చు అని చాలా మంది భావిస్తుంటారు. నిజానికి రోజుకు రూ.5 కంటే తక్కువ ప్రీమియానికే చాలా కంపెనీలు ఈ పాలసీలు అందిస్తున్నాయి. అవసరం, ఆర్థిక స్థోమతను బట్టి సంవత్సరం లేదా మరింత ఎక్కువ కాలం బీమా కవరేజ్ లభించేలా ఈ పాలసీలు తీసుకోవాలి.

పబ్లిక్ లయబిలిటీ

ఒక్కోసారి మన ఇంట్లో జరిగే ప్రమాదాలతో ఇరుగు పొరుగువారి ఆస్తులకూ నష్టం వాటిల్లుతుంది. గృహ బీమా పాలసీలో పబ్లిక్ లయబిలిటీ కవరేజీ ఎంచుకోవడం ద్వారా ఇలాంటి నష్టాల నుంచీ బయటపడొచ్చు. కొన్ని బీమా కంపెనీలు ప్లంబింగ్, కార్పెంటర్స్, పెస్ట్ కంట్రోల్‌వంటి హోమ్ సర్వీసుల విషయంలోనూ పాలసీదారులకు సాయం చేస్తున్నాయి.

వీటి గురించి తెలుసుకోవాలి

గృహ బీమా పాలసీ తీసుకునేటప్పుడే ఏయే నష్టాలకు కవరేజ్ లభిస్తుంది? మినహాయింపులు, అవసరమైనపుడు ఎలా క్లెయిమ్ చేసుకోవాలి? వంటి విషయాలు పూర్తిగా తెలుసుకోవాలి. లేకుంటే చివర్లో సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. కొన్ని దేశాల్లో గృహ బీమా తప్పనిసరి. మన దేశంలో మాత్రం ఆయా గృహ యజమానుల ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉంటుంది.

కొత్త సంవత్సరం ఊపేస్తుంది..

రియల్ బూమ్‌పై ఎపి రియల్టర్ల అంచనాలు



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ, పారిశ్రామికవేత్తలు, అంతర్జాతీయ ఇన్వెస్టర్ల నుంచి లభిస్తున్న స్పందనను బట్టి ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్‌లోని కీలక పట్టణాలు, నగరాల్లో రియల్ ఎస్టేట్ భారీ ఎత్తున అభివృద్ధి చెందే అవకాశం ఉందని పరిశ్రమవర్గాలు అంటున్నాయి. పరిశ్రమలకు సమీపంలోనే నివాసప్రాంతాలు ఉండాలన్న భావన, ఐటి పరిశ్రమకు లభిస్తున్న విధానపరమైన ప్రోత్సాహం, కేంద్ర ప్రభుత్వం అందుబాటు ధరల్లో ఇళ్ల నిర్మాణం విషయంలో రాష్ట్రానికి ఇస్తున్న ప్రోత్సాహం... ఈ అంశాలను పరిగణలోకి తీసుకుంటే రియల్ ఎస్టేట్ వృద్ధికి భారీ అవకాశాలు కనిపిస్తున్నాయి.

- ఇటీవల వైజాగ్‌లో క్రెడాయ్ సారథ్యంలో రియల్టీ ఎక్స్‌పో నిర్వహించారు. ఈ ఎక్స్‌పోలో దాదాపు 200 ప్రాజెక్టులను షోకేస్ చేశారు. వరుసగా పలు అంతర్జాతీయ సదస్సులు, గోష్ఠులకు ఆతిథ్యం ఇవ్వడంతో వైజాగ్ ఇప్పుడు జాతీయ, అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ సంస్థల రాడార్‌లో ఉంది. ఇక్కడ ఇప్పటికే ఇండియాబుల్స్ వంటి సంస్థలు ప్రాజెక్టులను మొదలుపెట్టాయి. మరికొన్ని బడా సంస్థలు కూడా వైజాగ్‌లో ఇన్వెస్ట్‌మెంట్‌కు సిద్ధంగా ఉన్నట్టు చెబుతున్నారు. ఐటి, టూరిజం, ఫార్మా రంగంలో కొత్త సంస్థలు అనేకం వైజాగ్‌లో పెట్టుబడులు పెడుతున్నాయి. ప్రభుత్వం శివారు ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారించాలని, రియల్ ఎస్టేట్ క్రమపద్ధతిలో అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ సహకారం కీలకమైని రియల్టీ వ్యాపారులు అంటున్నారు.
- ఐటి పాలసీ విషయంలో ప్రభుత్వం ఉదారంగా ఉండటం వల్ల ఇప్పటికే ఫలితాలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన భరోసాతో పలువురు ఇన్వెస్టర్లు ఐటి స్పేస్ కోసం భారీ వెంచర్లను విజయవాడ, గుంటూరు జిల్లాల పరిధిలో ప్రారంభించారు. కనీస అద్దె గ్యారంటీని ప్రభుత్వం కల్పించడంతో ఐటి శాఖతో ఒప్పందాలు చేసుకొని పలు సంస్థలు విశాలమైన ఐటి భవనాలను డెవలప్ చేస్తున్నాయి. దీని ప్రభావం రెసిడెన్షియల్ వెంచర్లపై కూడా ఉంది.
- అనంతపురం జిల్లాలో వస్తున్న కియా కార్ల ఫ్యాక్టరీ వల్ల పెనుగొండ, హిందూపూర్ ప్రాంతాల్లోనూ రియల్టీ డిమాండ్ పెరుగుతోంది. ఈ ప్రాంతం బెంగళూరుకు సమీపంగా ఉండటం ప్రధాన ఆకర్షణ. ఈ భారీ ఫ్యాక్టరీకి అనుబంధంగా అనేక ఉపపరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. కార్ల ఫ్యాక్టరీలోనూ ఈ పరిశ్రమల్లోనూ పనిచేసేవారి కోసం ఇక్కడే రెసిడెన్షియల్ ఏరియా డెవలప్ అయ్యే అవకాశం ఉంది.

భారత ప్రభుత్వము

రోడ్డు రవాణా మరియు హైవేస్ మంత్రిత్వ శాఖ

ప్రకటన

న్యూఢిల్లీ, 3 జనవరి, 2018

S.O.72(E)–జాతీయ రహదారుల చట్టం, 1956 (48 ఆఫ్ 1956)లోని సెక్షన్ 3A లోని సబ్–సెక్షన్ (1) (ఇక మీదట సదరు చట్టంగా నిర్దేశించబడును) ద్వారా సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ కేంద్రప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కి.మీ 61/740 నుండి 107/660 వరకు గల భూమి స్ట్రెచ్‌లో జాతీయ రహదారి నెం.165లో నిర్మాణం (వెడల్పు చేయుట / రెండు / నాలుగు లేనింగ్ మొ॥), నిర్వహణ, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ కోసం దిగువ షెడ్యూలులో నిర్దేశించిన సంక్షిప్త వివరణ గల భూమి ప్రజోపయోగార్థం కావలసివున్నదని సంతృప్తి చెందిన తర్వాత సదరు అవసరానికి సదరు భూసేకరణకు తన ఉద్దేశాన్ని ఇందుమూలముగా ప్రకటిస్తోంది.

సదరు భూమిలో ప్రయోజనం గల ఏ వ్యక్తి అయినా అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి ఇరవై ఒకటి రోజులలోగా సదరు చట్టంలోని సెక్షన్ 3C లోని సబ్ సెక్షన్ (1) క్రింద పైన తెలిపిన అవసరార్థం సదరు భూమి ఉపయోగానికి ఆక్షేపణ తెలియజేయవచ్చును.

అట్టి ప్రతి ఆక్షేపణ సమర్థప్రాధికారికి అంటే అడిషినల్ జాయింట్ కలెక్టర్, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు వారికి వ్రాతపూర్వకముగా దానికి గల కారణాలతో తెలియజేయవలెను మరియు సమర్థప్రాధికారి ఆక్షేపణదారుకు స్వయంగా లేదా లీగల్ ప్రాక్టీషనర్ ద్వారా విచారించబడేందుకు అవకాశం కల్పిస్తారు మరియు అట్టి ఆక్షేపణలన్నీ విచారించిన తర్వాత మరియు సమర్థప్రాధికారి అవసరమని భావిస్తే తదుపరి విచారణ జరిపిన తర్వాత ఆక్షేపణలను అనుమతిస్తూ లేదా అనుమతించకుండా ఉత్తర్వు జారీచేస్తారు.

సదరు చట్టంలోని సెక్షన్ 3C లోని సబ్ సెక్షన్ (2) క్రింద సమర్థప్రాధికారిచే చేయబడే ఏ ఉత్తర్వు అయినా తుదిగా ఉంటుంది.

ఈ ప్రకటన క్రింద కవరయ్యే భూమి ప్లాన్లు మరియు భూమి ఇతర వివరాలు సమర్థప్రాధికారి యొక్క పైన తెలిపిన కార్యాలయంలో లభిస్తాయి మరియు ప్రయోజనం గల వ్యక్తులు తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జాతీయ రహదారి నెం.165లో కి.మీ.61/740 నుండి 107/660 వరకు గల భూమి స్ట్రెచ్‌లో ఉన్న కట్టడంతో లేదా లేకుండా సేకరించబడనున్న భూమి సంక్షిప్త వివరణ

క్రమ సంఖ్య	జిల్లా పేరు	మండలం పేరు	గ్రామం పేరు	సర్వే నెంబరు	భూమి రకము	భూమి స్వభావము	విస్తీర్ణము చ.మీ.లలో
1	పశ్చిమ గోదావరి జిల్లా	పాలకోడేరు	విస్సాకోడేరు	267	ప్రభుత్వ	G.P	365.00
2				266/1	ప్రైవేట్	G.W	9550.00
3				266/2	ప్రైవేట్	G.W	4355.00
4				265/1	ప్రైవేట్	G.W	4510.00
5				265/2	ప్రైవేట్	G.W	2610.00
6				265/3	ప్రైవేట్	G.W	1920.00
7				265/4	ప్రైవేట్	G.W	2600.00
8				265/5	ప్రైవేట్	G.W	1415.00
9				265/6	ప్రైవేట్	G.W	965.00
10				265/7	ప్రైవేట్	G.W	265.00
11				269	ప్రైవేట్	G.W	2660.00
12				275/2	ప్రైవేట్	G.W	260.00
13				282/2	ప్రైవేట్	G.W	1560.00
14				281/1	ప్రైవేట్	G.D	1940.00
15				281/2	ప్రైవేట్	G.D	270.00
16				281/6	ప్రైవేట్	G.D	675.00
17				281/7	ప్రైవేట్	G.W	5505.00
18				281/8	ప్రైవేట్	G.D	165.00
19				282/3	ప్రైవేట్	G.W	3080.00
20				282/4	ప్రైవేట్	G.W	25.00
21				283	ప్రభుత్వ	G.P	950.00
22				284/3	ప్రైవేట్	G.W	15.00
23				284/4	ప్రైవేట్	G.W	515.00
24				284/5	ప్రైవేట్	G.W	1130.00
25				285	ప్రైవేట్	G.W	2160.00
26				287	కాలువ	G.P	605.00
27				305/1	ప్రైవేట్	G.W	3455.00
28				305/2	ప్రైవేట్	G.D	55.00
29				304/2	ప్రైవేట్	G.W	430.00
30				304/3A	ప్రైవేట్	G.W	5965.00
31				303	ప్రైవేట్	G.W	230.00
32				302	ప్రభుత్వ	G.P	110.00
33				301	ప్రైవేట్	G.W	2560.00
35				312/1,2,3,4, 5,6, 17 A,B,C part	ప్రైవేట్	G.W	3120.00
36				313/2	ప్రభుత్వ	G.P	90.00
37				313/1,3 part	ప్రైవేట్	G.W	10510.00
38				314	ప్రభుత్వ	G.P	965.00
39	పశ్చిమ గోదావరి జిల్లా	పాలకోడేరు	గొరగనమూడి	108-1A	ప్రైవేట్	G.D	2140.00
40				108-1B	ప్రైవేట్	G.D	1700.00
41				108-2 Part	ప్రైవేట్	G.D	2670.00
42				107-4 Part	ప్రైవేట్	G.D	640.00
43				107-5	ప్రైవేట్	G.D	2230.00
44				107-6Part	ప్రైవేట్	G.D	6795.00
45				109 part	ప్రైవేట్	G.D	2005.00
46				102-5 Part	ప్రైవేట్	G.D	105.00
47				117-1 part	ప్రైవేట్	G.D	1785.00
48				117-2A part	ప్రైవేట్	G.D	1250.00
49				117-2b Part	ప్రైవేట్	G.D	1005.00
50				117-2C Part	ప్రైవేట్	G.D	7795.00
51				117-3 part	ప్రైవేట్	G.D	190.00
52				100	ప్రభుత్వ	G.P	505.00
53				116	ప్రభుత్వ	G.P	590.00
54	పశ్చిమ గోదావరి జిల్లా	పాలకోడేరు	పెన్నాడ అగ్రహారం	96/5	ప్రైవేట్	G.W	3770.00
55				96/6	ప్రైవేట్	G.W	65.00
56				99/1	ప్రైవేట్	G.W	1820.00
57				99/2	ప్రైవేట్	G.W	2015.00
58				100/2	ప్రైవేట్	G.W	1105.00
59				100/3	ప్రైవేట్	G.W	685.00
60				100/5	ప్రైవేట్	G.W	1750.00
61				103/3	ప్రైవేట్	G.W	1055.00
62				103/4	ప్రైవేట్	G.W	2230.00
63				103/5	ప్రైవేట్	G.W	100.00
64				103/6	ప్రైవేట్	G.W	80.00
65				109/1	ప్రైవేట్	G.W	8935.00
66				109/2	ప్రభుత్వ	G.P	1135.00
67				110/1	ప్రైవేట్	G.W	3100.00
68				115	ప్రైవేట్	G.W	4365.00
69				118/3	ప్రైవేట్	G.W	4940.00
70				118/4	ప్రభుత్వ	G.P	60.00
71				118/5	ప్రైవేట్	G.D	245.00
72				122/1	ప్రైవేట్	G.W	7645.00
73				122/2	ప్రైవేట్	G.D	350.00
74				122/3	ప్రైవేట్	G.W	565.00
75				123	ప్రైవేట్	G.W	1790.00
76				130/1	ప్రభుత్వ	G.P	95.00
77				130/13	ప్రైవేట్	G.W	820.00
78				130/14	ప్రైవేట్	G.W	665.00
79				129/3	ప్రైవేట్	G.W	555.00
80				129/4	ప్రైవేట్	G.W	1620.00
81				129/5	ప్రభుత్వ	G.P	335.00
82				131/1	ప్రభుత్వ	G.P	355.00
83				131/2	ప్రైవేట్	G.W	2005.00
84				131/4	ప్రైవేట్	G.W	990.00
85				132/1	ప్రైవేట్	G.W	3035.00
86				133/1	ప్రైవేట్	G.W	3870.00
87				134/1	ప్రైవేట్	G.W	1340.00
88				134/2	ప్రైవేట్	G.W	760.00
89				134/3	ప్రైవేట్	G.D	70.00
90				134/4	ప్రైవేట్	G.W	95.00
91				134/7	ప్రభుత్వ	G.P	320.00
92	పశ్చిమ గోదావరి జిల్లా	పాలకోడేరు	శృంగవృక్షం	283/1	ప్రైవేట్	G.W	2400.00
93				287/1A	ప్రైవేట్	G.W	2390.00
94				287/3A	ప్రైవేట్	G.D	65.00
95				283/2	ప్రైవేట్	G.W	2580.00
96				287/1B	ప్రైవేట్	G.W	2470.00
97				287/1C	ప్రైవేట్	G.W	1570.00
98				283/3	ప్రైవేట్	G.W	2740.00
99				287/2A	ప్రైవేట్	G.D	770.00
100				287/2B	ప్రైవేట్	G.D	880.00
101				284/1	ప్రభుత్వ	G.P	240.00
102				287/4	ప్రైవేట్	G.W	1480.00
103				284/2A	ప్రైవేట్	G.W	4825.00
104				286/3	ప్రైవేట్	G.D	1135.00
105				284/2B	ప్రైవేట్	G.W	1140.00
106				284/3	ప్రైవేట్	G.W	3610.00
107				286/2	ప్రైవేట్	G.W	2845.00
108				284/4	ప్రైవేట్	G.W	3705.00
109				304	ప్రభుత్వ	G.P	1235.00
110				305/1	ప్రైవేట్	G.W	880.00
111				305/10	ప్రభుత్వ	G.P	770.00
112	పశ్చిమ గోదావరి జిల్లా	పాలకోడేరు	శృంగవృక్షం	305/9	ప్రభుత్వ	G.P	920.00
113				305/2	ప్రభుత్వ	G.P	385.00
114				306/1	ప్రైవేట్	G.W	680.00
115				305/1 part	ప్రైవేట్	G.W	4330.00
116				306/3	ప్రభుత్వ	G.P	175.00
117				306/4	ప్రైవేట్	G.D	195.00
118				305/7	ప్రైవేట్	G.W	1470.00
119				305/6B	ప్రైవేట్	G.D	30.00
120				305/8A/2	ప్రైవేట్	G.W	1590.00
121				305/8A/1	ప్రైవేట్	G.W	745.00
122				323	ప్రభుత్వ	G.P	340.00
123				324	ప్రభుత్వ	G.P	1330.00
124				231/1	ప్రైవేట్	G.W	8135.00
125				230/1	ప్రైవేట్	G.W	7260.00
126				228/1	ప్రైవేట్	G.W	4465.00
127				227/1	ప్రైవేట్	G.W	5465.00
128				226	ప్రైవేట్	G.W	2945.00
129				222	ప్రభుత్వ	G.P	990.00
130				223	ప్రభుత్వ	G.P	35.00
131				217/3	ప్రైవేట్	G.W	235.00
132				221/1	ప్రైవేట్	G.D	1805.00
133				221/5	ప్రైవేట్	G.D	1265.00
134				221/2	ప్రైవేట్	G.W	2765.00
135				218/2	ప్రైవేట్	G.W	1010.00
136				218/4	ప్రైవేట్	G.W	510.00
137				219/2	ప్రైవేట్	G.W	35.00
138				220/1	ప్రైవేట్	G.W	4600.00
139				211/1	ప్రైవేట్	G.W	2565.00
140				211/3	ప్రైవేట్	G.W	3410.00
141				210/1	ప్రైవేట్	G.W	6510.00
142				208/1	ప్రభుత్వ	G.P	45.00
143				208/4	ప్రభుత్వ	G.P.	205.00
144				336/1	ప్రైవేట్	G.W	180.00
145				336/2	ప్రైవేట్	G.W	1350.00
146				336/3	ప్రైవేట్	G.W	735.00
147				336/4	ప్రైవేట్	G.W	370.00
148				336/5	ప్రైవేట్	G.W	75.00
149				337	ప్రైవేట్	G.W	10140.00
150				340/2	ప్రైవేట్	G.W	2530.00
151				341	ప్రభుత్వ	G.P	1120.00
152				346/3	ప్రైవేట్	G.W	3970.00
153				347/6	ప్రైవేట్	G.D	1455.00
154				347/7	ప్రభుత్వ	G.P	35.00
						మొత్తం విస్తీర్ణము చ.మీ.లలో	301175.00
1	పశ్చిమ గోదావరి జిల్లా	వీరవాసరం	వీరవాసరం	99/1	ప్రైవేట్	G.W	45.00
2				99/4	ప్రైవేట్	G.W	340.00
3				100	ప్రైవేట్	G.W	3655.00
4				101	ప్రభుత్వ	G.P	640.00
5				657/1A	ప్రైవేట్	G.W	3565.00
6				657/1B	ప్రైవేట్	G.W	540.00
7				657/2B	ప్రైవేట్	G.W	1205.00
8				657/2A	ప్రైవేట్	G.W	760.00
9				658/1	ప్రభుత్వ	G.P	2005.00
10				658/2	ప్రభుత్వ	G.P	1870.00
11				658/3A	ప్రైవేట్	G.W	625.00
12				658/3B	ప్రైవేట్	G.W	3295.00
13				658/4A	ప్రైవేట్	G.W	1470.00
14				658/4B	ప్రైవేట్	G.W	225.00
15				659	ప్రభుత్వ	G.P	2230.00
16				653/1B	ప్రైవేట్	G.W	90.00
17				660	ప్రైవేట్	G.D	1205.00
18				661	ప్రభుత్వ	G.P	90.00
19				652	ప్రైవేట్	G.W	2495.00
20				651/1	ప్రైవేట్	G.W	1515.00
21				650/1	ప్రైవేట్	G.W	3475.00
22				650/2	ప్రైవేట్	G.D	2540.00
23				673	ప్రభుత్వ	G.P	760.00
24				674	ప్రైవేట్	G.D	3030.00
25				1689	ప్రైవేట్	G.W	1830.00
26				1690	ప్రైవేట్	G.W	20.00
27				1707	ప్రైవేట్	G.W	1915.00
28				1708	ప్రైవేట్	G.W	405.00
29				676/1	ప్రైవేట్	G.D	3250.00
30				676/4	ప్రైవేట్	G.D	180.00
31				676/2B	ప్రభుత్వ	G.P	270.00
32				676/3C	ప్రైవేట్	G.W	7835.00
33				677	ప్రైవేట్	G.W	20.00
34				697/7	ప్రైవేట్	G.W	450.00
35				697/8	ప్రైవేట్	G.W	2405.00
36				699/8	ప్రైవేట్	G.W	2140.00
37				699/9	ప్రభుత్వ	G.P	850.00
38				699/10	ప్రైవేట్	G.W	4455.00
39				699/12	ప్రైవేట్	G.W	5610.00
40				700	ప్రైవేట్	G.D	180.00
41				711	ప్రైవేట్	G.W	3030.00
42				710/1	ప్రైవేట్	G.W	1605.00
43				709	ప్రైవేట్	G.W	4145.00
44				710/3	ప్రైవేట్	G.W	890.00
45				710/2	ప్రైవేట్	G.W	225.00
46				708	ప్రైవేట్	G.W	9215.00
47				705/1B	ప్రైవేట్	G.W	135.00
48				705/1C	ప్రైవేట్	G.W	1025.00
49				705/1D	ప్రైవేట్	G.W	1205.00
50				705/2A	ప్రైవేట్	G.W	845.00
51				705/2B	ప్రైవేట్	G.W	90.00
52				705/4	ప్రైవేట్	G.W	20.00
53				705/3B	ప్రైవేట్	G.W	490.00
54				705/6A	ప్రైవేట్	G.W	315.00
55				705/6B	ప్రైవేట్	G.W	3830.00
56				705/7	ప్రభుత్వ	G.P	270.00
57				707	ప్రైవేట్	G.W	2585.00
58				704	ప్రభుత్వ	G.P	1160.00
59				527/11	ప్రైవేట్	G.W	20.00
60				527/12	ప్రైవేట్	G.W	980.00
61				527/13	ప్రైవేట్	G.W	135.00
62				526	ప్రభుత్వ	G.P	1740.00
63				525/1A	ప్రైవేట్	G.W	845.00
64				525/2A	ప్రైవేట్	G.W	2230.00
65				525/2B	ప్రైవేట్	G.D	1515.00
66				525/2C	ప్రైవేట్	G.W	1515.00
67				525/2D	ప్రైవేట్	G.W	1340.00
68				524/1A	ప్రైవేట్	G.W	1250.00
69				524/1B	ప్రైవేట్	G.W	1070.00
70				524/1C	ప్రైవేట్	G.W	940.00
71				524/2	ప్రైవేట్	G.W	1785.00
72				524/3	ప్రైవేట్	G.W	1115.00
73				804	ప్రైవేట్	G.W	980.00
74				521/1	ప్రైవేట్	G.W	450.00
75				521/5A	ప్రైవేట్	G.W	270.00
76				521/5C	ప్రైవేట్	G.W	90.00
77				521/5D	ప్రైవేట్	G.W	45.00
78				1451/2A	ప్రైవేట్	G.W	1560.00
79				1451/2B	ప్రైవేట్	G.W	1385.00
80				1452/1A	ప్రైవేట్	G.W	3385.00
81				1452/1B	ప్రైవేట్	G.W	3075.00
82				1452/2	ప్రైవేట్	G.W	45.00
83				1452/3A	ప్రైవేట్	G.W	715.00
84				1452/3B	ప్రైవేట్	G.W	670.00
85				1453/1	ప్రైవేట్	G.W	1340.00
86				1453/2	ప్రైవేట్	G.W	1425.00
87				1453/3	ప్రైవేట్	G.W	3210.00
88				1454/1	ప్రైవేట్	G.W	3650.00
89				1454/2	ప్రైవేట్	G.W	3475.00
90				1465	ప్రభుత్వ	G.P	1560.00
91				1466/3	ప్రైవేట్	G.W	3250.00
92				1467/1A	ప్రైవేట్	G.W	1515.00
93				1467/1B	ప్రైవేట్	G.W	405.00
94				1466/4	ప్రైవేట్	G.W	5835.00
95				1476/1	ప్రైవేట్	G.W	1695.00
96	పశ్చిమ గోదావరి జిల్లా	వీరవాసరం	వీరవాసరం	1477	ప్రైవేట్	G.W	315.00
97				1495/3	ప్రైవేట్	G.W	850.00
98				1495/4	ప్రైవేట్	G.W	3030.00
99				1495/2	ప్రైవేట్	G.W	90.00
100				1494	ప్రభుత్వ	G.P	845.00
101	పశ్చిమ గోదావరి జిల్లా	వీరవాసరం	వీరవాసరం	1502	ప్రభుత్వ	G.P	1205.00
102				1503/7	ప్రైవేట్	G.D	580.00
103				1503/4	ప్రైవేట్	G.W	360.00
104				1503/5A	ప్రైవేట్	G.W	45.00
105				1503/5B	ప్రైవేట్	G.W	670.00
106				1503/6B	ప్రైవేట్	G.W	1515.00
107				1503/6A	ప్రైవేట్	G.W	1650.00
108				1503/1	ప్రభుత్వ	G.P	315.00
109				1504	ప్రభుత్వ	G.P	1340.00
110				1501/6	ప్రైవేట్	G.W	890.00
111				1501/7	ప్రైవేట్	G.W	625.00
112				1501/8A	ప్రైవేట్	G.W	180.00
113				1501/8B	ప్రైవేట్	G.W	45.00
114				1505/2B	ప్రైవేట్	G.W	135.00
115				1505/2A	ప్రైవేట్	G.W	270.00
116				1505/9	ప్రభుత్వ	G.P	135.00
117				1505/1B	ప్రైవేట్	G.D	405.00
118				1505/1A	ప్రైవేట్	G.D	670.00
119				1505/8	ప్రభుత్వ	G.P	580.00
120				1501/12	ప్రభుత్వ	G.P	490.00
121				501	ప్రైవేట్	G.W	8905.00
122				502/2	ప్రైవేట్	G.W	625.00
123				502/1	ప్రైవేట్	G.W	135.00
124				504	ప్రభుత్వ	G.P	135.00
125				503	ప్రభుత్వ	G.P	90.00
126				505	ప్రైవేట్	G.W	1825.00
127				497/1	ప్రైవేట్	G.W	2005.00
128				497/2A	ప్రైవేట్	G.W	1650.00
129				497/2B	ప్రైవేట్	G.W	1740.00
130				497/3	ప్రైవేట్	G.W	1695.00
131				490	ప్రైవేట్	G.W	4230.00
132				491	ప్రైవేట్	G.W	90.00
133				493/4	ప్రైవేట్	G.W	2760.00
134				492/3B	ప్రైవేట్	G.W	3790.00
135				485/2	ప్రైవేట్	G.W	7525.00
136				486	ప్రైవేట్	G.W	6905.00
137				481	ప్రైవేట్	G.W	45.00
138				482	ప్రభుత్వ	G.P	50.00
139				483/10	ప్రైవేట్	G.W	2760.00
140				471/2	ప్రైవేట్	G.W	1560.00
141				471/1	ప్రైవేట్	G.W	805.00
142				471/3	ప్రైవేట్	G.W	4365.00
143				471/4	ప్రైవేట్	G.W	1340.00
144				470/1	ప్రైవేట్	G.W	1425.00
145				467	ప్రభుత్వ	G.P	4145.00
146				457/1	ప్రైవేట్	G.W	405.00
147				457/2	ప్రభుత్వ	G.P	405.00
148				460/1	ప్రభుత్వ	G.P	360.00
149				460/2	ప్రైవేట్	G.W	20.00
150				439/5	ప్రైవేట్	G.W	135.00
151				454	ప్రభుత్వ	G.P	1650.00
152				455	ప్రైవేట్	G.W	760.00
						మొత్తం విస్తీర్ణము చ.మీ.లలో	238645.00
1	పశ్చిమ గోదావరి జిల్లా	పాలకొల్లు	శివదేవుని చిక్కాల	5-1	ప్రైవేట్	G.W	55
2				5-2	ప్రైవేట్	G.W	45
3				6-1	ప్రైవేట్	G.W	600
4				6-2	ప్రైవేట్	G.W	1290
5				7-2A	ప్రైవేట్	G.W	590
6				7-2B	ప్రైవేట్	G.W	1375
7				7-3	ప్రైవేట్	G.W	2380
8				13	ప్రభుత్వ	G.P	590
9				14	ప్రైవేట్	G.W	1365
10				15	ప్రైవేట్	G.W	9170
11				19	ప్రభుత్వ	G.P	790
12				20	ప్రైవేట్	G.W	100
13				51	ప్రభుత్వ	G.P	1760
14				53-1	ప్రైవేట్	G.W	140
15				53-2	ప్రైవేట్	G.W	240
16				54	ప్రైవేట్	G.W	7825
17				59-1	ప్రైవేట్	G.W	1935
18				59-2A	ప్రైవేట్	G.W	3070
19				59-2B	ప్రైవేట్	G.W	8075
20				89-1	ప్రైవేట్	G.W	640
21				89-2B	ప్రైవేట్	G.W	550
22				89-3	ప్రైవేట్	G.W	50
23				114	ప్రైవేట్	G.W	11750
24				115	ప్రభుత్వ	G.P	760
25				127-1	ప్రైవేట్	G.W	5685
26				127-4	ప్రైవేట్	G.W	3200
27				127A-1A	ప్రైవేట్	G.W	10
28				127A-1B	ప్రైవేట్	G.W	360
29				127A-1C	ప్రైవేట్	G.W	3540
30				127A-2A	ప్రైవేట్	G.W	4700
31				127A-2B	ప్రైవేట్	G.W	4945
32				127C-1	ప్రైవేట్	G.W	770
33				128	ప్రభుత్వ	G.P	135
34				60	ప్రైవేట్	G.W	130
35				116/1	ప్రైవేట్	G.W	90
36				116/2A	ప్రైవేట్	G.W	145
37				116/2B	ప్రైవేట్	G.W	105
38				116/3A/1	ప్రైవేట్	G.W	170
39				116/3D	ప్రైవేట్	G.W	175
40				116/3E	ప్రైవేట్	G.W	45
41	పశ్చిమ గోదావరి జిల్లా	పాలకొల్లు	బల్లిపాడు	39-2	ప్రైవేట్	G.W	760
42				40-4C	ప్రైవేట్	G.W	310
43				41-1B	ప్రైవేట్	G.W	10
44				41-2B	ప్రైవేట్	G.W	300
45				41-3A	ప్రైవేట్	G.W	790
46				41-3B	ప్రైవేట్	G.W	540
47				41-4A	ప్రైవేట్	G.W	100
48				41-4B	ప్రైవేట్	G.W	175
49				41-5	ప్రైవేట్	G.W	660
50				41-6	ప్రైవేట్	G.W	850
51				41-7A	ప్రైవేట్	G.W	950
52				41-7B	ప్రైవేట్	G.W	3630
53				41-10A	ప్రైవేట్	G.W	140
54				42-1	ప్రైవేట్	G.W	100
55				42-2	ప్రైవేట్	G.W	835
56				42-2A	ప్రైవేట్	G.W	1435
57				42-3A	ప్రైవేట్	G.W	2150
58				42-3B	ప్రైవేట్	G.W	355
59				42-4A	ప్రైవేట్	G.W	330
60				42-4B	ప్రైవేట్	G.W	425
61				43	ప్రభుత్వ	G.P	510
62				44	ప్రభుత్వ	G.P	200
63				45-1	ప్రైవేట్	G.W	635
64				46-1	ప్రైవేట్	G.W	2445
65				46-2	ప్రైవేట్	G.W	155
66				46-3	ప్రైవేట్	G.W	910
67				46-4	ప్రభుత్వ	G.P	860
68				46-6	ప్రైవేట్	G.W	760
69				46-7A1	ప్రైవేట్	G.W	50
70				46-7A2	ప్రైవేట్	G.W	2940
71				46-7A3	ప్రైవేట్	G.W	540
72				46-8A	ప్రైవేట్	G.W	115
73				46-9B	ప్రైవేట్	G.W	295
74				47-3A	ప్రైవేట్	G.W	1845
75				47-3B	ప్రైవేట్	G.W	890
76				48-1	ప్రైవేట్	G.W	8700
77				49-3	ప్రైవేట్	G.W	140
78				58-1	ప్రైవేట్	G.W	1515
79				60	ప్రభుత్వ	G.P	860
80				61-1A	ప్రైవేట్	G.W	2330
81				61-1B	ప్రైవేట్	G.W	1440
82				61-2A	ప్రైవేట్	G.W	905
83				61-2B	ప్రైవేట్	G.W	805

మిగతా 16వ పేజీలో

84	పశ్చిమ గోదావరి జిల్లా	పాలకొల్లు	బల్లిపాడు	61-2C	ప్రైవేట్	G.W	405
85				61-2D	ప్రైవేట్	G.W	2955
86				62-1	ప్రైవేట్	G.W	15
87				62-4	ప్రైవేట్	G.W	1045
88				63-1A	ప్రైవేట్	G.W	2330
89				63-1B	ప్రైవేట్	G.W	1270
90				63-2B	ప్రైవేట్	G.W	100
91				63-2C	ప్రైవేట్	G.W	10
92				64-4	ప్రైవేట్	G.W	230
93				121	ప్రైవేట్	G.W	215
94	పశ్చిమ గోదావరి జిల్లా	పాలకొల్లు	దగ్గులూరు	107/2A	ప్రైవేట్	G.W	40
95				116/1	ప్రైవేట్	G.W	5770
96				116/2	ప్రైవేట్	G.W	1810
97				117	ప్రభుత్వ	G.P	3300
98				118/1	ప్రైవేట్	G.W	3300
99				122	ప్రైవేట్	G.W	3650
100				123/1	ప్రైవేట్	G.W	3550
101				123/2	ప్రైవేట్	G.W	1950
102				124	ప్రైవేట్	G.W	150
103				125/1	ప్రైవేట్	G.W	3710
104				125/2	ప్రైవేట్	G.W	5460
105				126	ప్రభుత్వ	G.P	260
106				130/5A	ప్రైవేట్	G.W	1370
107				130/5B	ప్రైవేట్	G.W	630
108				130/6	ప్రైవేట్	G.D	380
109				130/7A	ప్రైవేట్	G.W	405
110				130/7B	ప్రైవేట్	G.W	460
111				130/8	ప్రైవేట్	G.W	560
112				130/9	ప్రైవేట్	G.W	470
113				130/10	ప్రైవేట్	G.W	1210
114				131/10	ప్రైవేట్	G.W	660
115				131/7	ప్రైవేట్	G.D	40
116				131/11	ప్రైవేట్	G.D	805
117				131/8	ప్రైవేట్	G.D	105
118				131/9	ప్రైవేట్	G.D	1050
119				131/12	ప్రైవేట్	G.D	790
120				141	ప్రభుత్వ	G.P	770
121				142/1A	ప్రైవేట్	G.W	1705
122				142/2	ప్రైవేట్	G.W	30
123				142/1	ప్రైవేట్	G.W	2730
124				142/6	ప్రైవేట్	G.W	45
125				142/7	ప్రైవేట్	G.W	2560
126				148	ప్రైవేట్	G.W	6005
127				149/1	ప్రభుత్వ	G.P	360
128				149/2	ప్రైవేట్	G.W	4525
129				153/2	ప్రైవేట్	G.W	7955
130				154/4	ప్రైవేట్	G.W	970
131				158	ప్రభుత్వ	G.P	740
132				159	ప్రైవేట్	G.W	10805
133				160	ప్రైవేట్	G.W	4590
134				161	ప్రైవేట్	G.W	1295
135				162	ప్రభుత్వ	G.P	1365
136	పశ్చిమ గోదావరి జిల్లా	పాలకొల్లు	లంకలకోడేరు	457	ప్రైవేట్	G.W	8760
137				458	ప్రభుత్వ	G.P	1335
138				459	ప్రైవేట్	G.W	5420
139				463/1A	ప్రైవేట్	G.W	2180
140				463/1B	ప్రైవేట్	G.W	1265
141				463/1C	ప్రైవేట్	G.W	360
142				464/1A	ప్రైవేట్	G.W	705
143				464/1B	ప్రైవేట్	G.W	2940
144				464/1C	ప్రైవేట్	G.W	955
145				464/2B	ప్రైవేట్	G.W	1690
146				464/2C	ప్రైవేట్	G.W	735
147				465	ప్రైవేట్	G.W	3975
148				466	ప్రైవేట్	G.W	60
149				474	ప్రైవేట్	G.W	895
150				475/1	ప్రైవేట్	G.W	3045
151				475/2	ప్రైవేట్	G.W	2475
152				476/1	ప్రైవేట్	G.W	1020
153				476/2	ప్రైవేట్	G.W	2670
154				477/3	ప్రైవేట్	G.W	1760
155				479	ప్రైవేట్	G.W	6480
156				480	ప్రైవేట్	G.W	1780
157				482	ప్రభుత్వ	G.P	1165
158				483/1	ప్రభుత్వ	G.P	205
159				483/3	ప్రైవేట్	G.W	30
160				483/4A	ప్రైవేట్	G.W	575
161				483/4B	ప్రైవేట్	G.W	2655
162				484/1B	ప్రైవేట్	G.W	2775
163				484/3	ప్రైవేట్	G.W	460
164				500	ప్రభుత్వ	G.P	66
165				517/1A	ప్రైవేట్	G.W	140
166				517/1B	ప్రైవేట్	G.W	1115
167				517/1C	ప్రైవేట్	G.W	1635
168				517/1D	ప్రైవేట్	G.W	2430
169				518	ప్రభుత్వ	G.P	1995
170				520/1	ప్రైవేట్	G.W	445
171				520/6A2	ప్రైవేట్	G.W	2180
172				520/6A3	ప్రైవేట్	G.W	1855
173				520/6B	ప్రైవేట్	G.W	2125
174				520/7	ప్రైవేట్	G.W	40
175				520/8	ప్రైవేట్	G.W	30
176				521	ప్రైవేట్	G.W	2860
177				522/1	ప్రైవేట్	G.W	3650
178				523/1	ప్రైవేట్	G.W	4500
179	పశ్చిమ గోదావరి జిల్లా	పాలకొల్లు	లంకలకోడేరు	523/3	ప్రైవేట్	G.W	2455
180				526/2	ప్రైవేట్	G.W	1860
181				627	ప్రైవేట్	G.W	4320
182				628/2A	ప్రైవేట్	G.W	30
183				628/2B	ప్రైవేట్	G.W	835
184				628/2C	ప్రైవేట్	G.W	625
185				628/3B	ప్రైవేట్	G.W	335
186				628/3C	ప్రైవేట్	G.W	1305
187				628/4	ప్రైవేట్	G.W	720
188				629/1	ప్రైవేట్	G.W	3630
189				629/2	ప్రైవేట్	G.W	1400
190				630/1	ప్రైవేట్	G.W	1515
191				630/2	ప్రైవేట్	G.W	30
192				630/3	ప్రైవేట్	G.W	30
193				630/4	ప్రైవేట్	G.W	1525
194				630/5	ప్రైవేట్	G.W	1190
195				630/6	ప్రైవేట్	G.W	520
196				631/4B	ప్రైవేట్	G.W	40
197				641	ప్రైవేట్	G.W	760
198				642	ప్రైవేట్	G.W	4660
199				646	ప్రభుత్వ	G.P	710
200				647/2B	ప్రైవేట్	G.W	850
201				647/2C	ప్రైవేట్	G.W	2670
202				647/3A	ప్రైవేట్	G.W	850
203				648/2	ప్రైవేట్	G.W	2510
204				649/1A	ప్రైవేట్	G.W	1740
205				649/1C	ప్రైవేట్	G.W	760
206				649/2B	ప్రైవేట్	G.W	1160
207				649/4B	ప్రైవేట్	G.W	905
208				650	ప్రైవేట్	G.W	1240
209				653	ప్రైవేట్	G.W	820
210				654/1	ప్రైవేట్	G.W	1480
211				654/2	ప్రైవేట్	G.W	2135
212				654/3	ప్రైవేట్	G.W	2890
213				655/1A	ప్రభుత్వ	G.P	120
214				655/1B	ప్రైవేట్	G.W	1210
215	పశ్చిమ గోదావరి జిల్లా	పాలకొల్లు	అగర్రు (క్రొత్త గ్రామం)	218/1A	ప్రైవేట్	G.W	30
216				243/1	ప్రైవేట్	G.W	1310
217				243/2	ప్రైవేట్	G.W	1830
218				243/3A	ప్రైవేట్	G.W	30
219				244	ప్రభుత్వ	G.P	510
220				245/1	ప్రైవేట్	G.W	940
221				245/3	ప్రైవేట్	G.W	6410
222				245/6	ప్రైవేట్	G.W	355
223				247/2	ప్రైవేట్	G.W	2930
224				248	ప్రభుత్వ	G.P	2545
225				254	ప్రభుత్వ	G.P	1115
226				257/1	ప్రైవేట్	G.W	1790
227				257/2A	ప్రైవేట్	G.W	30
228				257/2B	ప్రైవేట్	G.W	505
229				259/3	ప్రైవేట్	G.W	890
230				260/1	ప్రైవేట్	G.W	2825
231				260/2	ప్రైవేట్	G.W	2680
232				260/3	ప్రైవేట్	G.W	3020
233				261/1A	ప్రైవేట్	G.W	1525
234				261/2C	ప్రైవేట్	G.W	805
235				261/4	ప్రైవేట్	G.W	2265
236				262/2	ప్రైవేట్	G.W	1310
237				262/3	ప్రైవేట్	G.W	4575
238				285/2	ప్రైవేట్	G.W	880
239				285/1	ప్రైవేట్	G.W	545
240				286	ప్రభుత్వ	G.P	465
241				287	ప్రభుత్వ	G.P	105
242				289/1	ప్రైవేట్	G.W	1335
243				289/3A	ప్రైవేట్	G.W	40
244				289/4	ప్రైవేట్	G.W	710
245				289/5	ప్రైవేట్	G.W	4235
246				289/6	ప్రైవేట్	G.W	365
247				290/2	ప్రైవేట్	G.W	270
248				290/3	ప్రైవేట్	G.W	30
249				290/6	ప్రైవేట్	G.W	785
250				290/9	ప్రైవేట్	G.W	850
251				290/10	ప్రైవేట్	G.W	260
252				290/7	ప్రైవేట్	G.W	610
253	పశ్చిమ గోదావరి జిల్లా	పాలకొల్లు	అగర్రు	290/8B	ప్రైవేట్	G.W	520
254				290/8C	ప్రైవేట్	G.W	50
255				290/12A	ప్రైవేట్	G.W	360
256				290/12B	ప్రైవేట్	G.W	895
257				290/13C	ప్రైవేట్	G.W	512
258				290/13D	ప్రైవేట్	G.W	50
259				290/13E	ప్రైవేట్	G.W	250
260				290/13F	ప్రైవేట్	G.W	1125
261				290/13G	ప్రైవేట్	G.W	580
262				291/12	ప్రైవేట్	G.W	90
263				291/16A	ప్రైవేట్	G.W	660
264				291/16B	ప్రైవేట్	G.W	285
265				296/1	ప్రైవేట్	G.W	3780
266				296/2	ప్రైవేట్	G.W	3585
267				297/1A	ప్రైవేట్	G.W	870
268				297/1B	ప్రైవేట్	G.W	30
269				297/6	ప్రైవేట్	G.W	45
270				298/2	ప్రైవేట్	G.W	85
271				298/3	ప్రైవేట్	G.W	455
272				298/4	ప్రైవేట్	G.W	735
273				298/5	ప్రైవేట్	G.W	185
274				298/6	ప్రైవేట్	G.W	680
275				298/7	ప్రైవేట్	G.W	710
276				298/8	ప్రైవేట్	G.W	415
277				298/9	ప్రైవేట్	G.W	30
278				298/10	ప్రైవేట్	G.W	815
279				299/1	ప్రైవేట్	G.W	1415
280				299/2	ప్రైవేట్	G.W	2250
281				302/1	ప్రైవేట్	G.W	1780
282				302/2	ప్రైవేట్	G.W	30
283				312	ప్రైవేట్	G.W	1395
284				313/1	ప్రైవేట్	G.W	30
285				313/2	ప్రైవేట్	G.W	80
286				314/6	ప్రైవేట్	G.W	140
287				314/7A	ప్రైవేట్	G.W	3170
288				314/7B	ప్రైవేట్	G.W	1065
289				314/7C	ప్రైవేట్	G.W	345
290				317/1A	ప్రైవేట్	G.W	1905
291				317/2	ప్రైవేట్	G.W	1310
292				361/5	ప్రైవేట్	G.W	460
293				366	ప్రభుత్వ	G.P	820
294				367	ప్రైవేట్	G.W	270
295				368	ప్రైవేట్	G.W	8875
296				369	ప్రైవేట్	G.W	5145
297				370/B1	ప్రైవేట్	G.W	30
298				370/B2	ప్రైవేట్	G.W	695
299				371	ప్రభుత్వ	G.P	745
300				372/1	ప్రైవేట్	G.W	5475
301				372/2B	ప్రైవేట్	G.W	705
302				373	ప్రైవేట్	G.W	3275
303				376/1	ప్రైవేట్	G.W	1950
304				376/3	ప్రైవేట్	G.W	675
305				377/1	ప్రైవేట్	G.W	4370
306				377/2	ప్రైవేట్	G.W	1560
307				510	ప్రభుత్వ	G.P	470
308	పశ్చిమ గోదావరి జిల్లా	పాలకొల్లు	గోరింటాడ	54	ప్రైవేట్	G.W	515
309				56/5	ప్రైవేట్	G.W	30
310				56/6	ప్రైవేట్	G.W	2090
311				56/7	ప్రైవేట్	G.W	2160
312				57	ప్రభుత్వ	G.P	1075
313				59	ప్రైవేట్	G.W	7515
314				60/3B	ప్రైవేట్	G.W	1775
315				60/3C	ప్రైవేట్	G.W	1080
316				62	ప్రైవేట్	G.W	7480
317				63	ప్రభుత్వ	G.P	535
318				67	ప్రైవేట్	G.W	2000
319				68	ప్రైవేట్	G.W	65
320				137	ప్రభుత్వ	G.P	525
321				139	ప్రైవేట్	G.W	4595
322				140	ప్రైవేట్	G.W	1020
323				141/1	ప్రైవేట్	G.W	3080
324				141/2	ప్రైవేట్	G.W	950
325				142/1	ప్రైవేట్	G.W	3025
326				166	ప్రభుత్వ	G.P	485
327				167	ప్రభుత్వ	G.P	1485
328				182	ప్రైవేట్	G.W	835
329				183	ప్రైవేట్	G.W	4950
330	పశ్చిమ గోదావరి జిల్లా	పాలకొల్లు	దిగమర్రు	64	ప్రైవేట్	G.D	1865
331				69/10B	ప్రైవేట్	G.W	2140
332				70	ప్రభుత్వ	G.P	1805
333				71/1	ప్రభుత్వ	G.P	900
334				71/2/B	ప్రైవేట్	G.W	30
335				74/8	ప్రైవేట్	G.W	875
336				75	ప్రభుత్వ	G.P	2435
337				89/3A	ప్రైవేట్	G.W	217
338				89/3C	ప్రైవేట్	G.W	190
339				91	ప్రైవేట్	G.W	395
340				92	ప్రైవేట్	G.W	5850
341				98	ప్రైవేట్	G.W	13085
				మొత్తం విస్తీర్ణము చ.మీ.లలో			551220.00
				పూర్తి మొత్తం విస్తీర్ణము చ.మీ.లలో			1091040.00

File No. RW/NH- 12011/03/2017-AP/P-7
RAJESH GUPTA, Dy. Secy.

RAKESH SUKUL
Digitally signed by RAKESH SUKUL Date : 2018.01.1122:16:33 +05'30'



మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఒప్పందం కుదుర్చుకుంటున్న ఏపీ ఐటీ శాఖ, కోవలెంట్ ఫండ్

బ్లాక్‌చైన్ క్యాపిటల్‌గా ఏపీ!

- ఆ దిశగా పని చేస్తున్నాం: మంత్రి లోకేశ్
- కోవలెంట్ ఫండ్-ఏపీ మధ్య ఒప్పందం
- బ్లాక్‌చైన్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు దోహదం

అమరావతి, జనవరి 19(ఆంధ్రజ్యోతి): 'బ్లాక్‌చైన్ టెక్నాలజీ క్యాపిటల్ ఆఫ్ ది వరల్డ్'గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ చెప్పారు. బ్లాక్‌చైన్ టెక్నాలజీ అభివృద్ధికి కోవలెంట్ ఫండ్-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య లోకేశ్ సమక్షంలో శుక్రవారం సచివాలయంలో ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... బ్లాక్‌చైన్ టెక్నాలజీలో స్టార్టప్ కంపెనీల అభివృద్ధికి కోవలెంట్ ఫండ్ సహకారం అందిస్తుందన్నారు. 'ఏపీ బ్లాక్‌చైన్ లక్ష్యం-2019'లో భాగంగా బ్లాక్‌చైన్ టెక్నాలజీ విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు ఈ ఒప్పందం ఉపయోగపడుతుందన్నారు. బ్లాక్‌చైన్ టెక్నాలజీలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం, 2019లోపు 500 మందికి ఈ రంగంలో ఉద్యోగాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. టెక్నాలజీని పెద్దఎత్తున వినియోగిస్తున్నామని, దీనివల్ల సైబర్ దాడులు జరిగే ప్రమాదం కూడా ఉందన్నారు. అందుకే బ్లాక్‌చైన్ టెక్నాలజీ ద్వారా ప్రభుత్వ సమాచారానికి రక్షణ కల్పిస్తున్నామన్నారు. రాజధాని ప్రాంతంలో భూరికార్డులు ట్యాంపరింగ్ జరగకుండా బ్లాక్‌చైన్ టెక్నాలజీ వినియోగిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జోసెఫ్ లూబిన్ సీఈవో కాన్ సెన్సిస్, కవితా గుప్తా మేనేజింగ్ పార్టనర్ కాన్ సెన్సిస్, కోవెలంట్ వెంచర్స్ సీఈవో రామ్ యలమంచిలి, ఐటీ ముఖ్య కార్యదర్శి విజయానంద్, ఐటీ సలహాదారు జేఏ చౌదరి, ఈ-ప్రగతి సీఈవో బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

నేడు ఢిల్లీకి లోకేశ్

రాష్ట్ర ఐటీ, పంచాయతీరాజ్ శాఖల మంత్రి నారా లోకేశ్ శనివారం ఢిల్లీ వెళ్లనున్నారు. తనకు వచ్చిన కలాం సెంటర్ అవార్డును స్వీకరిస్తారు. అనంతరం కేంద్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి నరేంద్రసింగ్ తోమర్‌తో భేటీ అవుతారు.

రిటైర్మెంట్ రోజే పెన్షన్ ప్రయోజనాలు!

అమరావతి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సర్వీసు నుంచి రిటైరైన రోజునే ఉద్యోగులకు పెన్షన్ ప్రయోజనాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దీనికి అవసరమైన నిబంధనలు రూపొందించడానికి జీఏడీ జాయింట్ సెక్రటరీ ఎన్.రమాదేవి మెంబర్ కన్వీనర్‌గా, న్యాయ శాఖ జాయింట్ సెక్రటరీ ఎం.శ్రీహరిబాబు, ఏపీసీఎఫ్ఎస్ఎస్‌కు చెందిన వి.కృష్ణదేవరాయులు, జీఏడీ అసిస్టెంట్ సెక్రటరీలు ఈ.విశాలాక్షి, పీఎం సుధాకర్‌నాయుడు, ఆర్థికశాఖ అసిస్టెంట్ సెక్రటరీ ఎస్వీ ప్రవీణ్‌కుమార్, యూ.సరోజ, సెక్షన్ ఆఫీసర్ ఎం.సుధాకర్ సభ్యులుగా ఓ కమిటీని ఏర్పాటు చేసింది.

పశు సంజీవని పథకానికి 2.91కోట్లు

అమరావతి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): పశు సంజీవని పథకం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు రూ.2.91కోట్లు శుక్రవారం విడుదల చేసింది. కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం నిధులు వెచ్చించే దీనిద్వారా ఆధార్ తరహాలో పశువులకు ప్రత్యేక గుర్తింపు నంబర్లు కేటాయించనున్నారు. ఈ పథకంలో పశువులు, వాటి యజమానుల వివరాలను 'ఇనాఫ్' సాఫ్ట్‌వేర్‌లో నిక్షిప్తం చేసి, ప్రతి పశువుకు హెల్త్‌కార్డు జారీ చేయనున్నారు.

ఏపీయూజీ అండ్ బీసీ ఈడీగా ముస్తఫా

అమరావతి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ అర్బన్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ (ఏపీయూజీ అండ్ బీసీ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎస్.ముస్తఫాను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులిచ్చింది. ప్రస్తుతం ఆయన ఇదే సంస్థలో జనరల్ మేనేజర్(ప్రాజెక్టు) హోదాలో పని చేస్తున్నారు. ఆయనను ఈడీగా నియమిస్తూ, పట్టణాలు, నగరాల్లో పచ్చదనం పెంపు కార్యక్రమాలను పర్యవేక్షించాలని ప్రభుత్వం ఆదేశించింది.

'అగ్రి' భవన నిర్మాణాలకు ఎంవోయూ

అమరావతి, జనవరి 19(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ విశ్వవిద్యాలయ అనుబంధ సంస్థల్లో భవన నిర్మాణాలు చేపట్టేందుకు కేంద్ర ప్రజా పనుల శాఖ(సీపీడబ్ల్యూడీ)తో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎంవోయూ కుదుర్చుకుంది. లాంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం వీసీ డాక్టర్ దామోదరనాయుడు సమక్షంలో నోడల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్‌బాబు, సీపీడబ్ల్యూడీ అధికారులు ఎంవోయూపై సంతకాలు చేశారు.

విద్యుత్ చార్జీల ప్రతిపాదనలపై ప్రజాభిప్రాయ సేకరణ

అమరావతి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యుత్ పంపిణీ సంస్థల 2018-19 వార్షిక విద్యుత్ చార్జీల ప్రతిపాదనలపై ప్రజాభిప్రాయ సేకరణకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) సిద్ధమైంది. ఫిబ్రవరి 5న విశాఖపట్నంలో, 6న రాజమహేంద్రవరం, 7న విజయవాడ, 8న ఒంగోలు, 9న తిరుపతిలోనూ, 14న ఏపీఈఆర్సీ కోర్టు హాల్‌లోనూ ప్రజాభిప్రాయ సేకరణ చేపడతామని వెల్లడించింది.

డీఎస్సీ కోచింగ్ సెంటర్లకు ఐటీ నోటీసులు

అవనిగడ్డ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): డీఎస్సీ కోచింగ్ సెంటర్ల యాజమాన్యాలకు ఐటీశాఖ నోటీసులు జారీ చేసింది. రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి డీఎస్సీ ప్రకటనలు వెలువడటంతో శిక్షణ కోసం ఆయా రాష్ట్రాల అభ్యర్థులు వేలాదిగా కృష్ణాజిల్లా అవనిగడ్డకు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రగతి కోచింగ్ సెంటర్, విద్యానికేతన్‌పై దాడులు చేసిన అధికారులు శుక్రవారం పట్టణంలోని 8 కోచింగ్ సెంటర్లకు నోటీసులు జారీచేశారు. ఆయా సెంటర్లలో విద్యార్థుల సంఖ్యతో పాటు నిర్వహణ ఖర్చుల వివరాలను మంగళవారం తమ కార్యాలయంలో అందజేయాలని సూచించినట్టు విశ్వసనీయ సమాచారం.

నీటి వినియోగంలో తేడాలు సరిచేయండి: కృష్ణా బోర్డు

హైదరాబాద్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : నీటి వినియోగంలో ఇరు రాష్ట్రాలు సమర్పించిన లెక్కల్లో తేడాలను సరిచేయాలని కృష్ణా బోర్డు సభ్య కార్యదర్శి పరమేశం శుక్రవారం నీటిపారుదల ఈఎన్‌సీలకు లేఖను రాశారు. ఏపీ సమర్పించిన లెక్క ప్రకారం రెండు రాష్ట్రాల నీటి వినియోగం 357.065 టీఎంసీలు కాగా.. తెలంగాణ మాత్రం 354.969 టీఎంసీలుగా లెక్కలు సమర్పించినట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. బోర్డు అంచనా ప్రకారం 354.51 టీఎంసీలు వినియోగించినట్లుగా ఉందని తెలిపారు. అలాగే పోతిరెడ్డిపాడు, జూరాల, శ్రీశైలం ఎడమ కాల్వ ద్వారా ఉపయోగించుకున్న నీటి లెక్కల్లో కూడా తేడాలు ఉన్నాయని, వాటిని కూడా సరిచేయాలని సూచించింది.

హోంశాఖ ముఖ్య కార్యదర్శులపై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాల హోంశాఖ ముఖ్య కార్యదర్శులు ఎ.ఆర్. అనూరాధ, రాజీవ్ త్రివేదిలపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర భద్రత కమిషన్ (ఎస్ఎస్‌సీ), పోలీసు ఫిర్యాదు సంస్థ (పీసీఏ)లను ఏర్పాటు చేయాలంటూ గతంలో తామిచ్చిన ఆదేశాల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. వీరి నిర్లక్ష్యాన్ని సుమోటోగా (కోర్టు ధిక్కరణ పిటిషన్) విచారణకు స్వీకరించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ రామలింగేశ్వర్‌రావు శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. కాగా.. ఎస్ఎస్‌పీని ఆంధ్రప్రదేశ్ పోలీసు చట్టంలో పొందుపర్చేలా ముసాయిదా రూపొందిస్తున్నామని, ఈ నేపథ్యంలో తనను వ్యక్తిగత హాజరునుంచి మినహాయించాలని కోరుతూ ఎ.ఆర్. అనూరాధ చేసిన అభ్యర్థనను తిరస్కరించారు. ఈ రెండు వ్యవస్థల ఏర్పాటుకు సంబంధించిన ఆదేశాల అమలుకు గడువుకావాలంటూ తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాది చేసిన అభ్యర్థననూ తిరస్కరించారు. తదుపరి విచారణకు రెండు రాష్ట్రాల హోంశాఖ ముఖ్యకార్యదర్శులు హాజరై.. వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

అడ్డదారి పోలీస్.. ఫొటోలు మార్చి ఇతరులతో పరీక్ష!

నల్లగొండ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): అభ్యర్థి ఒకరు... పరీక్ష రాసేది మరొకరు.... హాల్ టికెట్ల మీద ఫొటోలు మార్చి పరీక్షలు రాయించి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వంద మందికి పైగా కానిస్టేబుల్ ఉద్యోగాలు సంపాదించినట్లు సీఐడీ దర్యాప్తులో తేలింది. 2009లో జరిగిన పోలీస్ కానిస్టేబుళ్ల ఎంపిక పరీక్షలో నల్గొండ జిల్లా కేంద్రంగా ఈ కుంభకోణం చోటుచేసుకుంది. 2010లోనే కుంభకోణం బయటకు రాగా 11 మందిని అదుపులోకి తీసుకొని విచారించారు. రాజకీయ ఒత్తిళ్లతో కేసు ముందుకు సాగలేదు. ఫైలటింగ్ పద్ధతిలో ఒకరికి బదులు మరొకరు పరీక్ష రాసినట్లు తాజాగా ఫోరెన్సిక్ ఆధారాలు కూడా పక్కాగా లభించడంతో సీఐడీ దూకుడు పెంచింది. మరో 16 మందిని అదుపులోకి తీసుకుంది. ఎనిమిదేళ్లుగా ఉద్యోగం చేస్తున్న పోలీస్ కానిస్టేబుళ్లలో వందమంది అడ్డదారిన కొలువులు సంపాదించినట్లు సీఐడీకి ఆధారాలు దొరకడంతో నకిలీల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. లక్ష నుంచి రెండు లక్షల వరకు డబ్బులు తీసుకొని ఈ తరహాలో నల్లగొండ జిల్లాలోనే 60 మంది నకిలీలు ఉద్యోగాలు పొందారు. రాష్ట్రవ్యాప్తంగా వంద మందికి పైగా ఇలా ఉద్యోగాలు పొందినట్టు సమాచారం. కాగా తిప్పర్తి పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసు ఫైళ్లు మాయమైనట్లు తెలుస్తోంది. దీనిపై సీఐడీ దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది.




ఉండవల్లిలో శుక్రవారం జరిగిన రెండో రోజు కలెక్టర్ల సదస్సులో మాట్లాడుతున్న చంద్రబాబు

కుటుంబాలను విడగొట్టొద్దు

- రేషన్ కార్డుల కోసం ఆ పని చేయొద్దు
- అధికారులకు చంద్రబాబు నిర్దేశం
- మార్చి నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ
- పల్స్ సర్వే ఆధారంగా ప్రభుత్వ ఫలాలు
- కేంద్ర పథకాల అమల్లో గీత దాటొద్దు
- రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ డిజిటల్ లాకర్
- కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు

అమరావతి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): 'అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వండి. అదే సమయంలో రేషన్ కార్డుల కోసం ఉమ్మడి కుటుంబాలను విచ్ఛిన్నం చేయొద్దు. ఆ ధోరణిని ప్రోత్సహించవద్దు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. శుక్రవారం జరిగిన జిల్లా కలెక్టర్ల రెండో రోజు సదస్సులో వివిధ శాఖల పనితీరును సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల అర్హులుగా గుర్తించిన 1.28 లక్షల కుటుంబాలకు కొత్త రేషన్‌కార్డులను మార్చి నుంచి అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రజాసాధికార సర్వే ఆధారంగా ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలని, అవసరమైతే ఒకే కుటుంబంలో ఇద్దరికి మించి పింఛన్లు ఇచ్చినా ఫర్వాలేదన్నారు. రాష్ట్రంలో పేదలకు నిర్మించ తలపెట్టిన 18 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని ఎట్టి పరిస్థితుల్లో వచ్చే ఏడాది జనవరిలోగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఎన్టీఆర్ అర్బన్ హౌసింగ్ కింద చేపట్టిన 5 లక్షల ఇళ్లతోసహా మొత్తం 18 లక్షల ఇళ్ల నిర్మాణానికి రూ.15 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలో గ్రామాల్లో నిర్మిస్తున్న రెండున్నర లక్షల ఇళ్లకు, పట్టణ ప్రాంతాల్లో నిర్మిస్తున్న 10 వేల ఇళ్లకు గృహప్రవేశాలు జరపాలని అధికారులకు సూచించారు. ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకం కింద 2017-18లో రెండు లక్షల ఇళ్లు మంజూరు చేయగా, వాటిలో 1,88,559 అంటే 94 శాతం పూర్తయ్యాయని అధికారులు సీఎంకి వివరించారు. ఇళ్ల స్థలాలకు సంబంధించి వారసత్వ సమస్యలున్నాయని మంత్రి కాల్వ శ్రీనివాసులు సీఎం దృష్టికి తెచ్చారు. ఎమ్మార్వో, ఆర్డీవోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పేదల ఇళ్ల స్థలాలకు సంబంధించి అర్హులైన వారికి వారసత్వ హక్కులు కల్పించాలని సీఎం అధికారులకు సూచించారు. ఫిబ్రవరి, జూన్, అక్టోబరుల్లో మూడు విడతలుగా ఇళ్ల ప్రారంభోత్సవాలు నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ డిజిటల్ లాకర్ ఉండాలని, ఇందులో ప్రజలు తమ హెల్త్ రికార్డులు, సర్టిఫికెట్లు, ఇతర సమాచారాన్ని భద్రపర్చుకోవచ్చని సీఎం చెప్పారు. కేంద్రం ప్రవేశపెట్టిన డిజిటల్ లాకర్ విధానంతో దీన్ని అనుసంధానించాలని ఆదేశించారు. ఏప్రిల్ నుంచి ఆధార్ ఫేషియల్ రికగ్నిజేషన్‌కు వెళ్తున్నందున రేషన్ పంపిణీలో తలెత్తే సాంకేతిక ఇబ్బందులను అధిగమించవచ్చని సీఎం అభిప్రాయపడ్డారు. కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న యూఐడీఏఐ చైర్‌పర్సన్ సత్యనారాయణ మాట్లాడుతూ.. రేషన్ పంపిణీలో బయోమెట్రిక్ విధానం వల్ల సమస్యలు తలెత్తితే ఐరిస్, ఫేషియల్ రికగ్నిజేషన్ విధానాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలిస్తున్నామని, ఫలితాల ఆధారంగా త్వరలో ఈ విధానాన్ని సంపూర్ణంగా అమలు చేస్తామన్నారు.


సదస్సులో పాల్గొన్న కలెక్టర్లు, ఎస్పీలు

పెన్షన్ కోసం తేదీలు మారిస్తే జైలుకే

- అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం

అమరావతి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : "పెన్షన్ల కోసం పుట్టిన తేదీని మార్చుకుంటే జైలుకు పంపించండి. ఈ విషయంలో ఎవరినీ వదిలి పెట్టవద్దు. ఈ - సేవ కేంద్రాల్లో పుట్టిన తేదీలు మార్చడానికి లేదు. అవసరం అయితే ఈ కేంద్రాల వాళ్లను కూడా జైలుకు పంపించండి. ఇలాంటి విషయాల్లో తమాషాలొద్దు" అని అధికారులకు సీఎం చంద్రబాబు గట్టి ఆదేశాలు ఇచ్చారు. ఉండవల్లిలో సీఎం నివాసం వద్ద జరుగుతున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్ రెండో రోజు సర్వీస్ సెక్టార్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సమయంలో పెన్షన్లపై చర్చ జరిగింది. సెర్ప్ సీఈవో కృష్ణమోహన్ గత ఏడాది, ఈ ఏడాది మంజూరు చేసిన పింఛన్ల వివరాలను వెల్లడించారు. ఈ సమయంలో ఆర్ అండ్ బీ మంత్రి అయ్యన్నపాత్రుడు కల్పించుకున్నారు. 'మా నియోజకవర్గంలో వృద్ధాప్య పెన్షన్లు కోసం వందల మంది తమ వయసు మార్చేసుకున్నా"రని ఆయన సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన సీఎం, పుట్టిన తేదీని ఎలా మారుస్తారని ప్రశ్నించారు. పెన్షన్లు మొత్తం ప్రజాసాధికార సర్వే ఆధారంగా ఇవ్వడం లేదా అని అధికారులను నిలదీశారు. ఈ పద్ధతి సరికాదని, ఇలా చేసిన వారిని జైలుకు పంపించాల్సిందిగా అప్పటికప్పుడే ఆదేశించారు. ఈ సమయంలో మంత్రి కళా వెంకట్రావు కల్పించుకున్నారు. ఈ - సేవ కేంద్రాల్లో పుట్టిన తేదీలను మారుస్తుంటారని సీఎం దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన సీఎం, ఈ - సేవ అధికారులను నిలదీశారు. "వెంటనే పీపుల్స్ హబ్‌ను, ఆధార్ అకౌంట్‌ను పటిష్టం చేయాలి. అన్ని శాఖలు ఈ హబ్‌ను ఉపయోగించుకోవాలి." అని సూచించారు. దీనిపై విద్యాశాఖ, రెవెన్యు, వెల్ఫేర్, ఆధార్, ఆర్టీజీ విభాగాధిపతులతో ఒక కమిటీని సీఎం నియమించారు. పుట్టిన తేదీ మార్పునకు అవసరమైన విధివిధానాలు తయారు చేయాలని ఈ కమిటీ సభ్యులను ఆదేశించారు. ఎస్ఎస్‌సీ సర్టిఫికెట్ ఆధారంగా తప్ప మరే ఇతర పత్రాలను తీసుకొచ్చినా, పుట్టినతేదీలు మార్చవద్దని ఆదేశించారు.


కలెక్టర్లు, ఎస్పీల సదస్సులో ప్రసంగిస్తున్న సీఎం చంద్రబాబు.. చిత్రంలో మంత్రులు చినరాజప్ప, కేఈ, డీజీపీ మాలకొండయ్య, సీఎస్ దినేశ్ కుమార్ తదితరులు

నెలాఖరులోగా బ్యాక్‌లాగ్ భర్తీ

- సాంఘిక సంక్షేమ శాఖకు 'దుల్హన్' బాధ్యత
- కలెక్టర్లు వాస్తవానికి దగ్గరగా ఆలోచించాలి
- తప్పు అధికారులదైనా నష్టం ప్రజాప్రతినిధులకే
- 3 నెలలకోసారి సీమంతాలు, అన్నప్రాసనలు
- అన్ని పంచాయతీల్లో క్రీడాపోటీలు: సీఎం

అమరావతి, జనవరి 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో జిల్లాలవారీగా చేపట్టిన ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్లను ఆదేశించారు. రెండో రోజు కలెక్టర్ల సదస్సులో సామాజిక సాధికారత మిషన్‌పై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. సాంఘిక సంక్షేమ శాఖలో అనేక మైలురాళ్లను అధిగమించామని, ముఖ్యంగా విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఉపకార వేతనాలు అందించడం ఓ అద్భుతమని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో 9 ఐటీడీఏ ప్రాజెక్టులకు ఐఏఎస్ అధికారులను నియమించినా, మంచి ఫలితాలను రాబట్టలేకపోతున్నామన్నారు. బీసీ భవనాలకు స్థలాల కేటాయింపులో కలెక్టర్లు చొరవ తీసుకోవాలని సూచించారు. దుల్హన్ పథకం అమలులో కొన్ని సమస్యలు వస్తున్నాయని మైనారిటీ శాఖ అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. దుల్హన్ స్కీమ్ పేరుతో కొందరు వసూళ్లు ప్రారంభించారని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం.. దుల్హన్ పథకాన్ని కూడా పెళ్లి కానుక కిందకు తీసుకువచ్చి, సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా అమలు చేయాలని ఆదేశించారు. అన్ని సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. కలెక్టర్లు వాస్తవానికి దగ్గరగా ఆలోచించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, మంత్రులు కూర్చుని మాట్లాడుకోవాలని, అధికారులు తప్పు చేసినా, ప్రజా ప్రతినిధులు తప్పు చేసినా చివరికి నష్టపోయేది మాత్రం ప్రజాప్రతినిధులేనని సీఎం వ్యాఖ్యానించారు. మార్చి 1 నుంచి పెద్ద ఎత్తున కొత్త పింఛన్లు ఇస్తున్నందున దానికి అనుగుణంగా అధికారులు కార్యాచరణతో సిద్ధం కావాలని సూచించారు. సంక్షేమ కార్యక్రమాలన్నింటిలోనూ చంద్రన్న బీమా పథకానికి వస్తున్న సంతృప్తి ఎక్కువగా ఉందన్నారు. సేవల రంగంపై సమీక్ష సందర్భంగా.. సేవల రంగంలో పర్యాటక అభివృద్ధి ఎంతో కీలకమని, దీనిపై మరింత దృష్టి పెట్టాలని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో స్టార్ హోటల్స్, హోటల్ గదులు తక్కువగా ఉన్నాయని, వెంటనే వాటిని పెంచాలని సూచించారు. రాష్ట్రంలో జలక్రీడలకు ప్రాధాన్యమిస్తూనే, బోట్లు నడిపే ఆపరేటర్లకు అనుమతులు ఇచ్చే విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇకపై ప్రతి మూడు నెలలకోసారి గర్భిణులకు సీమంతాలు, శిశువులకు అన్నప్రాసన కార్యక్రమాలను వైభవంగా చేపట్టాలని ఆదేశించారు. అంగన్‌వాడీలకు 33% మాత్రమే సొంత భవనాలు ఉన్నాయని, క్రమంగా అన్నింటికీ సొంత భవనాలు నిర్మించాలని కోరారు. వీటి నిర్మాణంలో ప్రవాసాంధ్రుల సహకారం తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. వీటి వల్ల ప్రజలకు ఫిజికల్ ఫిట్‌నెస్‌తోపాటు మానసికోల్లాసం కూడా లభిస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి పంచాయతీలో క్రీడా పోటీలు నిర్వహించాలని సూచించారు. పంచాయతీ స్థాయిలో గెలుపొందిన వారితో జిల్లాస్థాయి క్రీడాపోటీలు నిర్వహించాలని, వీటికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తామన్నారు. రాష్ట్రంలో 156 ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, వాటికి కలెక్టర్లు వేగంగా భూములు కేటాయించాలన్నారు.

శిక్షలు పెరగాలి.. నేరాలు తగ్గాలి

నేరస్థుల వెన్నులో వణుకు పుట్టాలి

- ఫైబర్ గ్రిడ్ వైర్లు కట్ చేయడంపై ఆగ్రహం
- ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తే పీడీ యాక్ట్
- ఎస్పీలకు సీఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి, జనవరి 19(ఆంధ్రజ్యోతి): "రాష్ట్రంలో ఎక్కడా తీవ్రమైన నేరాలు లేవు. కానీ, ప్రశాంతమైన జిల్లాల్లో మహిళలపై దాడులు ఎక్కువ అవుతున్నాయి. సైబర్ నేరాలు సవాలు విసురుతున్నాయి. ఆఖరికి ఫైబర్ నెట్ కేబుల్‌ను కట్ చేసి ప్రభుత్వంతో ఆడుకోవాలనుకొంటున్నారు. కఠినంగా అణచి వేయండి" అని సీఎం చంద్రబాబు జిల్లాల ఎస్పీలను ఆదేశించారు. అమరావతిలో రెండు రోజుల పాటు జరిగిన కలెక్టర్లు, ఎస్పీల సమావేశంలో శాంతి భద్రతలపై సమీక్షించారు. ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని, ఫైబర్ గ్రిడ్ వైర్లను ఇకపై ఎక్కడ కత్తిరించినా పోలీసులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రపతి జాతికి అంకితం చేసిన రోజే ఆరుచోట్ల కేబుల్ ఆపరేటర్లు వైర్లు కట్ చేశారని, వాళ్లు పది మందితో మాఫియాగా తయారైతే ప్రభుత్వం చేతులు కట్టుకుని కూర్చోవాలా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మగ్లర్లతో పాటు ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసేవారిపై పీడీ యాక్టులు పెట్టి 6 నెలలు జైల్లోకి తోయాలని ఎస్పీలను ఆదేశించారు. రాష్ట్రంలో జరుగుతోన్న నేరాలు, వాటి తీరుతెన్నులు, నియంత్రించేందుకు చేపడుతున్న చర్యలపై డీజీపీ మాలకొండయ్య పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మహిళలపై నేరాలు పెరిగాయని, రాజధాని ప్రాంతంలో స్థిరాస్తి కేసులు, రాష్ట్ర వ్యాప్తంగా సైబర్ నేరాలు ఎక్కువయ్యాయని చెప్పారు. ఈ ఏడాది చివరి నాటికి రాష్ట్రంలో అన్ని రకాల నేరాలు 50 శాతానికి తగ్గాలని ఐపీఎస్ అధికారులను సీఎం ఆదేశించారు. వ్యవస్థీకృత నేరగాళ్లు జైలుకు వెళ్లాల్సిందేనని స్పష్టం చేశారు. నేరం చేస్తుండగా నిందితుడిని పట్టుకోవాలని సూచించారు. 'పోలీసులు కనిపించకుండా పోలీసింగ్ మాత్రమే కనిపించాలి' అని సీఎం వ్యాఖ్యానించారు. టెక్నాలజీని విరివిగా వినియోగించుకోవాలని, అవసరమైనన్ని సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

సీఎం అసంతృప్తి

ఆన్‌లైన్ బ్యాంకు లావాదేవీలు ఊపందుకున్నాక సైబర్ నేరాలు పెరిగాయని, వాటిని ఛేదించడంలో పోలీసులు బాగా వెనుకబడ్డారని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యాసంస్థల్లోకి మద్యం, మాదక ద్రవ్యాలు సరఫరా అవడానికి వీల్లేదని, రాష్ట్రంలో ఎక్కడా గుట్కా కనిపించకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం బెల్టు దుకాణాలు ఉండడానికి వీల్లేదని, కఠినంగా వ్యవహరిస్తే నేరాలు కూడా తగ్గుముఖం పడతాయన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ని చర్యలు చేపట్టినా ఐదు శాతానికి మించి తగ్గలేదని, ఈ ఏడాది మరింత పకడ్బందీ చర్యలు చేపట్టి ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. చిత్తూరు ప్రభుత్వాస్పత్రిని దత్తత తీసుకుని కార్పొరేట్ ఆస్పత్రిలా తీర్చిదిద్దిన రాయలసీమ ఐజీ మహమ్మద్ ఇక్బాల్, జిల్లా ఎస్పీ రాజశేఖర్ బాబును "థాంక్యూ.. వెరీగుడ్.. కంగ్రాట్స్" అంటూ అభినందించారు.

లక్ష్మీ సాత్వికకు రూ.5 లక్షలు

అంతర్జాతీయ సైన్స్ ఒలంపియాడ్‌లో మూడో ర్యాంకు సాధించిన కడప జిల్లా కస్తూర్బా పాఠశాలకు చెందిన లక్ష్మీ సాత్వికను సీఎం అభినందించారు. శుక్రవారం కలెక్టర్ల సదస్సుకు అధికారులు ఆ విద్యార్థినిని తీసుకొచ్చారు. 33 దేశాలు పోటీపడగా మూడో ర్యాంకు సాధించిందని వివరించారు. కస్తూర్బా పాఠశాల విద్యార్థిని ప్రతిభ కనబరచడం పట్ల ఆనందం వ్యక్తంచేసిన సీఎం, సాత్వికకు రూ.5 లక్షలు ప్రకటించారు.

100% అక్షరాస్యత

- 2019 నాటికి సాధించాలి
- జిల్లా కలెక్టర్లదే బాధ్యత: సీఎం

అమరావతి, జనవరి 19(ఆంధ్రజ్యోతి): ఏపీలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడంతో పాటు మారుతున్న కాలానికి అనుగుణంగా తరగతి గదులను మార్చేందుకు సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టిపెట్టారు. ఇందుకు సంబంధించిన విజన్‌ను శుక్రవారం నాటి కలెక్టర్ల సదస్సులో ఆయన ఆవిష్కరించారు. 2019 నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. వర్చువల్, డిజిటల్ క్లాస్ రూమ్‌ల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వర్చువల్, డిజిటల్ తరగతి గదులు అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ఏర్పాటు చేస్తే ప్రపంచంలోనే అది అతి పెద్ద మార్పు అవుతుందని సీఎం అన్నారు. అవసరమైతే ఏసీలు పెట్టాలని చెప్పారు. వంద శాతం అక్షరాస్యత కోసం ఓపెన్ స్కూల్స్, ఓపెన్ వర్సిటీలను నెలకొల్పాలని సూచించారు. మహిళలు, రైతులకు నాలెడ్జ్ పెంచే విధంగా వివిధ కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఏపీని నాలెడ్జ్ హబ్‌గా మలచాలన్న తన లక్ష్య సాధనకు జిల్లా కలెక్టర్లు తోడ్పడాలని కోరారు. ఆర్టీజీపై చర్చ సమయంలో..జన్మభూమిలో వచ్చిన గ్రీవెన్స్‌ను అప్‌లోడ్ చేయని 8 జిల్లాల కలెక్టర్లపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ-ప్రగతిపై సమీక్ష సందర్భంగా విద్య, పంచాయతీరాజ్ శాఖల వెబ్‌సైట్లను ఆవిష్కరించారు.

యువతకు నైపుణ్య శిక్షణ

పరిశ్రమలు, కార్మిక, మానవ వనరుల శాఖలు కలిసి యువత, విద్యార్థులకు ఇచ్చే నైపుణ్య శిక్షణపై కసరత్తు చేయాలన్నారు. ఈ ఏడాది 6 లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సాంబశివరావు తెలిపారు. వసంత పంచమి రోజున అమ్మకు వందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో 44,591 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా.. 25,122 స్కూళ్లలో విద్యార్థులకు అవసరమైన మౌలి క సదుపాయాలు లేవు. దీంతో సీఎం ఆయా స్కూళ్లలో వాటిని ఏర్పాటు చేయాలన్నారు.

లక్ష మంది డ్రాపౌట్లు!

బడి ఈడు పిల్లలందరూ పాఠశాల్లోనే ఉండాలని చంద్రబాబు స్పష్టంచేశారు. రాష్ట్రంలో బడి మానేసిన పిల్లలు గతేడాది 56 వేల మంది ఉంటే, ఈ ఏడాది ఆ సంఖ్య 99 వేలకు చేరిందని అధికారులు తెలిపారు. వెంటనే బ్రిడ్జ్ తరహా శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేసి వారిని బడుల్లో చేర్పించాలని సీఎం సూచించారు. వేసవిలో భోజనం పెట్టి, బట్టలు ఇచ్చి శిక్షణ కేంద్రాలు నడపాలన్నారు. జూన్ నాటికి పాఠశాలలు తెరిచేలోపు వారందరూ బడుల్లో ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా కార్యక్రమమన్నారు.



'ప్రైవేట్' డయాలసిస్ రోగులకూ పింఛన్

- 8 వేల మందికి నెలకు రూ.2,500
- ఉద్దానం కిడ్నీ బాధితులకు ఉచిత బీమా

అమరావతి, జనవరి 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉండి...ప్రైవేట్ ఆసుపత్రుల్లో డయాలసిస్ చేయించుకుంటున్న కిడ్నీ రోగులకు కూడా నెలకు రూ.2,500 పింఛన్ ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ల సదస్సులో సీఎం ఈ మేరకు ప్రకటన చేశారు. ప్రభు త్వ ఆస్పత్రుల్లో డయాలసిస్ చేయించుకుంటున్న పేదలకు మత్రమే పింఛన్ ఇస్తున్నారు. అయితే చాలా మంది పేద రోగులు అప్పోసొప్పో చేసి ప్రైవేట్ ఆస్పత్రుల్లోనూ డయాలసిస్ చేయించుకుంటున్నారు. వారికి ప్రభుత్వ నుంచి ఎలాంటి సాయం అందడం లేదు. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో అలాం టి వారికి కూడా ఆర్థికంగా కొంత ఉపశమనం లభిస్తుంది. రాష్ట్రంలో 8 వేల మంది వరకూ ఈ తరహా బాధితులు ఉన్నారని మంత్రి కామినేని శ్రీనివాస్ సీఎం దృష్టికి తెచ్చారు. ఉద్దానం కిడ్నీ బాధితులకు డయాలసిస్‌తోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేయాలన్న శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ విజ్ఞప్తికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో కిడ్నీ బాధితులందరికీ ఎన్టీఆర్ ఆరోగ్య రక్ష కింద ఉచిత బీమా సదుపాయం కల్పించాలని చెప్పారు. పోషకాహార లోపం, రక్తహీనత, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్న ఐదేళ్లలోపు శిశువులను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు కార్యాచరణ చేపట్టాలన్నారు.

బాబువల్లే ఐటీ అని కేటీఆర్ చెప్పారు!

- కేసీఆర్ చెప్పినట్లు పోలిక లేకపోవడం నిజమే
- ఆదాయం తెచ్చిపెట్టే హైదరాబాద్ మాకు లేదు
- తెలంగాణకు సముద్ర తీరం లేదు: సోమిరెడ్డి

అమరావతి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో చంద్రబాబు వల్లే ఐటీ అభివృద్ధి జరిగిందని కేసీఆర్ ముద్దుల కుమారుడు కేటీఆరే చెప్పారని రాష్ట్ర వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పుడు... కేసీఆర్ హైదరాబాద్‌ను ఆంధ్రావాళ్లు నాశనం చేశారంటే ప్రజలు నవ్విపోతారన్నారు. ఏపీతో తెలంగాణకు పోలిక లేదని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై శుక్రవారం సోమిరెడ్డి స్పందించారు. "కేసీఆర్ అన్నదానిలో కొంత నిజముంది. కూర్చుని తిన్నా ఆదాయం తెచ్చిపెట్టే హైదరాబాద్ ఏపీకి లేదు. అదేవిధంగా సుదీర్ఘ సముద్రతీరం, తిరుపతి వెంకటేశ్వరుడు తెలంగాణకు లేవు. సీమాంధ్రుల కష్టంతో హైదరాబాద్ అభివృద్ధి చెందింది. అది పోయినందుకు మాకేం బాధ లేదు. మూడున్నరేళ్లలోనే ఏపీ శక్తి ఏంటో చూపాం. ఇంకో ఐదేళ్లలో ప్రథమ స్థానంలోకి వెళతాం" అని సోమిరెడ్డి పేర్కొన్నారు. విభజనతో తమకు జరిగిన అన్యాయం పట్ల బాధ ఉందని... అంతే తప్ప శ్రమించే చంద్రబాబు, తెలివితేటలున్న ప్రజలు, అపార ఖనిజ సంపద ఉన్నందున భయం మాత్రం లేదని తెలిపారు. సమైక్యాంధ్రలో ప్రతి ముఖ్యమంత్రీ హైదరాబాద్ అభివృద్ధి కోసమే పని చేశారన్నారు. జగన్ పార్టీకి ఎక్కువ ఎంపీ సీట్లు వస్తాయన్న సీ ఓటర్ సర్వేకు అసలు విలువలేదని సోమిరెడ్డి అన్నారు. సర్వేల కోసం సీ ఓటర్ డబ్బు తీసుకుంటుందని తెలిసి.. ఇండియాటుడే ఒప్పందం రద్దు చేసుకుందని గుర్తుచేశారు. వచ్చే ఎన్నికలు ఏకపక్షంగా జరుగుతాయన్నారు.

అశాస్త్రీయ విభజన... అందుకే వెనుకబాటు

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో రెండోరోజున ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది. 'ఆంధ్రా పాలకులు తెలంగాణను ధ్వంసం చేశారు' అని కేసీఆర్ అన్నారని, ఇది అభ్యంతరకరమని సీనియర్ ఐఏఎస్ ఎల్వీ సుబ్రమణ్యం పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌ను నిర్లక్ష్యం చేశారని కూడా కేసీఆర్ చెప్పారని ఏపీఐఐసీ చైర్మన్ కృష్ణయ్య తెలిపారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ... "కేసీఆర్ వ్యాఖ్యలు, నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు రాజీవ్ కుమార్ ప్రకటనా... రెండూ పత్రికల్లో వచ్చాయి. తెలంగాణను ఆంధ్రా పాలకులు ధ్వంసం చేశారని కేసీఆర్ అనడం బాధ కలిగించింది. 1995కు ముందు, ఆ తర్వాత హైదరాబాద్ అభివృద్ధిని గమనిస్తే వాస్తవాలు తెలుస్తాయి" అని పేర్కొన్నారు. "దక్షిణ భారతదేశంలో అన్ని రాష్ట్రాలకన్నా తలసరి ఆదాయంలో ఆంధ్రప్రదేశ్ అట్టడుగున ఉంది. దీనికి కారణం విభజనతో తలెత్తిన కష్టాలే. అసంబద్ధ విభజన వల్లే ఐదు కోట్ల మంది నవ్యాంధ్ర ప్రజలకు అన్యాయం జరిగింది. ఇది నాటి పాలకులు చేసిన పాపం ఫలితం" అని చంద్రబాబు అన్నారు. 'హైదరాబాద్‌లో వసూలయ్యే పన్నుల్లో 40శాతం ఏపీ వాళ్లు కడుతున్నదే. వాళ్లు నవ్యాంధ్రకు వచ్చేస్తే ఏపీయే ఇతర రాష్ట్రాలకు సహాయం చేసే స్థాయికి వెళుతుంది' అంటూ నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు రాజీవ్ చేసిన వ్యాఖ్యలతో చంద్రబాబు ఏకీభవించలేదు. "ఉమ్మడి రాష్ట్రానికి రాజధాని కాబట్టే అందరూ హైదరాబాద్‌కు వెళ్లారు. ఢిల్లీ దేశ రాజధాని కాబట్టి అక్కడికీ వెళ్తుంటారు. వారిని వెనక్కి రమ్మంటే ఎలా?" అని ప్రశ్నించారు.

సుప్రీంకోర్టుకైనా వెళతాం...

రాష్ట్రానికి న్యాయం జరగకపోతే రెండు, మూడు అంశాలపై సుప్రీం కోర్టుకైనా వెళ్తామని సీఎం తెలిపారు. "కేంద్రాన్ని ఎక్కువేమీ అడగడంలేదు. చట్టంలో పేర్కొన్న వాటినే ఇవ్వాలని కోరాం. పొరుగు రాష్ట్రాలతో పోల్చితే ఏపీ 25 నుంచి 30 శాతం వరకు వెనుకబడి ఉంది. అందరితో సమాన స్థాయికి చేరే వరకు ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్రానిదే" అని తేల్చి చెప్పారు.


విశాఖలోని ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ

అమరావతి డ్రోన్స్ రెడీ!

ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ, ఓమ్ని ప్రెజెంట్ భాగస్వామ్యంతో తయారు

- తొలి దేశీయ ఉత్పత్తిగా రికార్డు
- ఉత్తమ టెక్నాలజీ.. తక్కువ ధరకు లభ్యం
- కలెక్టర్ల సదస్సులో ఆవిష్కరించిన సీఎం
- పాలనలో ప్రభుత్వానికి చేదోడుగా వినియోగం
- వాణిజ్య అవసరాలకు మార్చి నుంచి ఉత్పత్తి

అమరావతి, విశాఖపట్నం, జనవరి 19(ఆంధ్రజ్యోతి): అమరావతి... నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని! అంతేకాదు... అంతర్జాతీయ మార్కెట్‌లో ఓ బ్రాండ్ కూడా కానుంది! ప్రభుత్వ, ప్రైవేటు కార్యక్రమాలకు ఉపయోగపడేలా 'అమరావతి డ్రోన్స్' చక్కర్లు కొట్టడానికి సిద్ధమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్స్ సొసైటీ, ఓమ్ని ప్రెజెంట్ రోబో టెక్ సంస్థ సంయుక్తంగా రూపొందించిన ఈ డ్రోన్లను సీఎం చంద్రబాబు శుక్రవారం కలెక్టర్ల సదస్సులో ఆవిష్కరించారు. డ్రోన్ల వినియోగం వల్ల అద్భుతం ఫలితాలు సాధించవచ్చునని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో జలవనరుల శాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యాటకం, ఆటవీ శాఖలకు డ్రోన్ల ఉపయోగం చాలా ఉందన్నారు. అంతేకాదు... తిరుపతిలో ఒక ఎంటర్‌ప్రెన్యూర్ డ్రోన్ల ద్వారా ఇంటింటికీ ఆహారం సరఫరా చేసేలా వినూత్న ఆలోచనలతో ముందుకు వెళ్తున్నారన్నారు. డ్రోన్ల వినియోగం పెరిగితే రేట్లు తగ్గుతాయని సీఎం చెప్పారు. డ్రోన్ల ఉత్పత్తిపై అధికారులు మరింత దృష్టి పెట్టాలన్నారు. అవసరమైతే పెళ్లిళ్లు, ఫంక్షన్లకు ప్రభుత్వమే డ్రోన్లు సరఫరా చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. 'అమరావతి డ్రోన్స్' విశిష్టత, పనితీరును ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా చంద్రబాబుకు వివరించారు. విశాఖలో డ్రోన్ తయారీ కేంద్రాన్ని నెలకొల్పిన తర్వాత తయారైన మొదటి డ్రోన్ ఇదేనని సీఎంకు చెప్పారు. సాంకేతికతంగా ఉన్నత శ్రేణికి చెందడమే కాకుండా, మార్కెట్లో మిగిలిన డ్రోన్లు కన్నా తక్కువ ధరకు అందుబాటులోకి వస్తోందన్నారు.

ఇలా అడుగులు పడ్డాయి!

టెక్నాలజీ వినియోగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం... నూతన ఆలోచన, ఆవిష్కరణల కోసం ప్రత్యేకంగా 'ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ'ని విశాఖపట్నం సన్‌రైజ్ స్టార్టప్ విలేజ్‌లో ఏర్పాటుచేసింది. కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చేవారితో స్టార్టప్‌లను ప్రారంభించంలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ సొసైటీ... డ్రోన్ల తయారీపైనా దృష్టిసారించింది. ఢిల్లీ కేంద్రంగా పనిచేసే రోబోటిక్ టెక్నాలజీ సంస్థ 'ఓమ్ని ప్రెజెంట్'తో కలిసి విశాఖలో నాలుగు నెలల క్రితం 'అమరావతి డ్రోన్స్' పేరుతో రిసెర్చ్ అండ్ మాన్యుఫాక్చరింగ్ లేబొరేటరీని ఏర్పాటుచేసింది. 2018 జనవరి నాటికి తొలి డ్రోన్‌ను తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, సిబ్బంది నియామకం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేసింది. నిపుణులను నియమించుకొని, డ్రోన్లకు అవసరమైన హార్డ్‌వేర్(విడి భాగాలు)ను విదేశాల నుంచి రప్పించి, దానికి సాఫ్ట్‌వేర్‌ను జత చేసి కలెక్టర్ల సదస్సు నాటికి తొలి డ్రోన్‌ను రూపొందించింది. వీటిని వాణిజ్యపరంగా ఉత్పత్తి చేయడానికి ఇంకో రెండు నెలల సమయం పడుతుందని ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ సీఈవో ప్రొఫెసర్ వల్లీకుమారి చెప్పారు. మార్చి నెలాఖరుకు మార్కెట్‌లోకి 25 డ్రోన్లు తీసుకొస్తామని, అనంతరం ప్రతి నెలా 25 డ్రోన్లు తయారుచేస్తామని వివరించారు. వీటి ఉత్పత్తి కొనసాగిస్తూనే కొత్త రకం డిజైన్, ఫీచర్లతో నాలుగైదు రకాల డ్రోన్లను తీసుకురావాలనే ఆలోచన ఉందన్నారు.

ఉపయోగాలేమిటి?

ప్రభుత్వపరంగా ఈ డ్రోన్‌ను అనేక రకాలుగా ఉపయోగించుకునే వీలుంది. పంచాయతీరాజ్ శాఖ విషయానికి వస్తే... గ్రామాల్లో రహదారుల నిర్మాణం, వాటి నాణ్యత, గుంతలు పడిన రహదారులు, చెరువుల తవ్వకం, మట్టి తరలింపు, కాలువల నిర్మాణం, వాటిలో పూడికతీత వంటి అనేక విషయాలను ఈ డ్రోన్‌తో వీడియో తీసి, కార్యాలయంలో కూర్చొనే అక్కడి పరిస్థితిని తెలుసుకోవచ్చు.

ఇవీ ప్రత్యేకతలు..

- విజువల్ సెన్సర్‌తో పని చేసే దీనికి 24 మెగాపిక్సెల్ కెమెరా ఉంది
- 25 అప్లికేషన్లతో పని చేసే ఈ డ్రోన్‌కు ఆరు రెక్కలు ఉన్నాయి
- దీని మోటారు 40 నిమిషాలు ఏకధాటిగా పనిచేస్తుంది
- మోటారు మొరాయించినా సురక్షితంగా ల్యాండ్ కావడం దీని విశిష్టత
- స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన దీని బరువు నాలుగు కిలోలు
- మార్కెట్లో ఇలాంటి డ్రోన్ ఖరీదు రూ.5.5 లక్షలు కాగా.. రూ.3.5 లక్షలకే సిద్ధమైంది

అధికారులు చెప్పనివి

మంత్రులు చెప్పారు!



- కలెక్టర్ల సదస్సులో ఆసక్తికర సన్నివేశాలు
- పేదల ఇళ్లకు 'ఉపాధి' నిధులు రావడం లేదన్న పితాని
- పింఛన్ దరఖాస్తుల్లో అక్రమాలను ప్రస్తావించిన అయ్యన్న

అమరావతి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): క్షేత్రస్థాయిలో సమస్యలు, పరిస్థితులపై అధికారులు చెప్పని ఎన్నో విషయాలను మంత్రులు.. ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. రెండో రోజు కలెక్టర్ల సదస్సులో ఈ సన్నివేశం చోటుచేసుకుంది. మంత్రులు చెప్పిన విషయాలపై సదస్సులో ఆసక్తికర చర్చ జరిగింది. పేదల గృహనిర్మాణంపై చర్చ జరుగుతున్న సమయంలో సీఎం అనుమతితో కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ జోక్యం చేసుకుని మాట్లాడారు. గ్రామీణ గృహనిర్మాణ పథకం కింద ఇళ్లు నిర్మించుకున్న పేదలకు రూ.1.50 లక్షలు ఇవ్వాల్సి ఉండగా, రూ.95 వేలే ఇస్తున్నారని, ఉపాధి హామీ పథకం కింద ఇస్తామని చెప్పిన రూ.55వేలు పెండింగ్‌లో పెడుతున్నారని సీఎం దృష్టికి తెచ్చారు. ఈ పరిస్థితికి కారణం ఏమిటని సీఎం అధికారులను ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకం కింద లబ్ధిదారులు సొంతంగా ఇంటి నిర్మాణంలో పాలుపంచుకున్నారని, ఇటుకలు వంటివి సొంతంగా తయారు చేసుకొన్నారని అయితే ఆ వివరాలకు సంబంధించిన ఆధారాలు చూపలేకపోవడంతో నిధులు ఇవ్వలేకపోతున్నామని పంచాయతీరాజ్ కమిషనర్ రామాంజనేయులు చెప్పారు. జిల్లా కలెక్టర్లు ఇటువంటి రికార్డులు ఎప్పటికప్పుడు తయారు చేయించి పనిలో పాల్గొన్నవారితో మస్టర్లు వేయించాలని, అది జరగలేదని ఆయన వివరించారు. గతంలో గుంటూరు జిల్లా కలెక్టర్‌గా పనిచేసి ఇప్పుడు గృహనిర్మాణ కార్పొరేషన్ ఎండీగా ఉన్న కాంతిలాల్ దండే జోక్యం చేసుకొని గుంటూరు, కృష్ణా జిల్లాల్లో ఈ రికార్డులు మొత్తం తయారు చేయించామని, అసలు ఎక్కడా చేయించలేదన్న విమర్శ సరికాదన్నారు. అధికారులు పరస్పర విమర్శలకు దిగడంతో సీఎం జోక్యం చేసుకుని వారిని నిలువరించారు. పరస్పరం ఆరోపణలు చేసుకోవడం తగదని హితవు పలికారు. రికార్డులు లేని కారణంగా ఇవ్వడం కుదరని మొత్తం ఎంత ఉంటుందని సీఎం ప్రశ్నించారు. రూ.49 కోట్లు ఉంటుందని పంచాయతీరాజ్ కమిషనర్ తెలిపారు. ఆ మొత్తాన్ని శాఖాపరంగా ఇచ్చేయాలని సీఎం గృహనిర్మాణ శాఖను ఆదేశించారు. 'రికార్డుల విషయంలో అప్రమత్తంగా ఉండండి. తప్పులు చేయవద్దు. ఎవరితో వేలెత్తి చూపించుకోవద్దు. వీలు కాకపోతే వదిలివేయండి' అని ఆయన అధికారులకు సూచించారు.

పింఛను కోసం వయసు పెంచుకుంటున్నారు

పింఛన్ల మంజూరు అంశం చర్చకు వచ్చినప్పుడు రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు మరో ఆసక్తికర అంశం లేవనెత్తారు. 'అరవై ఏళ్లకు పైబడిన వారికి ఇచ్చే వృద్ధాప్య పింఛను కావాలని నా నియోజకవర్గంలో 2400 దరఖాస్తులు వచ్చాయి. నా లెక్క ప్రకారం 1400కు మించి ఉండే అవకాశం లేదు. నేను సొంతంగా విచారణ చేయిస్తే అందులో వెయ్యి మంది తమ వయసును ఆధార్ కార్డులో ఎక్కువ వేయించుకొని దరఖాస్తు చేసుకున్నారని వెల్లడైంది. నా ఒక్క నియోజకవర్గంలోనే వెయ్యి మంది దరఖాస్తు చేసుకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటివి ఎన్ని దరఖాస్తులు వచ్చి ఉండాలి?' అని సీఎం దృష్టికి తెచ్చారు. దీనిపై సెర్ప్ సీఈవో కృష్ణమోహన్‌ను వివరణ ఇవ్వాలని సీఎం కోరారు. ఆయన స్పందిస్తూ.. తమ దృష్టికి రాగానే అలాంటి దరఖాస్తులను నిలిపివేశామని చెప్పారు. ఎంతో పకడ్బందీగా వ్యవహరిస్తున్నా ఇలాంటి మోసాలు ఎలా జరుగుతున్నాయంటూ సీఎం అసహనం వ్యక్తం చేశారు. ఈ-ప్రగతి సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాంను చూస్తున్న ఐపీఎస్ అధికారి బాలసుబ్రమణ్యంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాసాధికార సర్వేలో సేకరించిన సమాచారం అంతా పీపుల్స్ హబ్‌లో పెట్టామని, అందులో ఎవరంటే వారు ఎలా మార్పులు చేస్తారని సీఎం ప్రశ్నించారు. ఆధార్ కార్డుల జారీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వ సంస్థ యూఐడీఏఐ మార్పులు చేసిందని, తమకు సంబంధం లేదని బాలసుబ్రమణ్యం చెప్పారు. సదస్సులోనే ఉన్న యూఐడీఏఐ చైర్‌పర్సన్, రాష్ట్ర ప్రభుత్వ ఐటీ సలహాదారు సత్యనారాయణ జోక్యం చేసుకుంటూ.. 'ప్రజలకు సౌకర్యంగా ఉండాలని ఆన్‌లైన్ లో ఆధార్ కార్డులో జనన తేదీ మార్చుకొనే అవకాశం కల్పించాం. కానీ పింఛన్ల కోసం దీనిని దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదులు రావడంతో మూడు నెలల కిందట నిలిపివేశాం. అప్పటి నుంచి ఇలా జరగడం లేదు' అని వివరించారు. ఆధార్‌లో మార్పుచేర్పులు చేసుకొన్న వారి జాబితాను తెప్పించామని, పింఛన్లు ఇచ్చేటప్పుడు వాటిని క్షేత్రస్థాయిలో విచారణ చేయిస్తున్నామని కృష్ణ మోహన్ తెలిపారు. కానీ ముఖ్యమంత్రి సమాధాన పడలేదు. 'పీపుల్స్ హబ్‌లో మనం పెట్టిన సమాచారంలో ఏవైనా మార్పులు జరిగితే అవి ఎందుకు జరిగాయి.. ఎవరు చేశారన్నది స్పష్టత ఉండాలి. ఎవరు పడితే వారు ఆ సమాచారాన్ని మార్చే పరిస్థితి రాకూడదు. జాగ్రత్తగా ఉండండి' అని అధికారులకు సూచించారు.




జన్మభూమి అవార్డుల ప్రదానోత్సవ సభలో పథకాలపై కళాకారుల ప్రదర్శన


సీఎం చంద్రబాబు నుంచి అవార్డు అందుకుంటున్న అనంతపురం కలెక్టర్ వీరపాండ్యన్

'వ్యవసాయం' భేష్!

- ప్రగతి సాధనలో అనుబంధ రంగాల ముందంజ
- ప్రకృతి సేద్యంతో భారీగా పెరిగిన ఉత్పత్తి
- మూడో త్రైమాసికంలోనూ పెరిగిన వృద్ధిరేటు
- కలెక్టర్ల సమీక్షా సమావేశంలో వెల్లడించిన అధికారులు

అమరావతి, జనవరి 19(ఆంధ్రజ్యోతి): సేద్య రంగానికి మొదటి ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా వ్యవసాయ, అనుబంధ రంగాలు ప్రగతి సాధనలో ముందున్నాయి. సాగు బాగు కోసం సాంకేతికతను జోడించి రైతులకు రాయితీలు, పంటల్లో యాజమాన్య సూచనలతో ప్రభుత్వం తగిన సహకారం అందిస్తోంది. వ్యవసాయాన్ని లాభసాటి చేసి, రైతుకు నికరాదాయం లభించేందుకు చేపట్టిన అనేక చర్యలు సత్ఫలితాలిచ్చాయని అధికారులు తేల్చారు. కలెక్టర్ల సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు సమక్షంలో వ్యవసాయ అనుబంధ రంగాలు గడిచిన 9నెలల్లో సాధించిన ప్రగతిని ఆయా శాఖల అధికారులు వివరించారు.

వ్యవసాయ రంగంలో...

సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్రంలో వ్యవసాయ రంగం ఈ ఏడాది గణనీయమైన ప్రగతి సాధించింది. మూడో త్రైమాసికానికి 16శాతం వృద్ధి రేటు లభించింది. 20.32లక్షల హెక్టార్లకు పంటల బీమా కింద 19.33 లక్షల మంది రైతుల నుంచి రూ.1,388.44 కోట్ల ప్రీమియం వసూలైంది. ఈ ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లలో మొత్తం పంట రుణాలు రూ.52,880కోట్లు, దీర్ఘకాల రుణాలు రూ.24,365కోట్లు పంపిణీ చేయగా, 6లక్షల మంది కౌలు రైతులకు రూ.1,773 కోట్లు పంపిణీ చేశారు. రైతురథం పథకం కింద 12వేల మంది రైతులకు 5,491 ట్రాక్టర్లు అందించారు. నూరుశాతం రాయితీతో 10.57 లక్షల హెక్టార్లకు 94,796 మెట్రిక్ టన్నుల సూక్ష్మపోషకాలు పంపిణీ చేశారు. రూ.409.35 కోట్లతో ఖరీఫ్‌లో 7.18 లక్షల క్వింటాళ్లు, రబీలో 3.18 లక్షల క్వింటాళ్ల రాయితీ విత్తనాలు పంపిణీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడం ద్వారా ఈ ఏడాది 1.43లక్షల మెట్రిక్ టన్నుల రసాయన ఎరువుల వినియోగం తగ్గింది. దీనివల్ల రైతులకు రూ.220కోట్లు ఆదా కాగా, ప్రభుత్వానికి రూ.135కోట్ల సబ్సిడీ భారం తగ్గింది. జీరో బడ్జెట్ ప్రకృతి సేద్యం వల్ల వేరుశనగ 23శాతం, పత్తి 10శాతం, వరి 6శాతం ఉత్పత్తి పెరిగినట్లు అధికారులు తేల్చారు.

మాంసమూ అధికమే

రాష్ట్రంలో 2016-17లో 4832 లక్షల మెట్రిక్ టన్నుల మాంసం ఉత్పత్తి కాగా, గత 9నెలల్లో 5451లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అయింది. మూడో త్రైమాసికానికి మాంస పరిశ్రమ 12.83 శాతం వృద్ధి రేటు సాధించింది. మాంసం ఉత్పత్తిలో 0.681 లక్షల మెట్రిక్ టన్నులతో కృష్ణా జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. వృద్ధి రేటులో 18.35 శాతంతో పశ్చిమ గోదావరి జిల్లా ముందంజలో ఉంది. అలాగే రాష్ట్రంలో పండ్ల ఉత్పత్తిలోనూ వృద్ధి నమోదైంది. ఇందులో అరటి అగ్రస్థానంలో ఉంది. మామిడి, ఆయిల్ పామ్, కొబ్బరి, బొప్పాయి, టమాటా పంటల ఉత్పత్తి కూడా గణనీయంగా పెరిగింది. ఉద్యాన శాఖ గతేడాది 16.79శాతం వృద్ధి రేటు సాధించగా, ఈ ఏడాది మూడో త్రైమాసికానికి 18.23శాతం వృద్ధి రేటును సొంతం చేసుకుంది.

కోల్డ్ చైన్‌తో ఉత్పత్తులకు విలువ

చేపలు, రొయ్యలతో పాటు, కూరగాయల నిల్వ ద్వారా వాటికి విలువ కల్పించేందుకు కోల్డ్ చైన్ రూపొందిస్తున్నట్లు అధికారులు వివరించారు. తగినన్ని గిడ్డంగులు, శీతల గిడ్డంగులు లేకపోవడం, పంట కోత అనంతర పరిజ్ఞానం రైతులకు అందకపోవడం వల్ల 40శాతం ఉత్పత్తులను నష్టపోతున్నారని నిగ్గుతేల్చారు. అందుకోసం రాష్ట్రవ్యాప్తంగా కోల్డ్ చైన్ ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నారు. ఇక టమాట, మామిడి తదితరాలకు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు వివిధ సంస్థలతో ఎంవోయూలు చేసుకున్నట్లు తెలిపారు. ఈనామ్ విధానంతో పంట ఉత్పత్తికి ధర లభించడంతో పాటు రైతుకు నేరుగా నగదు చేరుతున్నట్లు మార్కెటింగ్ అధికారులు వివరించారు.

గుడ్ల ఉత్పత్తిలో 'తూర్పు' ప్రథమం

రాష్ట్రంలో ఈ ఏడాది పౌల్ట్రీ రంగం ఇప్పటికే 12.31శాతం వృద్ధి రేటు సాధించింది. తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాలు కోడి గుడ్ల ఉత్పత్తిలో వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. గత 9నెలల్లో 40938 గుడ్ల ఉత్పత్తితో తూర్పుగోదావరి ప్రథమ స్థానంలో ఉండగా, పౌల్ట్రీ వృద్ధిరేటులో పశ్చిమ గోదావరి 15.91శాతంతో ప్రథమ స్థానంలో నిలిచింది.

పాల ఉత్పత్తిలో 'కృష్ణా' ఫస్ట్

రాష్ట్రంలో గతేడాది 93.61లక్షల మెట్రిక్ టన్నుల పాలు ఉత్పత్తి కాగా, గత 9నెలల్లో 106.51 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తయ్యాయి. మూడో త్రైమాసికానికి పాడి పరిశ్రమ వృద్ధి రేటు 13.79శాతం నమోదైంది. 12.71లక్షల మెట్రిక్ టన్నుల పాల ఉత్పత్తితో కృష్ణా జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. చిత్తూరు జిల్లా 20.53శాతం వృద్ధి రేటుతో ప్రథమ స్థానంలో ఉంది.

ఇది సమష్టి విజయం!

- ఐదో విడత జన్మభూమిని మరువలేను
- మనస్ఫూర్తిగా అభినందించేందుకే పిలిచా: సీఎం
- జిల్లాల్లో కృష్ణా.. పథకాల్లో చంద్రన్న బీమా భేష్
- 'జన్మభూమి-మా ఊరు' అవార్డుల ప్రదానం

అమరావతి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): 'ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 18 జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించాం. నవ్యాంధ్రలో ఐదు జరిగాయి. అన్నింటి కన్నా ఐదో విడత జన్మభూమి బాగా జరిగింది. ఇది మరపురాని ఆనంద సమయం.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ బాగా పనిచేసి జన్మభూమిని విజయవంతం చేశారని సీఎం అభినందించారు. శుక్రవారం వెలగపూడి సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన జన్మభూమి అవార్డుల ప్రదానోత్సవ సభలో సీఎం మాట్లాడారు. పది రోజుల జన్మభూమి కార్యక్రమంలో రేయింబవళ్లు పని చేసిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నట్లు తెలిపారు. జన్మభూమి కార్యక్రమంలో వచ్చిన అర్థిక, అర్థికేతర సమస్యలను ఏప్రిల్ ఒకటి నుంచి పరిష్కరిస్తామని చెప్పారు. ఇప్పటి వరకు సంతృప్తి స్థాయి 58 శాతం ఉండగా, జన్మభూమి కార్యక్రమంతో 63 శాతానికి వెళ్లిందన్నారు. సంతృప్త స్థాయిని మరింత పెంచేందుకు అధికారులు సమష్టిగా పనిచేయాలని కోరారు.

సమయానికి భోజనం పెట్టలేకపోయా!

'జన్మభూమి కార్యక్రమంలో బాగా పనిచేసిన ప్రతి ఒక్కరినీ అభినందించేందుకే ఈ సభ ఏర్పాటు చేశాం. మీకందరికీ మంచి భోజనం పెట్టాలన్న ఉద్దేశంతో ఏర్పాట్లు చేశాం. కానీ సమయానికి భోజనం పెట్టలేకపోయాను.' అని సీఎం బాధను వ్యక్తం చేశారు. కలెక్టర్ల సదస్సు ఆలస్యం కావడంతో జన్మభూమి అభినందన సభ శుక్రవారం రాత్రి బాగా ఆలస్యంగా మొదలైంది. ఈ విషయాన్ని సభ చివరిలో సీఎం ప్రస్తావిస్తూ.. ప్రజలకు సంబంధించిన ముఖ్యమైన సమస్యలను చర్చిస్తుండటంతో కలెక్టర్ల సదస్సు ఆలస్యమైందని, దీంతో సరైన సమయానికి భోజనం పెట్టలేకపోయామని వివరణ ఇచ్చుకున్నారు.

ఉత్తమ జిల్లా కృష్ణా

ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఉత్తమ జిల్లాగా కృష్ణా నిలిచింది. పథకాల్లో చంద్రన్న బీమా ప్రథమ బహుమతి కైవసం చేసుకుంది. జన్మభూమి-మాఊరులో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన జిల్లాలు, శాఖలు, మండలాలు, పట్టణాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం అవార్డులను అందజేశారు. మొత్తం 17 విభాగాల్లో 131 మంది అధికారులకు ఈ అవార్డులు ప్రకటించారు. గ్రీవెన్స్ పరిష్కారాలకు అవార్డు ఇచ్చారు. ఈ జన్మభూమిలో కృష్ణా అగ్రస్థానంలో నిలవగా.. జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం సీఎం చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. విశాఖపట్నం, అనంతపురం రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పథకంగా ఎంపికైన చంద్రన్న బీమాకు సంబంధించి కార్మికశాఖ కార్యదర్శి నీరబ్ కుమార్, పింఛను పథకానికి పంచాయతీరాజ్ కమిషనర్ రామాంజనేయులు అవార్డులు అందుకున్నారు.


జన్మభూమి అవార్డులు ప్రదానోత్సవంలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు





ఆంధ్రజ్యోతి

స్పోర్ట్స్

విజయవాడ • శనివారం 20 జనవరి 2018

భారత్ X పాక్ ఫైనల్ నేడే

యూఏఈ: అంధుల క్రికెట్ ప్రపంచకప్ తుది అంకానికి చేరుకుంది. శనివారం జరిగే ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ భారత్, చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. టోర్నీలో ఓటమన్నదే లేకుండా ఫైనల్ చేరిన భారత్.. అదేజోరుతో ప్రత్యర్థి పాక్‌ను చిత్తుచేయాలని ఆరాటపడుతోంది. ఇప్పటికే గ్రూప్ దశలో పాక్‌ను చిత్తుచేసిన భారత్, అదే ఫలితాన్ని పునరావృతం చేసి టైటిల్‌ను నిలబెట్టుకుంటామన్న ధీమాతో ఉంది. కాగా, షెడ్యూల్ ప్రకారం లాహోర్‌లో తుదిపోరు జరగాల్సి ఉన్నా, వేదికను యూఏఈకి మార్చారు. టోర్నీకి అధికారికంగా పాక్ ఆతిథ్యమిస్తున్నా, ఇరుదేశాల మధ్య పరిస్థితుల నేపథ్యంలో భారత్ టోర్నీలో తన మ్యాచ్‌లన్నీ తటస్థ వేదికైన యూఏఈలో ఆడుతోంది. దీంతో ఫైనల్ వేదిక యూఏఈకి మారింది.

ఒకే ఓవర్‌లో 37 పరుగులు

డుమిని సంచలనం



న్యూలాండ్స్: దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు జేపీ డుమిని ఒకే ఓవర్‌లో 37 పరుగులు సాధించి సంచలనం సృష్టించాడు. బుధవారం జరిగిన మొమెంటమ్ వన్డే కప్‌లో కేప్ కోబ్రాస్ కెప్టెన్ డుమిని 6, 6, 6, 6, 2, 5 (నోబాల్), 6 పరుగులతో శివాలెత్తాడు. స్పిన్నర్ ఎడ్డీ లీ వేసిన ఈ ఓవర్‌లో వరుసగా నాలుగు సిక్సర్లు బాదడంతో మరో రెండు సిక్సర్లతో తన దేశానికే చెందిన గిబ్స్ రికార్డును సమం చేస్తాడేమో అనిపించినా ఐదో బంతికి రెండు పరుగులు తీశాడు. ఆ తర్వాత నోబాల్‌కు బౌండరీ రాగా చివరి బంతిని సిక్సర్‌గా మలిచాడు. దీంతో 240 పరుగుల కోసం బరిలోకి దిగిన కోబ్రాస్ ఈ ఓవర్‌కు ముందు 208 పరుగులతో ఉండగా డుమిని (37 బంతుల్లో 70 నాటౌట్) ధాటికి ఆరు బంతుల్లోనే నెగ్గింది. ఇక లిస్ట్ 'ఎ' క్రికెట్‌లో ఒకే ఓవర్‌లో చిగుంబుర (జింబాబ్వే) అత్యధికంగా 39 పరుగులు చేయగా డుమిని రెండో స్థానంలో ఉన్నాడు. అయితే దక్షిణాఫ్రికా తరఫున అతడిదే రికార్డు.

ఆ రెండేళ్లూ బాధపడ్డా..

చెన్నై: ఐపీఎల్‌లో స్పాట్ ఫిక్సింగ్‌పై చెన్నై సూపర్‌కింగ్స్ (సీఎస్‌కే) సారథి ధోనీ ఎట్టకేలకు పెదవి విప్పాడు. 'రెండేళ్ల పాటు ఐపీఎల్‌లో చెన్నై జట్టు ఆడలేదు. అయితే ఈ సమయంలో మా అభిమానుల సంఖ్య మరింత రెట్టింపయింది. ఎందుకంటే జట్టులోని ఒక్క ఆటగాడిపై కూడా ఫిక్సింగ్ మచ్చ పడలేదు. గతంలో కొన్ని తప్పులు జరిగాయి. అందుకు జట్టు నిషేధంతో తగిన మూల్యం చెల్లించుకుంది. కానీ చెన్నై ఆటగాళ్లంతా ఇతర జట్లకు ఆడగలిగారు. ఎందుకంటే మా జట్టు తరఫున మేమాడిన తీరును ఇతర ఫ్రాంచైజీలు నమ్మాయి. అందుకే ఫిక్సింగ్ వివాదం ఆటగాళ్లపై ఎలాంటి ప్రభావం చూపలేదు. అయితే రెండేళ్ల పాటు మా జట్టు ఐపీఎల్‌లో లేకపోవడం మాత్రం బాధించింది' అని ధోనీ వివరించాడు. ఇక.. ఈనెల 27, 28న జరిగే ఆటగాళ్ల వేలంలో అశ్విన్‌ను రైట్ టు మ్యాచ్ ద్వారా తాము దక్కించుకుంటామని తెలిపాడు. ఇప్పటికే ధోనీ, జడేజా, రైనాను సీఎస్‌కే అట్టిపెట్టుకున్న విషయం తెలిసిందే. గతంలో తమ జట్టుకు ఆడిన ఆటగాళ్లపై ఇతర ఫ్రాంచైజీల దృష్టి ఉందని, తాము కూడా తిరిగి వారిని తీసుకునేందుకు ఇష్టపడుతున్నట్టు చెప్పాడు. అయితే ఇందుకు అధిక మొత్తాన్ని వెచ్చించేందుకు మాత్రం ఇష్టపడమని స్పష్టం చేశాడు.

చెన్నై బౌలింగ్ కోచ్‌గా బాలాజీ: చెన్నై సూపర్ కింగ్స్ ఈ ఐపీఎల్ సీజన్‌కుగాను లక్ష్మీపతి బాలాజీని తమ బౌలింగ్ కోచ్ బృందంలో చేర్చుకుంది. ఫ్లెమింగ్ ప్రధాన కోచ్‌గా ఉండగా.., బ్యాటింగ్ కోచ్‌గా మైకేల్ హస్సీ, బౌలింగ్ కోచ్‌గా బాలాజీ, ఫిజియోగా టామీ సింజెక్, ట్రైనర్‌గా గ్రెగరీ కింగ్ వ్యవహరించనున్నట్టు సూపర్ కింగ్స్ సీఈవో కె.ఎస్.విశ్వనాథన్ వెల్లడించారు.



'నన్ను చాలా జట్లు అడిగాయి'

ఐపీఎల్‌కు చెందిన చాలా ఫ్రాంచైజీలు తమ తరఫున ఆడాల్సిందిగా సంప్రదించాయని ధోనీ వెల్లడించాడు. కానీ చెన్నైకి తప్ప ఇతర జట్లకు ఆడాలనే ఆలోచన లేదని వారికి స్పష్టం చేసినట్టు తెలిపాడు. 'చెన్నై నా రెండో ఇల్లు లాంటిది. ఇక్కడి అభిమానులు నన్ను దత్తత తీసుకున్నారు. టీమ్ మేనేజ్‌మెంట్, ఆటగాళ్ల నుంచి నాకు అద్భుతమైన మద్దతు ఉంది. ఇంతకుమించి నాకు ఏం కావాలి' అని ధోనీ అన్నాడు.

భారత కుర్రాళ్ల హ్యాట్రిక్

10 వికెట్ల తేడాతో జింబాబ్వే చిత్తు ● అండర్-19 ప్రపంచకప్



మౌంట్ మాంగనూ: అండర్-19 ప్రపంచకప్‌లో భారత కుర్రాళ్ల జైత్రయాత్ర కొనసాగుతోంది. ఇప్పటికే క్వార్టర్స్ చేరిన భారత్ శుక్రవారం తమ గ్రూప్ 'బి' చివరి మ్యాచ్‌లో జింబాబ్వేపై 10 వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో గ్రూప్ దశను హ్యాట్రిక్ విజయాలతో అజేయంగా ముగించింది. స్పిన్నర్ అనుకూల్ రాయ్ (4/20) మరోసారి తన సత్తా ప్రదర్శించాడు. అతని ధాటికి జింబాబ్వే 48.1 ఓవర్లలో 154 పరుగులకే ఆలౌటైంది. షుబా (36), రోచ్ (31), మధెవెరె (30) రాణించారు. అర్షదీప్, అభిషేక్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత స్వల్ప లక్ష్యాన్ని భారత్ వికెట్ నష్టపోకుండా 21.4 ఓవర్లలో సునాయాసంగా ఛేదించింది. ఓపెనర్లు శుభమ్ గిల్ (59 బంతుల్లో 14 ఫోర్లు, 1 సిక్స్‌తో 90 నాటౌట్), హర్విక్ దేశాయ్ (73 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్‌తో 56 నాటౌట్) చెలరేగారు.

క్వార్టర్స్‌కు ఆసీస్, పాక్: ఈ మెగా టోర్నీలో ఆస్ట్రేలియాతో పాటు పాకిస్థాన్ కూడా క్వార్టర్ ఫైనల్‌కు చేరాయి. పపువా న్యూగినియాపై 311 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా భారీ విజయాన్ని అందుకోగా.. శ్రీలంకపై మూడు వికెట్లతో పాకిస్థాన్ గెలుపొందింది.

దక్షిణాఫ్రికాకు శార్దూల్, సైనీ



జొహాన్నెస్‌బర్గ్: ముంబై క్రికెటర్ శార్దూల్ ఠాకూర్, ఢిల్లీ పేసర్ నవ్‌దీప్ సైనీలకు దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న భారత జట్టుతో కలవాల్సిందిగా పిలుపు అందింది. టెస్టు సిరీస్‌లో చివరిదైన మూడో మ్యాచ్ ఈనెల 24న మొదలవనున్న నేపథ్యంలో ఈ ఇద్దరినీ జొహాన్నెస్‌బర్గ్‌కు బయలుదేరి రావాలంటూ జట్టు మేనేజ్‌మెంట్ ఆదేశించింది. అయితే, భారత బ్యాట్స్‌మెన్‌కు నెట్స్‌లో బంతులేసేందుకు ఈ ఇద్దరినీ పిలిపించారని సమాచారం. రెండు టెస్టుల్లో ఓడి ఇప్పటికే సిరీస్ కోల్పోయిన కోహ్లీసేన.. చివరి మ్యాచ్ కోసం ఆదివారం ప్రాక్టీస్ చేయనుంది.


బంగ్లాదేశ్ 'రికార్డు' విజయం



ఢాకా: బంగ్లాదేశ్ జట్టు తమ వన్డే చరిత్రలోనే భారీ విజయాన్ని అందుకుంది. ముక్కోణపు టోర్నీలో భాగంగా శ్రీలంకతో శుక్రవారం జరిగిన వన్డేలో బంగ్లా 162 పరుగులతో నెగ్గింది. తొలుత బంగ్లా 50 ఓవర్లలో 7 వికెట్లకు 320 పరుగులు చేసింది. తమీమ్ ఇక్బాల్ (84), షకీబల్ హసన్ (67), ముష్ఫికర్ రహీమ్ (62) చెలరేగడంతో భారీస్కోరు సాధ్యమైంది. లంక బౌలర్ తిసార పెరీరాకు 3 వికెట్లు దక్కాయి. ఆ తర్వాత బంగ్లా బౌలర్ల ధాటికి లంక 32.2 ఓవర్లలో 157 పరుగులకే కుప్పకూలింది. తిసార పెరీరా (29), చాందిమల్ (28) టాప్ స్కోరర్లు. షకీబల్‌కు మూడు, మొర్తజా, రూబెల్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి.

యూపీ దంగల్ హవా

న్యూఢిల్లీ: ప్రొ రెజ్లింగ్ లీగ్‌లో యూపీ దంగల్ హవా నడుస్తోంది. వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించిన ఈ జట్టు ఎనిమిది పాయింట్లతో లీగ్ టాపర్‌గా కొనసాగుతోంది. శుక్రవారం వీర్ మరాఠాస్‌తో జరిగిన పోరులో 5-2 తేడాతో నెగ్గింది. యూపీ తరఫున వినేశ్ ఫొగట్ (50 కేజీ) తన సోదరి రీతూ ఫొగట్‌పై సంపూర్ణ ఆధిక్యం చూపగలిగింది.



అక్కచెల్లెల్లు రీతూ-వినేశ్ పోటీ

మళ్లీ తెరపైకి ప్రైజ్‌మనీ డిమాండ్

మెల్‌బోర్న్: గ్రాండ్‌స్లామ్‌ల ప్రైజ్‌మనీ పెంచాలన్న డిమాండ్ మరోసారి తెరపైకొచ్చింది. ఆస్ట్రేలియన్ ఓపెన్ సందర్భంగా ఈ విషయాన్ని జొకోవిచ్ లేవనెత్తాడు. అంతేకాదు ఈ విషయమై ఆటగాళ్లంతా సమావేశం కావాలని కూడా పిలుపునిచ్చాడు. ప్రైజ్‌మనీ పెంచకుంటే ఆస్ట్రేలియన్ ఓపెన్‌ను బహిష్కరించాలని జొకో పిలుపునిచ్చినట్టు వార్తలొచ్చాయి. అయితే వాటిని అతడు ఖండించాడు. ఇక ప్రైజ్‌మనీ పెంపుపై జొకోకు ఫెడరర్ మద్దతు ప్రకటించాడు. ఈ విషయాన్ని ఆటగాళ్లు పదేపదే ప్రస్తావించి విసుగు చెందారని అన్నాడు. ప్రైజ్‌మనీ పెంచాల్సిన అవసరం ఉందని, లేదంటే తొలిరౌండ్లలో ఓడిన ఆటగాళ్లకు అన్యాయం జరుగుతోందని ఏటీపీ కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు అయిన రోజర్ చెప్పాడు. ప్రైజ్‌మనీ పెంచకుంటే టోర్నీని బహిష్కరిస్తామని 2012లో ప్లేయర్లు హెచ్చరించడంతో నిర్వాహకులు వారి డిమాండ్‌ను నెరవేర్చారు.

జెలెనాకు ఝలక్



ఉదయం 5.30 నుంచి సోనీ సిక్స్‌లో...

● ప్రీక్వార్టర్స్‌లో నడాల్ ● భారత జోడీల ముందంజ





మెల్‌బోర్న్: వరుసగా రెండో రోజూ సూర్యుడు నిప్పులు గక్కాడు. ఉష్ణోగ్రత 40 డిగ్రీలకుపైగా చేరడంతో ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో తలపడుతున్న ఆటగాళ్లు ఆపసోపాలు పడుతున్నారు. మరోవైపు సీడెడ్ ప్లేయర్లకు షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. శుక్రవారం మహిళల విభాగంలో మరో స్టార్ క్రీడాకారిణి కంగుతిన్నది. ఏడోసీడ్ జెలెనా వోస్తపెంకోకు మూడో రౌండ్‌లో చుక్కెదురైంది. పురుషుల్లో 15వ సీడ్ సోంగా పరాజయం పాలయ్యాడు. టాప్‌సీడ్ రఫెల్ నడాల్ మరో సునాయాస విజయంతో ప్రీక్వార్టర్స్‌కు దూసుకుపోగా.. మూడోసీడ్ దిమిత్రోవ్, ఆరోసీడ్ సిలిచ్, పదోసీడ్ బుస్టా కూడా ముందంజ వేశారు. మహిళల్లో రెండోసీడ్ వోజ్నియాకి, నాలుగోసీడ్ స్విటోలినా ప్రీక్వార్టర్స్‌లో అడుగుపెట్టారు.

పాపం.. వోస్తపెంకో: ఫ్రెంచ్ ఓపెన్ చాంపియన్ జెలెనా వోస్తపెంకో(లాత్వియా)కు మూడోరౌండ్‌లోనే ఓటమి ఎదురైంది. ఇస్తోనియాకు చెందిన 32వ సీడ్ అనెట్ కొంటావిట్ 6-3, 1-6, 6-3తో ఆమెను కంగుతినిపించి ప్రీక్వార్టర్స్‌కు చేరుకుంది. 22 ఏళ్ల కొంటావిట్ ఆస్ట్రేలియన్ ఓపెన్ రౌండ్ 16కు చేరుకోవడం ఇదే తొలిసారి.

కోస్ట్యుక్‌కు స్విటోలినా చెక్ : 1996లో మార్టినా హింగిస్ తర్వాత మెల్‌బోర్న్ పార్క్‌లో మూడోరౌండ్‌కు చేరుకున్న పిన్నవయసు క్రీడాకారిణిగా రికార్డు నెలకొల్పిన 15 ఏళ్ల మార్టా కోస్ట్యుక్ (ఉక్రెయిన్)కు సహచరి స్విటోలినా చెక్ చెప్పింది. నాలుగోసీడ్ స్విటోలినా 6-2, 6-2తో కోస్ట్యుక్‌ని చిత్తుచేసి టైటిల్ దిశగా మరో అడుగు వేసింది. మరో మ్యాచ్‌లో రెండోసీడ్ వోజ్నియాకి (డెన్మార్క్) 6-4, 6-3 తో బెర్టన్స్ (రుమేనియా)పై నెగ్గింది. అలాగే 19వ సీడ్ రిబరికోవా, సువారెజ్, అలెర్టోవా, మెర్టెన్స్, మార్టిక్ కూడా ప్రీక్వార్టర్‌ఫైనల్స్‌కు చేరుకున్నారు.

'రఫా'డించాడు: వరల్డ్ నెంబర్ వన్ నడాల్ టైటిల్ దిశగా ముందంజ వేశాడు. మూడోరౌండ్ ప్రత్యర్థి డమీర్ జుమూర్‌ను అతను 'రఫా'డించాడు. గంటా 50 నిమిషాల మ్యాచ్‌లో స్పెయిన్ బుల్ 6-1, 6-3, 6-1తో జుముర్‌ను చిత్తు చేశాడు. నడాల్ ప్రీక్వార్టర్ ఫైనల్లో 24వ సీడ్ డీగొ ష్వార్ట్‌జమన్ (అర్జెంటీనా)తో తలపడతాడు. ష్వార్ట్‌జమన్ 6-7 (1), 6-2, 6-3, 6-3తో డొల్గొపొలోవ్ (ఉక్రెయిన్)పై మూడోరౌండ్‌లో గెలుపొందాడు.

దిమిత్రోవ్, కిరియోస్ హోరాహోరీ..: సెమీఫైనల్లో నడాల్‌తో తలపడే అవకాశమున్న మూడో సీడ్ దిమిత్రోవ్ (బల్గేరియా) మూడోరౌండ్‌ను అధిగమించేందుకూ శ్రమించాల్సి వచ్చింది. రెండోరౌండ్‌లో ఓ క్వాలిఫయర్‌తో ఐదు సెట్లపాటు పోరాడిన దిమిత్రోవ్... ఇప్పుడు నాలుగు సెట్లపాటు శ్రమించాడు. రష్యా భావి ఆశాకిరణం ఆండ్రీ రబ్లెవ్‌తో జరిగిన మ్యాచ్‌లో 6-3, 4-6, 6-4, 6-4తో దిమిత్రోవ్ కష్టపడి నెగ్గాడు. తదుపరి రౌండ్‌లో స్థానిక ఆటగాడు నిక్ కిరియోస్‌ను దిమిత్రోవ్ ఢీకొంటాడు. 17వ సీడ్ కిరియోస్ కూడా మూడు గంటలకుపైగా హోరాహోరీగా సాగిన పోరులో చెమటోడ్చాల్సివచ్చింది. మాజీ ఫైనలిస్ట్, 15వ సీడ్ జొ విల్‌ఫ్రెడ్ సోంగా (ఫ్రాన్స్)తో మూడు టైబ్రేకర్లకు దారితీసిన మూడో రౌండ్‌లో కిరియోస్ 7-6 (5), 4-6, 7-6 (6), 7-6 (5)తో విజయం సాధించాడు. ఇతర మ్యాచ్‌ల్లో ఆరోసీడ్ మారిన్ సిలిచ్ (క్రొయేషియా) 7-6 (4), 6-3, 7-6 (4)తో హారిసన్ (అమెరికా)ని, సెపి (ఇటలీ) 6-3, 7-6 (4), 6-7 (3), 6-7 (5), 9-7తో కర్లోవిక్ (క్రొయేషియా)ని, 10వ సీడ్ బుస్టా (స్పెయిన్) 7-6 (4), 4-6, 7-5, 7-5 తో ముల్లర్ (లక్సెంబర్గ్)ని, ఎడ్మండ్ (బ్రిటన్) 7-6 (0), 3-6, 4-6, 6-0, 7-5తో బసిలాష్విలీ (జార్జియా)ని ఓడించారు.

ప్రీక్వార్టర్స్‌లో భారత ఆటగాళ్లు: రోహన్ బోపన్న-రోజర్ వాసిలిన్, దివిజ్ శరణ్-రాజీవ్ రామ్‌ల జోడీలు పురుషుల డబుల్స్ ప్రీక్వార్టర్స్‌లో ప్రవేశించాయి. రెండోరౌండ్‌లో బోపన్న ద్వయం 6-2, 7-6 (3)తో సౌసా-మేయర్ జోడీపై నెగ్గింది. శరణ్-రాజీవ్ 4-6, 7-6 (4), 6-2తో గ్రానొలెర్స్-ఫాగ్నినిపై గెలుపొందింది.

రెండోరోజూ అదిరే ఎండలు..



వాతావరణ అసమతౌల్యంతో ఈవేసవిలో ఆస్ట్రేలియా మలమలమాడుతోంది. శుక్రవారం 40.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడంతో ఆటగాళ్లు మైదానంలో అడుగుపెట్టేందుకు భయపడ్డారు. అయినా 'హీట్ పాలసీ' అమలు చేసేందుకు ఆస్ట్రేలియన్ ఓపెన్ నిర్వాహకులు ససేమిరా అంటున్నారు. ఐదోరోజు మ్యాచ్‌లను నిలిపివేసేందుకు గానీ, రూఫ్‌లు మూసి పోటీలు జరిపేందుకుగానీ ముందుకు రాలేదు. పైపెచ్చు 'వారంతా ప్రొఫెషనల్ అథ్లెట్లు' అని అంటూ ఎలాంటి వాతావరణంలోనైనా ఆడాల్సిందేనని ఆటగాళ్లనుద్దేశించి వ్యాఖ్యానించారు. ఎండలు తీవ్రంగా ఉన్నాయంటూ ఊపిరి పీల్చుకోవడం కష్టంగా మారిందని సెర్బియా వీరుడు జొకోవిచ్ అన్నాడు.

వెళ్తావా.. 27 లక్షలు కట్టు..



చండీగఢ్: మహిళల ప్రపంచకప్‌లో భారత జట్టును ఫైనల్‌కు చేర్చడంలో కీలకపాత్ర పోషించిన హర్మన్‌ప్రీత్ కౌర్ ఇప్పుడు ఉద్యోగ విషయంలో చిత్రమైన సమస్య ఎదుర్కొంటోంది. గత మూడేళ్లుగా ఆమె వెస్ట్రన్ రైల్వేలో ఉద్యోగం చేస్తోంది. అయితే ప్రపంచకప్ తర్వాత హర్మన్‌కు పంజాబ్ ప్రభుత్వం డీఎస్పీ ఉద్యోగాన్ని ఆఫర్ చేసింది. ఆర్థికంగా ఎక్కువ ప్రయోజనాలుండే డీఎస్పీ పోస్టును తీసుకునేందుకు ఇష్టపడిన హర్మన్‌ప్రీత్.. రైల్వేస్‌కు రాజీనామా చేసింది. కానీ ఆమెను రిలీవ్ చేసేందుకు రైల్వేస్ ససేమిరా అంటోంది. ఆమె తమతో ఐదేళ్ల ఒప్పందం కుదుర్చుకుందని, వెళ్లాలనుకుంటే ఐదేళ్ల జీతం రూ. 27 లక్షలను కట్టి వెళ్లాలని ఖరాఖండిగా తెలిపింది. ఈ విషయంలో సానుకూలంగా వ్యవహరించాలని కేంద్ర రైల్వేమంత్రికి పంజాబ్ సీఎం లేఖ రాసినా ప్రయోజనం లేకపోయింది. ఇప్పటిదాకా తాను మూడేళ్లు విధులు నిర్వర్తిస్తే ఐదేళ్ల జీతాన్ని అడుగుతున్నారని, అసలు గత ఐదు నెలలుగా రైల్వేస్ నుంచి జీతం కూడా అందడం లేదని హర్మన్‌ప్రీత్ ఆరోపించింది. ఇప్పుడు తాను ఉద్యోగం లేకుండా ఉన్నానని, అటు రైల్వేస్ నుంచి ఇటు పంజాబ్ ప్రభుత్వం నుంచి వేతనం రావడం లేదని వాపోయింది. నిజానికి గత అక్టోబర్ చివర్లో డీఎస్పీ విధుల్లో చేరడానికి హర్మన్‌ప్రీత్ వెళ్లింది. కానీ రైల్వేస్ ఆమె రాజీనామాను ఆమోదించని కారణంగా తామేమీ చేయలేమని పోలీసు శాఖ చేతులెత్తేసింది.

ఇంగ్లండ్‌దే రెండో వన్డే

బ్రిస్బేన్: యాషెస్‌లో దుమ్ము రేపిన ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌లో తడబడుతోంది. శుక్రవారం జరిగిన రెండో వన్డేలోనూ ఇంగ్లండ్ 4 వికెట్ల తేడాతో నెగ్గింది. దీంతో ఐదు వన్డేల సిరీస్‌లో ఇంగ్లండ్ 2-0తో ఆధిక్యంలో ఉంది. ముందుగా ఆస్ట్రేలియా 50 ఓవర్లలో 9 వికెట్లకు 270 పరుగులు చేసింది. ఫించ్ (106) శతకం సాధించాడు. ఆ తర్వాత ఇంగ్లండ్ 44.2 ఓవర్లలో 6 వికెట్లకు 274 పరుగులు చేసి నెగ్గింది. బెయిర్‌స్టో (60), హేల్స్ (57) అర్ధ సెంచరీలు సాధించారు.

న్యూజిలాండ్ క్లీన్‌స్వీప్

వెల్లింగ్టన్: పాకిస్థాన్‌తో జరిగిన ఐదు వన్డేల సిరీస్‌ను న్యూజిలాండ్ జట్టు 5-0తో క్లీన్‌స్వీప్ చేసింది. ఓపెనర్ గప్టిల్ (100) శతకం బాదడంతో శుక్రవారం జరిగిన చివరి వన్డేలో కివీస్ 15 పరుగుల తేడాతో నెగ్గింది. తొలుత ఆతిథ్య జట్టు 50 ఓవర్లలో ఏడు వికెట్లకు 271 పరుగులు చేసింది. రాస్ టేలర్ (59) అర్ధ సెంచరీ చేశాడు. లక్ష్యఛేదనలో పాక్ 49 ఓవర్లలో 256 పరుగులకు ఆలౌటైంది. హరిస్ సొహైల్ (63), షాదాబ్ ఖాన్ (54) అర్ధ సెంచరీలు చేసినా ఫలితం లేకపోయింది. హెన్రీకి 4, శాంట్నర్‌కు 3 వికెట్లు దక్కాయి.

ద్యుతీచంద్‌కు ఊరట



న్యూఢిల్లీ: స్ప్రింటర్ ద్యుతీచంద్‌కు ఊరట లభించింది. పురుష హార్మోన్లు అధికంగా కలిగిన మహిళా అథ్లెట్లను సస్పెండ్ చేసే అంతర్జాతీయ అథ్లెటిక్ సమాఖ్య పాలసీపై నిషేధాన్ని క్రీడా మధ్యవర్తిత్వ న్యాయస్థానం శుక్రవారం మరింత పొడిగించింది. ఫలితంగా రాబోయే కామన్వెల్త్ క్రీడల్లో తలపడే అవకాశం ద్యుతీకి దక్కనుంది. అయితే భారత అథ్లెటిక్స్ సమాఖ్య కఠిన అర్హతా ప్రమాణాలను ఆమె అందుకోవాల్సి ఉంటుంది.


కోహ్లీకి హర్భజన్ మద్దతు

కోల్‌కతా: దక్షిణాఫ్రికా పర్యటనలో టెస్టు సిరీస్ కోల్పోయిన నేపథ్యంలో భారత కెప్టెన్ విరాట్ కోహ్లీపై విమర్శలు వెల్లువెత్తుతున్న తరుణంలో హర్భజన్ సింగ్ అతనికి మద్దతుగా నిలిచాడు. క్రికెట్‌లో కోహ్లీ ఉన్నత ప్రమాణాలను నెలకొల్పాడని, ఒక్క సిరీస్ ఓడినంత మాత్రాన అతడిని తక్కువ చేసి మాట్లాడడం తగదన్నాడు. కోహ్లీ, ధోనీల కెప్టెన్సీని పోల్చడం తగదని, ఇరువురూ వేర్వేరు కాలాలకు చెందినవారని, ఒక కెప్టెన్‌తో మరో కెప్టెన్‌ను పోల్చడం తగదన్నాడు. కోహ్లీలో ప్రయత్నలోపం లేదని, జట్టులో ప్రతిఒక్కరూ ఆత్మవిమర్శ చేసుకోవాలన్నాడు. రెండో టెస్టులో భువనేశ్వర్‌ను తప్పించడం, రహానెకు చోటు కల్పించకపోవడంపై కోహ్లీపై విమర్శలు చెలరేగిన విషయం విదితమే. ఈ తరుణంలో ప్రతి ఒక్కరు జట్టుకు అండగా నిలవాలని హర్భజన్ పిలుపునిచ్చాడు. ఇది ఒక మంచి అనుభవమని, భవిష్యత్తులో విజయాలకు ఇది నాంది అని అన్నాడు.

నేటి నుంచి ఏబీఎల్-2



విశాఖపట్నం (స్పోర్ట్స్): ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ లీగ్ (ఏబీఎల్) రెండో అంచె టోర్నీకి రంగం సిద్ధమైంది. ప్రతిభగల క్రీడాకారులను గుర్తించడంతోపాటు వారికి తగిన ప్రాచుర్యం కల్పించేందుకుగాను రాష్ట్రవ్యాప్తంగా విశాఖతో పాటు 8 కేంద్రాల్లో ఈ మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు. ఈ టోర్నీ శనివారం స్థానిక స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో ప్రారంభమై 28న కర్నూలులో ముగుస్తుంది. సెమీఫైనల్స్‌కు నెల్లూరు, ఫైనల్స్‌కు కర్నూలు ఆతిథ్యమిస్తాయి. తొమ్మిది రోజులపాటు జరిగే ఏబీఎల్ టోర్నీలో అమరావతి ఏసర్స్ (విజయవాడ), సినర్జీస్ వైజాగ్ స్మాషర్స్ (విశాఖ), ఎల్‌కేఎస్‌ఏ ప్రకాశం బుల్స్ (ఒంగోలు), గోదావరి గన్స్ (రాజమండ్రి), విజయనగరం స్టీల్ గైంట్స్ (విజయనగరం), గుంటూరు క్లబ్ పయినీర్స్ (గుంటూరు) జట్లు పోటీపడతాయి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన రాష్ట్రానికి చెందిన 40 క్రీడాకారులను వేలం ద్వారా ఎంపికచేసి వాళ్లను ఐదుజట్లుగా విభజించారు. గత ఏడాది ఏబీఎల్‌లో రన్నరప్ సినర్జీస్ వైజాగ్ స్మాషర్స్, విజయనగరం స్టీల్ గైంట్స్ జట్ల మధ్య శనివారం తొలిమ్యాచ్ జరగనుంది. మ్యాచ్‌లు సాయంత్రం ఐదు గంటలకు మొదలై రాత్రి తొమ్మిది గంటలకు ముగిసే విధంగా షెడ్యూల్ నిర్ణయించారు.




ఒకే రక్త పరీక్ష.. 8 కేన్సర్లు గుర్తింపు

- ‘కేన్సర్‌సీక్’తో 98% కచ్చితత్వంతో రోగ నిర్ధారణ
- జాన్స్ హోప్కిన్స్ వర్సిటీ శాస్త్రవేత్తల ఘనత

న్యూయార్క్, జనవరి 19: ఒక్కో కేన్సర్‌కు ఒక్కో రకం పరీక్ష.. ఇలా ఎన్ని రకాల కేన్సర్లు ఉంటే అన్ని పరీక్షలు చేయాల్సిందే. దానికి బోలెడంత ఖర్చు. ఈ పరిస్థితిని దూరం చేసేందుకు అన్ని రకాల కేన్సర్లకు ఒకే పరీక్షను అమెరికాలోని జాన్స్ హోప్కిన్స్ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఎనిమిది రకాల కేన్సర్లను గుర్తించేలా రక్తపరీక్ష ‘కేన్సర్‌సీక్’ను అభివృద్ధి చేశారు. ఒక్క రక్త పరీక్షతో కేన్సర్లను ముందుగానే, కచ్చితత్వంతో గుర్తించవచ్చుట. కేన్సర్ కణితులు పరివర్తనం చెందిన డీఎన్ఏ ఆనవాళ్లను, ప్రొటీన్లను రక్తంలోకి విడుదల చేస్తాయి. ఆ డీఎన్ఏను, ప్రొటీన్లను పరీక్షిస్తే కేన్సర్‌ను గుర్తించవచ్చని పరిశోధకులు వందలాది జన్యువులను, 40 ప్రొటీన్ మార్కర్లను పరీక్షించారు. అందులో కేన్సర్ కణితుల జాడలను తెలిపే 16 జన్యువులను, 8 ప్రొటీన్ మార్కర్లను ఎంపిక చేశారు. వాటితో కేన్సర్ ఉందా? లేదా? అని తెలుసుకోవచ్చు. దాదాపు వెయ్యి మంది రోగులను కేన్సర్ సీక్‌తో పరీక్షించి 68% నుంచి 98% సక్సెస్ రేటు సాధించినట్లు వెల్లడించారు. కాగా, ఈ పరీక్షకు అయ్యే ఖర్చు దాదాపు రూ.32వేలుగా ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు.

‘కేన్సర్‌సీక్’తో గుర్తింపు శాతం తీరిదీ..	
1. అండాశయ కేన్సర్	98%
2. కాలేయ కేన్సర్	98%
3. కడుపు కేన్సర్	73%
4. క్లోమ కేన్సర్	73%
5. అన్నవాహిక కేన్సర్	69%
6. పేగు కేన్సర్	62%
7. ఊపిరితిత్తుల కేన్సర్	59%
8. రొమ్ము కేన్సర్	40%



క్రైస్తవుల సంప్రదాయ ఆత్మశుద్ధి కార్యక్రమంలో భాగంగా వెట్‌లిట్సా గ్రామంలోని సెలిగర్ సరస్సులో అతిశీతల జలాల్లో పుణ్యస్నానం ఆచరిస్తున్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్. పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రత మైనస్ డిగ్రీలకు పడిపోయినా దేశవ్యాప్తంగా రష్యన్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

25 మంది పాక్ రేంజర్ల కాల్చివేత

ప్రతీకార దాడులతో పాక్‌ను కకావికలం చేసిన బీఎస్ఎఫ్.. ఇద్దరు జవాన్లను కోల్పోయిన భారత్.. సరిహద్దు గ్రామాల నుంచి ప్రజల ఖాళీ






సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తున్న ప్రజలు , (ఇన్‌సెట్‌లో) కాల్పుల్లో మృతిచెందిన భారత జవాను శామ్

జమ్మూ, జనవరి 19: జమ్మూ కాశ్మీర్‌లోని ఆర్ ఎస్ పురా, ఆర్నియా సెక్టార్లలో పాకిస్థాన్- గడచిన 36 గంటలుగా కాల్పులకు తెగబడుతూనే ఉంది... కాల్పుల విరమణను ఉల్లంఘిస్తూనే ఉంది. దీనికి దీటుగా జవాబిచ్చిన సరిహద్దు భద్రతా దళం- నాలుగు పాక్ మోర్టార్ స్థావరాలపై ఏకబిగిన దాడి చేసింది. భీకరంగా జరిపిన ఈ దాడిలో సుమారు 25 మంది దాకా పాక్ రేంజర్లు చనిపోయి ఉంటారని అంచనా. “కుందన్‌పూర్, జగ్వాల్, హరియా, గద్యాల్ ప్రాంతాల్లో బీఎస్ఎఫ్ దళాలు పాక్ స్థావరాల్ని నేలమట్టం చేశాయి. పెద్ద సంఖ్యలో అంబులెన్సులు గాయపడ్డ లేక మరణించిన పాక్ రేంజర్లను తీసుకెళ్ళడం మా కళ్ళబడింది.. వారిని వెంటపడి తరిమాం” అని రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. “పాక్ ఏ స్థావరాల నుంచైతే 82ఎంఎం, 60ఎంఎం మోర్టార్లను ప్రయోగించిందో- ఆ పోస్టులను ధ్వంసం చేశాం. అడ్డూ ఆపూ లేకుండా కాల్పులు సాగిస్తుండడంతో మేం కూడా ప్రతిదాడులకు దిగాల్సి వచ్చింది. మా రెస్పాన్స్ చూశాక- కాస్త దూరం నుంచి మోర్టార్లు ప్రయోగించడం మొదలెట్టారు.. అవి సరిహద్దులకు ఆవలే పడిపోతున్నాయి” అని ఆ వర్గాలు వివరించాయి. భారత్ కూడా ఓ బీఎస్ఎఫ్ జవాన్‌ను, మరో ఆర్మీ జవాన్‌ను కోల్పోయింది. లాన్స్ నాయక్ శామ్ అబ్రహాం అనే జవాన్ బుల్లెట్ గాయాలు తగిలి- సుందర్బనిలో ప్రాణాలొదిలాడు. ఇద్దరు పౌరులు- సలీల్ చౌదరి అనే బాలుడు, బచ్నో దేవి అనే మహిళ కూడా పాక్ కాల్పుల్లో చనిపోయారు. అనేక మంది పౌరులకు కూడా బులెట్ గాయాలయ్యాయి. వారిని పరామర్శించిన - పీఎంఓలో సహాయమంత్రి జితేంద్రసింగ్- “ఇలాంటి ప్రతీకార దాడులను నేను కొన్ని దశాబ్దాల్లో ఎన్నడూ చూడలేదు. భారత్ దళాలు పూర్తి అప్రమత్తతతో ఉన్నాయి. గాయపడ్డవారందరూ ‘సేఫ్’ అని చెప్పారు. “ఏ ఛాన్సూ తీసుకోవద్దు.. పూర్తి స్థాయిలో విరుచుకుపడండి. పాక్ వైపు నుంచి కనిపిస్తే కాల్చిపారెయ్యండి” అని బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ కేకే శర్మ భారత సైనికులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి రామ్‌గఢ్, ఆర్ఎస్ పురా, ఆర్నియా సెక్టార్‌ల్లో పరిస్థితి ఉద్రిక్తంగా ఉందన్నారు. సాంబా సెక్టార్‌లోని బసంతార్ నదికి అవల నుంచి మోర్టార్లు వచ్చిపడుతున్నాయని, హీరానగర్, కథువాల వరకూ ఈ దాడి విస్తరించిందని, శీతాకాలం కావడంతో- దట్టంగా కమ్ముకున్న మంచుతెరల మాటున ఉగ్ర దళాలు భారత్‌లోకి ప్రవేశించడానికి పాక్ సైన్యం వెసులుబాటు కల్పించే ప్రయత్నం చేస్తోందని ఆయన వివరించారు. మరోవైపు సరిహద్దు గ్రామాల నుంచి బీఎస్ఎఫ్ - ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. జిల్లాల యంత్రాంగాల సహకారంతో ప్రజలను శుక్రవారం మధ్యాహ్నానికే వేరే చోటికి తరలించారు. అన్ని సెక్టార్లలో మూడు రోజుల పాటు పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ఆసుపత్రులు తప్ప కిరాణా షాపులు, చిన్న చిన్న టీ బంకులు .. అన్నీ మూతపడ్డాయి. పరిస్థితి తీవ్ర రూపం దాల్చడంతో భారత విదేశాంగ శాఖ పాక్‌కు తన తీవ్ర నిరసన తెలియపర్చింది. ఈ నెలలో వంద సార్లు కాల్పుల విరమణను పాక్ ఉల్లంఘించిందని, ఉద్దేశపూర్వకంగానే పౌర నివాసాలపై గుళ్ళ వర్షం, మోర్టార్ దాడులు చేస్తోందని విదేశాంగ శాఖ ప్రతినిధి రవీష్ కుమార్ దుయ్యబట్టారు. అటు పాక్- ఇస్లామాబాద్‌లోని భారత డిప్యూటీ హైకమిషనర్ జేపీ సింగ్‌ను పిలిపించి- తన నిరసనను, హెచ్చరికను తెలియజేసింది. 2003 నాటి కాల్పుల విరమణ ఒప్పందాన్ని భారతే కాలరాస్తోందని ఎదురు ఆరోపించింది. అయితే పాక్ మాత్రం 25 మంది దాకా చనిపోయిన విషయాన్ని ఒప్పుకోవడం లేదు. కేవలం ఇద్దరు మహిళలు చనిపోయారని, మరో ఏడుగురికి గాయాలయ్యాయని చెబుతోంది.

కనిమొళిపై కరీంనగర్‌లో కేసు

కరీంనగర్ క్రైం/లీగల్, జనవరి 19: వేంకటేశ్వరుడిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన డీఎంకే ఎంపీ కనిమొళిపై కేసు పెట్టి దర్యాప్తు చేయాల్సిందిగా కరీంనగర్ జిల్లా మొదటి అదనపు జుడీషియల్ మేజిస్ట్రేట్ సంపతిరావ్ చందన ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో కరీంనగర్ మూడో ఠాణాలో పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. తిరుమల వెంకన్న ఏం దేవుడు? అంటూ ఇటీవల ఆమె చేసిన వ్యాఖ్యలు ఆంధ్రజ్యోతిలో ప్రచురితమయ్యాయి. కనిమొళి వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని, ఆమె పై చర్య తీసుకోవాలని బేతి మహేందర్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు స్పందించకపోవడంతో ఆయన కోర్టులో ఫిర్యాదు దాఖలు చేశారు.

అసెంబ్లీ సీట్ల పెంపు నిర్ణయం అమిత్ షా దే..!



న్యూఢిల్లీ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపుపై తుది నిర్ణయం తీసుకునే బాధ్యతను బీజేపీ అధ్యక్షుడు అమిత్ షాకే వదిలేసినట్లు తెలుస్తోంది. ఆయన ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలతో చర్చించిన తర్వాతే ఓ నిర్ణయానికి వస్తారని, ఆ తర్వాతే హోం మంత్రిత్వ శాఖలోనూ, న్యాయ శాఖలోనూ తదుపరి నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. దీనిపై టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత, కేంద్రమంత్రి సుజనా చౌదరి వచ్చేవారం అమిత్ షాతో చర్చలు జరిపే అవకాశముంది. టీఆర్ఎస్ నేతలు కూడా అమిత్ షాను కలిసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. వెంకయ్య నాయుడు కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు టీఆర్ఎస్ ఎంపీ వినోద్, సమాచార కమిషనర్ మాడభూషి శ్రీధర్, మరికొందరు కేంద్ర అధికారులతో చర్చించి హోం శాఖకు నోట్ పంపారు. ఆ తర్వాత కేంద్రంలో కొంత సానుకూల వాతావరణం ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26(1)లో కొన్ని వాక్యాలు సవరిస్తే సరిపోతుందని ఈ నోట్‌లో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా గతంలో కేంద్ర హోం శాఖకు ఈ మేరకు లేఖ రాశారు. దీనిని హోం శాఖలోని అంతర్ రాష్ట్ర మండలి విభాగం పరిశీలిస్తోంది. ఒకసారి రాజకీయ నిర్ణయం కూడా తీసుకున్న తర్వాత చట్టంలో ఇచ్చిన హామీని అమలు చేయాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. చట్టాన్ని సవరిస్తే అసెంబ్లీ సీట్లు ఏపీలో 175 నుంచి 225కు, తెలంగాణలో 119 నుంచి 153కు పెరుగుతాయి.

మధ్యప్రదేశ్ గవర్నర్‌గా ఆనందీబెన్



న్యూఢిల్లీ, జనవరి 19: గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి ఆనందీబెన్ పటేల్ మధ్యప్రదేశ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. మధ్యప్రదేశ్ బాధ్యతలు కూడా చూస్తున్న గుజరాత్ గవర్నర్ ఓం ప్రకాష్ కోహ్లీ నుంచి బాధ్యతలు చేపడ్తారు. మోదీ ప్రధానిగా ఎన్నికైన తర్వాత గుజరాత్ తొలి మహిళా ముఖ్యమంత్రిగా ఆనందీబెన్ పని చేశారు. పటీదార్ల, దళితుల నిరసనల నేపథ్యంలో ఆమె 2016లో రాజీనామా చేశారు. 2002-2007 మధ్య కాలంలో మోదీ కేబినెట్‌లో విద్యాశాఖ మంత్రిగా కూడా పని చేశారు.

తల జాగ్రత్త!



హెల్మెట్ ధారణపై ప్రజలను చైతన్యం చేసేందుకు ఓ కళాకారుడు శుక్రవారం థానేలో ఇలా తలలేని మొండెంతో ప్రదర్శన ఇచ్చాడు. హెల్మెట్‌తో ప్రాణాలు కాపాడుకోవాలని పిలుపునిస్తూ.. ట్రాఫిక్ పోలీసులు ఈ వినూత్న కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



నువ్ నాన్‌లోకల్

- అతిథిగా వచ్చావు... గడపదాటొద్దు
- అమాయకులను చేసి ఆడిస్తున్నావ్
- రజనీపై భారతీరాజా మండిపాటు

చెన్నై, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): రాజకీయ రంగ ప్రవేశం చేయడానికి సన్నద్ధమవుతున్న సూపర్‌స్టార్ రజనీకాంత్‌పై సినీ దర్శక దిగ్గజం భారతీరాజా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. “అతిథిగా వచ్చావు.. అతిథిగానే ఉండు” అంటూ అల్టిమేటం జారీచేశారు. చెన్నైలో జరిగిన ఓ సినిమా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రజనీని ఉద్దేశించి.. “నీవు మంచి ఉన్నత భావాలు కలిగిన వ్యక్తివైతే.. నీ కటౌట్లకు క్షీరాభిషేకం చేసిన అమాయకులను మరింత సోమరిపోతులుగా తయారు చేసేవాడివి కాదు. ఇపుడు అదే అమాయకులను అడ్డుపెట్టుకుని రాజకీయాల్లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నావు. ఈ ప్రపంచం నిన్ను క్షమించదు. రాజకీయాల్లోకి ఎవరైనా రావొచ్చు, వ్యాపారం చేయవచ్చు. నువ్వు కేవలం అతిథిగా మాత్రమే వచ్చావు.. గుమ్మంలోనే ఉండు.. ఇంట్లోకి ప్రవేశించవద్దు. నాయకత్వం సరిగా లేదని నీకెవడు చెప్పాడు. మేం సహనంతో వ్యవహరిస్తున్నాం. తమిళనాడును నాశనం చేయొద్దు” అంటూ మండిపడ్డారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., printed at Aamoda Press, H.No.5-9-287/10 & 11, Plot No. 53 & 54, Prasanth Towers, Rajeev Gandhi Nagar, Moosapet, Balanagar (Mandal), Kukatpally Municipality, Ranga Reddy District and Published at Plot No.76, Ashwini Layout, Huda Heights, Road No.70, Jubilee Hills, Hyderabad-500033. Editor: K. Srinivas. Fax No. 23558288, Phone No: 23558233 / 44 / 55, Regd. No.H/HD 674, RNI No.44903 / 86. Managing Director: Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.